UNIVERSAL
LIBRARY
OU_206211
UNIVERSAL
LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T 181 4 Accession No. 03422

Author

Title

This book should be returned on or before the date last marked below.

ఓం

సర్వ సిద్ధాంత సారభము

అష్టమ సంపుటము

ముఖ ప్రబంధము

సర్వ సిద్ధాంత సారభము

కస్తూరీ తిలకం లలాటఫలకే వక్షస్థలే కౌస్తుభం
నాసాగ్రే నవమౌక్తికం కరతలే వేణుం కరే కంకణం।
సర్వాంగే హరిచందనం చ కలయం కంఠే చ ముక్తావళీం
గోపస్త్రీపరివేష్టితో విజయతే గోపాలచూడామణిః॥

అని కీర్తింపబడిన శ్రీకృష్ణపరమాత్ముని అనుగ్రహవిశేషమున మన సారభగ్రంథము ఏడుసంపుటముల పూర్తిజేసి అష్టమమున ప్రవేశించుట కడుంగడు ముదావహము. ఆధునిక ప్రపంచమున గల సంక్షుభితవాతావరణమును తిలకించి, నిత్యభయాందోళిత హృదయముల బరికించి, సత్యాహింస అమానిత్వాది దివ్య గుణ బహిష్కరణమునకు జింతించి, భక్తిజ్ఞానవైరాగ్యాది అభ్యుదయలక్షణ విలక్షణపరిస్థితుల గమనించి, పరిశీలించి, విచారించి, కారణముల వితర్కించి, లోకమున శాంతిదూతగ 1954 వ సంవత్సరమున శ్రీశారదా శతవార్షిక జయంత్యుత్సవ ముల సందర్భమున సారభము ముందునకు దుమికియున్న అవతారమాస్తులవలె శిక్షింప రక్షింప దా నరుదేగ

మహాఋషిపుంగవులచందము ఆదేశింప వచ్చుటయుగాదు. ఆచార్యులరీతి ఉపదేశించి నియమింపనుగూడ నామె ప్రవేశింపలేదు సాధకులలో సాధకురాలై, జిజ్ఞాసువులలో జిజ్ఞాసువుయై, తత్త్వాన్వేషణమును సాగించి, సహృదయత సంఘమున సాధించి, పరస్పరసాహాయ్యమున విద్యాభ్యాసముల మునింగి, చేదోడువాదోడుగా సంఘముతోసహ పారమార్థిక మహాగమ్యమును ఆకళించుకొని, సాధ్యమైన కబళించుకొని, తత్ప్రసాస్వాదనమాధుర్యరుచుల నానందపారవశ్యము నొంద నవకాశముకొరకే సారభమయొక్క పరమకార్యదీక్ష. అదియే ఆమె హస్తకంకణము. అదియే ఆమెకు హృదయగత పరమావధి.

ప్రథమ సంపుటము

అందులకై తొల్దొలుత బరమర్షి పుంగవుడు, కరుణాసింధువు, భౌతికాధ్యాత్మికశాస్త్ర విదుడు అగు 'ఆదివిద్వాన్' గపిలాచార్యుని సంస్తుతి వాక్యస్మరణముతో సారభఃపు తన తొలి సంపుటమునకు నాంది బాడినది. అందు ఆచార్యుని జీవితకాలము ప్రస్తుతసృష్ట్యాదిని స్వాయంభువమనువు కాలముగ దీర్ఘానించి, అతని, జ్ఞానవైరాగ్యముల నుగ్గడించి, అతని సర్వతోముఖ విద్యావైదుష్యమును నిరూపించు సాంఖ్యసిద్ధాంతమును సోదాహరణముగ, సప్రమాణముగ, ప్రాచీనాధునిక పండితాగ్రేసరుల వాక్యసమూహములతో వివరించి, సారభము సన్యయమ్యెను. అటులే కపిల బహుకాలాంతరజన్మైనను, పిలసాంఖ్య సిద్ధాంత సౌందర్యముల నవలోకించి, దాని త్మిక సౌధశిఖరారోహణమునకు ప్రముఖ నిశ్రేణిగ

స్వీకరించి, తత్సాధనా ఫలసిద్ధికై హిరణ్యగర్భునుండి పారంపర్యముగ నరుదెంచుచున్న చిత్తవృత్తినిరోధరూప యోగ మార్గమును మానసిక తత్వశాస్త్రచక్రవర్తియగు బతంజలి మునీంద్రుడు వివరించులచే సారభము, యోగసిద్ధాంత వివరణ మును ఆ మౌనిచంద్రుని జీవితముతోబాటు ప్రథమ సంపుట మున చేర్చి ముచ్చటించెను.

ద్వితీయ సంపుటము

అంత ద్వితీయ సంపుటమున మనోవాక్కాయముల మాత్రమేగాక, భౌతికాభౌతిక సృష్టిని సైతము గలయజూచి, నిష్ప్రయోజక బాహ్యమును ద్రోసి, అంతర అవ్యయానంద నిమగ్నచిత్తుడై, జాతరూపధరుడై, అనికేతనుడై, పరమహంస పరివ్రాజకుడై యుండెడు కణాదఋషివరేణ్యుని సిద్ధాంతమైన వైశేషికమును సారభము స్వీకరించెను. ఆమునికులాలంకారుని, భౌతిక, రసాయనిక, పారమార్థిక విజ్ఞానసంపన్నతను విశదము చేసి, స్థూలత్వమునుండి సూక్ష్మత్వమున కెట్లుసాధకుడెగబ్రాక గలడో శ్రవణము గావించికొంటిమి. వీని ననిన్నంట దోచు అసంఖ్యాక సందేహములకు వెరచి, పలాయనమగు సాధకులకు విశ్రాంతి కాకరమగు ఆచ్ఛాదనముగ తన యజేయ తార్కిక వితార్కికవాదములను ఆయుధముల చే ధరించి నిలచిన న్యాయశాస్త్ర సార్వభౌముడగు గౌతమమహర్షి శేఖరుని జీవిత సిద్ధాంతములు విశదపరుపబడెను.

తృతీయ సంపుటము

సౌరభము స్థూలసూక్ష్మముల నిట్లు ప్రథమ ద్వితీయ సంపుటముల నిరూపించి, తృతీయమున నతి సూక్ష్మాతి సూక్ష్మమైన తత్పదార్థనిర్ణయముపైకి దృష్టిసారించి, అలౌకికానందమునకై చిత్తశుద్ధి కారణమైన కర్మనిరతి జైమిని మహాముని చంద్రుని అనుసరించి, ఇహసుఖముల ప్రక్కనునిచి, పరసుఖములపైకి జూడ్కుల జాపెను. అందును శబ్ద శాస్త్రము, రసాయనిక శాస్త్రములలో ఆ మహర్షి భాస్కరుని ప్రౌఢత్వమును గని సౌరభము ఆశ్చర్యమును వ్యక్తపరచెను. పాంచభౌతిక ప్రపంచగత సుఖము లల్పములుగ దోసి, పరానందములకై మింటి కెగ్రబాకజాలు విధానముల నామునివరేణ్యునిచెంత సౌరభము గాంచెను. కాని అంతలో నాపరములు గూడ నిహాములవలె నత్యల్పములు, తుచ్ఛికములు అని గ్రహించి ఉపనిషత్తుల బండి, సారమును దీసి, సూత్రరూపమున సంసిద్ధముగ వేదాంతమును చేసియున్న వేదవ్యాసపరమర్షి వాక్య తాత్పర్యము, అత్యవసరమగుటచే సౌరభము మూడవదియగు నలౌకిక సంపుటమున వివరించెను ఈ వేదాంత సూత్రపాఠము సకలేతర సిద్ధాంత ప్రతిపాదనమునకు ప్రాతిపదికయై, ఆధారమై, శరణ్యమై, ద్వైత, అద్వైత, విశిష్టాద్వైతములకు మాత్రమే గాక, వానివలె, ప్రముఖముగాని అఖలేతర మత వాదములకుగూడ ఆశ్రయమైయున్నది. ఈవిధముగ సౌరభ గ్రంథము మొదటి సంపుటత్రయములలో సర్వతాత్త్వికవిచారణమునకు అధిష్ఠానభూతమైన దర్శనషట్కమును విచారించి, సరించి, అసంఖ్యాక సాధక, పండిత, పామరసంస్తుతులచే

నలంకృతయై రాణించెను. అది ఆమెకు ఆనందకారణమేగాక సాధకలోకమున కెల్ల సమ్మోదకారణము.

చతుర్థ సంపుటము

చతుర్థ సంపుటము ప్రాచీన భారతీయసంస్కృతీ మాహాత్మ్యమును జాటి, సర్వాధునిక భౌతికవిజ్ఞాన సిద్ధాంతముల నైజమును ప్రకటించి, అవి ప్రాచీన భారతమున రూపాంతరమున దెలియబడియే యుండెనని నిరూపించి, భారతీయ సంస్కృతీ వైశిష్ట్యమును ప్రదర్శించెను. అంత సర్వ భౌతికా భౌతికతర్కములు బరిశీలించి, సమర్థించి, సమన్వయించి, భౌతికముల దృణప్రాయముగ భ్రాంతిరూపముగ గాలదన్ను శక్తిసామర్థ్యములచే విభూషితయైన అద్వైతసిద్ధాంత జనాదుల నిందు సౌరభము ఎత్తిచూపెను. అద్వైతస్రవంతి వేదజన్యమని నిరూపించెను. వేదోపనిషత్పురాణేతిహాసస్మృతులనే గాక, జైన బౌద్ధములనూడ నద్వైతము ఎట్లు ఆవరించి నదియు జూపి, శ్రీశంకరాచార్యుని పరమగురువైన గౌడపాదాచార్యుని మాండూక్యకారికావ్యాఖ్యతో నాల్గవ సంపుటము సమాప్తము.

పంచమ సంపుటము

అయిదవ సంపుటమున యువక యతి చక్రవర్తియై శ్రీశంకర భగవత్పాదాచార్యుని సవిమర్శకజీవితముతో భింపబడి, ఆమహాపురుషుని మహాప్రసాదములుగ, బహుళవ్యాప్తినొందిన, సన్న్యాస అద్వైత బోధ

తృతీయ సంపుటము

సౌరభము స్థూలసూక్ష్మముల నిట్లు ప్రథమ ద్వితీయ సంపుటముల నిరూపించి, తృతీయమున నతి సూక్ష్మాతి సూక్ష్మమైన తత్పదార్థనిర్ణయముపైకి దృష్టిసారించి, అలౌకికానందమునకై చిత్తశుద్ధి కారణమైన కర్మనిరతి జైమిని మహాముని చంద్రుని అనుసరించి, ఇహసుఖముల ప్రక్కనునిచి, పరసుఖములపైకి జూడుకల జాపెను. అందును శబ్ద శాస్త్రము, రసాయనిక శాస్త్రములలో ఆ మహర్షి భాస్కరుని ప్రౌఢత్వమును గని సౌరభము ఆశ్చర్యమును వ్యక్తపరచెను. పాంచభౌతిక ప్రపంచగత సుఖము లల్పములుగ రోసి, పరానందములకై మింటి కేగ్రభాకజాలు విధానముల నామునివరేణ్యునిచెంత సౌరభము గాంచెను. కాని అంతలో నాపరములు గూడ నిహాములవలె నత్యల్పములు, తుణికములు అని గ్రహించి ఉపనిషత్తుల బండి, సారమును దీసి, సూత్రరూపమున సంసిద్ధముగ వేదాంతమును చేసియున్న వేదవ్యాసపరమర్షి వాక్య తాత్పర్యము, అత్యవసరమగుటచే సౌరభము మూడవదియగు నలౌకిక సంపుటమున వివరించెను ఈ వేదాంత సూత్రపాఠము సకలేతర సిద్ధాంత ప్రతిపాదనమునకు ప్రాతిపదికయై, ఆధారమై, శరణ్యమై, ద్వైత, అద్వైత, విశిష్టాద్వైతములకు మాత్రమే గాక, వానివలె, ప్రముఖముగాని అఖలేతర మత వాదములకుగూడ ఆశ్రయమైయున్నది. ఈవిధముగ సౌరభ గ్రంథము మొదటి సంపుటత్రయములలో సర్వతాత్త్వికవిచారణమునకు అధిష్ఠానభూతమైన దర్శనషట్కమును విచారించి, నరించి, అసంఖ్యాక సాధక, పండిత, పామరసంస్తుతులచే

నలంకృతయై రాణించెను. అది ఆమెకు ఆనందకారణమేగాక సాధకలోకమున కెల్ల సమ్మోదకారణము.

చతుర్థ సంపుటము

చతుర్థ సంపుటము ప్రాచీన భారతీయసంస్కృతీ మాహాత్మ్యమును జాటి, సర్వాధునిక భౌతికవిజ్ఞాన సిద్ధాంతముల నైజమును ప్రకటించి, అవి ప్రాచీన భారతమున రూపాంతరమున దెలియబడియే యుండెనని నిరూపించి, భారతీయ సంస్కృతీ వైశిష్ట్యమును ప్రదర్శించెను. అంత సర్వ భౌతికాభౌతికతర్కములు బరిశీలించి, సమర్థించి, సమన్వయించి, భౌతికముల దృణప్రాయముగ భ్రాంతిరూపముగ గాలదన్ను శక్తిసామర్థ్యములచే విభూషితయైన అద్వైతసిద్ధాంత జనానాదుల నిందు సౌరభము ఎత్తిచూపెను. అద్వైతప్రసవంతి వేదజన్యమని నిరూపించెను. వేదోపనిషత్పురాణేతిహాసస్మృతులనే గాక, జైన బౌద్ధములగూడ నద్వైతము ఎట్లు ఆవరించి నదియు జూపి, శ్రీశంకరాచార్యుని పరమగురువైనగౌడపాదాచార్యుని మాండూక్యకారికావ్యాఖ్యతో నాల్గవ సంపుటము సమాప్తము.

పంచమ సంపుటము

అయిదవ సంపుటమున యువక యతి చక్రవర్తియైన శ్రీశంకర భగవత్పాదాచార్యుని సవిమర్శకజీవితముతో ప్రారంభింపబడి, ఆమహాపురుషుని మహాప్రసాదములుగ ప్రపంచమున బహుళవ్యాప్తినొందిన, సన్న్యాస అద్వైత సిద్ధాంతములు

వివరింపబడెను. సన్న్యాసముయొక్క ప్రాచీనతయేగాక, సమీచీనతయు, ఔచిత్యముగూడ బలపరుపబడెను. అటులే శ్రీశంకరాద్వైతవాదమున జూపబడు అసంఖ్యాక సంశయములుసయితను ఆ యాచార్యవర్యుని గ్రంథప్రమాణమున నివారింపబడెను. అద్వైత సిద్ధాంతము శ్రుతి యుక్తి అనుభవములచే నజేయమనియు నిర్ణయింపబడెను.

షష్ఠమ సంపుటము

ఆరవ సంపుటము ఉద్దండపండితులైన శ్రీశంకరాచార్య శిష్యవర్గముయొక్క సిద్ధాంత సమీక్ష గావించెను. సురేశ్వర వాచస్పతి విద్యారణ్య నిశ్చలదాసులు తమ తమ సిద్ధాంతముల నెరుకపరచిరి. ఇందు 'వివరణప్రస్థాన' 'భామతీప్రస్థాన' ములు వివరింపబడియున్నవి. ఆవిధముగ నీ మూడు సంపుటముల నద్వైతసుధానిధి జిజ్ఞాసువులకు దెరువబడి పంచిపెట్టబడియెను. ఆధ్యాత్మికానందముయొక్క పర్యవసానము ఎల్లరకందుబాటు గావింపబడెను.

సప్తమ సంపుటము

అంత నేడవ సంపుటముతో వైష్ణవ ఖండము ప్రారంభము. అవాఙ్మనసగోచరుడైన బ్రహ్మము సర్వగోచరుడైయొప్పారెను. నిరాకార నిర్గుణుడైన పరమాత్మ సాకారుడై, సద్గుణరాశియై, భక్తునియెదుట నిలచి భగవంతుడైయలరారును సాధకుని హృదయమునగల నిరాశాతాపము పటాపంచలై, భగవదనుగ్రహవృష్టిచే జిల్లారి సస్యశ్యామల

మయ్యెను. ఆతని హృదయము ప్రపంచావనిక కవ్వలగల ఆప్తునికొరకై ప్రసరించి, సాధించి, ఆకరుణామయు కృపా మనంబున నానందపారవశ్యము నొంది నాట్యము సల్పెను. ఈసంపుటమున, వైష్ణవసిద్ధాంతము వేదములనుండి జనితమని అనేకవిధముల నిరూపించి, అది పురాణేతిహాసముల నెట్లు వెల్లివిరిసినదియు జూపించి, దాని గ్రహించి, ఆనందించిన ఆళ్వారుల నుతించి, సౌరభము భక్తిసవంతి నందుకొనెను. అంత నీ వైష్ణవ, భాగవత, సాత్వతాది యనేకరూపముల అవిస్పష్టముగ శాస్త్రముల ప్రసరించియున్న సిద్ధాంతభాగముల గ్రోడీకరించి, ప్రస్థానత్రయమునకు జోడించి, పురాణేతిహాస ముల నన్వయించి, విశిష్టాద్వైత సిద్ధాంతరూపమున నిఖిల సాధకులకు ప్రసాదించియున్న యతిరాజు శ్రీమద్రామానుజా చార్యుల జీవితమును సౌరభము తెలిపెను. అంత నాతని విశిష్టా ద్వైతవాదమును సమీక్షించి, బ్రహ్మము నెల్లర కందుబాటు గావించుట యందు సౌరభము తోడ్పడినది.

అష్టమ సంపుటము

ఇక నీ అష్టమసంపుటము, వైష్ణవమున ద్వితీయభాగమై, కృష్ణభక్తిప్రధానమైన వైష్ణవాచార్యుల జీవితవిశేషముల, వారి మహాకార్యముల సూచించును భక్తిప్రధానమైన యీ యాచార్యుల రచనముల తాత్విక విచారణము స్వల్ప మగుట నీసంపుటమున దత్త్వమీమాంస ఇసుమంత లోపించు ననిపించును. కాని వీరికి ముఖ్యాధారమూర్తియైన శ్రీకృష్ణ పరమాత్మని పుట్టుపూర్వోత్తరములు పరిశీలనాదృష్టి యిందు

ఉపోద్ఘాతమున బరిశీలింపబడును. అదేవిధముగ సర్వాదర్శక మహనీయమూర్తియగు శ్రీరామచంద్ర మహాప్రభువుగూడ అవతారము లన్నింటికంటె శ్రీకృష్ణునివలె భక్తకోటి నాకర్షించిన మహావ్యక్తి ఆతని సర్వాదర్శ ప్రవర్తనము సర్వతో ముఖత్వము అద్భుతము. కాన శ్రీరామరాజ్య ఆదర్శ నిర్మాతనుగూడ సాధకలోకము వైష్ణవమున అర్చామూర్తిగ గైకొని,ఆరాధించి, అనుసరించి ఆనందించియుండుట సువిస్పష్టముగదా.

ఈవిధముగ సర్వ సిద్ధాంత సౌరభ మహాప్రస్థానమున, పదియారు సోపానములలో ఎనిమిది మెట్లను అధిరోహింపగలిగితిమి. షోడశకళాప్రపూర్ణుడైన బ్రహ్మమున అష్టకళా విభూతిని గాంచియుంటిమి. అంతయు నా పరమేశ్వర కృపా మహిమావిశేషమేగదా ! పై చేర్కొనబడినట్లు, దర్శన, అద్వైత, వైష్ణవఖండత్రయము నధిగమించి, షోడశకళల నెనిమిదికళల నాస్వాదించి, మార్గమధ్యమునకు సౌరభము మనల జేర్చియున్నది. అదేవిధముగ నచిరకాలమున శైవ, బౌద్ధ, సమన్వయరూప ఖండత్రయమునగల అష్టసంపుటములగూడ నా భగవంతుని అపారకరుణాప్రభావమున సౌరభము వెలువరించి, ముముక్షువుల సేవాభాగ్యము నొందునుగాక అని ఆశించుచున్నాము.

సర్వ సిద్ధాంత సారము

వైష్ణవ ఖండము

వైష్ణవ సిద్ధాంతము

ఓం

సర్వ సిద్ధాంత సారము

ఉపోద్ఘాతము

సంస్కృతీ పర్యవసానము

If Alexander, capable of organising the largest number of his fellows most effectually for a combination of military, commercial, and scientific ends, — if Alexander be taken as the type of Occidental genius, [1] సైనిక, వ్యాపార, వైజ్ఞానిక సమష్టి ప్రయోజనార్థము సమర్థముగ నలెగ్జాండరు అత్యధికసంఖ్యాకులైన తన యనుచరుల గూడదీయగలిగినచో, ఆ యలెగ్జాండరు అసాధారణ పాశ్చాత్య ప్రజ్ఞాసామర్థ్యమున కుదాహరణమగుచో, then, as the culminating example of the Oriental, we must name Buddha; for clear and intense conceptions of perfect renunciation and inner illumination are the hidden springs of Hindu living [1] అంత ప్రాక్తత్త్వ పర్యవసాన దృష్టాంతముగ మనము బుద్ధుని గైకొనవలెను. సువిస్పష్ట తీవ్ర పరిశుద్ధ విరాగభావములు, అంతరంగ వికాసములు హిందూ జీవన గుప్తస్రవంతులుగదా! అని వేదాంతవాక్య సుధాస్రవంతుల పాశ్చాత్యమును ముంచి, పునీతము గావించి, వేదాంత గర్జార్భటులచే నడలి వ్యతిరేకతర్కముల భారద్రోలి,

1. Sister Nivedita The Web of Indian Life, p. 114

వినిర్మల అద్భుత అపార భారతీయ సంస్కృతీప్రభావమును అఖిలప్రపంచమున అజేయమును జేగీయమానవిధానమున ప్రకటించి, అమరత్వమును సాధించిన ఆధునిక యతికుల సార్వభౌముడు వివేకానందుని ముఖ్య పాశ్చాత్యశిష్యురాలు సోదరి నివేదిత సత్యవాణి.

'పరవిద్యైవ చ సర్వవిద్యా ప్రతిష్ఠా' (శ్రీభాష్య. 1.2.23) బ్రహ్మవిద్య సర్వవిద్యలకును ఆశ్రయమగునను పరమార్థమును విశ్వసించి, సత్య మారసి, For certainly, man is of kin to the beasts by his body, and if he is not of kin to God by his spirit, he is a base and ignoble creature సత్యముగ మానవుడు తన శారీరకముగ పశు సన్నిహితుడు, తన యంతరంగమూలమున నతడు పరమాత్మతో ననుసంధింపనిచో నతడు హేయమును తుచ్ఛము నైనవా డగునను Bacon వోలెను వాక్యసత్యమును నాడే గ్రహించి, పవిత్ర భారతీయ ప్రాచీనాచార్యులు తపించి, కృషించి, సాధించి, అత్యంతాద్భుతామూల్య సంస్కృతీ పెన్నిధిని ఔరసులకు మహాప్రసాదమును నిర్మించి యుండిరి. అందు చేత సోదరి నివేదితయు Truly the East is eternally the mother of religions, [2] ప్రాగ్దేశము శాశ్వతముగ మతములకు దల్లి యని యాధార్థ్యమును ప్రకటించెను. అంతియగాక, ఆచార్య శిశిర కుమార మిత్ర వాక్యములలో The culture of India was like a sky-high tower of light shedding its lustre on the surrounding countries..., illuminating the mind of man, exalting his heart, ennobling his life and, above all, beckoning him on to the realisation

2. Sister Nivedita The Web of Indian Life. p. 76

of his highest spiritual destiny. [3] మానవుని చిత్తమును ప్రబోధింపజేయుచు, నాతని హృదయము నున్నతస్థితి నుంచుచు, నాతని జీవనపద్ధతిని దివ్యత్వము గావించుచు, ముఖ్యముగ నాతని సర్వోన్నత పారమార్థిక గమ్యసిద్ధికై నతని హెచ్చరించుచు, భారతీయ సంస్కృతి పరిసరదేశముల దన దివ్య జ్యోతిని ప్రసరింపజేయు గగనోన్నత జ్యోతిస్తంభము వలె నున్నదని స్పష్టము.

భారతీయ సంస్కృతి

అయిన నట్టి స్థానము సర్వప్రపంచమున ననాదికాలములనుండి ఎట్లు సంప్రాప్తించినది? పరమాత్మను బొందయత్నించు దేశములు ప్రపంచమున నెన్ని లేవు? కాని యట్టి పూజ్యస్థానము భారతికే ఎందులకు దక్కెను? It is not enough if we only try to approch the Supreme Spirit; we must know how to do it, having the right attitude. [4] పరమాత్మను చేర యత్నముమాత్రము చాలదు; దాని నెట్లు నిర్వహింపవలయునో మన మెరుగవలెను. దాని కనుగుణదృక్పథముగూడ అవసరమని యతీశ్వరానందస్వామియొక్క హెచ్చరిక వచనము. ఆపరమాత్మని బొందియానందింప కేవల మూరాట పడుటమాత్రముగాక, అట్టి సౌభాగ్యమునకు దగు యర్హతల నన్వేషించి, మహాత్ముల సేవించి, కాంచి, వాని సాధించి, మోక్షమును బొందుట సముచితవిధానము. అదియే ప్రాజ్ఞతయుగూడ నగును. అట్టి అర్హతను సంపాదించుటయె సంస్కృతియు నాబరగును. Mathew Arnold మాత్యూ

3. Prof. Sisir Kumar Mitra The Vision of India, p. 161
4 Swami Yatiswarananda Vedanta Kesari, 1957, p. 186

ఆర్నాల్డు అభిప్రాయమున Culture is acquainting ourselves with the best that has been known [5] తెలియబడిన యుత్కృష్టాంశముల సాంగత్యమునొందుటయే సంస్కృతియగును. అనగ సర్వసద్గుణముల నార్జించి అనుష్ఠించుట సంస్కృతి యని అతని తాత్పర్యము. ఈ సంస్కృతి లోపించిన నాగరికత నిష్ఫలము. సంస్కృతీమహిమచే నరుడు అవిద్యావనికను దొలగించి, భాస్వర తేజోమయ ఆధ్యాత్మికానందసంధానము ననుభవించునుగాని కేవలనాగరికతవలన అట్టి మహాభాగ్యము దూరము.

సంస్కృతి - నాగరికత

ఈవిషయమును గమనించి చూచించియున్న ధీరేంద్ర నాథరాయ్ మహాశయుడు (Civilization) implies the act of making one civil or social. It is that act of man which serves to socialize him in all his relationships. Civilization in this respect is synonymous with socialization. It makes man feel his oneness with others. [6] మానవుని సాంఘికముగ చేయు కృషిని నాగరికత యన్వయించును. ఆతని సర్వసంబంధములలో సాంఘికదృష్టిని బెంపొందునట్లు చేయుట అది యగును. ఈ భావమున నాగరికత యన సాంఘిక ప్రవర్తనము అననగును. మానవు నవి యితరులతో నేకత్వమును గ్రహింపజేయునని తెలిపెను. ఈ నిర్వచనము ననుసరించి, వ్యక్తిస్వార్థమును బరులయందును, బరుల,

5. Dr. Harendranath Datta Indian Culture, p. 3
6. Sri Dhorendranath Roy The Spirit of Indian Culture, p. 26

స్వార్థమునంతును మేళనము గావించి కొన్ని సద్గుణముల కధికారి కాగలుగును. కాని Civilization in that form of society confines itself mostly in the outward show of behaviour without a corresponding inward refinement of life. [7] అట్టి సంఘమున నాగరికత బాహ్యప్రదర్శిత ప్రవర్తనమునకు మాత్రమే యన్వయించి, తదనుగుణ అంతర జీవన లాలిత్యమునకు సంబంధింపదు అంత, మానవునిలో స్వాభావిక సామాన్యరూప ద్వంద్వవ్యక్తిత్వము పరిణమించును. బాహ్యప్రపంచ సంబంధముల నాతడు, స్వాభావిక వ్యక్తిత్వమును మరుగుపరచి, సామాన్య వ్యక్తిత్వమును ప్రదర్శించి, నాగరికునివలె జలామణిని పొందియుండును. అందుచే నీవిధానమున Civilization may thus make him smart, clever, and pretentious, but not truly refined. It makes him civil but not good [7] నాగరికత యతని, చురుకుదనమైన వానిగను, తెలివిగల వానిగను కపటునిగను చేయగల్గునుగాని, యథార్థమున సంస్కారవంతునిగ చేయజాలదు

అట్లైన నాగరికత సంస్కృతి పదముల కర్థము ఏమి? అవి ఏకార్థకములా అన్యార్థకములా యను ప్రశ్న యుదయించును. అవును. వానికన్వయములు అన్యత్వముగలిగి, అయినను స్వాపేక్షికములై యొప్పారును. కాన వీని యవ్వయ వ్యత్యాసములు గమనార్హములు. Mathew Arnold మాత్యూ ఆర్నాల్డు అభిప్రాయమున సంస్కృతియన, 'Sweetness and light' మధురత్వవికాసములు, Schiller షిల్లరు తాత్పర్యమున, grace and dignity లాలిత్య గౌరవములు. కొందరు సంస్కృతీ

7. Sri Dherendranath Roy : The Spirit of Indian Culture, p. 28, 29

నాగరికతలకు విభేదమునే చూడరు. Aristotle ఆరిస్టోటలు భావమున, a particular civilization is the matter whose form is its culture [8] సంస్కృతీరూపమునకు నాగరికత ప్రత్యేక వస్తువు. అనగా పుష్పమున సుగంధమువలె నాగరికతకు సంస్కృతియని అతని యుద్దేశ్యము. అందుచే సంస్కృతి వివిధజాతులకు, బుష్పంబుల ననుసరించి పరిమళ వ్యత్యాసము గలుగుచందము, మారుచుండును. నాగరికతా సంఘమునుండి యుద్భవించిన ప్రత్యేకతత్వమే సంస్కృతియనియు ధీరేంద్ర నాథుని తలంపు. It is that intangible yet all-pervasive something in the whole structure of a civilization which seeks to cultivate the inner and the outer life of the people possessing that civilization [8] నాగరికతగల సంఘమున, బాహ్యాభ్యంతర జీవనము నభివృద్ధి పరుప యత్నించు నాగరికతానిర్మాణమున నప్రత్యక్షమై, యయినను వ్యాప్తమై యుండు తత్వమే Culture సంస్కృతి యని అతని గాఢ విశ్వాసము.

ఈ సంస్కృతీనిర్వచన విషయములను ఇంకను దరచి చూచిన పండిత హీరేంద్రనాథ దత్తుడు Culture సంస్కృతీ పదముల వ్యుత్పత్త్యర్థముల గాలించి విదలించెను. Cult + ure అని Nature, Picture, Literature మొదలగు పదములవలె నిదియు నేర్పడినట్లు కానబడును. Cult పదము Latin ల్యాటిన్ భాషలో Cultus పదమునుండి జనితమై, means an organised system of religious worship or ceremonial, [9]

8. Sri Dherendranath Roy The Spirit of Indian Culture, p. 94
9. Dr. Harendranath Datta . The Indian Culture, p. 2, 3

మతసంబంధమైన ఆరాధనా విధానముగ అర్థమగును. కాని యిచట ఆ యన్వయము అసందర్భము. ఆంగ్లపదమైన culture ఫ్రెంచి భాషకు జెందిన Cultura అను పదము ననుసరించి నూచినచో, cultivating అను తాత్పర్యమున బహుపయోగ్యముల బెంచుట కన్వయించును అది అర్థాంతరము నొంది మన స్సును అభివృద్ధి గావించుట యను యర్థము నొందినది. పర్యవసానమున Murray మ్రే పండితుడు ప్రస్తుతార్థము నొసంగి, as the condition of being trained and developed[9] శిక్షణము నొంది పరిణమించుట యను నియమమున దాని రూపొందించెను.

అదేవిధముగ సంస్కృతి పదము, సంస్కృతి శబ్దము సంస్కారశబ్దజన్యముగ గ్రహించి, కృషి శబ్దము, Culture శబ్దమున కన్వయించునని హారేంద్రపండితుని విశ్వాసము. కాని వ్యుత్పత్యర్థము లెన్ని ఎటు లున్నను వ్యవహారమున Culture సంస్కృతీ పదములు ఏకార్థకముగ వాడుకలోనుండుట వాని నట్లె గైకొను టుచితము.

అందుచే బై మీమాంస ననుసరించినచో సంస్కృతి నాగరికతకు బట్టుగొమ్మవలె స్పష్టము. సంస్కృతి చిత్త సంస్కారరూపమున వ్యష్టిమానవునుండి యుత్పన్నమై, అను స్థానయోగ్యమై పరిణమించి, మించి, సంఘమున జొచ్చి, సాంఘికమై నాగరికత యనబడుచున్న దనిన సమంజసము. సంస్కృతి వ్యక్తిగతము, నాగరికత సమష్టిగతము అని స్పష్టము ఈ సంస్కృతీ నాగరికతలు పరస్పరాశ్రయములై, సంస్కృతి

9 Dr. Harendranath Datta The Indian Culture, p. 2, 3

నాగరికతను గలిగించుచుండ, నాగరికతయు సంస్కృతీ పరుల నభివృద్ధిపరచి, నాగరికతను సుదృఢము గావించుకొనును. కావున, నాగరికతయొక్క శ్రేష్ఠత్వము, బాహ్య పరికరాభి వృద్ధియు భౌతికసుఖప్రాప్తియుగాక, లలిత సద్గుణసంపత్తితో నలంకృతులైన మహాత్ముల నొదరిని బొందియున్నది అను విషయమున గలదని గ్రాహ్యము కేవలము మహాత్ములను మాత్రముగాక, సంఘజీవన సౌలభ్యముకొరకు, నిరంతర పారమార్థికతత్వ సముపార్జనల సాధనముకొరకు అవసర మైన భౌతిక సంపదలకొరకు, మూలకారణమైన ఉత్తమ పురుషుల నెందరి నా నాగరికత జనింపజేసినదియు గమనార్హము. మానవుని జీవితనౌక విశ్చలముగ ప్రయాణింప, మహాత్ములగు ఋషిపుంగవులు పట్టినసానమున నెంత ప్రయో జనకారులో అటుల ప్రభుత్వస్థితుల యోధులు, ప్రభువులు, శాస్త్రవేత్తలు, పాలకులు, సిద్ధులు, జ్ఞానులు, అవతారపురుషు లును జీవునికి పరమేశ్వరసాధన కుపయుక్తులు అందుచే నాగరికత, సంఘవ్యవస్థయొక్క శ్రేష్ఠత్వములు బైవిధముల గల మహాపురుషుల నాదర్శోపాయముగ నెందర జన్మింపజేసి బరిణమింపజేసి సంస్కృతిని బెంచి, నాగరికతను వికాసమొన రించుటయం దాధారపడియున్నది! పౌరుల భౌతిక జీవితము నుండి అభౌతికమునకు దోడ్కొనిపోవు నాగరికతయే నాగరికత గాని వేరొండుకాదని గమనార్హము. జీవుని దేవునిగ మార్పు గావించునదియే సంస్కృతిగాని అన్యము కాదు. అందుచేత మానవపరిణామ నిశ్రేణిపై అలెగ్జాండరు చక్రవర్తినిగంటె గౌతమబుద్ధుని ఉన్నతస్థానమున నుంచి, అదియే సర్వమానవా

దర్శముగ సోదరి నివేదిత వచించియున్నది. అట్టి మహోత్కృష్ట దర్శమును ఆమూలాగ్రముగల భారతీయ సంస్కృతిని ఆమె సంస్తుతించుచు, దాని అజేయత్వమును నుగ్గడించుచు, ఆ సంస్కృతి యువకుల ప్రజ్ఞా యత్నములచే గాని, అన్యజాతి సంపర్కముచేగాని విరూపము నొందు సంస్కృతీ విప్లవ భయము దానికి కాసంతయు లేదని వక్కాణించియున్నది ఎందుచేత? For the effort of Eastern civilization has always been to the solitary end of moralizing the individual, and in this way it deffers essentially from Western systems of Culture, which have striven rather for the most efficient use of materials [10] వ్యక్తియొక్క నైతిక వికాసమునకై సదా ప్రాన్నాగరికత కేంద్రీకరించు చుండును. అది యీవిధముగ భౌతికవస్తువుల సమర్థముగ నుప యోగింప గృషిసల్పు పాశ్చాత్య సంస్కృతీసిద్ధాంతముకంటె ముఖ్యముగ విభిన్నము అనియు నా విషయమునే ప్రాక్పతీచీ సంస్కృతీవిధాన పరిశీలనాప్రజ్ఞ చే నొక్కివక్కాణించినది.

త్రివిధ సంస్కృతి

ఈ విషయమును సౌరభము చతుర్థ సంపుటమున భారతీయసంస్కృతిని త్రివిధముగ విభజించి, లౌకిక ధార్మిక పారమార్థికములుగ వివరించియున్నది. ఎందరు అలౌకికానంద పీయూషాస్వాదనారతులగు మహాఋషీశ్వరుల ననాదికాలము నుండి భారతి సృజించి పెంచి ఆనందించి పారమార్థిక సంస్కృతీ సంపదను విశ్వవ్యాప్తముగ మానవకోటి కందించి

10. Sister Nivedita The Web of Indian Life, p 114

యున్నదో, అటులే ఆమహాతల్లి, మానవప్రవృత్తుల నియమ బద్ధము గావించు ధర్మోద్ధారకుల స్మృతికర్తలనుగూడ నిర్మించి సంఘమును శాసించి, నియమించి కట్టడి చేయగల్గినది. అదే విధముగా నాదేవదేవి యీభూమండలమున భౌతికసంపదను మానవుడు సంపూర్తిగ నుపయోగించుకొని, సుఖమును అందుండి పిండి, ఆస్వాదించి అనుభవించుటకు దగు భౌతిక శాస్త్రముల నెలకొల్పి, తజ్ఞుల గలుగజేసి, భరతఖండమును OPHER బంగారుభూమిగగూడ గావించియున్నది. ఈవిషయ ముల నా సంపుటియందు వివరముగ గాంచియున్నాము.

అదేవిధముగ సాంఘిక రాజకీయ వ్యావహారిక పాలక ధర్మముల గాలానుగుణ్యముగ ధర్మశాస్త్రవేత్తలగు మన్వాది స్మృతికర్తలచేత నియమింపజేసి, ప్రపంచమున సర్వదేశముల కాదర్శ ధర్మదేవతనుగ భారతదేశమును ఆ సంస్కృతీమతల్లి కావించియున్నది.

ధర్మనిబద్ధులై జీవితమును బుచ్చుమాత్రమున దుఃఖ నివృత్తి పరమానందప్రాప్తి సంఘటిల్ల నేరదను సత్యము నారసి, సర్వమానవాభ్యుదయ కారకమైన ఆధ్యాత్మిక శాస్త్ర ముల నుపనిషచ్ఛాస్త్రరూపమున అలౌకికానందతన్మయులగు మహర్షిపుంగవులచే స్మరింపచేసి, ముముక్షువులకు నాలకింప జేసి, బోధించి పారమార్థికదృక్పథమును బెంపొందించి, ఇహ పర సుఖలాలసత్వమును దూరముగావించి, స్వస్వరూపానంద ధామప్రాప్తినాధనము నుపదేశించి, అగణిత ముముక్షువులకు మార్గగామియైన దీ సంస్కృతి.

ఈత్రివిధసంస్కృతీ స్వరూపనిర్ణయమున్నకై అవిస్పష్ట సూత్రరచనముతో దృష్టిగాంచక, సవివరణ సోదాహరణ పీఠికలగ్రంథముల మహర్షిచంద్రులచే రచింపజేసి పురాణేతిహాస రూపమున నీసంస్కృతియే ప్రసాదించినది. వేదోపనిషత్తుల నవగాహనము చేసికొనుట నెల్లరకు సాధ్యము కాకుండుటచే, 'ఇతిహాస పురాణాభ్యాం వేదం సముపబృంహయేత్। బిభేత్యల్పశ్రుతా ద్వేదో మామయం ప్రతరిష్యతి॥' (మహాభారత. ఆ. 1.267) ఇతిహాసపురాణముల గొని వేదార్థములను విశదీకరించునది. ఏలయన, నన్ను ఈతడు అపార్థము గల్పించి వంచించునని అల్పజ్ఞులనుండి వేదము భయమొందుచున్నది అను చందము వేదార్థనిర్ణయమునకు దద్వివరణరూపములైన పురాణాదికము అత్యవసరము.

ఆపురాణములును, సర్వప్రపంచమున సకలమానవ ప్రవృత్తులకు ఆధారములై వాని నెత్తిచూపుచు, వానియాదర్శములు సూచించుచు, దరుణోపాయమును సోదాహరణముగ దెల్పియున్నవి. అందుచే నీపురాణాదులు శివకేశవ శక్త్యాది వివిధారాధ్యదేవతా సంస్తుతులను గావించి, వివిధరీతుల ఆయా దేవతా ప్రాశస్త్యముల నుగ్గడించి, వారి భక్తరక్షణా విధానములగూడ వివరించి యున్నవి. కాన పురాణములు శైవ, వైష్ణవ, శాక్త, గాణాపత్యమొదలగు దేవతాపరములై అఖిలవిధముల సర్వతోముఖములై, సకలప్రపంచ ముముక్షుకోటి కుపయుక్తములై యొప్పారుచుండుట భారతీయసంస్కృతీ

విశాలతాత్పర్య నిదర్శనము. యథార్థమున What philosophy by itself could never have done for the humble, what the laws of Manu have done only in some small measure for the few, that the Epics have done through unnumbered ages and are doing still for all classes alike[11] తత్వశాస్త్రము స్వంతముగ సామాన్యులకొరకు జేయజాలని కార్యము, మనుధర్మశాస్త్రము అల్పసంఖ్యాకులకు గొలదిగ జేయగలిగినపని, అనేకయుగములనుండి, నిఖిల తర గతులవారికి నేటికిని ఇతిహాసాదులు గావించుచున్నవను సోదరి నివేదిత వాక్యములు సత్యములు, సామాన్యప్రజానీకమునకు అవి కల్పవృక్షములుగదా? శాంతి సంధాతలు గదా! ఆదర్శ ప్రాయములు గదా!

మ హా భా ర త ము

అందు 'బంచమ వేదము'ని సుప్రఖ్యాతమై, భారత సంస్కృతికి విశ్వకోశమని ప్రశస్తిగల్గిన మహాభారతము శివ కేశవాది విభేదమునుగానక సాంఖ్య, యోగ అద్వైతాది తాత్త్వికవ్యత్యాసముల విభిన్నదృష్టి గాంచక, సర్వసమన్వయ మూర్తియై సర్వ సంస్కృతీ పాదపమును నిలయమునునై వెలు గొందుచున్నది. It is really the Mahabharata that is one of the outstanding books of the world It is a colossal work, an encyclopedia of tradition and legend[12] మహాభారతము అఖిలప్రపంచ గ్రంథములలో నొక అద్భుత గ్రంథము. అది యొక బ్రహ్మాండగ్రంథమై సంప్రదాయము

11 Sister Nivedita The Web of Indian Life. p. 113

12. Pandit Jawaharlal Nehru Discovery of India, p. 109

లకును, ప్రాచీన గాథలకును, ఒక విశ్వకోశము అని పండితు నెల్లరూ వాక్యములు. మహాభారతమున, అంతియగాక, అందు అంత్యమున వివరింపబడిన మహాయుద్ధము, కేవలము అన్న దమ్ముల పోరాటముకాక, The war of the Mahabharata itself represents the apparent exhaustion of Vedic inspiration at the end of the first period, and the restoration of prestine vigour by force of Krishna's personality [13] మహాభారతయుద్ధము, అతిపూర్వ వైదిక ప్రాభవము సన్నగిల్లుటయు, శ్రీకృష్ణమూర్తియొక్క శక్తిచే దాని బునరుద్ధరించి పరిశుద్ధస్థానమున నుంచుటను దెలుపుచున్న దని సోదరి నివేదితయొక్క పలుకులు

అందు భారతీయ త్రివిధసంస్కృతీ మహిమ విస్పష్టముగ నిరూపింపబడి, తదనుగుణ మహావ్యక్తుల జారిత్రాత్మకముగ జూపించి, అఖిల ప్రపంచమును జతుర్ముఖునివలె బరాశరుడు చిత్రించెను అందుచేత నీమహాత్ముని శాస్త్రములు 'అచతుర్వదనో బ్రహ్మా ద్విబాహూ రపరో హరిః। అఫాల లోచనశ్శంభు ర్భగవాన్ బాదరాయణః॥'అనియు నిర్వచించినవి. 'జ్ఞానశక్త్యవతార'మని వాచస్పతి మిశ్రుడును, 'జీవన్ముక్తో జితిమనా వ్యాసః' అని యోగవాశిష్ట రామాయణమును, He is an intellectual power but nothing else [14] అతడొక ధీశక్తిస్వరూపముగాక అన్యముగాదని మాక్సు ముల్లరుమహాశయుడు, 'ప్రజ్ఞానిధి'యనియు ననేకులునానేకరీతుల గొనియాడియున్నారు ఆతని సృష్టి అమోఘము, అద్భుతము

13 Sister Nivedita The Web of Indian Life, p. 156
14. Prof. F Max Muller The Six Systems of Indian Philosophy, p. 116

అపారము. కేవలము కురుపాండవవిరోధము నాధారముగ గొని, అనాదికాలగత హైందవసంప్రదాయముల, నందందు సందర్భానుసరణి జేర్చి, ఉపనిషత్పురాణేతిహాస స్మృతిశాస్త్ర ములు జోడించి, యీ మహాగ్రంథము నాతడు నిర్మించుట అమానుషము. నాటనుండి నేటివరకు ఈగ్రంథప్రభావము జన సామాన్యమున నిరంతరము ఆశ్చర్యకరము.

భీష్ముడు

మరియు నీమహాభారతమున, నితర పర్వముల బహుళ ముగ నెన్నియో ధార్మిక పారమార్థికవిషయములు గోచరించు చున్నను, నీబృహద్గ్రంథమున మూలపురుషులును, ఆదర్శవంతు లైన శ్రీకృష్ణ భీష్మ పితామహుల ఉపదేశామృతము యుద్ధ కాండమున బొధింపబడినది. యుద్ధప్రాంతమున శ్రీకృష్ణుడు సర్వలౌకికముల కతీతమైన తత్త్వశాస్త్రమును అర్జునునికి బోధింప ఘోరయుద్ధమును నడిపి అజేయుడై యుండియు, గాల కర్మములకు లొంగి, గాయపరుపబడి శరతల్పగతుడై, ఉత్త రాయణ పుణ్యకాలమునకై నిరీక్షించుచున్న భీష్ముడు యుద్ధానంతరమున శ్రీకృష్ణుడు పనుపున నేతెంచి యర్థించిన పాండవపుత్రులకు దివ్యోపదేశముల గావించుచు, అభౌతిక సత్యాంశముల దెల్పి, ప్రాపంచిక నశ్వరత్వముల స్పష్టపరచెను. గురుస్థానము వహింప నీ శ్రీకృష్ణ భీష్ములు మహాభారతమున నేత్రద్వయము. రణముననున్నను వారిదృష్టులు ప్రపంచోప శమ ప్రవృత్తములు త్రివిధ సంస్కృతి సర్వము వీరిరువురిలో సర్వవిధములుగ సమన్వయము. In Bhishma, we have the

creation of a people who have already learnt to regard detachment as a necessary element of moral grandeur [15] నైతికప్రతిభ తత్త్వమున కవసరముగ విరాగ మును బూర్వమే గుర్తించిన మానవసంఘ కల్పనము భీష్మ నిలో మనకు గలదని సోదరి నివేదిత వాక్యము మహాభారత మున భీష్మని పాత్రయు, రామాయణమున సీతామహాసాధ్వి పాత్రయు అద్భుతమును, అపూర్వము, అసమానము అనియు నామె తెలిపియున్నది ఆమూర్తిలో ప్రబుధమమునుండి రణమున శరీరత్యాగ మొనరించు పర్యంత మెంతటి మహా త్యాగ మిమిడియున్నది! మరణశయ్యనుండియు, శారీరక బాధ కతీతుడై ఎట్టి మహోపదేశముల భాండవుల కా మహాత్ముడు బోధించెను!

శ్రీకృష్ణుడు-మహాభారతము

అదేవిధముగ మహాభారతమున శ్రీకృష్ణపాత్రయు నమేయము. ఆతని కాతడే సాటి సర్వవిధముల అఖిల సందర్భ ముల, ఎల్లవేళల సర్వత్ర నాతడు మహాభారతమున గోచ రించుచు దన ప్రాభవము నెల్లెడల ప్రబదర్శించుచు అంతట దానై అంతయు దానయై విరాజిల్లును. అయ్యును, ఆ యా ఘట్టముల సామాన్యులవలె మునింగి రాగద్వేషాది గ్రస్తుడుగాక, సర్వా తీతుడై పద్మపత్రోదకమువలె అంటి అంటనివాడై వ్యవహ రించును. అట్టి మహాద్భుత జీవనవిధాన రహస్యమున, యుద్ధ ప్రారంభమున అర్జునుడు శోకసంవిగ్నమానసుడై చతికిలబడ శ్రీకృష్ణు డుపదేశించెను. అదియే గీతాశాస్త్రము నాబడు

15. Sister Nivedita The Web of Indian Life, p 108

చున్నది. అది మహాభారతమునకు మాత్రము గాక, సర్వ భారతీయ శాస్త్రముల కలంకారమై, విశ్వమునకు దలమానికమై ముముక్షుకోటి కాశ్రయమై విరాజిల్లుచున్నది In a very real sense, to understand it is to understand India and the Indian people [16] యథార్థముగ దాని గ్రహించుటయన హిందూదేశమును భారతీయులను అవగాహనము గావించు కొనుట యగును. భగవంతుడైన శ్రీకృష్ణ పరమాత్మచే బోధింపబడినదిగాన భగవద్గీతయనియు, తరుణోపాయమగు భాగవతధర్మమును బోధించుటచే భగవద్గీతయనియు దాని ప్రాశస్త్యము దాయనిభాగమున గలత లేర్పడి, అంశులకు గూడ సుయోధనాది కౌరవబృందమయొక్క అసూయ కారణముగ నేర్పడిన కలహమున శ్రీ కృష్ణభగవాను డుచితరీతి నిరువురి శ్రేయోభిలాషియై, ఒకవిధమైన సమన్వయమునకు ప్రయత్నించి గావించియు బరాజితుడై యుద్ధము తప్పనిసరి యగు కాలమునకు సైన్యములు గొనవులకును దా బొండవులకును జెంద దీర్మానించి, యుద్ధమున చా విల్లు ధరింపకుండ తటస్థముగ నుండి, అర్జున సారథ్యము వహించి యుద్ధమున ముంచునకు నేతెంచెను రథికుడైన అర్జునుడు పాపభీతి హృదయము నావరింప జింతించి, రథమునుండి తిరోగమింప సంసిద్ధుడగుటచే శ్రీకృష్ణు డీ విషమ సమయము నూతగ గైకొని, అతనిని ధైర్యోత్సాహముల సుద్ధరింప ప్రారంభించి, క్రమముగ దీన, హృదయస్థితమగు పారమార్థిక విషయ ప్రవచనమునకు జారి అర్జునునికి ఇహపరసార్థకమగు తత్త్వోపదేశము గావిం

16. Sister Nivedita The Web of Indian Life, p, 213

చెను. యుద్ధరంగమున వేదాంతబోధ యసందర్భమైనను యీ గురుశిష్యులిరువురు యీవిషయముల నిష్ణాతులగుటచే ఆధ్యాత్మిక విషయములగూడ జర్చించి, ప్రపంచమున కనుసంధించి, సమన్వయించి ఉభయతారకసమన్వయము గావించి యుండిరి. అదియే భగవద్గీతాశాస్త్రముగ ప్రఖ్యాతి.

అందు లౌకికధర్మవివరణ పాలనాది విషయములేగాక కర్మ భక్తి జ్ఞాన మార్గములుగూడ వివిధరీతుల వివరింపబడి, అన్నింట సమన్వయింపబడి, పరమైన నిర్మోహస్థితి నొందుటకు సులభతరమార్గ ముపదేశింపబడినది. మరియు, బాల కృష్ణునివలె ముందుగోచరించు ఆశ్రీకృష్ణుని యథార్థ స్వరూపము విశ్వరూపముగ బరిణమించి, అర్జునునికి, అతని ముఖమున లోకమునకు దిగ్భ్రాంతి గలుగజేసినది శ్రీకృష్ణుడు సామాన్య దృష్టికి గోచరించు మానవమాత్రుడుగాక, అసాధారణత్వమున కెగసి, సర్వప్రపంచాతీత విశ్వాధారక మహాతత్త్వముగ నందు ప్రబదర్శింపబడెను. ఈవిధముగ భాగవత మహాభారతాది గ్రంథముల నింతవరకు జిత్రింపబడిన శ్రీకృష్ణుని స్వరూప యాథార్థ్యము యిచట రూఢిపరుపబడినదై ఎల్లర సంశయవిచ్ఛేదకముగ జూపింపబడెను. అందుచే గీతాశాస్త్రము సర్వేతర గ్రంథములకంటె శ్రీకృష్ణపరమాత్మని సత్యస్వరూపమును స్పష్టపరచి, అతని అమానుష బోధనావిధానమును, సర్వ వేదాంతశాస్త్ర వైదుష్యమును ప్రకటపరచి, అతడు కేవలము అవతారపురుషు డగుటయేగాక, సర్వోత్కృష్ట గురుకులనాథు డనియు విదితము చేయుచున్నది. ప్రపంచచరిత్రముల నెంత నన్వేషించినను యాతనిబోలు గురువరేణ్యు డరిది యని

బోధపడును. శిశిర కుమార ఆచార్యుని నుడి ప్రకారము, Sri Krishna - a unique figure in the history of human evolution.... He represents an unparalleled harmonisation of the salient strands of all forms of past spiritual culture and exalted it not only to a very high plane of universal vision, but also to a mighty effectuation [17] శ్రీకృష్ణుడు, మానవపరిణామమున నొక అద్భుతమూర్తి. పూర్వాధ్యాత్మిక సంస్కృతియం దఖలరూపముల ప్రబుద్ధ తాత్పర్యముల నతులసమన్వయమే ఆతడు. దాని నతడు సర్వోన్నత విశ్వతోముఖస్థాయికి నధిష్ఠింప జేయుటయేగాక, అద్భుత ప్రభావవంతముగ నొనరించెను. అద్వైతుల పరబ్రహ్మమే భక్తులకు శ్రీకృష్ణభగవానుడై యవతరించెననియు గాఢవిశ్వాసము. అదియు ప్రబుద్ధము. అట్టి పరిపూర్ణావతారుని సంపూర్ణముగ గ్రహించుట మానవశక్తి కతీతము. కావున 'అనేక జన్మసాహస్ర తపోధ్యానసమాధిభిః। నరాణాం క్షీణపాపానాం కృష్ణే భక్తిః ప్రజాయతే॥' అనేకజన్మ సహస్రముల తపోధ్యాన సమాధులచే క్షీణపాపులైన నరులకు శ్రీకృష్ణునందు భక్తి జనించును.

శ్రీ కృష్ణుడు - భాగవతము

ఈవిధముగ శ్రీకృష్ణుడు మహాభారతమును ఆవరించి దాని బునీత మొనర్చుటయేగాక, 'సర్వవేదాంతసారం యద్బ్రహ్మభాగవత ముచ్యతే। తద్రసామృతతృప్తస్య నాన్యత్ర స్యాద్రతిః క్వచిత్॥' (భాగవత. 12 13 15) శ్రీభాగవతము సర్వ

17. Prof. Sisir Kumar Mitra The Vision of India, p. 15

వేదాంతసారము నాబడినది. దాని మాధుర్యరసముల క్రొలి తృప్తినొందినవాని కింక నెక్కడను సంతుష్టిగానుపింపదుఅనియు, 'నిమ్నగానాం యథా గంగా దేవానా మచ్యుతో యథా। వైష్ణవానాం యథా శంభుః పురాణానా మిదం తథా॥' (12. 13.16) అనియు నుతింపబడిన శ్రీమద్భాగవత మహాపురాణము గూడ శ్రీకృష్ణ లీలావిభూతితో నిండి నిబిడీకృతమై భక్తిజ్ఞాన తన్మయత్వమున ముంచివైచును. ఎందుచేత? 'నిగమకల్పతరో ర్గళితం ఫలం శుకముఖాదమృతద్రవ సమ్మితం। భాగవతం రసమాలయం' (భాగవత. 1.1 3) 'వేదకల్పవృక్షవిగలితమై శుక, ముఖసుధాద్రవమున మొరసియున్న భాగవతపురాణ-' (ఆం భాగ 1.37)ము, 'వరగోవిందకథాసుధారస మహోవర్షో రుధారాపరం, పరిలంగాక బుధేంద్రచంద్ర యితరోపాయాను రక్తిం బ్రవి, స్తరదుర్దాంతదురంత దుస్సహజ నుస్సంభావితా నేక దు, స్తరగంభీర కరోర కల్మషకనద్దావానలం శారునే' (ఆం భాగ. 1.49) అనుచందము, 'వాసుదేవకథా ప్రశ్నః పురుషాం స్త్రీన్ పునాతి హిం। వక్తారం పృచ్ఛకం శ్రోతృాం స్తత్పాదసలిలం యథా॥' (భాగవత 10 1.16) 'విష్ణుకథారతు డగు నరు, విష్ణుకథల్ సెప్పు నరుని వినుచుండు నరున్, విష్ణు కథా సంప్రశ్నము, విష్ణుపదీజలము భంగి విమలుం జేయున్' (ఆం.భాగ.10.13) అనురీతి భాగవతగ్రంథము శ్రీగోపాలకృష్ణ అమానుష అగోచర లీలావిభూతిని బ్రదర్శించి, తాబునీతయై వక్త శ్రోత పృచ్ఛకులగూడ బవిత్రుల నొనరించుచున్నది. అందును దశమస్కంధమున వర్ణింపబడుబోవు శ్రీగోవింద స్వరూప గ్రహణసామర్థ్యప్రాప్తి ముముక్షువులకు గల్పించు

సదుద్దేశ్యమున బూర్వ స్కంధనసకమును ప్రహ్లాద, గజేంద్ర మార్కండేయ ధృవాది అసంఖ్యాక భక్తవరేణ్యుల కథావిశే షములచే నింపి, సాధకహృదయముల నున్నతిఖమొనర్చి శ్రీకృష్ణకథావర్ణనము జేయబడినది. అట్లుగానిచో శ్రీగోపాల చూడామణితత్వము అవాఙ్మానసగోచరమై యెప్పారియుండెడి దేమో! ఈవిధముగ గాలాంతర వైష్ణవమునకు అధినాథుడై, ఆరాధ్యుడై సర్వహృదయముల నాకర్షించు శ్రీగోపాలకృష్ణ పరమాత్మ యీ పురాణముల మాత్రముగాక, విష్ణుపురాణ హరివంశాదులందును ఉపనిషత్తులందును సంస్తుతింపబడి అతని లీలాకథనము గావింపబడియున్నది. శ్రీనందకిశోరుడు మన భారతీయసంస్కృతి కొక శిరోభూషణము అతనిలో ఆ యస మాన సంస్కృతి పర్యవసాన మహాభాగ్యము నొందియున్నది.

శ్రీరామచంద్రుడు - సీతాదర్శము

అదేవిధముగ శ్రీరామచంద్రమూర్తియు గేవలము వైష్ణవుల కేగాక సర్వజనసంఘమునకు సర్వాదర్శమూర్తి. వైష్ణవులకు ముఖ్య ఆరాధ్య స్వరూపము. ఆ మహనీయ మూర్తి ప్రజాసౌఖ్యమును మనమున నుంచి, ఎంత త్యాగము చేయలేదు అందుకొరకై రాజ్యమును, స్వీయ సుఖముల మాత్రమే కాలదన్నుటగాక, పర్యవసానమున, అమాయక సాధ్వీమతల్లి సీతనుగూడ ద్యజించి త్యాగపర్యవసానము నందు కొనెను. బాహ్యమునకు త్యాగము, దుఃఖభూయిష్ఠముగ స్థూలదృష్టులకు గోచరించినను సత్యమారయుచో ఆ త్యాగ రతుల కానందమే బాహ్యాభ్యంతరముల నాట్యము సల్పును.

ఆట్టివారి ఆదర్శమే చిరస్థాయిగ లోకమున నిలచి, యుగముల పర్యంతము వారి పూజనీయులనుగ నొనరించును. ఆ విధానము నవలంబించి, ఆదర్శ రాజ్యపాలనకియా లాలసత్వమున స్థిరుడై శ్రీరామచంద్రు డుండుటచే నాతని రాజ్యము 'రామ రాజ్య' మై నాటికి నేటికి ఆదర్శప్రాయమై ప్రకాశించుచున్నది. ఆతని ఆదర్శము సర్వతోముఖము, సర్వోన్నతము, సర్వ శ్రేష్ఠము. ప్రభువుగ, భర్తగ, సోదరుడుగ, పుత్రుడుగ, యోధుడుగ, విరోధిగ మొదలుగాగల సర్వవిధ ప్రపంచసంబంధ ముల నా రాజేంద్రుని బరిశీలించినచో, నాతని కాతడె సాటియై అద్వితీయుడై సర్వాతీతగగనవిహారము అతడు సల్పుచుండును. ఆతడు సర్వస్థితులనున్న సాధకలోకమునకు చూడ్డదర్శకుడు. బ్రహ్మచర్యాది తురీయా శ్రమములవరకు నున్న మానవులకు, బాలత్వమునుండి వృద్ధులగు స్త్రీ పురుష జనములకు అతని చారిత్రము ఒక చుక్కాని.

ప్రాతఃసంధ్యారాగమున కన్యామణులు ఆతని దివ్య విగ్రహమునుంగు దీపికను వెలిగించి, కరముల జోడించి, నమత్వము మూర్తీభవింప నైహికాముష్మిక సుఖప్రాప్తికై ప్రార్థించెదరు. ఈ విషయమును దిలకించిన సోదరి నివేదిత వచించురీతి Absorbed in her worship of the Feet of the Lord, the little girl sits for hours in her corner, praying, 'Make me a wife like Sita!' Give me a husband like Rama! [18] ప్రభుచరణారాధన తత్పరయై చిన్నకుమారి, గంటలకొలది తన గదిలో నాసీనయై, భక్తితో 'నన్ను సీత

18. Sister Nivedita The Web of Indian Life, p. 111

వంటి భార్యగ జేయుము' రామునివంటి భర్తను నా కొసం గుము' అని ప్రార్థించును. వివేకానందుని వాక్యములలోగూడ Rama, the ancient idol of the Heroic ages, the embodiment of truth, of morality, the ideal son, the ideal husband, the ideal father, and above all, the ideal king,..[19] శౌర్యవంతకాలముల ప్రాచీన ఆదర్శమూర్తియైన రాముడు సత్యధర్మస్వరూపుడు, ఆదర్శపుత్రుడు, ఆదర్శనాథుడు, ఆదర్శ జనకుడు, అన్నింటికంటె ఆదర్శప్రభువు. And what to speak of Sita ? You may exhaust the literature of the world that is past, and I may assure you, that you will have to exhaust the literature of the world of the future, before finding another Sita [19] ఇక సీతనుగూర్చి ఏమి వచింపగలము? ప్రపంచ ప్రాచీన వాఙ్మయమును గాలింపుడు. మరియొక సీతను గాంచుటకు బూర్వము మీరు ప్రపంచము యొక్క భవిష్యచ్చారిత్రమును సైతము జూడవలసి వచ్చునని నేను నిర్ధారణముగ దెలుపుచున్నాను Sita is unique; that character was dipicted once and for all [19] సీత అద్భుతము, ఆమె స్వరూపము ఒక్కపర్యాయమే నిర్మింపబడినది. అంతియగాక There may have been several Ramas, perhaps, but never more than one Sita! She is the very type of the true Indian woman, for, all the Indian ideals of a perfected woman have grown out of that one life of Sita; and here she stands these thousands of years, commanding the worship of every man,

19. Swami Vivekananda The Complete works, Vol. 3 p. 255

woman, and child, through out the length and br adth of the Aryavarta [19] అనేక రాము లుండనగును గాని ఒక్క సీతకంటె నెక్కువ యుండజాలరు. పరిపక్వ నారీరత్నముయొక్క భారతీయాదర్శములు సీతనుండి యుద్భవించి యుండుటచే, నామె భారతీయ లలనామణులకు మహాదాదర్శము, సంపూర్ణ ఆర్యావర్తమునం దఖిల స్త్రీ పురుషులనుండి, బాలబాలికల నుండి, పూజల గైకొనుచు యీ అసంఖ్యాక సహస్ర వత్సరములనుండి ఆమె భారతావని స్థిరముగ నిలచియున్నది. There she will always be, this glorious Sita, purer than purity itself, all patience, and all suffering --. She is the ever - chaste and ever-pure wife, she, the ideal of the people, the ideal of the gods, the great Sita' our national God, she must always remain [19] పవిత్రత కంటె బవి తమై, క్షమాస్వరూపమై, కష్టనికరమై యుండు కీర్తివంతియగు సీత శాశ్వతముగ నుండును ఆమె సదా పవిత్రయై సాధ్వీమణియైన సతియై, ప్రజలకాదర్శముగ, దేవత లకు ప్రమాణముగ సర్వోత్కృష్ట సీతాదేవి, మన జాతి కధిదేవతగ నిరంతరము నిలచును మరియు, All our mythology may vanish, even our Vedas may depart, and our Sanskrit language may vanish for ever, but so long as there will be five Hindus living here, even if only speaking the most vulgar patois, there will be the story of Sita present [19] మన పురాణములు అదృశ్యమగునుగాక, వేదములు దూరమగునుగాక, శాశ్వతముగ మన సంస్కృత భాష అంతరించునుగాక, ఎంతకాలము అయిదుగురైన

19. Swami Vivekananda The Complete Works, Vol. 3, p. 255

హిందువు లిచ్చట నుందురో, వారెట్టి నీచభాషను సంభాషించుకొనుచుండినను అచట సీతా చారిత్రముండును. నా మాటలాలకింపు డని వివేకానందస్వామి యథార్థ వచనములు.

ఆవిధముగ శ్రీసీతా రామచంద్రులు penetrate to every part of the country, every class of society, every grade of education [20] దేశమున నలుమూలలను, వివిధ సంఘ స్థానములను, సర్వవిద్యా సోపానముల నంతర్గతమై యున్నారు. అందుచేత Great as the Ramayana is as an epic poem, and loved by the people [21] రామాయణము గొప్ప ఇతిహాసమై ప్రజానీకముచే ప్రేమింపబడుచున్నది.

ఇదేవిధముగ శాస్త్రములు గాలించిన, శ్రీరామ, శ్రీకృష్ణ, సీతా, భీష్మాలవంటి ఆదర్శ మహావ్యక్తులెందరో కానుపించెదరు కాని, శ్రీసీతా, రామ, కృష్ణుల ఆదర్శము, ఆకర్షణము, అద్భుతము, వ్యాప్తము, ఆరాధ్యము. అద్వయ స్థానమును వా రలంకరించి, యీవదాభారతీయ ప్రజాకోటి హృదయముల నావరించి, నియమించి, సర్వభారతీయ మహా సంస్కృతినిర్మాణమునకు అనిర్వాచ్య నిర్మాతలుగ నేర్పడుట భారతియొక్క అదృష్టము. వారి మహాదాదర్శము భారతికి మాత్రమే అన్వయింపక, సర్వవిశ్వమానవులకు సమన్వయముగ గాంచనగును. వారిలో బూర్వము నిర్వచింపబడిన త్రివిధ సంస్కృతియు మేళవించి సర్వాదర్శముగ ప్రకాశించుటయు గమనార్హము.

20. Sister Nivedita The Web of Indian Life, p. 113

21. Pandit Jawaharlal Nehru Discovery of India, p. 109

అవతారతత్త్వము

ఇట్టి సర్వవిధ సంస్కృతీ యాదర్శమును ప్రబదర్శించి, సంఘము నొక్కసారిగ అత్యుత్తమస్థాయికి బరిణమింపజేసిన మహాపురుషులే భగవదవతారమూర్తులని ప్రశస్తము శ్రీగీతా శాస్త్రమున శ్రీకృష్ణపరమాత్మచే వచింపబడినట్లు 'యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత। అభ్యుత్థాన మధర్మస్య తదాత్మానం సృజామ్యహం॥' (4 7) ఎప్పుడెప్పుడు ప్రపంచమున ధర్మహాని ఏర్పడి, అధర్మాభివృద్ధి జరుగునో, అప్పుడు నన్ను నేనే సృజించుకొని భూమి నవతరించెద ననురీతి బరమాత్మ మానవాకృతి ధరించును. అయిన నా యవతారమూర్తి ఎట్లు ధర్మము నుద్ధరించును? కేవలము ఋషీశ్వరులు, ప్రవక్తలు, మహాపురుషులు, ఆచార్యవర్యులు ప్రబోధించి, ఉపదేశించి తమదగ్గర చేరిన వారినిమాత్రమే యుద్ధరింపగలరు కాని, సంఘక్షేమమునకే యాటంకముగనుండి అపాయకర ముగనున్న మహాశక్తుల రూపాంతర మొనరింపగాని, అవ సరమైన హత మొనరింపగాని శక్తులు కారు. వినువారల, భక్తితో దమ్మి జేరి శ్రద్ధాన్వితులై కృషిసల్పువారలకు మాత్రము వారుపయోగపడగలుగుదురు. కాని, ఆభక్తులను, యింకను తమను, విధ్యుక్తధర్మపాలన కార్యముల నడ్డగించి, హింసించి, బాధించు శక్తులు వీరి కందరానివి

అందుచే బరమాత్మ సాధువులకు బోధింపజాలుటయు ఆదర్శ మగుటయుగాక వారి రక్షణార్థము దుష్టశక్తుల రూప మడంపగలుగు శక్తిసామర్థ్యములతో నరాకృతి నొందుట

యిందు విశేషము. ఆకారణమున శ్రీకృష్ణపరమాత్మ, తరువాతి శ్లోకమున 'పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం। ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే॥' (4.8) అని భగవదవతరణ తాత్పర్యమును స్పష్టపరచెను. సదర్థజ్ఞాన రహితులైన కొందరు పాశ్చాత్య పండితులు, 'వినాశాయ చ దుష్కృతాం' అను వాక్యమును మాత్రమే ప్రధానముగ గైకొని, 'సామాన్యమానవులకేగాక, చక్రవర్తులకుగాని, వీరాగ్రేసరులకుగాని లొంగని మహాశక్తిసామర్థ్యములుగల అజేయదుష్టశక్తుల నడంచుటకొరకై యవతారములుద్భవము. అందుచే అవతారపురుషు లెట నుండిరో ఆదేశము అసాధారణ దుష్టశక్తులచే నావృతము. ప్రపంచమున నేదేశమును గాంచినను, మహాపురుషులు, చక్రవర్తులు, మహాత్ములు కలరుకాని అవతారపురుషులు లేరు. అనగా నాయాదేశముల నవతారపురుషుల ఆవశ్యకతనుగానము. కాని భారతదేశమున అవతారము లెక్కువగ గానబడుచున్నవి. అందుచే నీ పుణ్య భూమి నాబరగు భారతదేశము అత్యంత నికృష్టమై, దుష్టత్వమున కాకరమై, ధర్మవినాశహేతువునై యొప్పారుచున్నది' అని తెలుపగలరు. అవును, దుష్టత్వమున్నచోటనే గదా Police force రక్షణశాఖా సైన్యముయొక్క అట్టహాసములు అని వారివాదము.

కాని యీవాదము యుక్తిదూరము. సత్యమునకు అపసవ్యము అదియే యథార్థమైనచో ప్రపంచమునకే ప్రకాశము నొసంగగల మహాతేజోరూపులై వెలుగొందు అసంఖ్యాక జ్ఞానధనులు భారతికి సంతతిగా నుండజాలరు. అదియే సత్య

మైనచో సర్వసంస్కృతీ నిలయమై సర్వతోముఖ భావసమన్వయ మూర్తియై అనాదికాలసముద్భవయై సర్వ గ్రంథముల కాదిమ గ్రంథమై విరాజిల్లు వేదకల్పద్రుమము భారతియం దావిర్భవించి యుండనేరదు. అదియే నిజమైనచో హిమాలయముల నధిగమించు ఔన్నత్యమున, గంగను మించు పవిత్రతతోడ, అచలముల నతీతించు స్థిరత్వమున, కాలమును ధిక్కరించు సామర్థ్యమున, అవాఙ్మానసగోచర నిర్గుణ నిరాకార బ్రహ్మమును తమ హృదయకుహరముల బంధించి ఆస్వాదించి ఆనందించి 'అహం బ్రహ్మాస్మి' యను పూర్ణప్రజ్ఞకు నెగయగల్గిన సర్వాతీత మహోజ్ఞానుల కాకరము మహాభారతి కాజాలదు!

కాని భారతదేశము వానికెల్ల బుట్టినిల్లు, పెంచి పెద్ద చేయు ప్రేమస్వరూపిణి, మరల నెల్లర కానందమాయియై తన ఆనందరస జలధిలో లయింపజేసికొను అమృతమూర్తి!

అందుచే బై వికటార్థము సత్యము ముమ్మాటికి గానేరదు. ప్రపంచమున శాశ్వతసుఖమును గానక, దాను నిత్యుడై యుండుటచే నీ యనిత్య ప్రపంచములో నిత్యసంబంధ మభావమగుటచే శాశ్వతుడైన పరమాత్మసాంగత్యమే యుచితమని గాఢముగ విశ్వసించి, నిత్యనిరతి తపోనిమగ్నులై బాహ్యాభ్యంతరముల మరచియుండు మునిసార్వభౌముల దన సన్నిధానమునకు జేర్చుకొని పరిష్వంగ సుఖసౌభాగ్యమును వారికొసంగుటకును; అనేకవిధముల ప్రపంచమున దృష్టి గాంచక గురుపరేణ్యులజేరి, తారణోపాయమును గ్రహించి, దీక్షసాధనాయుక్తులై తీవ్రకృషి గావించు ముముక్షులోకము నుద్ధరించు తాత్పర్యము నను ముఖ్యోద్దేశ్యముగ భగవంతు డవతరించును.

అందుచేత గీతాశాస్త్రమున పరిపూర్ణావతారమైన శ్రీకృష్ణుడే అవతారరహస్యమును దెల్పుచు, బ్రీథమతః 'పరిత్రాణాయ సాధూనాం' అని వచించెను. కాని అందుల కాటంకదాయక దుష్టశక్తులుండుట బ్రీమాదహేతువు కావుటచే నట్టి వినాశకర శక్తిసంహారము ద్వితీయపక్షముగ వాక్కొనబడియున్నది. ఆ వినాశకార్యము అవసరావసరముల ననుసరించి యుండును. కాని అవసరమున్నగాని భగవదవతార మేర్పడదు. ఇట్లున్నను, వ్యతిరేకాన్వయము గావించుకొందురేమో అని సంశయించెనేమో! మరల శ్రీకృష్ణ భగవానుడు పర్యవసానముగ నా శ్లోకాంతమున 'ధర్మసంస్థాపనార్థాయ' అని నొక్కి వక్కాణించి యున్నాడు.

ఈవిధముగ, బరమాత్మ అనేకపర్యాయములు, భారతిచే స్పష్టమ బోషింపబడుచున్న బ్రతివిధ సంస్కృతీవిధానమునకు నవకారముకలుగు మహావిపత్తు ఏర్పడ నవతారమూర్తియై భారతభూమి నవతరించి, ధరోద్ధరణము గావించుచుండును. అట్టి పరమావకాశము ఒక్కభారతికే సర్వబ్రపంచమున గల్గినది కాని అన్యమునకు అభావము పెన్నిధిగల స్థానముల, స్త్రీ జనుల కాకర్షదేశముల, మహారాజాస్థానముల బ్రత్యేకముగ రక్షకభటు లున్నరీతి మహాత్ముల రక్షణార్థము పరమాత్మయే రక్షకస్థానము వహింప నవతరించి, మహాత్ముల బ్రేమపాత్రమై, ఆచరణయోగ్యమైన ధర్మమును రక్షించి, స్థిరత నొసంగుచుండునని గ్రాహ్యము. ఆకారణమునమాత్రమే మన భారత భూమి పుణ్యభూమి యని సుప్రఖ్యాతి అనాదికాలమునసే ఆర్జించి, కాపాడి, పెంచుకొని వచ్చుచున్నది.

మ హా త్ము లు

అట్టి రామకృష్ణాద్యవతారములకే ఆకర్షమైన భారత దేశ మున, ఆదర్శప్రాయులగు మహాత్ములు వివిధరంగముల నసం ఖ్యాకముగ నుండుటయం దాశ్చర్యమేమి? పూర్వోక్త చందము భగవానుడే రక్షకస్థానమున నిల్చి, ధర్మనిరతుల రక్షించి, పోషింప సంసిద్ధుడైయొప్పార, నిశ్చింత ధర్మాచరణ ముల గావించుకొన నెల్లరకు ధైర్యస్థైర్యము లుండునుగదా!

అందుచే దేశము నల్లడల సాధకు లేమి, భక్తి లేమి, జ్ఞాను లేమి మహాత్ము లేమి జనించి, తమ తమ విధ్యుక్త ధర్మపాల నము జేసికొనుచు నానందమయులై యొప్పారుచుండిరి. అనాదికాలమునుండి అట్టి మహాపురుషు లసంఖ్యాకములుగ భారతావని బ్రసరించియుండిరి ఒక్కొక్క వేళ, అట్టి మహా పురుషులు నిరుపేదలైయున్నను, ప్రపంచ వ్యామోహా దూరులై, అటవికులవలె జీనిచీనాంబరముల ధరింపక, గోపీన ధారులైయున్నను, వారి ధర్మనిరతిగల శ్రేష్ఠత్వముల గమ నించి, చక్రవర్తులుగూడ వారి నాశ్రయించి, రాజధర్మముల నెరింగి, రాజ్యపాలనావ్యవహారముల నిర్వహించిరి, ఆదర్శ రాజ్య ముల నొలించి ధన్యులైరి. ప్రాచీన భారతదేశమున నెల్ల నార్య భూములు, తమకు సచివోత్తములుగ నట్టి మహాత్ములనే యుంచి కొనెడివారు అట్టులైనను నింక సందేహములు అనిర్వారణముగ నున్నచో నాటి ప్రభువరేణ్యులు, పండితసభల నాహ్వానించి, వారి సత్కరించి, సందేహ నివారణమొనరించు దిట్టకు బహు విధ పన్మానములచే బూజించువారు మాకున్న ముల్లరు

వచించురీతి, అట్టి సభారంగములు పాలకుల అధ్వర్యముననా ప్రాచీనాతి ప్రాచీనకాలమున జరుగుట ఒక్క భారతదేశమునకే జెల్లుగాని అన్యదేశమునకు అసాధ్యము. ఆ సభావిధాన ఫలితముగ, స్వ పరసిద్ధాంత విభిన్నత్వములు సమసి, సమరస భావమున విభిన్న తాత్పర్యముల వా రొక్కచో నివసించుటకు సులభసాధ్యమై, సంఘము అన్యోన్య మైత్రి కలిగి, సహజీవన మున నుండ నవకాశ మేర్పడియుండెను. అందుచే భారత చారిత్రమున, రాజకీయముల రణము లేర్పడియుండెనుగాని, స్వ పరసిద్ధాంత ప్రచారమునకై యుద్ధము లెందును గానరావు. అన్యమతములవారి దుదమట్టించు ఘట్టములు, అన్యమతముల నవలంబించు దేశము లపై దండయాత్రలును భారతావని అభావము. అట్టి సభాస్థలులు ఆనందదాయకములు, అత్యవసర ములు.

భూ పా ల కు లు

ఆవిధముగ, రాజేంద్రులు మహోత్కల ఆజ్ఞానువర్తులై రాజ్యపాలనము గావించుటయెగాక, వారికి అమూల్య ధన ధాన్యసంపదల నర్పించుటయెగాక, వారియందుండు అపార భక్తిగౌరవాధిక్యతచే తత్కాలికముగ దమ పుత్రికలగూడ నర్పించుటయు ప్రాచీన భారతిలో సామాన్యము. ఈవిధముగ ధర్మనిరతులైన మహాపురుషులు, నాటి సంఘమున బహువిధ గౌరవముల గలిగినవారై, సర్వజనపూజ్యులై, ఆదర్శవ్యక్తులై, నాటి సంఘమును త్రివిధ సంస్కృతీపథమున నడుపుచు సంఘ

శ్రేయోభిలాషులై యొప్పారిరి. విశ్వామిత్ర, వశిష్ఠ, పులస్త్య, గౌతమ, యాజ్ఞవల్క్య, ధౌమ్య, నారద, కపిలాది అసంఖ్యాక మహాత్ములు యీవిషయముల ప్రబలాదర్శములు. అల్లే, జనక, అశ్వపతి, జాబాలి, దశరథ, యుధిష్ఠిరాది సార్వభౌములుగూడ అద్భుతాదర్శమూర్తులు

నాడేగాక, నిటీవలికాలములలోఁడ బింబిసార, అశోక, భోజ, వర్ధమాన, కృష్ణదేవరాయాది ప్రభువులును మహాత్ముల ననుసరించి పాలించి ధన్యులైరి అన్యదేశముపై దండెత్తి, వారి నోడించి, యుద్ధరంగమును గలయఁబారఁ జూచి, అందలి దుఃఖమునకు హృదయము కరిగి, దుఃఖితులకై కడుం గడు దుఃఖించి, పరాజితులకు మరల రాజ్యము నొసంగి, నాటి నుండి తా సర్వయుద్ధముల విరమించుటయేగాక తన సామ్రాజ్యమున సర్వవిధ హింసనుగూడ బహిష్కరించిన అశోక రాజేందుని హృదయము విశ్వవ్యాపకముగదా! అట్టి చక్రవర్తి భారతిలో జనింప సాధ్యముగాని పరదేశముల నసంభవము అట్లగుటచే నాప్రభువర్యుఁడు రాజ్యపాలనా సామర్థ్యముల లోపించెనా? రాజ్యము కిత్తిచేగాక ధర్మపాలనఫలముగ యావద్భారతము నావరించెనుగదా! ఆ భూపతి ప్రజాసౌకర్యమునకై ఎన్నెన్ని విధానముల ప్రవేశ మొనరించెను! అందుచే నీ ప్రభువులుగూడ త్రివిధ సంస్కృతీ విధానము నవలంబించి, పాలించి, ప్రజానీకమును బర్యవసాన పారమార్థిక సంస్కృతీ పాలనమునకై ప్రోత్సహించుచు, మార్గదర్శకులై యుండిరి.

వివిధ మహాపురుషులు

అదేవిధముగ బూర్వము ధన్వంతరీ చరకాది భిష గ్వరులు, నల నీల మయూది నిర్మాణశాస్త్ర విదులు, బ్రహ్మ వరాహమిహిరాది ఖగోళ శాస్త్రజ్ఞులు, సృష్టికి బునఃసృష్టి గావింపగల విశ్వామిత్రాది ధిషణాధిపతులు వివిధశాస్త్రముల వివిధకాలముల, భారతావని నంతటిని ఆవరించి, యుద్ధరించి, ప్రజాసౌఖ్యమునకై సహస్రధా కృషిగావించి యుత్తీర్ణులై రాజిల్లిరి. ఈవిషయములు సౌరభ చతుర్థ సంపుటమున సవివర ముగ దేటపరుపబడియున్నవి వేదకాలముల నా సంఘము సర్వతోముఖాభివృద్ధినొంది ఎట్లు రాణించినదియు నందు స్పష్టపరుపబడినది.

గౌతమబుద్ధుడు

మున్నే సోదరి నివేదిత తెలిపిన విధాన మానవ పరి ణామ సోపానమున బుద్ధ భగవానుని స్థానము సర్వోన్నతము కదా! ఆమహానుభావుని నెన్ని కోణముల బరిశీలించి చూచి నను నిర్మలత్వమున కాత డొక అలంకారము. హామిల్టను వచనములరీతి[22] నాతని ముఖపద్మదర్శనమున సర్వదుఃఖములు పటాపంచలగును. సర్ ఫ్రాన్సిసు యంగ్‌హస్బెండు వచన ముల రీతిని[23] అతని శాంతిమయమూర్తియే శాంతికిరణ సంశోభితమై ద్రష్టల శాంతి కాంతిమయ మొనరించి తేజో వంతుల గావించును. ఆతని స్వరూపమే యొక పారమార్థిక

22. Sir Hamilton Dr. S Radhakrishnan's Interview to Press
23 Sir Francis Younghusband Some Sayings of Buddha of F. L Woodward, Intro.

మహాచైతన్య యంత్రాగారము. అందుండి ఆధ్యాత్మిక ప్రసారములు పుంఖానుపుంఖములుగా బహిర్గతమై సర్వమును ఆవరించి ముంచివేచును. ఆతని దివ్యమూర్తి అసమానము, అపూర్వము

శంకర భగవత్పాదుడు

భారతీయ చారిత్రికయుగమున గౌతమ బుద్ధదేవుని పిమ్మట నాతనివలె గులదూగగల అసాధారణ మహోన్నత్యము శ్రీశంకరభగవత్పాదాచార్య జగద్గురువరేణ్యుడు. ఆ మహోన్నత భావునిగూర్చి సౌరభము తన నాలుగవ, మైదవ, ఎనిమిదవ సంపుటములలో సందర్భానుసారముగ నందందు విస్పష్టము జేసియున్నది ఆ యువ, యతిసార్వభౌమునిగూర్చి సోదరి నివేదిత రచించుచు, సంస్తుతించి, Western people can hardly imagine a personality such as that of Sankaracharya [24] శంకరాచార్యునివంటి మూర్తిని పాశ్చాత్యప్రజలు ఊహించుకొనజాలుట కడు దుర్లభము అని నిష్కర్షగా వక్కాణించి యున్నది. ఆ విషయమును విపులీకరించుచు, This is greatness that we may appreciate, but cannot understand. We contemplate with wonder and delight the devotion of Francis of Assisi, the intellect of Abelard, the force and freedom of Martin Luther, and the political efficiency of Ignatius Loyala, but who could imagine all these united in one person? [24] మనము మెచ్చుకొనదగు శ్రేష్ఠత్వముండును. కాని దాని నవగాహనము చేయజాలము. అస్సిసిలోని ఫ్రాన్సిసుయొక్క భక్తికి, అబి

24. Sister Nivedita The Web of Indian Life, p 160

లార్డ్డుని ధీకుశలతకు, మార్టిన్ లూథరుయొక్క శక్తి స్వాతంత్ర్యములకు, ఇగ్నాటియస్ లొయోలాయొక్క రాజనీతిజ్ఞతకు మనము ఆశ్చర్యచకితులమై ఆనందించెదము. కాని ఈగుణము లన్నియు నొక్కవ్యక్తిలో సమ్మేళనమైనప్పుడు ఎవరూహింప గల్గుదురు? అని సోదరి నివేదిత ఆశ్చర్య మొందినది. 32 సంవత్సరముల అల్పజీవితకాలమున, కొన్నిజన్మలనైన సాధింపరాని అసంఖ్యాక మహాకార్యముల నా సన్న్యాస చక్రవర్తి సునాయాసముగ ప్రచారసాకర్యములు లేని యా కాలమున, యావద్భారతావనిలో నెట్లు సాధింపగలిగెనో! అది ఒక అద్భుతకార్యము. చిరుప్రాయంబున నిల్లు విడిచి, సద్గురు పాద సన్నిధి విద్యాసాధనముల దీక్షత గావించి, గురువరేణ్యుని నానందపరచి, దేశముల దిగ్విజయయాత్ర సలిపి, పరసిద్ధాంతుల జయించి, రాజరాజేంద్రులచే బాదపూజల స్వీకరించి, భారతి తనవైదికధర్మరాజ్యమని నిరూపణార్థము చతుర్దిశల పీఠ చతుష్టయమును నెలకొల్పి, ఆధ్యాత్మిక విద్యా సామ్రాజ్యమును, లౌకిక రాజకీయ సామ్రాజ్యములకు మించు స్థాయిలో సంస్థాపనము గావించి, మించిన శ్రీశంకరు మేధాసౌష్ఠవము నెవరు గ్రహింపగలరు! కాని, దర్శించి ఆనందింపగలరు! అదియు నదృష్టమేకదా!

ఆచార్య పరంపర

అంత నామూర్తి వెనువెంట నంటిజను అనుచరబృంద మో యనురీతి, శైవ వైష్ణవ శాక్త గాణాపత్య అద్వైతాది అసంఖ్యాక ధర్మమార్గముల నగణిత మహాపురుషగణములు పరంపరారూపమున భారతికి ననుంగుపుత్రులై జనించి, సర్వ

ప్రపంచమునకు మహితాదర్శముల బదర్శించిరి. దక్షిణమున ఆళ్వారులు, నాయనారులతో ప్రారంభమైన నీ వాహిని, రామానుజ మధ్వ విద్యారణ్య జ్ఞానసంబంధాది మహాత్ములచే విస్తృంభించి, రమణారవిందులవరకు ప్రాకెను అటులే ఉత్తరమున అసంఖ్యాక మౌనిపుంగవులతో ప్రారంభింపబడిన నీ పరివాహము, వల్లభ నింబార్క చైతన్య రామానంద కబీరు నిశ్చలదాస జ్ఞానదేవాదులచే వికసించి, దయానంద, రామకృష్ణ, వివేకానంద రామతీర్థాది మహాపురుషుల ద్వారమున అఖిలప్రపంచము నావరించి ప్రకాశించినది. పూర్వికాలముల మన మహర్షిపుంగవుల అద్భుతకార్యముల బ్రత్యక్షజ్ఞానము ఆధునికులకు లేకున్నను, అత్యాధునిక పారమార్థిక చక్షువులైన శ్రీరామకృష్ణ వివేకానందాది మహాత్ముల చైదములు సర్వజన ప్రస్ఫుటమేగదా! తన అగాధ ఆధ్యాత్మిక మహాశక్తిసంపదచే విశ్వమత సిద్ధాంతముల నన్నింటిని గూలంకషముగ సాధించి, పర్యవసానతత్త్వముల నారసి, సర్వసమత్వమునే గాక సర్వైక్యత్వముల ననుభవించి, ప్రపంచమునకు ప్రకటించిన శ్రీ రామకృష్ణదేవుని మహిమా విశేషముల నెవరు బొగడగలరు! అటులే, తన అసాధారణ ప్రజ్ఞాశక్తిచే, సర్వవిద్యాపారంగతుడై, విశ్వకోశమే తానయై, ప్రాక్పశ్చిమదేశము లన్నింట బర్యటించి, సర్వైక్యత్వరూపమైన వేదాంత సందేశముల జాటి, అసంఖ్యాక పాశ్చాత్య పండితప్రవరుల జ్ఞాననేత్రముల దెరపించి, అఖిలప్రపంచ విజ్ఞాన భావ సంపుటి నున్నతస్థాయికి గొంపోయి, సార్థకజన్ములైన వివేకానంద యతివరేణ్యుని మహాకార్యవర్ణనము సామాన్య సాధ్యమా!

గాంధీ మహాత్ముడు

అంతే నాగవస్త్రమును ధరించి, పాశ్చాత్య విద్యా యం దారితేరియున్నను, ఆర్షసాంప్రదాయానుసారముగ శిఖను ధరించి, వేషభాషలయందు సంపూర్తిగ మహర్షిచంద్రుడై, సంతతరామనామోచ్చారణానిరతి, భగవద్గీతాశాస్త్ర నిరంత రాభ్యాస సమోన్మదమున నిఖలభారతీయుల నాకర్షించి, ఎల్లర నేకత్రితాటి నడిపి, అఖిలప్రపంచమునకు సత్యాహింసా పరిపూర్ణ శాంతిధామమునకు మార్గదర్శకుడైన గాంధీమహాత్ముని నెరుం గనివా రెవరు! భారతప్రజానీకముయొక్క త్రివిధ సంస్కృతీ విజ్ఞానాభివృద్ధికేగదా అతడు తన జీవితమును సమర్పణము గావించెను!

భారతి

అంచుచే నీవిధముగ, అనాదికాలమునుండి నేటి దనుక భరతవర్షము పూర్వోక్త లౌకిక, ధార్మిక, పారమార్థిక సంస్కృతీత్రయాభివృద్ధికి సకలవిధకృషిగావించి, సర్వదేశముల కాదర్శవంతమై యలరారియున్నది ఆమె కృషి కనుగుణముగ నాటినుండి నేటివరకు వివిధానేకమహాపురుషులు ఆ తల్లిగర్భ వాసమున జనించి, ఆదర్శమూర్తులై, సర్వతోముఖ సందేశ ముల నఖిలప్రపంచ మానవకోటి కొసంగియున్నారు కావున సంస్కృతీ నాగరికతలు కేవలము వచన రచనముల మాత్రము ప్రదర్శితముకాక, సంఘమున జొచ్చి, విజృంభించి, తదను గుణ మహాపురుషుల జనింపజేసి, సంస్కృతిని బెంచి

నాగరికతాపరిణామమునకు దోడ్పడుట ముఖ్యావసరము. నాని యథార్థస్థితియు దత్ఫలితస్వరూపములపై నాధారపడియుండును. అవిధముగ నాగరికత యన, కేవలము భౌతిక విజ్ఞానము నభివృద్ధిగావించి, తన్మూలమున నిహసుఖసంపదలు బెంపొందించి. ధార్మిక, పారమార్థికముల నిస్మరించి, పశుప్రాయులవలె జీవించుట కాదని సువిదితము. సుఖజనన మే నాగరికత యగుచో సర్వజీవరాసులును దానికై యల్లాడి కొంతవరకైనను అనుభవించుచున్నవి. ఇంద్రియ ప్రవృత్తులు మానవునికేగాక సర్వేతరజీవులకును సామాన్యము కాని నాని సద్వినియోగము నొనరించి, తత్ఫలిత శాంతాత్మానందముల జూరగొనుట మానవ కర్తవ్యము అయ్యదియే మానవత్వము. నాబడును. ఇంద్రియ ప్రవృత్తులచే సుఖ ప్రాప్తియు, ఇంద్రియ నిరోధపాలనముల శాంతాత్మానందసంప్రాప్తియని ఆర్ష విధానము. అవిధముగ నింద్రియ ప్రవృత్తుల బెంచి, తద్వారమున సుఖముల బెంచుకొనుట పశు ప్రవృత్తియగుచుండ, నింద్రియములు నియమించి, పారమార్థికాభివృద్ధినొంది, తద్వారమున బరమేశ్వరునితో సన్నిహిత సంబంధము నార్జించుటయే మానవత్వమని ప్రాచీనార్షనిక భారతవాణి సర్వదా సర్వథా కోటికంఠరవముల నెల్లెత్తి ప్రకటించుచున్నది. అద్దాని అమృతవాణిని సర్వ మానవు లాకర్ణించి, అనుసరించి, ఆనందింపచేయగలరా! అఖిల ప్రపంచమున సర్వవిధశాంతి ఆవిర్భవించి, సర్వత్ర ఆవరించి, భూమండలిని అపర స్వర్గధామముగ రూపొందింపజేయగలరా! అందులకు బరమేశ్వరుడు సర్వసిద్ధులు దొడ్డవరమొసగునుగాక అని సౌరభ గ్రంథమునొక్క నిరంతర ప్రార్థనము.

శ్రీ కృష్ణ పరమాత్మ

సర్వాకర్షణీయ స్వరూపము

శ్రీవల్లభేతి వరదేతి దయాపరేతి
భక్తప్రియేతి భవలుంఠనకోవిదేతి।
నాథేతి నాగశయనేతి ఖగపన్నివాసే
త్యాలాపసం ప్రతిపదం కురు మే ముకుంద ॥

ముకుందమాల-1.

ఓకృష్ణా !

నాకెప్పుడును శ్రీవల్లభా! వరదా! దయాళూ! భక్త ప్రియా! జన్మపరంపరనాశనా! నాథా! శేషపర్యంకశయనా! జగన్నివాసా! అని నిరంతరము ప్రార్థించునట్లు అనుగహిం పుము, అని కులశేఖరుచేత 'శ్రీకృష్ణ! గోవింద! హరే! మురారే! హేనాథ! నారాయణ! మాధవేతి' అని లీలాశుకుని చేత, 'శ్రీకృష్ణా యదుభూషణా నరసఖా శృంగారరత్నాకరా, లోకద్రోహి నరేంద్ర వంశదహనా లోకేశ్వరా దేవతా, నీక బ్రాహ్మణగోగణార్తిహరిణా నిర్వాణసంధాయకా, నీకున్ మ్రొక్కెద ద్రుంపవే భవలతల్ నిత్యానుకంపానిధీ' (ఆం. భాగ. 1.200) అని పోతనామాత్యునిచేతను, 'కృష్ణం కమల పత్రాక్షం పుణ్యశ్రవణకీర్తనం। వాసుదేవం జగద్యోనిం నౌమి నారాయణం హరిం॥' 'కృష్ణాయ యాదవేంద్రాయ జ్ఞాన ముద్రాయ యోగినే। నాథాయ రుక్మిణీశాయ నమో వేదాంత వేదినే॥' అనియు 'కృష్ణం కలయ సఖి సుందరం బాల

కృష్ణం' అని నారాయణతీర్థాది అసంఖ్యాక భక్తనమ్యులచే గీర్తింపబడిన శ్రీకృష్ణభగవానుని యశశ్చంద్రికలు చిరకాలము నుండినేటివరకు విశ్వవ్యాప్తి గడించి, ఎల్లరకాకర్షవంతములై మోక్షదాయకములై వెలుగొందియుండుట ఎల్లరయనుభూతియే 'నినుజింతించుచు భాషుచున్ బొగడుచున్ నీ దివ్యచారిత్రముల్, వినుచున్ జూతురుగాక లోకులితరాన్వేషంబులన్ జూతురే, ఘనదుర్జన్మ పరంపరాహరణదుఃఖంబై మహాయోగివా,గ్వినుతంబైన భవత్పదాబ్జయుగమున్ నిశ్శేష విశ్వంధరా' (ఆం భాగ.1.197)అను కుంతీదేవి ప్రస్తుతివాక్యములెంత యథార్థములు! 'ఒక సూర్యుండు సమస్త జీవులకు దా నొక్కడై తోచు పో, లిక నేదేవుడు సర్వకాలము మహాలీలన్ నిరోత్పన్న జ, న్య కదంబంబుల హృత్సరోరుహములన్ నానావిధానూన రూ, పకుడై యొప్పుచు నుండు నట్టి హరి నే ప్రార్థింతు శుద్ధుండనై' (ఆం.భాగ 1 226) అను భీష్మవచనసందోహము నాటి కృష్ణపరమాత్మని సర్వశక్తిమత్వమును వెల్లడి చేయుటగదా! 'ఒకయింటం గజవాజిరోహకుడునై యొక్కింట భుంజానుడై, సకలాత్మండు పరుండు షోడశ సహస్రస్త్రీ నివాసంబులం, దొక బోటింటను దప్పకుండ నిజమాయోత్సాహుడై యుండ న, య్యకలంకున్ వరదున్ మహాపురుషు బ్రహ్మణ్యున్ నతాభ్జాసనున్'(ఆం.భాగ. 10.627) అనురీతి పదియారువేల పత్నుల గృహముల నేకకాలమున వివిధాకార ప్రవృత్తుల నారదునకు గోచరించు శ్రీకృష్ణు మహిమావిశేషమునకును సర్వవ్యాప్తిత్వమునకును నెవ్వరు ఆశ్చర్యచకితమానసులు గాజాలరు!

చిరకాలమునుండి నేటివరకు సర్వహృదయముల జొచ్చి చలింపజేసి, నవనీతమును భంగి యా హృదయముల ద్రవీకరింపజేసి, అప్రత్యక్షముగ అదృశ్యముగ నా హృదయముల దొంగిలించు నీ నల్లగోపాలు డెవడు! 'నల్లనివాడు పద్మ నయనంబులవాడు కృపారసంబు పై, జల్లెడువాడు మౌళిపరిసర్పిత పింఛమువాడు నవ్వు రా, జిల్లెడు మోము వాడొకడు చెల్వల మానధనంబు దెచ్చె నో, మల్లియలార మీ పొదలమాటున లేడు గదమ్మ చెప్పరే' (ఆం. భాగ 10.1010) అను చందము యువతీమానసచోరుడై, 'చిక్కక యీశుడై యెదిరి జిక్కుల బెట్టెడి మాయలాడి' (ఆం. భాగ. 10.1005) యైన మాయల మారియై, వారిహృదయముల నపహరించి, తన దివ్యమహిమా న్వితి మొనర్చియు, 'నీవు యశోదబిడ్డడివె నీరజనేత్ర సమస్త జంతు చే,తో విదితాత్మ వీశుడవు తొల్లి విరించి దలంచి లోక ర, క్షానిధి మాచరింపు మని సన్నుతి సేయగ సత్కులం బునన్, భూవలయంబు గావ నిట బుట్టితి గాదె మనోహరాకృతిన్' (ఆం. భాగ. 10.1039) అను గోపికావచనములరీతి, తన నైజస్వరూపమునుగూడ నాభక్త్యున్మత్తతనున్న గోపికాకన్యల కెరుకపరచి, తన లీలావిభూతితో నందియందక, నెల్లెడల దోచి దోచక నుండు నీ శ్రీకృష్ణు డెవరు!

చిరుగజ్జియల నీబుల్లి వాని దిలకించునంతలో, పంచవర్ష ప్రాయయగుబాలిక నాతని వెక్కిరించి కులుకులాడునుగదా! ఆతని వ్యత్యస్తపాదారవింద స్వరూపసందర్శనమున పాదముల మువ్వలు ఘలుఘల్లున మ్రోయ, యువతీమణులు నాట్యభంగి మముల సల్పుదురు! ఆతని రాసలీలావిభూతిని నవలోకించి,

'చందనచర్చిత నీలకళేబర పీతవసన వనమాలీ' (గీత గోవిందము.4) అని అవ్యయానందకందళితమానసుడై జయదేవకవికులాగ్రగణి కీర్తించును! వేణువును మోమున ధరించి, మయూరపించ్ఛాకిరీటియై, పీతవసనధారియై, యమునాతటి రాతిబండపై ఆసీనుడైయున్న నీలవర్ణుని సమ్మోహనమూర్తి యే చిత్రకారుని దృష్టి నాకర్షింపదు! గాఢారణ్యములమధ్య కటిక జీకటి గుహాంతరాళమున గూరుచుండి, ధ్యాననిమగ్నత్వకై యత్నించు యోగిపుంగవునికైన నా మూర్తి నిశ్చలచిత్త యోగమునకు సుగమమార్గముగదా! 'కృష్ణనామామృతం నామ పరమానందకారకమ్' (కృష్ణాష్టోత్తరశతం.22) అను శ్రీకృష్ణ నామస్మరణముచే నేగాయకు డానందజలధిని నీదులాడి, తన్మయుడై బాహ్యవిస్మృతి నొందనేరడు! అటుల బాలికలకు, యువతులకు, యోగులకు, కళాకారులకు, యోధులకు, సిద్ధులకుగూడ నేకాదర్శమూర్తియయిన శ్రీకృష్ణభగవానుని వర్ణింప నేరికి సాధ్యమగును!

He is worshipped in various forms, the favourite ideal of men as well as of women, the ideal of children, as well as of grown up men [25] అతడు వివిధాకృతులలో బూజింపబడును. అతడు, పురుషులకు స్త్రీలకును ఆదర్శము. చిన్నవారికి పెద్దవారికిగూడ నాదర్శమూర్తి యని వివేకానందు వచనములు. అట్టి పరిపూర్ణమూర్తిని సామాన్య అవతారముగ బరిగణింపనొల్లక భాగవతపురాణము అతని పరిపూర్ణావతారముగ నిర్ణయించెను. ఆతని సర్వతోముఖ వ్యక్తి

25 Swami Vivekananda. The Complete Works, Vol. 3, p. 256

త్వమునకు మన మాశ్చర్యసంభమముల నొందకుండ నుండ జాలము అనియు నా స్వామివర్యుని వాక్యములు. He was the most wonderful Sannyasin, and the most wonderful house-holder in one [25] అతడు, అద్భుతసన్న్యాసియు, నద్భుత గృహస్థుడున్నై ఏకరూపమున జెల్లొందుచున్నాడు. ఆతడు తన సింహాసనమును ద్రోసిపుచ్చి, ఎల్లర సార్వభౌముల గావించు నిష్కామకర్మనిరతుడు, ఆనందమయుడు, చక్రవర్తుల నాజ్ఞా పించి నియమించు అసాధారణ నాయకుడు. అతి లలిత సమ్మోహన గుణగణములచే సర్వము నాకర్షించు అమానుష దివ్య మూర్తి. వివేకానందుడు వచించురీతి, Shiva is the Sublime aspect of God, Krishna the beautiful aspect of God [26] భగవంతుని దివ్యత్వవిషయము పరమశివుడై యొప్పార సౌందర్య విషయము శ్రీకృష్ణుడు ఎందుచేత? Love crystalizes into blueness. Blue colour is expressive of intense love [26] ప్రేమ నీలవర్ణమున పూర్ణత్వమునొందును. ఆ నీలత్వము, తీవ్ర ప్రేమత త్వమును వ్యక్తపరచుననియు వివేకానందుని వివరణము.

సర్వ సౌందర్యము

సర్వసాధారణముగ సౌందర్యము యింద్రియముల నాకర్షించును కాని తజ్జనితానందము క్షణకాలభంగురము కర్ణములు చక్కని శబ్దముల నాలకించి సమ్మోదమున మునుంగ, శీతల మృదుత్వాది స్పర్శచే జర్మము తన్మయ మగును. సుందరదృశ్యముల రూపముల నవలోకించి చక్షువు

25. Swami Vivekananda The Complete Works, Vol 3, p. 256
26 Swami Vivekananda The Complete Works, Vol. 6 p. 116

లానందాశ్రువుల జిలికి మైమరువ, ఇంపైన రుచికరమైన వుల నారగించి జిహ్వాయు సంతోషజలధి మునుంగును. సుందర సుఖ కర పరిమళముల నాసికేంద్రియము ఆనందము నొంద మధుర స్పృతుల మానసము బాహ్యాభ్యంతరముల మరచిపోవును. ఈ విధముగ నా యాప్రవృత్తుల కానందము గలిగించు సర్వనస్తు సముదాయముగూడ సౌందర్యములే యని కోవిదుల తాత్పర్యము. శ్రీగోపాలకిశోరుని సుందర సమోహనాకారమును వివరించుచు రామకృష్ణానందుడు నిజతత్త్వమును నిక్కాణించెను.

Beauty is the only thing which attracts a human mind here. By the word beauty we must not understand the beauty of form only Beauty is sensed and percieved by each one of the six senses; . Any one of these beauties has full power in it to attract a percieving man [27] ఇచట పూనవచిత్తము నాకర్షించు తత్త్వము అంద మొక్కటియే. కాని సౌందర్యపదమునకు ఆకారసౌందర్యమునే యర్థముగ గైకొనరాదు సౌందర్యము షడింద్రియ మూలచేతను జూడబడి, గ్రహింపబడుచుండును. ఈ షడింద్రియలబ్ధ సౌందర్యవిశేషములు పతియొక్కటియు ద్రష్టను ఆకర్షించుటయందు శక్తివంతములు అందుచే శ్రీకృష్ణునిలోనీ షడింద్రియముల నాకర్షించు సల్లక్షణము లసంఖ్యాకములుగా నుండుటచే, నాతడు జగన్మోహనాకారుడని స్తుతింపబడియున్నాడు. చరిత్రల ననుసరించిచూచినచో మన్మథునకు మించిన అతిసౌందర్య లాలిత్య సౌకుమార్యాది లక్షణములు గల మూర్తి శ్రీకృష్ణుడు వేణునాద మధుర విన్యాసపరంపరలచే నాతడొక అద్భుత గాయకచక్రవర్తి. భగవద్గీతా ప్రవచ

27. Editor Vedanta Kesari, 1957, p. 184

నము ననుసరించి చూచినచో నత డొక అసాధారణ వేత్త, జ్ఞాని, మేధావి, ఉపదేష్టయు నగును. రణరంగమున నత డొక భయంకరి అజేయ విస్మయకారకస్వరూపము అందుచే నీమహా నీయమూర్తిపై సర్వకాల మానవచిత్తములు కేంద్రీకరింపబడి యుండుటలో నాశ్చర్య మావంతయు గానమని రామకృష్ణా నందుని రచనము. మరియు, నాతని జితేంద్రియత్వ యోగాధిక్యతలచే యోగిపుంగవులగూడ నాకర్షించి వారి చిత్తసీమల నధిష్ఠించెను అంతియగాక, తన జేగీయమాన అమానుష శక్తుల సవసర సమయముల బ్రకటించి, ఇంద్రాది దేవతలనే లొంచి, సర్వదేవాధిదేవుడై ప్రకాశించి, వారి సంస్తుతు లకుగూడ నాకర్షమైన వ్యక్తి శాస్త్రముల పరు డెవ్వడును అభావము. 'న భూతో న భవిష్యతి' అననగును.

శాంత, దాస్య, సఖ్యభావములు

పవిత్ర యమునాతీరవిహారియై, గోపికాజన ప్రావృతుడై, శరత్రాత్రుల విహరించుచున్న నా గోపకిశోరుని కొనియాడని వారెవరు? రాధాకమలమఖర్జీ వచించినట్లు అతడు, The Lord of the Autumn Moons [28] శరచ్చంద్ర ప్రభువరేణ్యుడు. వైష్ణవమున మున్నగాంచిన పంచవిధ భావములకు నా గోవిందుడే కేంద్రస్థానము. అతడు ద్వారకాధిపతియై దుర్యోధన యుధిష్ఠిరాదుల నియమించుచు, హస్తినాపుర ఇంద్రప్రస్థముల కేలికయై అసంఖ్యాకసామంతుల గౌరవమర్యాదల స్వీకరించు నపుడు అతడు, అసమానరాజేంద్రుడై, భక్తులను శాంతభావ

28. 'The Hindu', 13-11-1957

మున జిత్తముల నాకర్షించును. ప్రేమప్రపూత ప్రభువుగా రూపొంది కుబ్జాది భక్తులనుండి సేవలబొంది వారి గరింప జేయును. అటులే ఆ ప్రమిత్రుడై, ప్రపూరితభరిత సమయముల నాదుకొనుచు సచివుడై, సహాయకుడై, అర్జున కుచేలాదుల సన్నుతస్థానమునకు గొంపోయెను చిన్ననాటి బృందావన కేళీ కాలముల గోపగోపికా సమూహముల నాతని మిత్రత్వము లనర్ణనీయములుగదా! 'ఎన్నడునైన యోగివిభు నెవ్వని పాద పరాగ మింతయుం, గన్నుల గాన రట్టి హరి గొగిట జేర్చుచు జెట్టబట్టుచుం, దన్నుచు గుద్దుచున్ నగుచు దద్దయు బైపడి కూడియాడుచున్, మన్నన సేయు వల్లవకుమారుల భాగ్యము లింత యొప్పునే' (ఆం. భాగ 10 461) అని యా గోప కుమారుల అదృష్టమును సోతనామాత్యుడు స్తుతించెను. ఆ యపూర్వదృశ్యము నభివర్ణించుటయం దసంతృప్తుడై పోతనా మాత్యుడు సీ॥ కూటిమాటికి ప్రేలు మడిచి యూరించుచు నూరుగాయలు దినుచుండు నొక్క, డొకని కంచములోని దొడసి చయ్యన ప్రిందిగ-చూడు లేదని నోరు సూపు నొక్క, డేగురార్గుర చల్దు రెలమి బన్నిద మాడి-కూరొక్కొని కూరొక్కొని కుడుచు నొక్క, డిన్నియుండగ బంచి యిడుట నెచ్చెలి తన - మనుచు బంతెన గుండు లాగు నొకడు, కృష్ణు జూడు మనుచు గికురించి పరు ప్రేమల, మేలి భవ్యరాశి మెసగు నొకడు, నవ్వు నొకడు సఖుల నవ్వించు నొక్కడు, ముచ్చ టాడు నొకడు ముదియు నొకడు' (ఆం.భాగ. 10.496) అను చందము గోపబాలకులు వివిధ క్రీడాలాలసత్వంబున జల్దు లార గింప నొక్కచో జేర, శ్రీకృష్ణుడును అపార ప్రేమవాత్సల్య

ములు హృదయమును నింప, ఆనందపారవశ్యమున వారిలో నొక్కడై సీ॥ కడుపున దిండుగా గట్టిన వలువలో-లాలిత వంశనాళంబు జొనిపి, విమలశృంగంబును వేత్రదండంబును-జాతి రాసిక డాచంక నిరికి, మొగడ పెరుగుతో మేళవించిన చల్ది ముద్దదాపలిచేత మొనయ నునిచి, చెలరేగి కొసరి తెచ్చిన యూరుగాయలు-వ్రేళ్ళసందుల యందు వెలయ నిరికి, సంగడీల నడుమ జక్కగ గూర్చుండి, నర్మభాషణముల నగవు నెరపి, యూగభోక్త కృష్ణు డమరులు వెరగంద, శైశవంబు మెరసి చల్ది గుడిచె' (ఆం.భా 10.498) అని ఆ దివ్యదృశ్యమును దర్శించి, పోతనామాత్యుడు విరచించెను. అందుచే నీ సఖ్యభావమున దా నిజస్వరూపమును దన అసాధారణ మాయా ప్రభావమున నిగూఢ మొనర్చి, ఆగోపబాలకుల నమ్మాయా వనికచే గప్పి, అద్భుతలీల నీ గోపాలబాలచక్రవర్తి క్రీడాదుల గోకులమందు సల్పెను. అట్టి మహాదవకాశము యితరుడైవము లెవ్వరును భక్తులకు ప్రసాదింపజాలరైరికదా!

వాత్సల్యభావము

అటులే, వాత్సల్యభావమున శ్రీకృష్ణుడే సర్వభక్తులకు కేంద్రస్థానము. నూట యిరువది యైదు వత్సరములు జీవించి, మహాప్రపంచయుద్ధమును నియమించి నడిపించి, పాండవులకు జయశ్రీని లభింపజేసియును శ్రీకృష్ణపరమాత్మ బాలగోపాలునిరీతి పరిగణింపబడియుండుట గడుంగడు విచిత్రాంశము. వయోవృద్ధుడై యున్నను, ఆతని అమాయక హృదయము మాయాబద్ధ జీవులకెల్లరకు బాలత్వమునే ప్రతిబింబింపజేసి,

సమోహన మొనరించును మహాభారతి భాగవతి గంధముల గాలించి చూచినను మీసములుగల శ్రీకృష్ణవర్ణనమే అభావము. పుంగుషత్వమునగల మొరటుదనము అతనికి వృద్ధాప్యమున గూడ దగ్గరి జేరలేదేమో! శరీరత్యాగపర్యంత మాతనికి సౌకుమార్యాది లలితలక్షణములు అతని వీడిపో నిచ్చగింపక నాతని ఆశ్రయించి తరించియుండెనేమో! అందుచే నెందరు ఎన్నివిధముల బరికించి పరిశీలించి చూచినను ఎచ్చటను ఎన్నడును ముద్దుగోపాలుడు, బాలగోపాలుడు, కృష్ణకిశోరుడుగ మాత్రమే వూహింపగలుగుదురు కాని అన్యము గోచరము గాదు. కన్నుల దెరచినను మూసినను అతని దివ్యమంగళ జగన్మోహనస్వరూపమే ప్రత్యక్షము అందుచే నాతని దివ్యమూర్తి సర్వాకర్షణీయమై నిత్య బాలత్వమున నెట్టెదుట ప్రత్యక్షమగుటలో నాశ్చర్యమేమియు గానము. అవును, పూర్వోక్తవిధసంస్కృతీవిధానమున బరిపక్వమొందినవ్యక్తి సర్వాదర్శక మాటయేగాక, సర్వాకర్షణీయుడై ఎల్లరి కానంద సంధాతయై వంద్యుడై యొప్పారుట సహజము. అట్టి వాని గన్న జననీజనకుల యదృష్ట మేమనవలెను! అందుచేతగదా బ్రహ్మాది దేవతలు దేవకిగర్భస్థుడైన శ్రీకృష్ణు నుతించి, దేవకిని గూడ 'నింక నీ కడుపెప్పుడుం జల్లగావలె యాదవావళి సంతసంబును బొందగన్' (ఆం. భాగ పూ. 10 103) నొనియాడగానగును. అట్టి పరమాత్మయే తనగర్భమున జనించుట స్పష్టంగి దేవకీదేవియు నా పరమేశ్వరు వేవిధముల సంస్తుతించి, ఆ విలయకాలమందు విశ్వంబున పెద్ద, కడుపులోన నుచు కడిమి మీటి, నటుడ వీవు నేడు నాగర్భుడ వౌట,

పరమపురుష వేడబంబు గాదె' (ఆం. భాగ. పూ. 10.129) అనియు గర్వాతిరేకమున శ్రీకృష్ణునికి దన యానందమును వెలిబుచ్చినది.

అదేవిధముగ, శ్రీకృష్ణునికి బెంపుడు తల్లిదండ్రులును, అతని అల్లారుముద్దుబిడ్డడని ప్రేమించి, లాలించి, పోషించు మహదవకాశము పొందుటయు వారి పూర్వపుణ్య విశేషమే కావున ఆ॥ 'జగదీశ్వరునకు జన్నిచ్చు తల్లిగా, నేమినోము నోచె నీయశోద, పుత్రుడనుచు నతని బోషించు తండ్రిగా, నందు డేమి సేసె నందితాత్మ' (ఆం. భాగ. పూ. 10.350) అనియు బరీక్షిన్నృపతిముఖమున వ్యాసభగవానుడు నందయశోదల మహాభాగ్యవిశేషమును గొనియాడియున్నాడు ఆయదృష్ట విశేషముచేతనే గదా సౌభాగ్యశీల యశోద మన్ను దిను శ్రీకృష్ణు మందలింప, తన్నెపమున గోపాల చూడామణి ముఖమున, 'జలధి పర్వత వన భూగోళ శిఖితరణి శశి దిక్పాలకాది కరండమైన బ్రహ్మాండ' మును (ఆం. భాగ. పూ. 10 340) దర్శించి, చకితయై మ॥ 'కలయో వైష్ణవమాయయో యితరసంకల్పార్థమో సత్యమో, తలపన్ నేరక యున్నదాననో యశోదాదేవి గానో పర, స్థలమో బాలకుడెంత యీతని ముఖస్థంబై యజాండంబు ప్ర, జ్వలమై యుండుట కేమి హేతువో మహాశ్చర్యంబు చింతింపగన్' (ఆం.భాగ.పూ.10.342) అని సంభ్రమాశ్చర్యముల మునుం అదృష్టదేవతగనై రాజిల్లెను అట్టి తల్లిదండ్రుల నుతించు. వ్యాసభట్టారకుడు, క॥ ప్రబ్బిన భక్తిని హరిపై, గబ్బంబు సెపై కవులు కైవల్య శ్రీ, కబ్బుదురట హరిపోషణ, మబ్బి,

తలిదండ్రు లెచటి కబ్బునురో తుదిన్' (ఆం. భాగ. పూ. 10 351) అనియు యోచించి, యీ మాతాపితలకు భవి ష్యజ్జన్మ ఎట్టిదియో గదా! అనియు నాశ్చర్య మొంది యున్నాడు. అందుచే వాత్సల్యభావమున బరమాత్మ్ జూచి, గాలిచ్చి, లాలించి, యాడించి, క్రీడించు నా తలిదండ్రుల భాగ్యమే మహాభాగ్యము.

అట్టి అవకాశ సౌభాగ్యము నాడు దేవకీవసుదేవుల కును, యశోదానందులకుమాత్రము శ్రీకృష్ణపరమాత్మ్ ప్రసాదించెను గాని, సర్వకాలముల నెల్లరి కా పుణ్యవిశేష మెట్లు ఒనగూడగలదు! కాని శ్రీకృష్ణుని మహిమావిభూతి యట్టిదికాదు ఆతని లీలావిభూతి శ్రవణమాత్రమున నెల్లరకు మాతృవాత్సల్యము అతనిగూర్చి జనించి, ఆతనిచే పెన్న దిని పింప నిచ్చ పేర్పడును. మాయనెరుగని బాలికలు గూడ నా బాలకృష్ణు ముఖసందర్శనమున నాతనితో ముద్దుపలుకుల వచించి పసిపిల్ల వానితో ముచ్చటించునట్లు మాటలాడెదరు. అది స్వాభావికమే ఈ విషయమును గమనించిన సోదరి నివేదిత, She (Bhakta) is striving to worship God as the Child Saviour, struggling to think of herself as the Mother of God [29] భక్తురాలు భగవంతునికి జననిగ నూహించు కొన యత్నించుచు, నాపరమాత్మ్ జిన్నిగోపాలునిగ నారా ధింప యత్నించును అని వాకొనినది అట్లు నాటినుండి నేటి వరకీకొంచె గోపాలబాలుడు ఎందరి స్త్రీహృదయముల నాక ర్షించి, వానినుండి వాత్సల్యసుధాస్రవంతిని చూరగొనెనో

[29] Sister Nivedita The Web of Indian Life, p. 25

అగణితము, అనిర్వాచ్యము. శ్రీకృష్ణానంతర మైదువేల వత్సరముల భారతీయ చరిత్రమున నిట్టి మహాభక్తుల సంఖ్య అగణితముమాత్రముగాక, ఆశ్చర్యకరము, ఆనందదాయకము.

మధుర భావము

ఈ పంచవిధభావముల మధురభావము పంచమము. శాంతభావమున సృష్టికర్తయు, భర్తయు, శాసకుడు పాలకుడునై భక్తుల నలంతదూరముననుంచి, వారి గౌరవవిశ్వాసముల గైకొనిన పరమాత్మ, దాస్య భావవిధానమున భక్తుని దగ్గర జేర్చి, స్థానాంగశుశ్రూషల స్వీకరించి, సన్నిహిత సౌభాగ్యమును భక్తునికి నొసగియుండెను. అంత సఖ్యభావ పద్ధతిలో, భక్తుని భుజములపై దా గరముల వైచుచు, నాడుచు బాడుచు, సమస్తానము నాభక్తున కొసంగి అధికతర సాహచర్యమును బరమేశ్వరుడు భక్తునికి బ్రసాదించెను. వాత్సల్యతత్త్వమున నాభగవంతుడే, శిశువుగనై బాలకుడై, భక్తుని భుజములనెక్కి, ఏడిచి ఏడిపించి, అనేకవిధముల లీలా సంచయముచే నాజనకుల బోటి భక్తుల నానందవార్ధుల నీదులాడించి, అతిసన్నిహిత ప్రేమవార్ధి ఆనందరసముల తన్మయుల గావించెను. అంత భగవంతుడు మధురప్రేమ విధానమున అత్యధికతర సన్నిహితుడై, హృదయాధినాథుడై, ఎడబాటునోర్వని గాఢతర ప్రేమమున మభక్తునికి బాహ్యాభ్యంతరవిస్మృతిని గలుగజేయును.

మధురప్రేమకు నుదాహరణముగ బృందావన గోపికాంతలు ప్రముఖములు. ఆ॥ బాంధవమున నైన బగనైన

నైన, భీతినైన ప్రాణభీతినైన, భక్తినైన హరికి బరితెంప్తులై యుండు, జనులు మోక్షమునకు జనుదురధిప' (ఆం. భాగ. పూ. 10.972) అను చందము నెట్టి సంబంధమునన్నైన తీవ్రతరవిధాన శ్రీహరిపై చిత్తముల సంలగ్నమొనరించినచో మోక్షప్రాప్తి కలుగునని శాస్త్రప్రతిజ్ఞ అందుచేతనే విరోధియైన శ్రీకృష్ణుడు ఎటనుండి ఎప్పుడు వచ్చునో యను భీతిచే నున్న కంసునకు, అటులే శ్రీమన్నారాయణ భీతిచే హిరణ్యకశిపుడు మొదలగు పగతురకే నెల్లెడల నా విష్ణుసందర్శనంబు గలిగి, భీతాహులై ప్రమ్గి, మోక్షముసంపాదింప; నిక తమ సర్వస్వమును శ్రీకృష్ణున కంకిత మొనర్చి, ఆతనికొరకే రాత్రింబవలులు వెంటనంటి దిరుగాడు వృష్ణికాంతలకు మోక్షము కరతలామలకముగదా! అట్లు వెంటబడు గోపకన్యల సంబోధించి శ్రీకృష్ణుడు 'మేలా మీకు భయంబు పుట్టదుగదా .. ... యేలా వచ్చితి రీ నిశా సమయ మందిచ్చోట వర్తింతురే, చాలుం జాలు లతాంగు లారా' (ఆం భాగ. పూ. 10.975) అని మందలించి, మీరాక గానని మాతాపితలు బంధు మిత్రాదులు దుఃఖించెదరు అని చం॥ ఇలువడి నున్న నేసి హృదయేశుల సిగ్గులు పుచ్చి యత్త మా, మల నెదిరించి సోదరుల మానము నూరలు పుచ్చి తల్లి దం, డ్రుల రుచిమాన్చి బంధులకు రోత యొనర్చుచు జార వాంఛలం, వలనరి సత్కులాంగనలు వత్తురె లోకులు సూచి మెత్తురే'.(ఆం. భాగ. పూ. 10.977) అని సూటిప్రశ్నముల శ్రీకృష్ణు డడిగి, 'మానవతుల్ చనుడు మరలి మందిరములకున్' (ఆం. భాగ. పూ. 10.982) అనియు నాతడు ఆనతిచ్చిన నా వనితాలలామలు వగల నాక్రాంతలగుచు 'ఈశుడాధ్యుడవు

మోక్షోపక్తులం గాచు పో, లిక గావందగు గావవే విడువ మేలే కాంతలన్ భ్రాంతలన్' (అం. భాగ. పూ. 10 986) అని వచించి మ॥ 'పతులన్ బిడ్డల బంధులన్ సతులకున్ బాటించుటే ధర్మము, ద్దతి యీ నంటివి దేహధారిణులకున్ ధర్మజ్ఞ చింతింపుమా, పతిపుత్రాదిక నామమూ ర్తివగుచున్ భాసిల్లు నీయందు ద, త్పతిపుత్రాదిక వాంఛలన్ సలిపి సంభావించుటన్యాయమే' (అం. భాగ. పూ 10 987) అని గోపకాంతలు తమ న్యాయబద్ధ ప్రేమమును ప్రకటించిరి. శ్రీకృష్ణుడు వారి దృష్టులకు కేవలము పతిగ గాక పుత్రాదిక సంబంధమునగూడ దోచుట నది హేయసంబంధము కాక పవిత్రమునై శోభిల్లుచున్నది.

అట్లు వెన్నుని వెన్నంటు కన్నియల ప్రేమోన్మాదమును దిలకించి, సంతసించి వారి కానంద మొసగుచూర్ప రాస క్రీడాదుల వారి దరియింపజేసి శ్రీకృష్ణుడు, వారికి క్రమముగ మోక్షపదవీ సామ్రాజ్యమును ప్రసాదించెను. అట్టి గోపికా పరమప్రేమవాహినుల యోచించి, ఉ॥ పాపపు బ్రహ్మ గోపికల పల్లెలలోన సృజించరాదె ము, న్నీపురిలోపలన్ మనల నేల సృజించె నటైన నిచ్చలుం, జేపడు గాదె యీసుభగు జెందెడి భాగ్యము సంతతంబు నీ, గోపకుమారు బొంద మును గోపకుమారిక లేమి నోచిరో' (అం.భాగ.పూ. 10 1393) అని నాటి అన్యపురకాంతలు దుఃఖించినట్లు నేడును అనేకులు స్త్రీపురుష భక్తులు గోపికా భక్తిమాధుర్యములకు అత్యంతాశ్చర్య సంలగ్నమానసులై తా మా మార్గముల ద్రొక్కి, శ్రీకృష్ణ చరణారవింద దర్శనాపేక్షజిక్కి ప్రుక్కుచుండుటయు విదితము.

అసాధారణ భక్తిప్రపన్నులై గృహాదుల ద్యజించి, సంతత శ్రీకృష్ణబాంధవ్య పీయూషాస్వాదనారతి లక్షించి, తన్మయులైయున్న గోపకాంతల, కంసారియైన కృష్ణుడు, మధురా పురిలో నుండియు స్మరించి, సృష్టి స్థితి లయాదిక గుణములతో సహ నున్న తన అనుగ్రహమును ప్రకటించి, క్షేమమారసి రా నుద్ధవు బంపుచు, శా॥ రమ్మా యుద్ధవ గోపకామినులు నారాకన్ నిరీక్షించుచున్, సమ్మోహంబున నన్ని యున్ మరచి యే చందంబునం గుందిరో' అని పలికిక॥ లౌకిక మొల్లక నన్నా, లోకించు ప్రపన్నులకును లోబడి కరుణా, లోకనముల బోషింతును, నా కాశితరక్షణములు నై సర్గికముల్' (అం భాగ పూ. 10 1435)అనియు నుద్ధవునితో గోపికా అలౌకిక భక్తిరహస్యమును, తన కృపాబుద్ధియు శ్రీకృష్ణపరమాత్మ నిస్సందేహముగ వ్యక్తపరచెను.

అందుచే, నీ వివిధరూప భక్తిప్రవృత్తులకు కేంద్ర స్థానమైన శ్రీ గోపాలబాలుడు, భక్తులైన మీరాబాయి, సకుబాయి మొదలగు స్త్రీ మూర్తులనె గాక, వల్లభాచార్య, నింబార్కాచార్య, కృష్ణచైతన్య మొదలుగాగల అసంఖ్యాకులైన భక్తాగ్రేసరులమాత్రమేగాక, మధ్వాది ఆచార్యులకు గూడ మూలతత్వమై వెలుగొందుటయం దాశ్చర్యము గానము.

ఈ

స

శ్రీ కృష్ణ భక్తి

అమూర్తిని ధ్యానమునకై చిత్తమున నిలిపినచో అచిర కాలమున ధ్యాననిమగ్నత సులభసాధ్యమని ఎర్నెస్టు ఉడ్

వచించియున్నాడు.[30] నారద పాంచరాత్రము ననుసరించి 'ఆ బ్రహ్మస్తంబపర్యంతం సర్వం కృష్ణశ్చరాచరం'అని వచించుటయు సహజముగనె యున్నది 'శ్రీకృష్ణనామ మెంత మధురము! అది మధురాతిమధురము! అది సర్వశ్రేష్ఠము. భక్తి శ్రద్ధలతోడమాత్రమే గాక, సామాన్యముగా నా నామోచ్చారణము గావించినచో మానవుడు తప్పక ముక్తిని బొందును' అని స్కాందపురాణము శ్రీకృష్ణనామమును నుతించును. అటులే అగ్నిపురాణముగూడ సంస్తుతించును. భాగవత పురాణము యుగధర్మములు క్రోడీకరించి, కలికల్మష సమూహమును బహుళముగ వివరించి, శుకునిముఖమున 'కలేర్దోషనిధే రాజన్న స్తి హ్యేకో మహాన్ గుణః। కీర్తనాదేవ కృష్ణస్య ముక్తబంధః పరం వ్రజేత్॥' కృతే యద్ధ్యాయతో విష్ణుం త్రేతాయాం యజతో మఖైఃి। ద్వాపరే పరిచర్యాయాం కలౌ తద్ధరికీర్తనాత్॥' (12.3.51,52)గీ॥ 'వేడుక హరికీర్తనంబు వెలయగ ధృతిచే, బాడుచు గృష్ణా యనుచున్, క్రీడింతురు కలిని దలచి కృతమతులగుచున్' (ఆం.భాగ. 12.21) అనియు గీర్తించి, కలిదోషనివారణమునకై శ్రీకృష్ణనామకీర్తనముగాక అన్యమొండులేదని నొక్కి వక్కాణించియున్నది.

అయినను, శ్రీకృష్ణపాదారవింద భక్తిపారవశ్యము అంత సులభము కానేరదు. అందులకు బూర్వోక్తరీతి గోపికాకన్యల అచంచలప్రేమరసము జలధులై భక్తులనుండి యుప్పొంగుచో సాధ్యము. ఘనవిరాగము, ప్రచురమైన భక్తియు నొక్కచో నేండ్రీకరించినగాని అది సాధ్యముకాదు. అందుచేత 'జన్మాం

30. Earnest Wood . Concentration, p 40

తర సహస్రేషు తపోధ్యాన సమాధిభిః। నరాణాం క్షీణ పాపానాం కృష్ణే భక్తిః ప్రజాయతే॥' అనేక జన్మసహస్ర ముల తపోధ్యాన సమాధులచే నిర్జితపాపము గలవారలకే కృష్ణ భక్తి పుట్టుచుండును అని ఆర్యోక్తి. అట్లు అయ్యును, అది ప్రాచీనకాలమునుండియు, భారతావనికి అసంఖ్యాకమగు భక్త గణములు గలరు వివేకానందుని వాక్యములలో నితరదైవ ములకంటె శ్రీకృష్ణభగవానునికే అధికతర భక్తకోటి గలదని విదితము [31] ఆ దివ్యమోహనమూర్తిచే గాలాంతరమున మధ్వాది చైతన్యపర్యంతము మహా ఆచార్యవర్యులేమి, అధునాతన మహాభక్తులేమి, ఆ త్రిజగన్మోహన నీలమేఘకాంతి గల నా కృష్ణకిశోరుని జిత్తసీమల ప్రతిష్ఠించి, బంధించి, ప్రపంచమును మరచి, ఆనంద సింధువున నోలలాడుచుండుటచే శ్రీకృష్ణభక్తకోటి నానాటికి సంఖ్యాతీతమై అనంతమునై యొప్పారుటయం దాశ్చర్యము ఆవంతయు లేదు. అది ఆ మహిమోన్నతశీలుని దివ్యప్రభావము. అట్టి శ్రీకృష్ణ మధు రామృత రాసాస్వాదనమునుండి ఎవరు విరమింపగలరు! ఆతని కృపావీక్షణ చంద్రికలనుండి ఎవరు తప్పించుకొనగలరు! ఎంత కాలము భారతియుండునో అంతకాల మాతని దివ్యమూర్తి ఆర్యహృదయముల బాయక స్థిరముగ నుండియే విరాజిల్లును. ఆ పరమపావన ప్రతిభ విశ్వము నంతటిని ఆవరించి, సర్వభక్త సమూహముల దరింపజేయుగాక! ప్రపంచమున నిరీక్షిత శాంతి సంధానమేర్పడును గాక!

31. Swami Vivekananda The Complete Works, Vol. 4, p. 51

పూర్ణపతారము

గీతావాక్యము ననుసరించి 'పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం' (4 8) అనురీతి గొందరశిష్టుల రాపాడుటకొరకు అందుకొరకై యీటంకదాయకమైన దుష్టుల శిక్షించుటకును అవతారములయొక్క అవసరమని విదితము. అందులకై మానవాకృతినైన బొందని మత్స్య కూర్మ వరాహాదులుకూడ నవతారములలో జేర్చబడినవి అందు మానవాకృతియు లేదు ఇక మానవత్వమైన అభావము. అంత నరసింహుడైనను ఒక్క ప్రహ్లాదబాలు రక్షణార్థమై మాత్ర మవతరించి, తద్వ్యతిరేక వినోధియైన హిరణ్యకశిపు సంహారణానంతరమ్ము ఆమూర్తి అనవసరమగుటచే నదృశ్యను. ఆమూర్తిలో నించుకేని మృదుత్వమునుగాని లాలిత్యమునుగాని గానరాను. అతిభీకర స్వరూపము ఎంచమావతారుడైన త్రివిక్రముడైనను, బలి నడంచుటకంటె అన్యము అతనిలో నగోచరము శిష్టుల నొక్కనినైన ప్రత్యక్షముగ రక్షించినట్లు గానము అంతె బరిశోరాము డావేశావతారి మన బడి, తా త్కాలికోద్రేకమున నాటి దుష్టపాలనాకౌశల్యాలైన ఋతియుల నసంఖ్యాకముగ బరిమార్చినట్లు ద్యోతకము. అందును గూడ శిష్టరక్షణము చెప్పుకొన దగినంత గానరాదు. అటుల నీ యీరుగురుగూడ నవతారములుగనే పరిగణింపబడిరి. శ్రీరామచంద్రు డిన్నినో శిష్టపాలనమునకై జనించి, అందుల కవసరమైన దుష్టశిక్షణము గావించినట్లు స్పష్టము. ఆ రాజేం ద్రుడు ఏతత్కార్యసాధనమునకై రాజ్యమును త్యజించి, సతిని బాసి, అరణ్యముల గష్టపడి, రాక్షసుల జిక్కి, ఎంతయో శ్రమ

గావించినగాని కార్యసాఫల్యము నొందలేదు. అందుచే నత నిలో నెక్కువ మానవత్వము గోచరించుచు దైవలక్షణములు అవిస్పష్టము. కాన నా ప్రభుకులాలంకారుడు సంఘమున సర్వ విధాదర్శమూర్తియై విరాజిల్లి, సర్వవిధ ప్రపంచసంబంధముల దానె చుక్కానియై వెలుగొందినట్లు స్పష్టము. విగోధినైన ప్రభేమించు సమరసశాలి శ్రీ రఘురామచంద్రుడు అందుచే నీతనియందు సంపూర్తిగ నవతారలక్షణములు విదితము. అనేక మహర్షి పుంగవుల రక్షించెను, రాక్షసుల సంహరించెను. అంజనీసుతున కుపదేశించి యుత్తీర్ణుని గావించె నా సీతా వల్లభుడు ఈవిధముగ అవతారతత్త్వము దశావతారములలో క్రమన్యాయమున బరిణమించి శ్రీరామచంద్రునితో సమగ్ర స్థానము నొందియున్నది.

కాని యీసోపానముల శ్రీకృష్ణ స్థానమెద్దియో పూర్వోక్తమురీతి నీతని సర్వజనాకర్షణీయత్వము, స్త్రీపురుష సమాదరణము, పూర్వఅవతారముల గానరాదు. శ్రీకృష్ణునికి వలెదా నవతారమనిగాని, సంపూర్ణ పరమాత్మనే యను జ్ఞానము గాని వారికి లేదు ఈతనిలో నడుగడుగునకు మానవత్వము కంటె దేవత్వమే ప్రదర్శితమగుచు, జూపరులకు ఆతడు సాక్షాద్భగవంతుడే యను గాఢవిశ్వాసము, భక్తిప్రపత్తులు చిత్తసీమనుండి ప్రవహించును. అపసరసమయములసృష్టికి బున స్సృష్టిగావించు సామర్థ్యముగూడ నీతనినుండి సాక్షాత్కరించుచుండును షడ్డైశ్వర్యములతో బాటు భగవంతునికి అన్వయింపబడు కృష్ణతత్త్వముగూడ శ్రీకృష్ణ పరమాత్మలో సంపూర్ణముగ ప్రత్యక్షమై అతడు సంపూర్తిగ పరమాత్మయే

యను నమ్మకము భక్తులకు గలుగజేయును. అందుచే శాండిల్య సూత్రముల ననుసరించి 'ముఖ్యం తస్య హి కారుణ్యం' (49) అనురీతి నవతారములకు గారుణ్యమే జనన హేతువుగాన, 'క్షీరాబ్ధివాసీ సరసీరుహాక్షః క్షీరం పునః కిం చకమే న గోష్ఠే' (1.4) క్షీరసాగరశయనుడైన శ్రీమహావిష్ణువు గోకులమున నతి మధురక్షీరపానమును గోరి యందు అవతరించెనని విద్యారణ్య యతీంద్రుడు శ్లోకంకర విజయమున స్మరించెను

దేవకీగర్భస్థుడైయున్న శ్రీకృష్ణుని నుతింప నేతెంచిన బ్రహ్మాది దేవతలుగూడ 'న తేఽభవస్యేశ భవస్య కారణం వినావినోదం బత తర్కయామహే। భవో నిరోధః స్థితిరప్య విద్యయాకృతా యత స్స్వయ్యభవాశ్రయాత్మని॥' (భాగ. 10.2 41) 'మత్స్యాశ్వకచ్ఛప వరాహ నృసింహ హంస రాజన్య విప్ర విబుధేషు కృతావతారః। త్వం పాహి నస్త్రిభువనం చ తథాధునేశ భారం భువో హర యదూత్తమ మననం తే' (42) ఉ॥ పుట్టువులేని నీకభవ పుట్టుట క్రీడయ కాక పుట్టుటే, యెట్టనుడున్ భవాది దిశ లెల్లను జీవులయం ద విద్య దా, బుట్టుచునుండుగాని నిను బుట్టినదిం బలె బొంత నుండియుం, జుట్టగ లేమి దత్తి-యల జొక్కని యెక్కటి వౌదు వీశ్వరా' (ఆం. భాగ. పూ 10 99) మ॥ 'గురు పారి నమవై జలగ్రహమవై కోలంబవై నృకే, సరివై భిక్షుకుడవై హయాననుడవై క్ష్మాదేవతాభ ర్తవై, ధరణీనాథుడవై దయాగుణగణోదారుండవై లోకముల్, పరిరక్షించిన నీకు మ్రొక్కెద మిలాభారంబు వారింపవే' (100) అని కీర్తించి శ్రీకృష్ణుని యవతారములలో జేర్చి రామావతారానంతరము

అష్టమావతారముగ వచించిరి అవును, అవతారలక్షణము లన్నియు నీతనిలో ఒర్యవసానము నొందియున్నవి.

కాని కొన్ని శాస్త్రములు 'మత్స్యకూర్మవరాహాశ్చ నారసింహశ్చ వామన। రామో రామశ్చరామశ్చ బుద్ధః కల్కి రేవ చ॥' అని వచించుచు, రామత్రయము నా బడు, పరశు రామ, రఘురామ, బలరాముల అవతారముల జేర్చి, శ్రీకృష్ణస్థానమున బలరాముని జేర్చియున్నవి. కాని బలరాము నియం దెట్టి యవతారలక్షణములు గోచరము కావు శ్రీకృష్ణా గ్రజుడను గౌరవముచే నాస్థానము నొసంగియుండవచ్చును. అతడు సాధించిన శిష్ట రక్షణము గాని, దుష్టశిక్షణముగాని యెందును గానరాదు. శ్రీకృష్ణభగవానునియందుగల అపార భగవల్లక్షణముల దిలకించి ఆతని దశావతారముల సామాన్య మైన అవతారముగ బరిగణించుట అసమంజసమని కొందరు విజ్ఞానులు భావించి, శ్రీకృష్ణుని నవతార మనక నేవలము బరమాత్మయే అంశమునగాక సంపూర్ణముగ నావిర్భవించి నట్లు విశ్వసించి, అతని సంపూర్ణ పరిపూర్ణ అవతారముగ నన్వయించిరి. అటులైన దశావతారముల అష్టమావతార స్థానము అసంపూర్ణముగాన, శ్రీకృష్ణునికి జ్యేష్ఠ భ్రాతయైన బలరామున కాగౌరవమును సంప్రాప్తింప జేసిరి. అట్లు గావించుట అసముచితమేమో! శ్రీకృష్ణుడు పరిపూర్ణావతారము గావుట కఖిలలక్షణములు ఆతనియందు ద్యోతకముగాని బలరా మునిలో సామాన్యావతారమునకు వలసిన గుణగణములెందును అభావము. అందుకు శ్రీరామచంద్రుని బిమ్మట రాగల అవ తారము, అత్యధిక సద్గుణసంశోభితమై అధిక శక్తిసామర్థ్యముల

గలిగి యుండుట సహజము ఈవిధముగ శ్రీకృష్ణపరమాత్మ అవతారములలో గణింపబడియున్నను, అయ్యవతారస్థాన నిర్వహణమున నసాధారణ ప్రజ్ఞావిశేషమును జూపించుటచే నతడు సంపూర్ణావతారమనియు గ్రహింప నుచితము

శ్రీకృష్ణుడు చారిత్రకపురుషుడా ?

According to Barth and Hopkins, Krishna was not a human being at all, but a popular divinity whose identification with Vishnu gave rise to sectarian Vaishnavism [32] బార్తు, హాప్కిన్సుల అభిప్రాయము ప్రకారము శ్రీకృష్ణుడు మానవుడు కానేకాడు అత డొక సర్వజన ప్రియమైన దైవమైయుండి విష్ణువుతో నేకీభూతము కావుటతోడ వైష్ణవ శాఖాభివృద్ధికి కారణమయ్యెను. అనగా వీరి మత ప్రకారము శ్రీకృష్ణుడు చారిత్రాత్మక పురుషుడు కాక, కేవల మూహాజనిత వ్యక్తియై కల్పింపబడి, కాల క్రమమున వైష్ణవమతావలంబకుల కిలవేల్పుగ రూపొందెనని తాత్పర్యము Barth considers Krishna to be a solar deity. Like those of many solar deities, his first appearances were beset with perils, and obstructions of every kind—. In the Veda, the sun in the form of Martanda is the eigth son born of Aditi, and his mother cast him off just as Devaki [33] కృష్ణుని ఆదిత్య

32. Prof D C Sarkar History and Culture of the Indian People, Vol, 2, p, 434

33. Prof, Hemachandra Roy Chaudhury Materials for the Study of the Early History of the Vishnava Sect, p. 24

దైవముగ భావించు పండితుడు తలంచును. అనేకాదిత్యపురుషుల వలె శ్రీకృష్ణుని ప్రథమాగమనము కష్టభూయిష్ఠమై, వివిధాటంకదాయకమై యొప్పారియున్నది. వేదములో మార్తాండ రూపుడు సూర్యుడు అదితికి ఎనిమిదవసుతుడు, దేవకివోలె నామెయు అతని బిత్యజించెను అని వేదసామ్యమును ఆ పండితుడు గానబరచి ఆమార్తాండుడే కృష్ణుడై యుండనోపును. అందుచే కృష్ణుడు నూనవ్వుడై చారిత్రాత్మకపురుషుడు కాడని భావించెను

శ్రీ కృష్ణ - క్రీస్తులు

కొందరు ఇంకను ముందుకునడచి శ్రీకృష్ణ అవతరణము నైజమున లేదనియు, కాని, ఏసుక్రీస్తు యనంతరమున నా క్రీస్తు శబ్దము కృష్ణరూపమునుబొంది, భారతమున వ్యవహారమును గడించి దాని చుట్టు వివిధ కథావస్తువులు చిత్రంపబడిన వనియు సాహసముగ భావించిరి క్రీస్తు జనించిన స్థానము చావడియు, కృష్ణజన్మస్థానము చెరసాలయు నగుచుండ బోలిక లెక్కడ? ఏసు సామాన్యకుటుంబజన్మడైయుండ, శ్రీకృష్ణుడు రాజవంశీయుడై యున్నాడు. వసుదేవుడు బాలకృష్ణుని యమునను దాటించి గోకులమునకు కంసునకు భీతిజెంది జేర్చుటయు, జోసఫ్ ఏసును హెరాడ్ ప్రభువునకు వెరపుజెంది స్థలాంతరమైన ఈజిప్టునకు బెత్లెహామునుండి గొనిపోవుటయందు పోలిక లెంతమాత్రము గలవు? ఏసు బాల్యజీవనము అదృశ్యమై యుండ, శ్రీకృష్ణుని బాల్య లీలావిభూతులు శిశువులనుండి జ్ఞానులవరకు బారమార్థిక వారవశ్యమును గలిగించునుగదా!

తర్వాత వీరిరువురి జీవితముల నెందును నెట్టి సామ్యమును అగోచరము. అట్టియెడ నిక జెరూసలేమునకు జెందిన ఏసు క్రీస్తుభారతావనిలో శ్రీకృష్ణుడగుట ఎట్లు పొసగగలదు? అది అనూహ్యము, అసంగతము

అంతియగాక, నీపాశ్చాత్య పండితులకు ఎంతయోచించి నను ఏసుకుబూర్వము ప్రపంచమే అగోచరము' అట్టియెడ భారతమున నిట్టి అసాధారణ సర్వాకర్షణీయ మహాపురుషు లుండుట వారిదృష్టికి అసంభవము భారతీయ చారిత్రమంతయు వారి క్రీస్తుకు ముందు 6 శతాబ్దములను మించి పోనలవికాదు. అందుచే భారతీయచారిత్రక మహాత్ముల, ప్రభువుల, నాపరిధి లోని కిమిడ్చి అన్వయింప వారి యత్నములు. అగుట నసం ఖ్యాక అసందర్భ ప్రతిపాదనముల, యుక్తిబాహ్య తాత్పర్య ముల, అపహాస్యకర సిద్ధాంతముల వారు లేవనెత్తి, భార తీయ చరిత్రాకథనమున బెక్కు సమస్యల గల్పించిరి అందులో శ్రీకృష్ణ క్రీస్తు సమస్యయు కథనము ఒకటిగ నున్నది ఇందు లేశమాత్రమైన యాధార్థ్యముగాని యుక్తిగాని లేకుండుట విస్పష్టము.

అందుచే సర్కారు పండితుడు వాకొనురీతి The attempts to make him a solar myth are as unconvincing as the endeavours to prove that Buddha and Christ are imaginary figures [34] శ్రీకృష్ణుని ఆదిత్యసంబంధకల్పనముగ జేయు యత్నములు బుద్ధ క్రీస్తు లూహారూపులని నిరూపింప

34. D C Sarcai History and Culture of the Indian People, Vol 2, p. 435

జరుగు ప్రయత్నములవలె అసమ్మతములని తెలియుచున్నది. అంతియగాక ముందు మనము గాంచబోవుచందము శ్రీకృష్ణ భక్తివిధానము ఏసుక్రీస్తుకు బూర్వమేకాక Is much older than that of Buddha [35] బుద్ధుని కంటె నతి ప్రాచీనమనియు స్పష్టము అందుచే ఏసుక్రీస్తుకు బూర్వమే ప్రబలి వ్యాప్తమై యున్న శ్రీకృష్ణచారిత్రము క్రీస్తు ననుకరించి కల్పింపబడిన దను వాదనము అతి నిర్వీర్యము మరియు నిస్సందేహము. అందుచేతనే అరవిందుడును, We know too that Krishna and Arjuna were the objects of religious worship in the pre-Christian centuries [36] కృష్ణార్జునులు మతవిషయక పూజార్హులగుట క్రీస్తుకుపూర్వము కొన్ని శతాబ్దములకు బూర్వమే కలదని మనకు తెలియునని వచించెను. అందుచే The historical Krishna, no doubt existed [36] నిస్సందేహముగ చారిత్రాత్మక కృష్ణుడు ఉండెను అని అతని నిర్ణయము.

ఈవిషయమును వివరించుచు, పాణినీయ సంస్కృత వ్యాకరణమున 'వాసుదేవక' శబ్ద నిర్మాణమును జర్చించుచు, వాసుదేవుని భక్తులుగ దీర్మానింపబడినది. ఆ పాణినీయ వ్యాకరణము పండితాభిప్రాయమున క్రీ పూ. 5 వ శతాబ్దము కావుటచే నంతకు మున్నెన్నడో శ్రీవాసుదేవ కృష్ణుడుండియుండవలయునని నిశ్చయము. అంతియగాక క్రీ పూ. నాల్గవ శతాబ్దమునకు జెందిన Magasthenes మెగస్థనీసు, అలెగ్జాండరు చక్రవర్తి పనుపున భారతదేశమున కేతెంచి, పాటలీపుత్రాది

35 Swami Vivekananda The Complete Works, Vol. 4 p, 361

36. Sri Arabinda Ghosh Essays on Gita, p, 17

మహానగరముల దర్శించి, తన అభిప్రాయముల క్రోడీకరించి రచించెను. అందు మధురానగర ప్రాంతముల కృష్ణవాసుదేవ భక్తిసిద్ధాంతము ప్రచారము నొందియున్నదని అతని కథనము. అందుచే నీ కృష్ణమతము క్రీ పూ. 4వ శతాబ్దమునకు పూర్వమే భారతమున ప్రఖ్యాతమని విదితము. మరియు Besnagar బెస్‌నగరి స్తంభశాసనము ననుసరించి చూచినచో, 2వ శతాబ్దమునకు జెందిన Heliodirus హెలియోడిరసు అను గ్రీసుదేశ రాయబారి, భారతమునసుండి దేవాధిదేవుడైన నీ వాసుదేవుని మతావలంబకుడై యున్నట్లును దెలియుచున్నది. ఇట్లనేక ప్రమాణములబట్టి శ్రీకృష్ణ మతశాఖ ఏసుక్రీస్తు మత మున కనుకరణముగాక, అతఃపూర్వమే అత్యంత ప్రఖ్యాతమై వ్యాప్తమై యున్నటుల నిస్సందేహము [37]

అటులైనచో నిక శ్రీకృష్ణుడు నా ప్రఖ్యాతుడైన A unique figure in the history of human evolution [38] మానవపరిణామచారిత్రమున ని అద్భుతమూర్తియొక్క పుట్టు పూర్వోత్తరము లెవ్వి? ఈవిషయముల నొకించుక గమనించె దముగాక!

శ్రీ కృష్ణుడు - వేదము

ఋగ్వేదమున కృష్ణనామము కొన్నిస్థానముల గోచరము. అచట కృష్ణుడు దేవాధిదేవుడుగాక, దేవతల ప్రభువైన ఇంద్రుని విరోధి మరియు ప్రజానీకమునకు గంటకు డగుటచే

37. D. C. Sircar History and Culture of the Indian People, Vol 2, p. 432

38. Prof. Sisir Kumar Mitra The Vision of India, p. 15

వారు ఇంద్రుని ప్రార్థించి కృష్ణుని సంహరింపగోరిరి. అందుచే నింద్రుడు పెద్దపెట్టున అంశుమతి నాబఖ్యాతమైన యమునా నదివద్ద దశసహస్రాధిక సైన్యములతోనున్న కృష్ణు నెదిరించి జయించినట్లు ఋగ్వేద కథనము (8 96 13). 'అవద్రప్సో అంశుమతీ మతిష్ఠ దియానః కృష్ణో దశభిః సహస్రైః ఆవత్, తమింద్రః శచ్యాధమంత మప స్నేహితీ ర్నృమణా అధత్త (8 96.13) శీఘ్రగమనశీలుడైన కృష్ణుడు, దశసహస్ర దస్యులతో అంశుమతి దగ్గర గలడు. బుసగొట్టుచున్న ఆతని, శక్తివంతుడైన యింద్రుడు పట్టుకొనెను మానవశత్రుయోధిలాషియై యింద్రుడు అతని క్రూరసైనికసమూహముల హతమార్చెను అని మంత్రార్థము. ఇచట కృష్ణనామకుడు నాడు దస్యు లన బరగు అనార్యజాతికి జెందిన మహానాయకుడని స్పష్టము. మరియు నొకమంత్రమున 'ప్ర మందినే పితు మదర్చతా వచో యః కృష్ణగర్భా నిరహన్నృజిశ్వనా అవస్యవో వృషణం వజ్ర దక్షిణం మరుద్వంతం సఖ్యాయ హవామహే' (1 101.1) మనకు హితము గావింప తలంచి, కృష్ణుని భార్యాగర్భముల, రిజస్వంతునితో, మనకు మిత్రుడగుటకై, విచ్ఛిన్నము గావించిన వజ్రాయుధధారి, వరప్రదాత, మరుద్గణసేవ్యుడగు దేవేంద్రునికి మన హవిస్సుల నర్పించెదముగాక అని ఋగ్వేదమున నిశ్చయించినట్లుగూడ విదితము. ఆనాటి కృష్ణసంతతి గూడ ప్రజాశ్రేయమునకు భంగకరమగుటచే నింద్రుడు కృష్ణుభార్యా గర్భముల ఖండించినట్లు దెలియుచున్నది. కృష్ణ-ఇంద్ర సంఘర్షణమునుగూర్చి మరియొక చోట వివరింపబడినది. 'అవద్రప్సో అంశుమతీ మతిష్ఠ దియానః కృష్ణో దశభిః సహస్రైః ఆవత్

తమింద్రః శచ్యాధమంత మప స్నేహితీర్న్నృమణా అధ త్త' (ఋు. వే. 8 96.13) శీఘ్రగామియైన కృష్ణుడు, పదివేల దస్యు సైన్యములతో నంశుమతి దగ్గరనుండెను. ఇంద్రుడు తన పరాక్రమముచే జలమున బుసకొట్టుచున్న ఆతని బట్టి, మానవ హితుడు కాన, అతని దుర్మార్గులైన సేనల గొట్టెను. ఈ పోరాటమును ప్రత్యక్షముగ గాంచిన నొకడు తర్వాత మూడు మంత్రముల దాని వర్ణించెను. ఆ శీఘ్రగామి అంశుమతీతీరమున నొక యందరాని స్థానమును బొంచియుండుటను నే గాంచితిని. మేఘమధ్యమునగల సూర్యునిరీతి ఆకృష్ణుడు దాగియుండుట నే చూచితిని. అతని రణమున జయింపుమని నేను మిమ్ముల ప్రార్థించుచున్నాను. అంత నాశీఘ్రగామి ప్రకాశించుచు, నంశుమతి ప్రవేశించి ఆస్వరూపమును దాల్చెను. ఇంద్రుడు, బృహస్పతి సహాయమున నా నిరీశ్వరవాదబృందమును దగ్గరకు వచ్చుటతో గొట్టివై చెను అని 14, 15, మంత్రముల ఋగ్వేదము వివరించినది.

ఈవిధముగ ఋగ్వేదమున కృష్ణుడొకడు గోచరము. కాని యితడు వైకథనము ప్రకారము జనవిరోధి, నాస్తికుడుగ వర్ణింపబడియున్నాడు. అతని సంహారమునకై ప్రజానీకము ఇంద్రుని ప్రార్థించినట్లును, అంగులకు నింద్రుడు సహితసన్నాహమున నాతని ఎదిరించి యోడించినట్లును వ్యక్తము. అతని రాక్షసుడనియు వేదమంత్రములు తెలుపుచున్నవి. కాని యీ కృష్ణునికిని, పురాణముల నున్న శ్రీకృష్ణునికి ఎట్లు సంబంధము కలదు అను విషయము గమనీయాంశము. కాని యీ కృష్ణుడు, ఎట్లు యోచించినను, పురాణకృష్ణునికి ఆధా

రము కానేరడు. ఈతడు దస్యుజాతికి జెందిన మహానాయకుడై, మాయలమారియై, ప్రజాపీడనమున జీవించు ఆటవికుడై యుండును. ఇతని ప్రవర్తనములకు రోసి, అతని నామము నుచ్చరింపక నాతని వర్ణమునే అనగా శారీరక వర్ణమునే అతని కన్వయించుచు బై మంత్ర పారములు వ్యవహరించినట్లు తెలియుచున్నది. ఒకమంత్రమున నాతని 'త్వచం కృష్ణామరంధయత్' (1.130.8) నల్లని చర్మముగల నా రాక్షసుని జీల్చివై చెను అనియు వాకొనెను. అటులే ఆ జాతివారల 'కృష్ణయోనీః' (2.20.7) కృష్ణవర్ణజులనియు, 'కృష్ణామప త్వచం' (9 41.1) కృష్ణవర్ణ చర్మముగల రాక్షసుడనియు, (9.73 5) నాతని ప్రస్తావనమున ఆతని శరీరవర్ణమునే ప్రధానముగ గైకొని కృష్ణపద ముపయోగింపబడినది కాని, అతని నామము కృష్ణుడు కాదు. అందుచేతనే ఋగ్వేదము 'పంచాశత్ కృష్ణా ని వపః సహస్రా ఒత్క-ం' (4 16.13) పిమ్మట నింద్రా నీవు ఏబదివేల కృష్ణవర్ణుల జంపియున్నావు అను మంత్రమున 'కృష్ణాని' అని బహువచన ప్రయోగము గావించినది అందుచే నా జాతివారి నందరిని ఋగ్వేదము కృష్ణులు అని వ్యవహరించి, అందు నాయకునిగూడ, అతని నామమును దెలుపక, నల్లనివానిగనే వచించియున్నదని విస్పష్టము. కావున, నీసర్వనామధారియైన కృష్ణ డెట్లును మన శ్రీకృష్ణ విషయమున బొంకు సలుపజాలడని విదితము.

కాని కొన్నిమంత్రముల మరియొక కృష్ణుడు స్పష్టముగ గోచరము. అతడు యీ పూర్వోక్తకృష్ణునికి విరుద్ధలక్షణములు కలవాడు. అతడు ఆంగిరస వంశమునకు జెందిన మహా

ర్షియై, ఋగ్వేదమున 8.85 3, 8.87.-,8. 85.- సూక్తములకు గర్తయని 'కృష్ణ ఆంగిరసః' యని వ్యవహరింపబడెను. అందుచే నతడు అంగిరస వంశజుడైనవాడని విస్పష్టము. 'శృణుతం జరితుర్హవం కృష్ణస్య స్తువతో నరా' (8 85 4) మంత్రకర్త యగు కృష్ణుని స్తుతి నాలకింపుడు అని అశ్వినీదేవతల సంబోధించి కృష్ణుడీ సూక్తమును జెప్పెను. ఇచట వారికొరకు కృష్ణుడు ప్రార్థించును (8.85 3). మరియు నీకృష్ణుడికి నొక ప్రత్యేకతగూడ వేదమున గలదు. ఈ కృష్ణునికి విశ్వకుడను ఒక పుత్రుడు కలడు. అతనికి విష్ణపుడు అను కుమారుడును గలడు (1.116 23) కృష్ణుని పౌత్రుడైన విష్ణపుడు ఇంద్రాదుల స్తుతించి, వారి కృపావిశేషమున నధిక సంపదల నార్జించెను (8.87.3). కాని కారణాంతరములచే నాతడు సర్వము నోల్పోవుటచే నా పుత్రునికొరకు విశ్వకుడు ప్రార్థించుచున్నాడు. తప్పిపోయిన బశువును మందలోనికి ఆహ్వానించినట్లు విష్ణపుని గైకొనుమని అతని ప్రార్థనము (1.116.23). కృష్ణప్రోక్తముగనున్న 8.85 వసూక్తమున కృష్ణుడివిషయముల బ్రస్తావింపగ, సోమపానమునకు అశ్వినీదేవతల నాహ్వానించును. కాని అతని కుమారుడైన విశ్వకుని కన్వయింపబడు 8.86 వ సూక్తమున తన పుత్రుని యోగక్షేమముల కాసించి అతడు దేవతల ప్రార్థించును. అట్లు ప్రార్థించుచు 'మానో వియాష్టం సఖ్యా ముమోచతం' మన మిత్రత్వమును భ్రమింపక బగ్గముల సారించి రమ్ము అని కోరుకొనును. అందుచే వీరి మిత్రత్వము చిరకాలగతముగ జూపట్టును. తన తండ్రియగు కృష్ణుని ప్రార్థనములు దేవతల కెంత ప్రీతికరములో నట్లే

తన స్తుతులుగూడ ప్రీతిపాత్రములని సగర్వముగ విశ్వకుడు చెప్పుకొనును (8.86.4) కావున మిత్రత్వభంగము గలుగ నీయక దన పుత్రుడైన విష్ణుని రక్షింప నితడు ప్రార్థించును. అందులకు మన్నించి, అభిమానించి, కృష్ణపుత్రుడైన విశ్వకుని బ్రాహ్మణముల కనుగ్రహించి, విష్ణుని గాపాడినట్లు(8.85.4) మంత్రము తెలుపుచున్నది.

అట్లుకాక, ఋగ్వేదమున నిందవికోధిగ బేర్కొనబడిన నల్లని కృష్ణుడే, నాటి ఆటవిక జనసంఘమునకు వేలుపై యుండి, పరాజితుడై, at the time of the Bhagavat Gita, he recovered much lost ground and got reinforced by becoming identified with the Vasudeva of the Bhagavatas and the Vishnu of the Vaishnavas. It is this miscellaneous origin and history that make him the author of the Bhagavat Gita, the personation of the Abselute, as well as the cowherd playing the flute on the banks of the Jumna [39] భగవద్గీతాకాలమునకు దన స్థానమును నొంత నిలువ ద్రొక్కికొని, భాగవతుల వాసుదేవునితోడను, వైష్ణవుల విష్ణువుతోడను ఏకత్వము నార్జించి శక్తిని గడించెను. ఈ నానావిధమైన జనన చారిత్రములు అతని గీతాకారుని గను, అవతారునిగను, యమునాతీరవిహారియై వేణుగాయకుడైన యాదవ బాలునిగ గావించెను అను కృష్ణపరిణామ వివరణము అసమంజస మనిపించును. వేదమున ప్రస్తావింపబడిన కృష్ణు లిరువురును మానవమాత్రులేగాని దేవతలు మాత్రము కాదు. అందుచేతనే The pre-epical literature of the Hin-

39. Dr. S. Radhakrishnan Indian Philosophy, Vol 1, p. 87

dus knows a human Krishna, but is silent about a deity Krishna [40] పురాణపూర్వ హిందూవాఙ్మయము మానవ మాత్రుడైన కృష్ణు నెరుంగునుగాని దేవతయగు కృష్ణునిగూర్చి మౌనమునన్నది అని హేమచంద్ర పండితుడుగూడ వచించి యున్నాడు. ఈ దృష్టిని బరిశీలించినచో The acceptance of the dark and probably aboriginal God Krishna into the Hindu pantheon on terms of equality with the white God Rudra or Siva, is one of the supremest acts of human genius [41] నల్లనివాడై బహుశః ఆటవిక దేవుడైన కృష్ణుని, తెల్లని దేవుడైన రుద్రుని, శివునితో సమానత్వమున హిందూదేవతాగణములతో నొకొనుట మానవ ప్రజ్ఞాకౌశల్య మున నొక అద్భుతకార్యము అని నుతించు వాక్యముల కృష్ణుని ఆటవిక దేవునిగ బరిగణించి, అతని హిందూదేవతగ స్వీకరించుట యను డాక్టరు హుమయూన్ కబీరు వాక్యములు చరిత్రాకథనమూరములు వేదమున కృష్ణుడు దేనతయే కాదు అని స్పష్టము. ఇక భాగవత, భారతముల నతడు ఆటవిక వంశ జుడుగూడ కాదు. ఆ విషయముల ముందు గాంచెదముగాక.

ఈ ద్వితీయ కృష్ణుడు ఛాందోగ్యమున సూచింపబడిన కృష్ణునివోలె ఆంగిరసుడై యున్నాడు. కాని యితడు క్షత్రి యుడై, రాజవంశమునకు జెందక నొక మహాఋషియై, సూక్తనిర్మాతయు నగుట గమనార్హము. మరియు నాతనికి విశ్వకుడను పుత్రుడుకలడు. పౌరాణిక కృష్ణునకు బిద్యుమ్ను

40 Prof. Hema Chandra Roy Chaudhury Materials for the Study of the Early History of the Vaishnava Sect, p. 35

41. Prof. Humayun Kabir Convocation Address, Aligarh University, 3-12-1958

డను కుమారుడు రుక్మిణీగర్భమున గలిగినట్లు కలదు. మరల విశ్వకునకు విష్ణుపుడను బుత్రుండు, బ్రద్యుమ్నునకు అనిరుద్ధుడను సుతుడు గలడు. వీరిలో నన్వయమునకు ఎట్టి అవకాశములుగలవో గవేషణార్హము. విశ్వకుడే ప్రద్యుమ్నుడా, అటులే విష్ణపుడే అనిరుద్ధుడా అని తీర్మానించుట గష్ట సాధ్యము

శ్రీకృష్ణభగవానుని వంశమైన యాదవ వంశమునకు బ్రథమ పురుషుడైన 'యదు' నామము ఋగ్వేదమున (1. 36. 18, 6 45. 1, 8. 10. 5) గోచరము. కాని అతడు యితడగునో కాదో నిర్ణయించుట దుర్లభము. మరియు ఋషి యగు గృష్ణునికి ఆంగిరస వంశమని వచింపబడియున్నను, ఛాందోగ్యాద్యుపనిషత్తులయందువలె 'దేవకీ పుత్రః'అను వివరణము కృష్ణునకు వేదమునగానరాదు. యదు, సాత్వత, వాసుదేవ నందయశోదాది నామములును పురాణముల బ్రఖ్యాతములై కృష్ణునకు సంబంధించినవై, ప్రస్ఫుటముగనుండ వేదమున నవి అభావము అందుచే నీ రెండవ కృష్ణుడైనను మన గోపాల కృష్ణుడుగాక, నైదిక మహర్షి చందుడై యుండునని దోచును. అట్లగుట, ఋగ్వేదీయ కృష్ణు లిరువురును భాగవత కృష్ణునితో నెట్టి సంబంధము లేనివారని నిశ్చయాభిప్రాయము.

శ్రీకృష్ణుడు - ఉపనిషత్తులు

ఇక నుపనిషత్తుల బ్రస్తావింపబడిన కృష్ణునిగూర్చి విచారింప యత్నించెదముగాక ! 'తద్ధైతద్ఘోర ఆంగిరసః కృష్ణాయ

దేవకీపుత్రాయోక్త్వా ఉవాచ' (3 17.6) ఆంగిరస పుత్రుడైన ఘోరమహర్షి దేవకీతనయుడైన కృష్ణునికోరకు దీనిని వివరించెను అను ఛాందోగ్య మంత్రము గలదు అదే విధముగ 'బ్రహ్మణ్యో దేవకీ పుత్రో బ్రహ్మణ్యో మధుసూదనః' (4) అనియు నారాయణోపనిషత్తు వచించినది. ఈ మంత్రముల కృష్ణుడు దేవకీపుత్రుడని మాత్రము వచింపబడెను. అతడు ఆంగిరస వంశీయుడైన ఘోరుని వద్ద విద్యల నార్జించెను అనియు ఛాందోగ్యమున మరియొక విశేషము గలదు. అందు బ్రస్తావింపబడిన ఘోర ఆంగిరస మహర్షి సూర్యోపాసకుడుగ కౌషీతకీ బ్రాహ్మణము వాకొనునని (30.6) పండిత హేమచంద్రుని తాత్పర్యము [42] ఈ విషయము నింకను దరచి, In the Upanishad and in the Gita we find the same doctrines associated with the name of one and the same person (Krishna the son of Devaki). There is no escape from the conclusion that their doctrines were actually learnt by Krishna from Ghora Angirasa, and were transmitted by him to his disciples - the Bhagavatas and formed the kernal of the poem - Bhagavat Gita [43] ఒకే సిద్ధాంతము ఛాందోగ్యోపనిషద్గ్రంథములలో దేవకీపుత్రుడైన కృష్ణుడను ఒకేవ్యక్తికి సంబంధింపబడియున్నది. కృష్ణుడు ఆసిద్ధాంతముల ఘోర ఆంగిరసునివద్ద నేర్చుకొని, తన శిష్యులైన భాగవతులకు బోధించి యుండుననియు, నదియే భగవద్గీతాసారముగ నయ్యెననియు దీర్ఘనింపక దప్పుచున్నది

42 Prof Hemachandra Roy Chaudhury Materials for the Study of the Early History of the Vaishnava Sect, p 48

43 Prof. Hemachandra Roy Chaudhury Materials for the Study of the Early History of the Vaishnava Sect, p. 50

కాదని పండిత చౌధురి తాత్పర్యము. కాని దేవకీపుత్రుడని వచించినంతమాత్రమున నా ఛాందోగ్యకృష్ణుని ఔరాణికకృష్ణునిగ నన్వయించుట గష్టసాధ్యము. గురువర్యుడైన ఘోరమహర్షిని ఆంగిరసపుత్రునిగ ఆతని జనకనామమును వచించి, కృష్ణుని విషయమున దల్లియగు దేవకిని ఎందులకు ఉపనిషత్తు దెల్పెనో విచారణీయాంశము. పురాణాదులు, కృష్ణుని వాసుదేవుడని విస్పష్టముగ దండ్రినామము నన్వయించి వచించుటయు గమనార్హము ఉపనిషత్తుల నాతని వాసుదేవుడని తెలిపియుండలేదు. ఈ దేవకీనందనుడు అన్యుడై యుండనగునేమో! ప్రముఖుడైన జనకుడుండ, జనని నామము ప్రధానముగ సంతానమునకు అన్వయింపబడుట అరిదిగదా. వంశనామములుగూడ పురుష వ్యక్తి ప్రాధాన్యమున నేర్పడుటయు సామాన్యము. అర్వాచీనమనబడు కృష్ణోపనిషత్తు 'నిగమో వసుదేవః' (8) వసుదేవుడే ఉపనిషత్తులు అని యన్వయించి దేవకి ప్రస్తావనమునే తెలుపలేదు. మీరు మిక్కిలి 'యో నందః పరమానందః యశోదా ముక్తిగేహినీ' (5) ఏది బ్రహ్మనందమో యది నందుడనియు, ముక్తికాంతయె యశోదయనియు, యథార్థ జనకులైన దేవకీ వసుదేవులగాక బెంచిన యశోదానందుల స్తుతించినది ఆటులే త్రిపుండ్రధారణ విధానమును బోధించు ఉపనిషత్తు వాసుదేవోపనిషత్తు అనియు బేరొందినది. గోపాలపూర్వతాపిన్యుపనిషత్తు దేవకీ యశోదా నామముల సూచింపక 'నందాది వసుదేవాది' (2) అని నందవసుదేవుల మాత్రము పేర్కొన్నది. గోపాలోత్తరతాపిన్యుపనిషత్తు మాత్రము 'శ్రీకృష్ణాయ దేవకీనందనాయ' యని వచించి

యున్నది. కాని అప్రధానముగ నెల్లరతోబాటు దేవకీశబ్దము ప్రయోగింపబడినది. అచట దానికి ప్రత్యేకత గానుపింపదు.

అంతియగాక భాగవతకృష్ణుడు చిన్నతనమున కుచేలుడైన సుదామునితో సాందీపు డను గురుముఖమున సకల విద్యల నార్జించినట్లు విదితము (ఆం. భాగ. ఉ. 10.1003). ఆ గురువర్యుని, కుచేలునితో సంభాషణ సందర్భమున కృష్ణుడు సంస్తుతించుచు, తే॥ తివిరి యజ్ఞానతిమిర ప్రదీప మగుచు, నవ్యయంబైన బ్రహ్మంబు ననుభవించు, భరిత సత్త్వుండు సత్కర్మనిరతు డతుల, భూసురశ్రేష్ఠు డన ఘుండు బుధసుతుండు' (ఆం. భాగ. ఉ. 10 994) అని వాకొనెను కాని ఛాందోగ్యాదికోపనిషత్తుల కృష్ణు గురువరేణ్యుడు ఘోరమహర్షి. సాందీప, ఘోరు లొక్కరా యిరువురా యను మీమాంసయు నిట ముఖ్యము. ఒక్కడైనచో నిశ్చయముగ నాయుపనిషత్ కృష్ణునికి భాగవతకృష్ణునికి ఏకత్వమును రూఢిపరుపవచ్చును. అదికాకున్న వీరిరువురు అన్యులే యనియు దీర్ఘానింపక దప్పదని తోచును.

శ్రీకృష్ణుడు - భారత భాగవతములు

అదేవిధముగ భారత భాగవతములగల కృష్ణులకు వ్యత్యాసము కలదని కొందరివాదము కాని పరిసర వాతావరణముల విభేదముచే గోకులబృందావనకృష్ణునకు, ద్వారకాపతియైన కృష్ణునకు భాహ్యమున నించుక దారతమ్యమున్నట్లున్నను అది స్వాభావికముగ యథార్థము కాదు. భాగవత కృష్ణుడు బాలకుడు. గోపగోపీజన ప్రావృతుడు. కంసునుండి

రక్షింపబడుటకై తలిదండ్రులచే గోకులమునందు గోప్యముగ దాచబడిన బాలకుడు. అందుచే బాలబాలికలతో నాటపాటల కాలము గడుపుచు, వారి నానందమున ముంచుచు, దా నానందించుచు, అందులకు ఆటంకములుగ ఎదుర్కొను అనేక సంఘర్షణముల ఎదురొడ్డి, ధైర్యస్థైర్యముల జయశ్రీ నార్జించుచు నుండుటలో విచిత్రముగాని అసాధారణము గాని కానుపింపదు. మహాభారతకృష్ణుడు పౌఢకృష్ణుడు కంసాది దుష్టసంహారమొనర్చి, రాజ్యతల వారి వారి కర్పించి, తా దూరమునగల ద్వారకాపురినుండిన రాజ్యతాయుత వ్యక్తి యగుచున్నాడు గోకులకృష్ణుని లీలలు అందే వ్యాప్తములై యుండ, ద్వారకాధిపతికృష్ణుని మహాకార్యములు నాటి భారత వర్షవ్యాప్తములై, ఎల్లరు నతని వచన రచన ఆచరణముల మాత్రమే జూచుచు, నతని అనుసరించుచునో, వ్యతిరేకముగ వ్యవహరించుచునో యుండెడివారు. అనగా నాటి శ్రీకృష్ణు డెల్ల సంఘమునకు జుక్కానియై, సర్వకార్యముల దానయై కొందరకు ప్రాణముగను, గొందరకు ప్రాణాంతకుడుగను యొప్పారుట గాంచనగును. అందుచే నీ భాగవత భారత కృష్ణుల దారతమ్యమునుగాంచి వీ రన్యులనుట యుక్తి బాహ్యము.

మహాభారతమునగూడ పండిత రాధాకృష్ణ మహాశయు డనురీతి In the Mahabharata we have a combination of all traditions about Krishna that survived till then, a non-Aryan hero, a spiritual teacher, and tribal God [44]

44, Dr S, Radhakrishnan Indian Philosophy, Vol. 1, p. 494

మహాభారతమున అనార్యనాయకుడుగను, పారమార్థిక గురువు గను, ఆటవికుల దేవుడుగను, అతఃపూర్వముగల కృష్ణునిగూర్చిన సంప్రదాయములు అన్నియు మిళితములై యున్నవి. కాని యీ మహాభారతకృష్ణుని విశేషములు బూర్వవిషయముల కెంతమాత్ర మన్వయములు అనియు విచారణీయము ఆ విషయము నింకను విపులీకరించుచు, The Mahabharata contains several layers of thought super - imposed one upon another in the course of ages representing Krishna in all the grades, from a historical character to an avatar of Vishnu [44] చారిత్రక వ్యక్తిత్వమునుండి విష్ణ్వవతారము వరకు గృష్ణునిగూర్చి కాలక్రమమున నీతనిపై బొరలుపొరలుగ వేయబడిన అనేక భావపరంపరలు మహాభారతమున గలవని అతడు పచించి, We connot accept the life of Krishna as described in the Puranas [44] పురాణముల వర్ణింపబడినరీతి గృష్ణుని జీవితమును మనము స్వీకరింపజాలము. ఎందుచేత ? భాండార్కరు అభిప్రాయమున పశులకాపరులై స్థిరవాసము లేక దేశముల దిరుగు ఆభీరులను జాతి బాలదైవము నారాధించెదరు. వారు అనాగరికులైన అనార్యులు. ఆ తెగనుండి కృష్ణునకు స్త్రీలోలత్వము అన్వయమైయుండును. యాదవులు తృతీయులనియు, ఆర్యసంతతికి జెంది, భారతమునకు ద్వితీయ దండయాత్రలో నేతెంచి, యమునాతీరమున స్థిరవాస మేర్పరచుకొనిరనియు పండిత వైద్యుని అభిప్రాయము పాండవులు గూడ అనార్యజాతివారని weber వెబర్, దత్తు పండితులు భావించిరి. అనార్యులైన పాండవుల భారతీయులని జెప్పి,

44. Dr. S Radhakrishnan Indian Philosophy, Vol. 1, p 494

ఆర్యసంఘమున గలుపుటకై మహాభారతకర్త యట్లనించెనని పై వారి తాత్పర్యము. [44] కాని యాదవ కౌరవ వంశావళులు ఆర్యముగ నున్నవి గాని అనార్యసంబంధ మున్నట్లు గోచరింపదు.

శ్రీకృష్ణ పూజ్యత్వమునుగూర్చియు నా కాలమున భిన్నాభిప్రాయములున్నట్లు రుక్మిణీకళ్యాణ, రాజసూయాది ఘట్టనుల గోచరము అందు రుక్మిణీ సోదరుడైన రుక్మియు, శిశుపాలుడును, శ్రీకృష్ణుని అనార్యజాతివానిగ నిందించెదరు. కాని యానింద కృష్ణునికి సంప్రాప్తించుట అనార్యత్వమునగాక, గ్రామసీమయైన గోకుల బృందావనాది నివాసము అని వ్యక్తము. చక్రవర్తులమధ్య బెరుగక, పేదలమధ్య, పల్లెల బెరుగుటయు, దనచిన్ననాటి చేష్టలును శ్రీకృష్ణ ప్రత్యర్థులకు నిందావకాశమును గల్పించినది. అవి నైజములుగాక అసూయాద్వేషజన్యములుగ భావింపనగును శ్రీకృష్ణ విరోధులకే గాక భక్తులకుగూడ శ్రీకృష్ణలీలావిషయిక సందేహములుత్పన్నములైనట్లు 'సంస్థాపనాయ ధర్మస్య ప్రశమాయేతరస్య చ। అవతీర్ణో హి భగవానంశేన జగదీశ్వరః॥' (28) 'స కథం ధర్మసేతూనాం వక్తా కర్తాభిరక్షితా। ప్రతీపమాచరద్బ్రహ్మన్ పరదారాభిమర్శనం॥' (29) 'ఆప్తకామో యదుపతిః కృతవాన్ వై జుగుప్సితం। కిమభిప్రాయ ఏతన్నో సంశయం ఛింది సువ్రత॥' (భాగ. 10. 33 30) మత్తకోకిల॥ ధర్మకర్తయు ధర్మభర్తయు ధర్మమూర్తియునైన సత్కర్మ డీశుడు ధర్మశిక్షయు ధర్మరక్షయు జేయగా. నర్మిలిన్ ధరమీద

44. Dr. S. Radhakrishnan . Indian Philosophy, Vol. 1, p. 494

బుట్టి పరాంగనా జనసంగమే, ధర్మమంచు దలంచి చేసె నుదాత్తమానస చెప్పుమా' (ఆం. భాగ. పూ. 10.1102) అని పరీక్షిన్మహారాజు వాక్యములచే విదితము. దానికి ఆజన్మ బ్రహ్మచారియు, అవధూతయునగు శుకబ్రహ్మ చాలచక్కని సమాధానము నొసంగెను 'గోపీనాం తత్పతీనాం చ సర్వేషా మపి దేహినాం। యోఽంతశ్చరతి సోఽధ్యక్ష ఏష క్రీడ న దేహభాక్ ॥' (భాగ. 10. 33 37) ఆ॥ గోపజనములందు గోపికలందును, సకల జంతులందు సంచరించు, నా మహాత్మ నకు బరాంగన లెవ్వరు, సర్వమయుడు లీల సలిపెగాక!' (ఆం. భాగ. పూ.10.1108) అంతియగాక నీసందేహము సర్వ సామాన్యముగ నెల్లర విషయమునగూడ గలుగుచుండును. ఏదృష్టితోనైనను స్త్రీపురుషు లొక్కచో నున్న, అందు బవిత్రార్థముల నైకొనక, సామాన్యమానవులు నైచ్యదృష్టి గాంచుట లోకమున బరిపాటి అన్న సెల్లెండగూడ బవిత్ర దృష్టుల గాంచనేరదు ప్రపంచము అట్టిచో నిత్యము యువ తులగూడి యుండిన గోపాలుని నిందించుటయం దాశ్చర్య మేమి? జారుడు ఏకాంతమున నేకకాంతతో నుండునో బోడశ సహస్రాధిక యువతులతో నుండునో విచారణీయాంశము మరియు గృష్ణుని బాల్యక్రీడలన్నియు బాల్యమున జరిగినవని మాత్రము విస్మరింపరాదు. కంసు సంహరింపబోయిన బల రామకృష్ణులు 'పసిబిడ్డలు' (ఆం.భాగ.పూ. 10 1327) 'చిన్ని కుమారులకు' (ఆం. భాగ.పూ. 10.1351) 'వల్లవ బాలకులని' (1367) మొదలగు స్థలముల సూచించిన ప్రకారము శ్రీకృష్ణ నకు చాల చిన్న వయస్సుండునని విదితము. అప్పటికి విద్యా

భ్యాసమునగూడ వారు ప్రవేశింపలేదు. అందుచే వారికి పది పండ్రెండు వత్సరములకంటె నధికముండదని నిశ్చయము. కంసవధానంతరమున వారికి సాందీపునివద్ద విద్యాభ్యాసమునకు అవకాశమేర్పాటు అయినట్లును భాగవతము (పూ. 10.1408) తెలుపుచున్నది కానున నంత పిన్నవయస్కుడైన శ్రీకృష్ణుడు వ్యభిచార ప్రవృత్తుడై యుండెననుట యుక్తి బాహ్యము

మరియు శ్రీకృష్ణుడు జారుడై గోపికాజనులు జారిణులై యున్నచో నిగ్రంథగు ముక్తిదాయకమని అలౌకికానందవిభూతి వెలుగు శుకయోగీంద్రుడు, మరణింప సంసిద్ధుడై, శ్రీమన్నారాయణ పుణ్యకథాశ్రవణ కౌతూహలుడై యున్న పరీక్షిన్నృపతి కెట్లు బోధించును? అట్టి హరికథా వివరణ గ్రంథము నొండు రచించితివేని నీకు శాంతిగలుగునని నారదమహర్షి చంద్రుడు, అష్టాదశ పురాణముల రచించియు దృప్తిగాంచని వ్యాసభగవానున కెట్లు ఉపదేశించును? నిత్య బ్రహ్మానుభూతి వెలుంగుచు దిగంబరుడై గ్రుమ్మరుచున్న శుక బ్రహ్మకు సమస్త శాస్త్రవేత్తయగు వ్యాసు డెట్లు దీని బోధించును? సత్రయాగవ్యాజమున సమావేశమైన మౌని పుంగవుల నుద్దేశించి, యీ శ్రీకృష్ణ కథామృతమును సూత మహర్షి ఎట్లు బోధించె? వారెట్లు ఆ పవిత్రసమయమున దీని నాకర్ణించియుండిరి?

ఇదేవిధముగ నీ భాగవత శాస్త్రముయొక్క వక్తృ శ్రోతృ పరంపరగలవా రందరును మహర్షిపుంగవులే యై యున్నారు నిత్యబాలకులై మాయాతీతులైయున్న సనక

సనందాదులేమి, సాంఖ్యాయన పరాశరాదులేమి, బృహస్పతి మైత్రేయాదులేమి, ఎల్లరు మోక్షోపక్తులై, విరక్తులై నిత్య సాధనమగ్నత నున్న తపోధనులు గదా! ఇక దీన నపవిత్రత ఎట్లుండగలదో! ఉన్నచో నది చూపరుల దృష్టి దోషమని నిశ్చయము. అందుచేత భాగవతకృష్ణుని అనార్యునిగను, దోష భూయిష్ఠునిగను జూచి, భారతకృష్ణునికిని యీతనికి వ్యత్యాస మేర్పరచి, యిరువు రన్యులనుటగాని, ఒక్కరైనను, కృష్ణుడు జారచోరశిఖామణి యనిగాని తీర్మానింపనెంచుటయే దోష సంయుక్తము.

అట్లుగాక, The legends about Krishna's questionable acts appear to have their origin in the Rig-Veda, which represents Vishnu as a Kuchera (performer of bad deeds)[45] శ్రీకృష్ణునిగూర్చిన దుష్ప్రవర్తనము, వేదముల విష్ణువు కుచరుడని పరిగణింపబడియుండు విషయములనుండి పుట్టొచ్చియుండునని హేమచంద్రపండితుని భావము. శ్రీకృష్ణుని లీలల బూర్వాపరాల్లు అన్వయార్థముల గల్పించి అతిశయోక్తిగ రచించియుండిరో అట్లే ఆధునికులుగూడ నా బాలగోపాలుని చర్యలయం దనేకాన్వయముల గల్పించి, విస్పష్టవిషయముల సంక్లిష్టము గావించిరి. కాళీయమర్దనగాథను గైకొని, ఆ భౌతికములను శాస్త్రకారులు కల్పింప Later on, the Krishna cult became superior to the lower form of worship of snakes and serpants and to the Vedic worship of Indra[46] తర్వాత వేదమునగల ఇంద్రారాధనమునకును,

45. Prof D. C Sarcar History and Culture of the Indian People, Vol, 2, p, 440

46. Dr. S. Radhakrishnan . Indian Philosophy, Vol 1, p. 88

అల్పములైన సర్పాదిక అర్చనమునకును కృష్ణమతము ఆధిక్యతను సంపాదించెను. Sister Nivedita writes: Krishna conquers the snake Kaliya—. Here is the same struggle that we can trace in the personality of Siva as Nageswara, between the new devotional faith and the old traditional worship of snakes and serpants[46] కృష్ణుడు కాళీయుని జయించెను. సర్పారాధుల బూజించు సాంప్రదాయక ప్రాచీనమతములకును, నూతన భక్తివిధానమునకు గలసంఘర్షణము వ్యక్తము. శివుడే నాగేశ్వరుడని విదితము. అనగా శైవమును, శ్రీకృష్ణుడు కాళీయమర్దన ముఖమున నడంచెనని యిట తాత్పర్యము. The cult of Krishna supercedes both animistic superstitions and Vedic retualism. The dance of Krishna on the head of Kaliya means the suppression of the worship of nagas or serpants by that of Krishna[47] కృష్ణమతము వైదికమైన మూఢాచారముల ద్రోసివైచెను. కాళీయుని దలపై కృష్ణుని నృత్యము నాగారాధనమును కృష్ణమతము ద్రొక్కివేయుటను సూచించుననియు రాధాకృష్ణ పండితుని తాత్పర్యము. కృష్ణుడు యింద్రుని జయించుటయు, వైదికమతమును కృష్ణమతము అప్రధాన మొనర్చుటయనియు నాతని సిద్ధాంతము. కాని అట్టి ప్రచారము భాగవతమున జరిగినట్లుగాని, కృష్ణుడుబోధించినట్లుగాని గానరాదు. గీతాశాస్త్రమునగూడ వైదికమైన యత్నముల గావింప శ్రీకృష్ణుని ఆదేశము 'సహ

46. Dr. S. Radhakrishnan Indian Philosophy, Vol .I, p. 88
47. Dr. S. Radhakrishnan Indian Philosophy, Vol. I, p. 485

యజ్ఞాः ప్రజా స్సృష్ట్వా పురోవాచ ప్రజాపతిः। అనేన ప్రసవి ష్యధ్వ మేషవోఽ స్త్విష్టకామధుక్॥' (3 10)పూర్వము ప్రజా పతి యజ్ఞములతోడ ప్రజలను బుట్టించి 'మీరు యజ్ఞముల వలన ప్రజలను బుట్టింపుడు. మీకది కోరిన గోరికల నొసం గును' అని అతడు వారికి వచించెను. 'దేవాన్ భావయ తానేన తే దేవా భావయంతు వः। పరస్పరం భావయంత శ్శ్రేయः పరమవాప్స్యథ॥' (3 11) ఈ యజ్ఞముచేత నింద్రాది దేవతలను మీరు భావింపుడు. వారు మిమ్ము భావించెదరు గాక! ఇట్లొకరినొకరు భావించుటవలన బరమ శ్రేయస్సు గలు గును అనిగదా గీతా శ్లోకములు! ఇట నింద్రద్వేషమునైన శ్రీకృష్ణుడు వ్యక్తపరుపక నింద్రాదిదేవతల యజ్ఞపూర్వకముగ దృప్తిపరుప యాన నొసంగియున్నాడు. ఇట ప్రహ్లాపస్తావ నముగూడ గలదు. భాగవతమున నోటమి నొందిన చతుర్ముఖుని ద్వేషింపక గొనియాడియున్నాడు కృష్ణుడు. అందుచే బాలకృష్ణుని లీలలలో నంతరార్థముల గల్పించుట లోప భూయిష్ట మనక దప్పదు.

యథార్థమున భాగవత కృష్ణుడు భారత కృష్ణునివలె మానవమాత్రుడే యగును. బౌద్ధ జైన సంప్రదాయముల గూడ శ్రీకృష్ణ వాసుదేవుడు మానవానూత్రుడైన మహా యోధుడు.[48] శ్రీ త్యాగీశానందుని వివరణము ప్రకారము ఈ సర్వోత్తమ తత్త్వవేత్త, ప్రేమతత్త్వస్వరూపము. శ్రీకృష్ణుడు, Born in a prison, brought up by cow-herds, subjected to all kinds of tyranny by the most despotic monorch of

48. Prof Hemachandra Roy Chaudhury Materials for the Study of the Early History of the Vaishnava Sect, p 35

the day, and derided by the orthodox, Krishna still arose to be the greatest saint, philosopher, and reformer of his age [49] చెరసాలలో జన్మించి, గొల్లవారిచే బెంపబడి, నాటి నిరంకుశపాలకునిచే వివిధ కష్టములకెరయై, ఆచారవంతులచే నిరసింపబడి యుండియు శ్రీకృష్ణుడు ఆకాలమున సర్వోత్తమ బ్రహ్మవిడుడుగను, తత్త్వజ్ఞుడుగను, సంస్కర్తగను అభివృద్ధి చెందగలిగెను. మరియు, All the greatest sages and most immaculate saints of his time pay him divine honours; they consider him the best and most perfect among the spiritual men of his age, and with one voice acclaim him as divinity manifest on earth, looking up to him for light and guidance [49] అతనికాలమున గల సకల ఉత్తమఋషీశ్వరులును, పవిత్ర మునిశ్రేష్ఠులును, అతనికి దైవిక గౌరవముల నర్పించిరి. ఆతని, ఆకాలమున సర్వోత్కృష్టముగు అతి సంపూర్ణమును నైనవానిగ బరిగణించి, ఏకోన్ముఖముగ నతని భూతలమున నవతరించిన భగవంతునిగ బ్రకటించి, ఆతనినుండి జ్ఞానవికాసముల నర్థించుచుండిరి. In him we find the ideal house-holder and the ideal sannyasin, the hero of a thousand battles who knew no defeat, the terror of despots, sycophants, hypocrites, sophists and pretenders, the master statesman, the uncrowned monorch, the king-maker, who had no ambition for himself [49] ఆదర్శగృహస్థుడును ఆదర్శసన్న్యాసియు, అపజయము నెరుగని సహస్రాధిక రణరంగమహావీరుని, నిరంకుశులకు, వంచకులకు, కుతార్కికులకు, నటకులకు భయంకరుడుగను, కౌశల్యముగల

49 Swami Tyagisananda The Cultural Heritage of India, Vol. 3, p. 299

రాజకీయవేత్తను, కిరీటములేని చక్రవర్తిని, అభిలషింపని రాజ నిర్మాతను, అతనిలో మనము గాంచగలుగుదుము. అతడు పేద లకు దీనులకు, బాధితులకు మిత్రుడు. అతనిలో జ్ఞాన భక్తికర్మ యోగములు చక్కని మేళనమును బొంది head heart and hand బుద్ధి హృదయ హస్తములు ఏకస్వనములై యొప్పా రినవి. The philosophy of such a man cannot but be an inspiration to all who study it, and the Bhagavata, which records and illustrates his teachings is, in the words of Sri Ramakrishna, sweet as cake fried in butter of wisdom and soaked in honey of love [49] ఈ మహాపురుషుని తత్త్వ జ్ఞానము చదువరుల కెల్లరకు ఉత్తేజకరముకాకుండ నుండ జాలదు. ఆతని యుపదేశముల క్రోడీకరించి ప్రదర్శించిన భాగ వతశాస్త్రము శ్రీరామకృష్ణుని వాక్యములలో 'వివేకమనెడు వెన్నతో గాల్పబడి, ప్రేమ నాబడు తేనెలో నాన్పబడిన రొట్టెవంటి' దగును. ఈ వాక్యముల త్యాగీశానందులు చాల చక్కగ శ్రీకృష్ణుని గొప్పదనమును క్రోడీకరించి వచించి యున్నాడు.

ఈ భాగవతమునగాక నతఃపూర్వము పూర్వోక్తచంద మెందరో కృష్ణులు, వాసుదేవులున్నను, వారికి భాగవత భారత కృష్ణునికి గలిగిన గౌరవము ఎచ్చటను గానరాదు. పండిత రాధా కృష్ణుడు వచించురీతి It is clear that from the time of the Vedic hymns down to the Upanishad period there was a

49 Swami Tyagisananda The Cultural Heritage of India, Vol 3, p 299

tradition about Krishna as a Vedic thinker [50] వేద సూక్తములనుండి ఉపనిషత్తుల కాలమువరకు వేదవేత్తగ కృష్ణునికి ప్రఖ్యాతి కలుగుట విస్పష్టము. కాని విల్సన్ వచించు చందము కృష్ణుని దైవ సమానునిగ అర్చించువిధానము Utterly unknown to the primitive texts of the religion of the Hindus [51] హిందూమత ప్రాచీన గ్రంథముల సంపూర్తిగ నభావము.

అయినను యీ అసాధారణ మహా పురుషుడు ఆవిర్భవించి, మానవకోటిని బునీత మొనర్చుటచే, The writer of the Bhagavata was not content to call an Incarnation but says, 'The other Incarnations were but parts of the Lord. He, Krishna was the Lord Himself' [52] భాగవత గ్రంథకర్త అతని నేవలము అవతారుడని సంతృప్తి జెందక సర్వేతరావతారములు అతని భాగములును, శ్రీకృష్ణుడు సాక్షాత్తు బరమాత్మయే యని వచించెను. ఎందుచేత ? It is not strange that such adjectives are applied to him when we marvel at the many - sidedness of his charactar [52] అతని మూర్తిమత్వమున నట్టి సర్వవిధ వ్యక్తిత్వము నకు మనము ఆశ్చర్యచకితుల మగుచుండ, నతనికి అట్టి విశేషణముల ననువయించుటయం దాశ్చర్యము లేదని వివేకానందుని సముచిత వచనము అంతియగాక Krishna is not the authority of the Vedas, but the Vadas are the authority of

50. Dr. S Radhakrishnan Indian Philosophy, Vol 1, p. 493
51 Dr. H. H. Wilson Rig Veda, Vol 3, Intro. p. XX
52 Swami Vivekananda The Complete Works, Vol. 3, p. 256

Krishna himself [53] వేదములకు కృష్ణుడు ప్రమాణముకాక కృష్ణునకు వేదములు ప్రమాణములుగ నుండును. అది అద్భుత పరిణామముగదా !

ఈ విధముగ శ్రీకృష్ణ స్వరూప నిర్మాణమున, భాగవతము గోకుల బృందావనములు సాధనరంగములై, యాతనికి అమానుషకీర్తిని సంపాదించి, ఆ స్వల్పసంఘమున కేకైక మూర్తియై రాజిల్ల, కంస సంహారణానంతరము మధురా నివాసకాలమున సద్గురు చరణసన్నిధి విద్యారంగమున సకల విద్యానిధిగ నొనర్చి, వేద వేదాంగ వేదాంత విద్యా పారంగతునిగ నాతని గావించెను. అంత మహాభారతమున నాతడు, ప్రపంచరంగమున దుమికి, సర్వత్ర తానయై, సర్వ సమస్యల దీర్చు పెద్దయై పూర్వోక్తవిధానమున సర్వతోముఖ మహావ్యక్తిగ నవసరముల ననుసరించి, కాలముల కనుగుణముగ బరిణమించెను అవకాశములు కలుగువేళల, వాని, కౌశలమున స్వీకరించి, యుపయోగించుకొని, పరిణమించి, సంఘమునుగూడ బరిణమింప జేయగల్గుటయందేగదా గొప్పదనము ఇమిడియున్నది ! కురు పాండవ స్వార్థమే లేనిచో గృష్ణుడు యంతటివాడు గాకుండునేమో! గొల్లపల్లె నివాసమే లేకున్నచో నంత ఆకర్షవంతుడు కాగలుగువాడు కాడేమో ! రాజాధిరాజులు తనకు తలలొగ్గకున్నచో దానె చక్రవర్తి కా, యాశ జనించి కిరీటములేని చక్రవర్తి కాజాలడేమో! అయినను, సామాన్యులకు విషమఘట్టముల నా మహామేధావి తన కుపయుక్తములుగ రూపొందించుకొని, వాని నధిగమించి,

53. Swami Vivekananda . The Complete Works, Vol. 3, p. 246

ప్రజ్ఞాధురీణుడై, మహాపురుషుడై, సంపూర్ణ అవతారమని ప్రఖ్యాతి నొందియుండెను శ్రీకృష్ణభగవానుడు. అదియే ఆ ప్రజ్ఞాశీలిలోనున్న మాహాత్మ్యము.

రచయితలు - చరిత్ర

కాని, మన భారతీయ విధానము ననుసరించి యీ మహాపురుషుని చరితా కథనమున రచయితలు కొన్ని అభూత కల్పనముల గావించి, సమస్యల ఆధిక్యతర క్లిష్టత్వమును గల వరమును గలుగజేసిరనుట సత్యము అతిపూర్వ గాథల గొన్నింటిని శ్రీ కృష్ణ చారిత్రమునకు అనుసంధించి, యనేక విచిత్ర కథావళుల రచయితలు కల్పించిరి. అట్టివి ముఖ్యముగ భాగవత పురాణమున అత్యధికము. అందుచేతనే భారత కృష్ణుడు ద్వారకాధిపతియై మానవత్వము సంపూర్ణత్వము నొందిన పురుషుడుగనుండు, భాగవతి కృష్ణుడు పుట్టుకతోడ అవతారపురుషుడై, అమానుష కార్యనిర్వహణమున అజేయుడై యలరారును. అతనిలో మానవత్వముకంటె దేవత్వ మెక్కువగ ప్రతిబింబించుచునుండును. అందుచే నందు అతిశయోక్తుల కవకాశము లేకపోలేదు కాని ఆ యతిశయోక్తుల కాధారమైన కథావస్తువులనుగూడ నసందర్భముగ ద్రోసి పుచ్చుక, సత్యత్వమును బరిశీలించి గైకొనుటముఖ్యము. అతడు రాజకీయుల బరిమార్చుటయం దధికముగ నతిశయోక్తులు కానగును. అటులే అతని నధికుని గావింప ఇంద్ర బ్రహ్మాదులనే అతని పరిత్యర్థులుగ దింపి, వారి బరాభవించి భాగవతకర్త బంపివైచెను. ఇట్టి ఘట్టములలో సత్యమును స్వీకరించుట

ఉచితము. ఈవిషయమునుగూర్చి వివేకానందుడు In ancient times, there was very little tendency in our country to find out truths by historical research [54] ప్రాచీనకాలమున చారిత్రికపరిశీలనముచే సత్యముల గ్రహించుట మనదేశముల అభావవిషయము. మహాపురుషునికి గౌరవాధిక్యమును గలుగ జేయ ననేక అభూత కల్పనముల గావించుట సహజము. అటులే శ్రీకృష్ణుని విషయమునగూడ జరిగియుండునని వివేకానంద యతివరేణ్యుడు తలంచెను.

అంతియగాక నా రచయిత గ్రంథమును రచించి, దానికి దన కర్తృత్వమును బొందుపరుపక, పూర్వకాలికమైన ఒక మహావ్యక్తి నామమును గర్తగ నుంచును. దానివలన రచన కాలనిర్ణయమున గవేషణాశీలునకు అత్యధికసంక్షోభము గలుగు చున్నది. అంతటితో నూరకుండక, గొందరు కర్తలు చతురులై, తమ తమ అభిప్రాయముల ప్రత్యేకముగ గొన్ని శ్లోకముల నిర్మించి, గ్రంథమును మూర్ఖచెందనియకయే అందందు జొన్పి, పూర్వగ్రంథముల గళంకితము గావించియుండిరి. అట్టి భాగములను ప్రక్షిప్తము లందురు. ఆవిధముగ మన ప్రాచీన గ్రంథముల నసంఖ్యాక ప్రక్షిప్త వచనములు గలవని విజ్ఞులనుడి. అట్టిచో నార్షగ్రంథ పరిశీలనము, తదాధారభూత గవేషణము చాల క్లిష్టమై, వివిధ విభిన్నాభిప్రాయములకు దారి దీయుచున్నది.

ఆవిధముగ శ్రీకృష్ణచారిత్రమున ఆర్షగ్రంథముల నిట్టి కల్పితములు, ప్రక్షిప్తములు బహుళముగ నుండుటచే సత్యా

54. Swami Vivekananda The Complete Works, Vol. 4, p 99, 100

సత్యములు నిర్ణయింప గడుంగడు గష్టసాధ్యముగ రూపొంది యున్నది పూర్వము కృష్ణశబ్ద విచారణము గాంచియున్నాము. 'శ్రీకృష్ణ' నామము శ్రీకృష్ణునకు ముఖ్యనామమో, సర్వ నామమో, అన్వయనామమో తీర్మానింప గష్టతరము. అయి నను దానికి బండితులు అగణిత వ్యుత్పత్తులగూడ గల్పించిరి. 'సర్వం కరోతీతి కృష్ణః' (1 18) సర్వమును జేయువాడు కృష్ణు డనియు, 'కర్షతి చిత్తమితి కృష్ణః' (1.153) చిత్తము నాక ర్షించువాడు కృష్ణుడుగ గురుబాల ప్రబోధికా గ్రంథము తెలుప, 'కృషి రూభవాచకః శబ్దో 'ణ' శ్చ నిర్వృత్తి వాచకః। తయో ర్ైక్యం పరం బహ్మ కృష్ణ ఇత్యభిధీయతే॥' (5) 'కృష్ణ' భూ అనగా శక్తి కన్వయింప, 'ణ' నిర్వృత్తిరూప ఆనందమున కన్వయించును. ఈ రెండింటి ఐక్యము పరంబ్రహ్మముగాన నదియే కృష్ణ శబ్దమున కర్థముగ గోపాలపూర్వతాపిన్యుపని షత్తు వచించుచున్నది. 'కృషామి మేదినీం పార్థ భూత్వా కార్ష్ణాయసో మహాన్। కృష్ణో వర్ణశ్చ మే యస్మాత్ తస్మాత్ కృష్ణోహ మర్జున॥' (శాంతి. 342 79) 'గర్షణక్రియ భూమి గావింతు, జాయము కృష్ణంబుగావున గృష్ణుడనియు' (ఆం. మహాభారత శాంతి. 6 432) అనియు మహాభారత వచనము. 'కృష్' శబ్దము సద్వాచకమై 'ణ' శబ్దము ఆనంద వాచకమైనది. అందుచే కృష్ణ శబ్దము 'సదానంద' రూపమై పరబ్రహ్మమున కన్వయముగ వల్లభాచార్యుని నిర్వచనము. అతడే ఉపని షత్తుల బ్రహ్మముగను, స్మృతులలో బరమాత్మగను, భాగ వతమున భగవానుడుగను వ్యవహరింపబడెను అనియు నయ్యా చార్యవర్యునినిశ్చయము. కృష్ణునికి కృష్ణశబ్దము గోత్రనామమై

అధికముగ నుపయుక్తమగుచున్న వాసుదేవ నామమే అతని ప్రధాన నామమైయుండునని భండార్కరు పండితుని తాత్పర్యము.[55] ఈ విధముగ కృష్ణనామము పలువిధ నిర్వచనముల కేరయై యొప్పారియున్నది.

శ్రీ కృష్ణ నామములు

అటులె శ్రీకృష్ణుని కన్వయించుచున్న వివిధనామములు గూడ సంశయాస్పదములు కొంతవరకు శ్రీకృష్ణనామమే ప్రధాన నామమై యొప్పారునేమోగాని, యితర నామము లన్నియు, అన్వయార్థకములనియే తోచెడిని. Krishna's names Govinda, Gopala, Gopindra etc., may really be connected with the epithet 'Gopa' applied in the Rig-Veda to Vishnu, the Brahmanic God, with whom Krishna came to be identified త్రీణి పదా వి చక్రమే విష్ణు ర్గోపా అదాభ్యః' (ఋు. వే. 1.22.18) Gopa : protector of cows[56] శ్రీకృష్ణనామములైన గోవింద, గోపాల గోపేంద్ర మొదలైనవి, ఋగ్వేదమున బ్రాహ్మణదైవమైన విష్ణువున కన్వయింపబడిన 'గోప' శబ్దమునకు సంబంధించియుండును. కాలాంతరమున విష్ణు కృష్ణుల కైక్యము జేయబడినది. గోప యనగా గోపాలకుడు, గోరక్షకుడు అని యర్థము అని పండిత హేమచంద్రుని వాక్యము అదేవిధముగ We know that several Vedic epithets of Vishnu were in the epics and the Puranas applied to Krishna - Vasudeva. Sipivishta

55. Prof Hemachandra Roy Chaudhury Materials for the Study of the Early History of the Vaishnava Sect, p 22

56. Prof. Hemachandra Roy Chaudhury Materials for the Study of the Vaishnava Sect p. 28

(Rig-Veda 8.100.5,6), (మహాభారత. 12. 43. 8, 342, 272,73) [56] విష్ణువునకు వేదమునగల అనేక విశేషణ పదములు పురాణములలో కృష్ణ వాసుదేవునకు అన్వయించెను. వేదమునగల శిపివిష్ట విశేషణము మహాభారతమున కృష్ణుని కన్వయింపబడెను. శిపివిష్ట యన దుష్టచర్మము అనియు బట్టతల గలవాడనియు అర్థము.

పూర్వ సౌరభ భాగమున వైదికములైన విష్ణు నారాయణాది పదముల బుట్టుపూర్వోత్తరముల నోకించుక విమర్శించి గ్రహించికొని యున్నారము. విష్ణువు వైదిక దేవతయై, ఇంద్రునికి మిత్రుడై, అతనికి యుద్ధకాలముల యండయై నిలిచినట్లు వేదముల గోచరము. కాలాంతరమున నీతడే 'భగ'శబ్ద వాచ్యుడైన పరదైవముతో నేకీభూతుడై, భగవానుడై, భగవాన్ శ్రీమహావిష్ణువై, భాగవతమున ప్రధానదైవమై, కాలాంతర వైష్ణవమున కారాధ్య అధినాథుడై విరాజిల్లియున్నాడు.

అదేవిధముగ 'నారాయణ' శబ్ద వాచ్యుడైన ఒక ప్రాచీన ఋషివర్యుడు తపోగరిమచే ప్రభుత్వుడై, సర్వగుడై, సర్వభూతస్వరూపుడై, had come to be worshipped as God Himself [57] భగవంతుడుగ నారాధింపబడజొచ్చెను. క్రమముగ విష్ణువు సర్వశక్తిసంపన్నుడై, అవతారముల దాల్చు తత్త్వమై ఈ నారాయణునితో నైక్యత్వ మొనరింపబడి నారాయణుడు విష్ణువుగా నయ్యెను.[57] Similarly, Vasudeva, who

56. Prof. Homachandra Roy Chaudhury Materials for the Study of the Early History of the Vaishnava Sect, p. 28
57. Sri K. M. Munshi History and Culture of the Indian People, Vol. 2, p. xi

was till then just a hero, was accepted as God, descended on earth - Avatara [57] అటులే, అంతవరకు సామాన్య వీరునివలె నున్న వాసుదేవుడు భగవ దవతారముగ స్వీకరింప బడెను. Later, Narayans, Vasudeva and Vishnu, all these became Hari, the Deity Eternal and Supreme Lord, the Supreme Spirit, 'Vasudeva comprehending all.' [57] అంత నారాయణ, వాసుదేవ, విష్ణువులు మువ్వురు నిత్య పరమాత్మ తత్త్వమైన హరిగ నైరి 'సర్వ మిదమత్త్వమే వాసుదేవత్వముగ' అన్వయము మరల కాలక్రమమున Vasudeva - Krishna, the hero of the Mahabharata and the deity of the Yadava cult, was identified with the earlier Vasudeva, possibly, by the end of this period [57] మహాభారత యోధుడును, యాదవమత అధ్దైవమును అయిన వాసుదేవ కృష్ణుడు యీ పూర్వ వాసుదేవునితో నా భారత కాలాంతరమున నైక్య పరుపబడి యుండునని మున్షీ మహాశయుని అభిప్రాయము.

వాసుదేవనామము విష్ణువున కన్వయించుచు, సంహిత బ్రాహ్మణ ఉపనిషత్తులలో నెందును గానరాదని హేమచంద్రుడు వచించుచు, నా వాసుదేవ పద వ్యుత్పత్త్యర్థముల దెలిపెను. 'వసనాత్ సర్వ భూతానాం వసుత్వాద్దేవ యోనితః। వాసుదేవ స్తతో వేద్యో బృహత్వాత్ విష్ణు రుచ్యతే॥' (భారత. 5 70.3) మాయావనికిచే సర్వజీవుల నావరించి యుండుటచేతను, కాక అతని అద్భుత ప్రభావము

57. Sri K. M. Munshi History and Culture of the Indian People, Vol 2, p. xi.

చేతను, కాక దేవతల కాధారమై యుండుటచేతను యితడు వాసుదేవు డనబడెను అని మహాభారతము. మరల 'ఛాదయామి జగత్ విశ్వం భూత్వా సూర్య ఇవాంశుభిః। సర్వ భూతాధివాసశ్చ వాసుదేవ స్తతో హ్యహం॥' (భారత. 12. 341.41) సూర్యరూపముదాల్చి నేను విశ్వమును నా కిరణము లచే గప్పివై చెదను నేను సర్వభూతాధివాసుడ నౌటచేత, నేను వాసుదేవుడనని విదితము అనియు భారత వచనము ఈవిధ ముగ సర్వభూతముల నావరించి, వాని యునికికి నాధారుడై యున్న తి త్త్వమే వాసుదేవ శబ్ద అన్వయముగ మహాభారత తాత్పర్యము అటులే 'స ఏష శాశ్వతో దేవః సర్వగుహ్య మయః శివః। వాసుదేవ ఇతి జ్ఞేయో యమాహం ప్రచ్ఛసి భారత॥' (భారత 6.66 38)ఎవడు శాశ్వతుడై, దేవుడై అమ్మ తుడై మంగళకరుడో, అతడె వాసుదేవుడనియు మహాభారత నిర్వచనము విష్ణుపురాణాది గ్రంథములుగూడ వాసుదేవ పదమును కేవలము పరమాత్మస్వరూపముగా నిర్ణించియున్నవి (1.2 10). R. G. Bhandarkar భండార్కరు పండితుని తాత్ప ర్యమున వాసుదేవ కృష్ణులు అన్యులై యుండిరి. వాసు దేవుడు, యాదవులు వృష్ణికులజులు నాబడు తొలియు వంశము నకు జెందినవాడు. అదియే సాత్వత వంశమనియు ప్రఖ్యాతి. అతడు ఒకమతము స్థాపించియుండెను. కాలక్రమమున అతడు మహర్షి యని ప్రశస్తిగాంచిన ప్రాచీన కృష్ణుతో నైక్యము గావింపబడినట్లుగ నీతని భావము.[58] కాని కృష్ణనామమువలె వాసుదేవనామముగూడ వేదమున ప్రసిద్ధము. తైత్తిరీయార

58. Prof Hemachandra Roy Chaudhury Materials for the Study of the Early History of the Vaishnava Sect, p. 19

ణ్యక దశమ ప్రపాఠకమున 'నారాయణాయ విద్మహే। వాసు దేవాయ ధీమహి। తన్నో విష్ణుః ప్రచోదయాత్॥' అను గాయత్రీమంత్రము గోచరము. ఇట నారాయణ, వాసుదేవ, విష్ణు శబ్దముల కేకత్వము ప్రస్ఫుటముగ వచింపబడినది కాని పూర్వగ్రంథముల స్పష్టపరుపబడినట్లు యిట్టి యూహాగాన ములు అనావశ్యకము. భాగవతి పురాణము ననుసరించి, దేవకీ వసుదేవుల సంజనితుడగుటచే దేవకీపుత్రుడనియు, వాసుదేవు డనియు, శ్రీకృష్ణుడు వ్యవహరింపబడుటయం దాశ్చర్యము లేదు. నామసామాన్యత్వము నాధారముగ బై వ్యుత్పత్తులును సంబంధములును అల్ల బడియున్నవని విదితము. కాలక్రమమున నీ వాసుదేవ శబ్దము భాగవతమున సాధకులకు ముఖ్యమైన 'ఓం నమో భగవతే వాసుదేవాయ' అను మంత్రరాజమున స్థానము నార్జించి పూజ్యత గాంచియున్నది. అదియు బూర్వో క్తరీతి శ్రీకృష్ణుని కన్వయనామమై సర్వోపయుక్తముగా వెలు గొందినది.

వృష్ణి, సాత్వతములు

వృష్ణివంశము సాత్వతవంశముగ బేర్కొనబడిన దగు టచే, నందు ప్రఖ్యాతజన్ముడైన శ్రీకృష్ణుడు 'సాత్వత పతిం' (భాగ. 10. 69. 13) 'భగవాన్ సాత్వతాం పతిః' (భాగ 1. 1. 12, 1. 2. 15) అనియు కీర్తి గాంచెను. అందుచే 'హంసః కూర్మశ్చ మత్స్యశ్చ-వామనో రామ ఏవ చ। రామో దాశరథిశ్చైవ సాత్వతః కల్కిరేవ చ॥' అని శాంతిపర్వమున (339. 103, 104) మహాభారతము శ్రీకృష్ణుని ఎనిమిదవ

యవతార స్థానమున సాత్వతునిగ వివరించి యున్నది. సర్వ సాత్వత ముఖ్యులలో ద్వారకాధిపతియే ముఖ్యుడు అనియు (330 101) యందు నిర్ణయించియున్నది. భాగవతముగూడ 'అత్ర సంకీర్త్యతే సాక్షాత్ అనాదినిధనో హరిః। నారాయణో హృషీకేశో భగవాన్ సాత్వతాం పతిః॥' (12 12 3) ఆ హరియే నారాయణుడే భగవానుడైన సాత్వతపతి యని స్తుతించి, 'కృష్ణస్తు భగవాన్ స్వయం' కృష్ణుడే స్వయముగా భగవంతుడు అని కొనియాడినది. అల్లుదబ్బవించిన సాత్వత మతము 'ధర్మం చ మత్తో గృహ్ణీష్వ సాత్వతం నామ నామతః' (శాంతి. 348. 29) సాత్వతము నాబడు నామమునందుండు ధర్మమును నానుండి గ్రహింపుము అనియు, 'నిరాశీః కర్మ సంయుక్తః సత్వతశ్చా ప్యకల్మషః। సాత్వత జ్ఞాన దృష్టోఽహం సత్వతా మితి సాత్వతం॥' (శాంతి. 342. 78) అనియు బహుముఖాన్వయముల బొంది ప్రసిద్ధిగాంచినది దీనినే పాంచరాత్రముగగూడ నన్వయము గాంచనగును.

శ్రీకృష్ణునకు సామాన్యముగ నన్వయించు భగవాన్ పదముగూడ గడు ప్రాచీనచారిత్రము గలిగియున్నది ఈ విషయము సౌరభము సప్తమ భాగమున గొంత తెలకించి యున్నారము. వేదముల నుపదేవతగ నున్న 'భగు' డు క్రమముగ వర ప్రదాతగ రూపొందెను అందుచే నత డుత్తముడుగగూడ యశస్సు గాంచెను. అంత భగుడు అంతర్ధానుడై అతని శ్రేష్ఠత్వమే నిలచి, 'భగ' శబ్దము. శ్రేష్ఠత్వమును సూచించు పదముగ బరిణమించెను. అందుచే 'భగ' నాబడు శ్రేష్ఠత్వముగల వాడు భగవానుడుగ అర్థము పుట్టొందెను. ఐశ్వర్య ధర్మ యశో

సంపత్ జ్ఞాన వైరాగ్యములు 'భగ' పదమున కన్వయింప, వాని బొందినవాడు భగవానుడుగ విష్ణుపురాణాదులు నిర్వచించెను అందుచే నీ షడ్గుణముల, ననగా షడైశ్వర్యములచే నలంకృతుడైన శ్రీకృష్ణుడును భగవానుడై యొప్పారెను. అట్టి భగవానుని అర్చించి, సాత్వతాగారము నొంద నవకాశ మిడు మతము భాగవతముగ నయ్యెను. అట్లుకాక సాత్వత్తు భగవానునిచే స్థాపింపబడుటచే భాగవతమతము నాబడినదనియు దలంపు

శ్రీ కృష్ణ స్వరూపము

ఈవిధముగ శ్రీకృష్ణుడు వివేకానందుని వచనములలో was great as a son, as a king, as a father, and all through his life he practised the marvellous teachings which he preached [59] పుత్రుడుగ, రాజుగ, తండ్రిగ, గొప్ప వ్యక్తియై తా నుపదేశించు అద్భుత బోధల దా జీవితమున ననుష్ఠించువాడును, He, who, in the midst of the greatest activity finds the sweetest peace, and in the midst of greatest calmness is most active [59] అత్యధికతమ కార్య రంగమున అతి మధుర ప్రశాంతిని, ప్రశాంతిమధ్యమున చురుకుదనమును గలిగినవాడునుఅయి A poet, a cow-herd, a great ruler, a warrior, and a sage had all perhaps been merged in one beautiful figure [60] కవియు, గోపాలుడును, అద్భుత పాలకుడును, యోధుడును, మరియు ఋషియు, నీ యఖిలలక్షణములు నొక సుందరస్వరూపమున మిళితములై

59. Swami Vivekananda The Complete Works, Vol. 4, p. 92
60. Swami Vivekananda The Life — — Vol 3, p. 252

ఆతనిలో మూర్తీభవింప the most perfect of the Avataras[60] సంపూర్ణావతారమై ప్రకాశించెను. ఆతని కీర్తి దిగంతముల నిట్లావరింప నిక భక్తులకు లెక్క ఏమి? ఏ యితర అవతారములకు లేని అసంఖ్యాక భక్తాగుల నత డాకర్షించి, అగణిత కవితామాధుర్యముల కాకరమై 'యతః కృష్ణ స్తతో ధర్మో యతో ధర్మ స్తతో జయః॥' (6 66.35) ఎచట కృష్ణుడు గలడో అచట ధర్మముండును, ఎచట ధర్మముండునో అట జయ ముండునను మహాభారతవాక్యము ననుసరించి ధర్మ మూర్తియై, యావద్భారతావనిని ఆక్రమించి, ఎందుచూచిన నాతడెయై యొప్పారెను.

ఆతని యశశ్చంద్రికలు దేశమునుదాటి ఖండఖండాంతరములగూడ వ్యాప్తిచెందినట్లు గోచరము. రష్యాయొక్క ఉత్తరభాగమైన సైబీరియాలోను, ఫిన్లండు దేశమునందును, 'సమొ మేదులు' 'చేదెలు', అను తెగలవారు గలరట. శ్రీకృష్ణుని నామమైన 'శ్యామ' 'శామ' అంత 'సమా' మరియు 'సమొ' అనియు రూపాంతరముల బొంది, 'యెదులు' 'యేదులు'గ మారి 'సమొ యేదులు' శబ్దము ఏర్పడినట్లు విజ్ఞుల భావము అటులే 'యదులు' 'జేదెలు' 'చేదెలు'గా గూడ మారిరి ఆవిధముగ శ్రీకృష్ణవంశజులు 'చేదెలు'గను 'సమొ యేదులు'గను రూపొంది, మధ్య ఆసియాలో జిర కాలము రాజ్యము పాలించి, ఆ యా ఖండముల వ్యాపించి నట్లు గోచరము. క్రీస్తుకు పూర్వము 1200 సంవత్సరములకు పూర్వమే కొందరు యదువంశజులు భారతమును వీడి, ఉత్తర

60. Swami Vivekananda The Life — — Vol. 3,p. 252

దేశముల బర్యటించుచు నొక పర్వత శ్రేణిదగ్గర నివసించిరి. అట దుర్గములగూడ నిర్మించియుండిరి. అందుచే నా పర్వత భాగము 'యద్‌కీడం' అని పేర్వడసెను. 'యదు దుర్గము' అని ఆ పదమున కర్థము. ఈవిషయముల కాప్రోతు, రేమూనా అను పాశ్చాత్య పండితులు స్పష్ట పరచియుండిరట. మొగలాయి చక్రవర్తి బేబరుగూడ ని విషయముల బస్తావించి యున్నాడట.[61]

శ్రీ కృష్ణ జనన కాలము

ఈవిధముగ శ్రీకృష్ణుడు అతిప్రాచీనుడై, బుద్ధభగవాను నికి బూర్వమే సుప్రఖ్యాత ఆరాధ్యస్థానము నలంకరించి, సాత్వత, భాగవత మత ప్రవక్తయై విరాజిల్లెనని సర్వ విద్యా నిపుణుల తాత్పర్యము. ఆర్షగణితము ననుసరించి యీ మహా త్ముడు, కలియుగమునకు బూర్వము 126 వ సంవత్సరమున అనగా క్రీ పూ. 3228 వ సంవత్సరము శ్రీముఖనామ సంవత్సర శ్రావణ బహుళ అష్టమి రాత్రి పండ్రెండుగంటలకు రోహిణీ నక్షత్రమున జనించినట్లు విదితము. అనగా నేటికి 5190 సంవత్స రముల బూర్వ మాతని జన్మము అని విదితము. అంత జ్యేయ మానముగ, నాడు తెలియబడిన ప్రపంచమున అత్యధిక యశస్సు నార్జించి, ఎందెందుచూచినను ఆతడై, అతని నామమే మారు మ్రోగుచుండ, నాటి ప్రపంచమున దుష్ట శిక్షణ శిష్ట రక్షణ మూలమున శాంతి నెలకొల్పి, 125 సం॥ల, 7 మాసముల, 8½ దినములు జీవించి, కలి 1వ సంవత్సరము ప్రమాదినామ సంవ

61. ఆంధ్ర పత్రిక. 7-1-1958

త్సర చైత్ర శుద్ధ పాడ్యమి శుక్రవారము తన అద్భుత అవతారమును మరుగుపరచెను ఆ క్షణమునుండియే కలియుగ ప్రారంభము సంప్రాప్తించి, ధర్మము తలక్రిందులై, సర్వారిష్టములు ప్రపంచము నావరించెను. అజ్ఞానాంధకారము లోకమునాచ్ఛాదించెను.

శ్రీకృష్ణతత్త్వ మాధుర్యము

కాని ఆతని చైదములు లోకమున అదృశ్యమగుట ఎట్లు? పాంచభౌతికమైన నిర్మాణకాయము అంతరించిన అగుగాని ఆ దివ్యమూర్తియొక్క అద్భుత తేజోపుంజములు దిజ్మండలవ్యాప్తి నొందియుండి, అందందు చిరస్థాయిగ నిలచియుండుటచే, వాని బింబ ప్రతిబింబములు మహర్షిపుంగవుల హృదయనాడుల జొచ్చి, ఉత్తేజ పరచి, అత్యుత్తమ కావ్య రచనా సౌష్ఠవము గలిగించి, అన్య దేశముల అభావమైన, అన్యమూర్తుల కలభ్యమైన అసంఖ్యాక గ్రంథముల గల్పించి చెను. కొన్ని రచనములు అద్భుతములై యుపనిషద్రూపములగూడ దాల్చి ప్రఖ్యాతములైనవి అన్నింటికంటె అత్యద్భుతమై సర్వ భక్తజనాకర్షణ కేంద్రమై, పురుషపుంగవుల గూడ వనితాతత్త్వ మావరింపజేసి, మోక్షద్వారమున కున్మఖుల గావించు శ్రీమద్భాగవత మహాపురాణము సర్వోత్తమము. అందు ఋషి ఆగ్రహమున కెరయై, శాపగ్రస్తుడై, సప్తదినముల కాలవాహిని గ్రుంకగున్న పరీక్షిత్తునకు అస్ఖలిత బ్రహ్మచారియు, దిగంబరుడును, అసమాన జ్ఞానియునైన శుకయోగీంద్రుడు, తారణోపాయముగ శ్రీకృష్ణ కథామృత

మాధుర్యమును జవిజూపి తరింపజేసెను. భాగవత కథాశ్రవణ మున బులకిత శరీరుడు కానివా డెవడు? నిమీలితాక్షుడై అశ్రుసంతతి కురిపింప జాలనివా డెవడు? రాసకేళీరంగముల స్మరించి, శ్రీకృష్ణుని సర్వమోహన స్వరూపమునకు ఆనంద నృత్యమున బరవశముగానివా డెవడు? ఆవిధముగ శ్రీ భాగవత పురాణము సర్వ భక్తకోటికి మూలగ్రంథమై, అనేక పండితప్రకాండులచేత, అనేక భాష్యములచే నలం కృతమై, సహృదయ హృదయసీమల నావరించి, తన్మయత్వ మును నాటినుండి నేటిదనుక గల్గించు అద్భుత రచనముగా ప్రశస్తము భక్తివిధానము, భక్తిసాధనము, భక్తిఅనుభ వము, సర్వము అత్యున్నతస్థాయి నిందు ప్రత్యక్షమై, భక్తి మార్గమును ఆమూలాగ్రము సూచించి, వర్ణించి, వివరించి, భక్తుని ముక్తునిగ జేయు సద్ధర్మమే యీ భాగవత గ్రంథ మన్నను అతిశయోక్తి కానేరదు. భక్తిపిపాసావిష్టుల కెందర కీ గ్రంథరత్నము ఆత్మశాంతిని ప్రసాదించినదో! ఎందరి భక్తుల పారవశ్యమున ముంచి, ఆనంద తన్మయతా మహా సాగరమున నీదులాడించినదో! అట్టి అద్భుత మహా మహిమా విభూతి గల దీ శ్రీమద్భాగవత మహాపురాణము.

శ్రీమద్భాగవతము శ్రీకృష్ణలీలలు నాబడు చిన్నకాల చర్యలనుకడిండించి అందింప, మహాభారత పురాణము ప్రౌఢ కృష్ణుని మహాకార్యముల నభివర్ణించును. అందు శ్రీకృష్ణుని రాజకీయ దురంధరత్వము, అమానుష శక్తి సామర్థ్యములు, అసాధారణ శౌర్యసంపదలు, అకుంఠిత ఆధ్యాత్మికానుభవ వైభవము, అనుపమ బోధనావిధానము మొదలగు అనేక

ప్రత్యేక విషయములు చూపెట్టబడినవి. అందు శ్రీకృష్ణుని సంపూర్ణశక్తియు అభివ్యక్తమై విశ్వరూపమున గోచరుడై, గీతాచార్యుడై లోకమున గోటిసూర్యభాతి ప్రకాశించుచు, శ్రీకృష్ణపరమాత్మ యగుటకు సార్థకచరితుడై విరాజిల్లెను. వీని నాధారముగ గైకొని, యిం కెన్నియో గ్రంథములు జనించి యున్నను జనించుచునున్నను యీ గ్రంథద్వయ మజేయము.

అట్టి సర్వ సమోహనమూర్తి, సర్వజ్ఞుడు, సర్వ శక్తుడు, సర్వజనారాధ్యస్వరూపము ఆవిర్భవింప నవకాశ మొసంగియున్న భారతీయసంస్కృతి కెంత అదృష్టము! ఎంతటి మహాభాగ్యము! అట్టి అద్భుత భారతీయసంస్కృతీ యూనత్వమును గ్రహించి అందిమిడియున్న శ్రీకృష్ణ రామాది లోకోత్తర మహావ్యక్తుల నవగాహన మొనరించి, మనవారు ప్రసాదించియున్న -ఉన్నతాదర్శముల నవలంబించి, వాని గమ్యమును బొంది, ఆనందించి, ఎల్లరు కాదర్శవంతులమై ప్రపంచశాంతి సంధాతలుగ నగుదుముగాక! అట్టి మహదవ కాశము పరమేశ్వరుడు భారతీయు లందరికి అనుగ్రహించుగాక!

సౌందర్యము, స్థూల, సూక్ష్మ, అతిసూక్ష్మరూపముల వ్యాప్తము. సర్వాకర్షణీయాకారము దేహమునగలిగి, జగన్మోహనత్వము భాసిల్లుట శారీరక సౌందర్యము దానికిమించిన మానసికసౌందర్యముచే మనోపారిశుద్ధ్యము గలిగి, మానసిక పరిణామమున నెల్లర రచన వచనములచే రంజింపజేయగల్గుట సూక్ష్మము. ఈసూక్ష్మము నతీతించి ఆధ్యాత్మికరూప ఆనంద మయత్వము అనుభవలబ్ధము కాగ, అవ్యయ రసాస్వాదనా పరతుడై ఆశ్రితులకట్టి ఆనందసౌభాగ్యము నందించుట అతి

సూక్ష్మమగు పారమార్థిక సౌందర్యము నాబడును. ఈవిధ ముగ నీ త్రివిధ సౌందర్యముల కాకరమై, యీ 3000 వత్సర ములనుండి ఎందరో భక్తుల చిత్తముల నాకర్షించి, తన్మయత్వ మున ముంచిన శ్రీకృష్ణభగవానుడు, పూర్వము వచించిన రీతి వైదిక ఋషిపుంగవులకు గల జ్ఞానమును గలిగియుండుటయే గాక, మంత్రద్రష్టయై, మత్ప్రవక్తయుగూడనై యుండినట్లు తజ్ఞుల మతము.

పూర్వోక్తరీతి వేదముల ప్రస్తాపితమైన 'భగ' నామకదైవము, భగవానుడై, నారాయణ వాసుదేవ విష్ణు వుల కలంకారమై అన్వయించి, క్రమముగ శ్రీకృష్ణునిగూడ అందుకొనెను. అటులే, వేదముల సూచింపబడిన పాంచరాత్ర మతము పురాణముల ప్రస్ఫుటమై భాగవతమతమై, శ్రీకృష్ణ కాలమున నాతని చైద్యములతో మేళవించి, ఆతని వంశ నామమై, సాత్వతముతో గలిసి, వాసుదేవ మతముగగూడ వ్యవహారము నొందెను ఈ విషయముల పూర్వ భాగముల జూచియున్నాము

అయినను There is some reason to believe that Sri Krishna was probably the originator of the Bhagavata religion [62] భాగవత మతమునకు శ్రీకృష్ణుడే ప్రతిపాదకుడుగ విశ్వసించుటకు ఆధారములు గలవని రంగాచార్యులు తలంచును. కాని అతఃపూర్వముగల మతమును అతడు పున రుద్ధరించెనని స్పష్టము. శ్రీకృష్ణుడే ఈ విషయమును స్పష్ట పరచుచు తన సుప్రసిద్ధ భగవద్గీతా శాస్త్రమున 'ఇమం వివ

62 Prof M. Rangacharya The Three Great Acharyas, p. 144

స్వతే యోగం ప్రోక్తవా నహమవ్యయం। వివస్వా న్మనవే ప్రాహ మనురిక్ష్వాకవేఽబవీత్॥' (4.1) ఈ అవ్యయమైన యోగమును నేను సూర్యునికి దెలిపితిని. అతడు దానిని మను వునకును, మను విక్ష్వాకునకును బోధించెను అని పలికెను. ఈ శ్లోకమున శ్రీకృష్ణుడు, తన ప్రస్తుత స్థూలదేహమును మరచి, తన స్వతస్సిద్ధ పరమాత్మత్వమును స్మరించి, పూర్వము తా సూర్యునికి బోధించుటయు, నంచుండి యీ మత పరంపరయు నెట్లు అరుదెంచెనో వక్కాణించియున్నాడు. 'ఏవం పరంపరా ప్రాప్త మిమం రాజర్షయో విదుః' (4.2) ఈవిధముగ, గురు పరంపరగా నరుదెంచు నీయోగమును రాజర్షు లెరుగుదు రనియు, దాని పరంపరాగమన సత్యమును దెలిపియున్నాడు ఈ యోగమే is some times refered to as Yoga of the Satvata style [63] సాత్వత విధాన యోగముగ నొక్కొక్కచో భారతాది గ్రంథముల దెలుపబడినట్లు సర్కారు పండితుని అభిప్రాయము. మహాభారతమున శాంతిపర్వమున, సాత్వతమే భాగవతముగ వ్యవహరింపబడినట్లు విదితము అదియు బొంచ రాత్రముగ దెలుపబడి, భగవద్గీత యని ప్రఖ్యాతిగాంచిన 'హరి గీత'లో నిది వివరింపబడినట్లును శాంతిపర్వ పారఃముగ పూర్వము చూచియున్నాము.

భాగవతమతము

ఈ విధముగ భాగవతమతమే కాలాంతర వైష్ణవము నకు మూలమై, రామానుజ మధ్వాది ఆచార్యులకు ఆధారమై

63. Prof. D. C. Sarcar History and Culture of the Indian People, Vol 2, p 433

యుండినట్లు ప్రస్ఫుటము శ్రీకృష్ణునికి పూర్వము యీ మత మెంతవరకు వ్యాప్తి నొందియుండెనో తెలియ శక్యము కాదు గాని, వాసుదేవ నామమున బహుళవ్యాప్తి నొందిన శ్రీకృష్ణ స్పర్శచేనిది మధురానగరప్రాంతముల ప్రథమతః వికసించినను సాత్వతులునాబడు యాదవజాతిలో బుష్పించి విజృంభించి దేశవ్యాప్తిగాంచెను అది, మెల్లగ దక్షిణావర్తమునకుగూడ ప్రసరించి, మూలాళ్వారుల మూలమున శరకోపాది చివరి ఆళ్వారుడైన తిరుమంగైయాళ్వారువరకు వ్యాపించి, వారి భక్తిరసామృతసింధువులో ముంచెత్తి వైష్ణవమతమునకు గట్టి పునాదులు వైచినది

మరల నది శ్రీ రామానుజానంతరము శ్రీ మధ్వాది ఆచార్యపరంపరచే బోషింపబడి, పరిణమించి, వ్యాప్తమై, వల్లభ నింబార్కాది ఆచార్యుల మూలమున ఉత్తరావర్తమును బునఃవ్యాపించి, రామానంద, కబీరు, శ్రీకృష్ణచైతన్యాది భక్తి శక్తిమూర్తుల సృజించినది. శ్రీరామానుజీయ వైష్ణవము అధికముగ వేదాంత మీమాంసపై నాధారపడి, శ్రీమహావిష్ణువునే పరబ్రహ్మముగ నిరూపించుచు, దార్శనిక మతమై విశిష్టాద్వైతము నా ప్రఖ్యాతిగాంచెను. కావున అందు శ్రీరామ శ్రీకృష్ణాది అవతారముల విభూత్యంశమున గైకొని నను ప్రధానములు కాకపోయినవి. శ్రీమహావిష్ణువే విశిష్టాద్వైతమునకు బట్టుగొమ్మ శ్రీమహాలక్ష్మియే ఆధారము శరణ్యము. కాని తర్వాత వైష్ణవమున, శ్రీరామచంద్రుడు కొంత భాగమున, శ్రీకృష్ణుడు కొంతభాగము నావరించి, తమ అమానుష ఆకర్షణీయ గుణగణవిభూతిచే ఆచార్యుల, భక్తాగ్రేసరుల,

బండితుల, కవుల నాకర్షించి, వైష్ణవమును బహుళ వ్యాప్తి నొందించి, భారతదేశమున వైష్ణవమే ముఖ్యమతమా అను నట్లు గావించిరి. అందును శ్రీరామచంద్రుని రామానంద తులసీదాసు, కబీరుదాసాది అల్పసంఖ్యాక భక్తగురువులు ఆశ్రయింప, శ్రీకృష్ణుని అసంఖ్యాక భక్తగణములు, ఆచార్యవర్యులు, ఆశ్రయించి కీర్తించి అనుసరించిరి. అందుచే శ్రీకృష్ణునిపై నాధారమైన వైష్ణవము అన్నింటికంటె బహుళ వ్యాప్తము ఆకర్షవంతముగ భారతావని స్థానము నార్జించినది. అందులకు కృష్ణకిశోరుని అద్భుత అమానుష లీలావిభూతులే కాక, అతనిచే యుద్ధరంగమున అర్జునున కుపదేశింపబడి, సర్వ ప్రపంచమున భగవద్గీత యని కీర్తిగాంచిన వేదాంతగ్రంథము గూడ ముఖ్యకారణము. శ్రీకృష్ణలీలలు రుచింపనివా రుండవచ్చును గాని గీతాశాస్త్రమును సుతింపనివాడు ఎందును ఉండడు. దాని మాధుర్యము, అట్టి అభౌతికానంద పీయూషమును వారి తన్మయుల చేయును దాని నిరాకరింప నేరికిని అశక్యము.

కావున బూర్వ వైష్ణవభాగమున వైష్ణవమత ప్రాచీనతను వీక్షించి, దాని పరిణామము నవలోకించి, ఆళ్వారుల భక్తి ఉన్మత్తతల గాంచి, శ్రీరామానుజాచార్యుని హస్తముల నెట్లు విశిష్టాద్వైతము రూపొందియున్నదో గాంచియున్నారము. అందు వైష్ణవాచార్యులకు ప్రథమాచార్యుడేగాక ప్రముఖుడై ఆధారుడైన శ్రీరామానుజుని జీవిత విశేషమును గవేషణాదృష్టి జిత్రించి, ఆతని రచనముల సమీక్షించి, విశిష్టాద్వైత స్వరూపము నొకించుక గాంచియున్నారము.

వైష్ణవము

ఈభాగమున, వైష్ణవపరిణామమును జూచి, శ్రీరామ, శ్రీకృష్ణులపై నాధారమైయున్న వైష్ణవ సిద్ధాంతముల వాని వాని ఆచార్యవర్య జీవితగాధల క్లుప్తసరి చూచి ఆనందించె దముగాక. ఆర్ష మతోద్ధరణమున ప్రముఖపాత్ర ధరించిన మహా బురుషులలో ముఖ్యులుగ ఆచార్యత్రయము ప్రస్ఫుటము. వారిలో నద్వైతఖండమున, ప్రథముడైన శ్రీశంకర భగవత్పా దాచార్యవర్యుని గూర్చియు, నాతని అద్వైత సిద్ధాంతమును గూర్చియు సాకల్యముగ వీక్షించియున్నాము. మరల వైష్ణవ ఖండమున ప్రథమభాగమున ద్వితీయుడైన శ్రీమద్రామానుజా చార్యవర్యునిగూర్చియు, నాతని సిద్ధాంతమును గూర్చియు తెలిసికొనియున్నాము. ఇక తృతీయుడైన శ్రీమధ్వాచార్య వర్యుని మనము గ్రహించు కొనవలయును. అందుచే నాతని జీవితవిశేషమును, అతనిచే స్థాపింపబడిన ద్వైతసిద్ధాంతమును గూర్చియు దెలిసికొన యత్నించెదముగాక. అంతియగాక, నా ఆచార్యవర్యుని అనంతరము వైష్ణవగగనమున శోభిల్లిన యితరాచార్యులలో గొందరిగూర్చిమాత్రము వీక్షించి, వారి సిద్ధాంతముల నెరింగి సంతృప్తి జెందెదముగాక!

శ్రీ రామానుజానంతర వైష్ణవ ఆచార్యులలో శ్రీ మధ్వాచార్యుని తర్వాత, తత్త్వవిచారణము అల్పమై, సాధన భాగమునకు ప్రాధాన్య మీయబడినది సర్వ సిద్ధాంత సార భము ముఖ్యముగ సిద్ధాంత విషయసమీక్షనే ప్రధానముగ నుంచికొని యున్నదైనను, సంఘమున వైష్ణవాచార్యులు

గావించిన అమోఘమైన ప్రచారము, వారు కావించిన అద్భుత ప్రబోధము, వారు గలుగజేసిన అద్వితీయ పరిణామములు, భారతీయ సంస్కృతీ చారిత్రమున నతి ప్రధానములుగాన, సిద్ధాంతమాధుర్యము లకుదు యయినను, భక్తి సాధనామృతముగూడ ప్రధానమని ఎంచి, యీ ఎనిమిదవ భాగమున సమీక్షింప తలంచియున్నది. అదియు అవసరమే గదా!

అందుచే నీ భాగమునుగూడ రసగ్రహణ పారీణులు స్వీకరించి, అనుష్ఠించి, ఆనందించి శ్రీ భగవదనుగ్రహప్రాప్తి నొందెదరుగాక!

ద్వైత సిద్ధాంతము

ఉపోద్ఘాతము

శ్రీ మన్మధ్వమతే హరిః పరతమః సత్యం జగత్తత్త్వలో।
భేదో జీవగణా హరే దనుచరా నీచోచ్చ భావంగతాః।
ముక్తిర్నైజ సుఖానుభూతి రమలా భక్తిశ్చ తత్సాధనం।
అక్షాదిత్రితయం ప్రమాణ మఖి లామ్నాయైక వేద్యో హరిః॥

శ్రీమధ్వ సిద్ధాంతమున హరియే మూలసత్యము. జగత్తు గూడ సత్యమే యగును. జీవగణములలో హరిభక్తి ననుసరించి నీచోచ్చ భావరూపమున భేదములు గలవు ముక్తియన స్వకీయమైన, అమలమైన సుఖానుభూతియగును. అద్దానికి భక్తియే సాధనము. ప్రత్యక్షానుమాన శబ్దములు మూడును ప్రమాణములు అఖిల వేదమునకు హరి వేద్యుడు అని యీ శ్లోకము ద్వైత సిద్ధాంతము నాబడి ప్రఖ్యాతిగాంచిన శ్రీ మధ్వ ప్రతిపాదిత వేదాంతమత ముఖ్య తాత్పర్యమును స్పష్టపరచి యున్నది.

ఇంత దనుక భారతీయ తత్త్వశాస్త్ర సమీక్షలో వేద వేదాంతముల ముఖ్యతాత్పర్యము నాబరగు అద్వైతసిద్ధాంతమును జూచి, అది శ్రీ శంకర హస్తస్పర్శచే బహుళ ప్రఖ్యాతమై వ్యాప్తమై ఎట్లు వెలుగొందియున్నది అవలోకించి యున్నాము. కాని పూర్వోక్తముగ, నీ అద్వైత సిద్ధాంతమున నిర్గుణ నిర్వికార నిరాకార పరబ్రహ్మము కేవల మూహాతీతమై అగోచరమై యుండి, జీవుల స్థూలదృష్టుల కతిదూరుడై

యుండుటయు, మానవులకు సహజములుగ దోచుచున్న వివిధ ప్రవృత్తుల కతడు అందనివాడై, మానవజీవిత పాతిపదికయు బరమావధియునైన రాగము అనగా హృదయస్పందన రూప ప్రేమకు అధీనుడుగూడ గాకయుండుటచే తత్త్వార్థ రహస్య ముల ననుభూతికి దెచ్చుకొనజాలుట కావశ్యకమైన అను ష్ఠాన ప్రక్రియలలో ఆ బ్రహ్మమును లక్ష్యమునం దుంచుకొని సాధనరంగమున దిగుటకు సామాన్య మానవులకు అసాధ్య మయ్యెను. పాంచభౌతిక శరీరధారుడై, స్థూలేంద్రియ ప్రవృ త్తుల బద్ధుడై, సంఘమున నిమిడి, పరస్పరాపేక్షిక శక్తులమధ్య నున్న మానవునకు, దనకు స్థూలముగ దన ప్రవృత్తులకు లక్ష్య ముగా నుండదగు బ్రహ్మము వలయునని అపేక్ష జనించుట సహజము 'స్థూలభుగ్వైశ్వానరః' అని గదా మాండూక్య వివరణము.

అందుచే, నీ లోపమును గ్రహించిన శ్రీరామానుజా చార్యుడు వేదముల బ్రతిపాదింపబడిన సగుణ బ్రహ్మమును స్వీకరించి, విష్ణువను ప్రధాననామమును గ్రహించి, సాధకుని కేంద్రస్థానముగ నాతని నొనరించి, వైష్ణవమును శిథిలావస్థ నుండి యుద్ధరించి, ముముక్షుజనముల కెంతగనో సహాయము చేసియుండెను. అనుష్ఠాన యోగ్యమైన యీ వైష్ణవమునకు సిద్ధాంతభాగముగ దత్త్వవిచారణమునకై 'విశిష్టాద్వైతమును' నెలకొల్పి, తద్వివరణార్థము అనేక గ్రంథముల నిర్మించెను. శ్రీరామానుజకాలమునకు బూర్వమే, అద్వైతవాదము ఆర్ద్ర ముముక్షుహృదయముల గొంతవరకు సంతృప్తి గావగజేయ జాలకుండెను. అందులకై పరమేశ్వరునికిగల సచ్చిదానంద

లక్షణత్రయముతో పేరిమత త్వమును జతుర్థమునుగా జేర్చి, శ్రీమహావిష్ణువును భక్త లోకమునకు జూపెట్టి, భక్త భగవంత బాంధవ్యమును శ్రీరామానుజుడు సన్నిహిత మొనర్చెను.

కాని రామానుజుని సిద్ధాంతముగూడ నద్వైతభాగ ముగ నుండి, జీవజగత్తులు ఆ విష్ణువున కంశములుగా నెల కొల్పబడి, ఆతని కవి స్థూల సూక్ష్మదేహములుగా బరిగణింప బడియున్నవి. కావున ముముక్షువులకు రామానుజుని అద్వైత సిద్ధాంతఖండనము సంతృప్తి పరుపజాలని దయ్యెను. Unity-mongering is the bane of philosophy [64] ఏకత్వ వాంఛ తత్వశాస్త్రమున బ్రమాదకరము Difference meets the eye everywhere and there is no difficulty in percieving and understanding it [64] నానాత్వము సర్వతో నేత్ర గోచరము. దాని గాంచి గ్రహించుట కష్టసాధ్యము కాదు. అట్టి ప్రత్యక్ష విభిన్నత్వమును గాదని త్రోసి పుచ్చుట ఎట్లు సాధ్యము? అట్టి అనైకత్వమున శాంతి నార్జింప యత్నించుట విజ్ఞ లక్షణము గాని, అనైక్యత కలదని త్రోసిపుచ్చుట హేతు కము కానేరదు. అది నానాత్వమున A merciful God who will lend a helping hand to aspirants [65] సాధకులకు జేయూత నొసంగు కరుణాళువుయైన భగవంతుడు ఒకడుండి భక్తుని శాంతిధామమునకు జేర్చుట కవకాశ ముండవలెను.

64. Dr R. Nagaraja Sarma · Reign of Realism in Indian Philosophy, p. 581

65. Dr R. Nagaraja Sarma Reign of Realism in Indian Philosophy, p. 515

అట్టి భగవంతుని ప్రతిపాదన జేయవలసిన అవసరము అధిక మగుటచే నిద్దానికై శ్రీమధ్వాచార్యు డవతరించి కార్యసిద్ధి గాంచెను is what Madhva maintains to have been unanimously proclaimed by the sacred texts [65] అట్టి భగవంతుని యునికినే శాస్త్రములు ఏకోన్ముఖముగ ప్రకటించుచున్నవని మధ్వాచార్యుని వాదము. ఆతని సిద్ధాంతములో విభిన్నత్వములు సహజము, సత్యము Difference does not so easily permit itself to be written off or annihilated by a mere stroke of the pen of the Absolutist or by waving of the Absolutistic magic wand. Difference is foundational. All the Pramanas deliver a unanimous verdict that difference and diversity are real, as real as the Absolute of the Absolutist and the Supreme Brahman of the Pluralistic Theist [66] భిన్నత్వము అద్వైతవాది కలముయొక్క ఒక గీతచే గాని, ఆతని మంత్రదండముచేగాని సునాయాసముగ దుడిచి వేయబడదగినంత సులభము కాదు అద్వైతవాది యొక్క అద్వితీయ బ్రహ్మ మెంత సత్యమో, అటులే యీ నానాత్వ అనైక్యములు సత్యములని సర్వప్రమాణములు ఏకోన్ముఖములై ప్రకటించుచున్నవని అతని సముచితవాదము.

కావున'జగత్ప్రపాహాः సత్యోయం పంచభేద సమన్వితः। జీవేశయోర్ భిదాచైవ జీవభేదः పరస్పరం। జడేశయోర్ జడానాం చ జడ జీవభేదా తథా। పంచభేద ఇమే నిత్యాः

65. Dr. R. Nagaraja Sarma Reign in Realism in Indian Philosophy, p. 515

66. Dr R. Nagaraja Sarma Reign of Realism in Indian Philosophy, p. 581

సర్వావస్థాసు నిత్యశః। ముక్తానాం చ న హీయంతే తారతమ్యం చ సర్వదా' (మహాభారత తాత్పర్య నిర్ణయము. 69–71) ఈ పంచభేద సహితమైన జగత్ప్రవాహము సత్యము. జీవేశ్వరులకు భేదము, జీవజీవులకు బరస్పరవిభేదము, ఈశ్వరజగత్తులకు అన్యత్వము, జడ జడములకు భిన్నత్వము, అటులే జీవజగత్తులకు భేదము లనెడి పంచ విభిన్నత్వములు సర్వ వస్తువులలో నిత్యము సత్యముగా నుండునని మధ్వ మునివర్యుని తీర్మానము. అనుక్షణము ప్రపంచమున నానాత్వమును సహజముగ వీక్షించువారలకు యీ సిద్ధాంతము యథార్థముగ గొంత తృప్తి నొసంగగలదు. ఈ నానాత్వ ప్రతిపాదనము గావించిన Madhva is the unchallenged monarch of Pluralistic Theism and Radical Realism in Indian Philosophy [67] మధ్వాచార్యుడు భారతీయ తత్త్వశాస్త్రమున, ద్వైతసిద్ధాంతమున అజేయమైన చక్రవర్తియని నగరాజశర్మ పండితుని తలంపు. ప్రపంచమిథ్యాత్వమును ప్రతిపాదించు వాక్యములు ఉపనిషత్తులలో గొన్ని గానుపించినచో, జగత్సత్యత్వమును రూపించు అసంఖ్యాక వాక్యములును అందు గోచరము అని మధ్వాచార్యుని వాదము.

ఈ విధముగ నగరాజశర్మ తాత్పర్యమున మధ్వాచార్యుని కాలమున, ద్వైతసిద్ధాంత పునఃప్రతిపాదనావసరమును ప్రబలము గావించు యంశములు కొన్ని గలవు. అందు (1) శ్రీ శంకరకాలమున ప్రముఖముగ జనించిన బౌద్ధ విరుద్ధ భావములు (2) శంకరాద్వైత సిద్ధాంతమునకు అసంతృప్తి (3)

67 Dr R Nagaraja Sarma Reign of Realism in Indian Philosophy, p, 678

భగవంతునితో అతి సన్నిహిత సంబంధాపేక్షను ప్రతిపాదించు ఆకర్షణీయ భక్తి సిద్ధాంతావసరము (4) రామానుజుని విశిష్టాద్వైతమునం దతృప్తి (5) తర్క-వివాదములయం దధిక తర అభివృద్ధియు[68] మధ్వాచార్యునకు స్వకీయసిద్ధాంత ప్రచారమునకు మిగుల తోడ్పడినవి. అంతియగాక, ఆ కాలమున వేదాంత సూత్రములకు నిరువదియొక్క- వివిధ సిద్ధాంత ప్రతిపాదనార్థము భాష్యములుండి, యథార్థమును మరుగుపరచి, ఉపనిషదర్థముల భంగపరచి, సంఘమున వ్యాప్తమైయుండుటయు మధ్వాచార్యునికి బాధ గలిగించెను. తన బ్రహ్మసూత్ర భాష్యమున మధ్వాచార్యుడు, యీ సిద్ధాంతముల నన్నింటిని జూపి ఖండించెను. కాని కృష్ణస్వామి అయ్యరు వాక్యములలో నా యిరువదియొక్క- సిద్ధాంత ఖండనము ఒక ఎత్తు, శ్రీశంకరాద్వైత సిద్ధాంత ఖండనము ఒక ఎత్తుగ మధ్వాచార్యునికి దోచెను.[69] అందులకై సర్వవిధ సాధనోపాయములను మధ్వాచార్యవర్యుడుపయోగించినట్లు చారిత్రము. రామానుజీయ భక్తిసిద్ధాంత ప్రచారమున ఆవిర్భవించిన అద్వైత సిద్ధాంత విముఖత్వము, సంఘమున మధ్వాచార్యునకు ఉపయుక్తమగుటచే, నా భక్తి తత్త్వమును అతడు నొక్కి వక్కాణించెను. అంతవరకు వ్యాప్తమైయున్న భక్తివాదము భక్తిప్రపత్తులతో ప్రబధమమున మూఢముగ నుండుట గాంచి, it was converted by Madhava into a rational living, spiritual motive force which on account of its characteristic ele-

68. Dr. R Nagaraja Sarma Reign of Realism in Indian Philosophy, p. 12

69. Prof, C. N. Krishnaswami Aiyar The Three Great Acharyas, p. 197

ment of entering into an intimate personal relationship with the deity appeared undoubtedly more promising and attractive than the tendency to reaction associated with the empty Absolute of the Advaita [70] సహేతుక జీవ నము, పారిమార్థి కోన్ముఖ శక్తిగ మధ్వాచార్యునిచే రూపాంత రము గావింపబడి, భగవంతునితో అత్యంత సన్నిహిత బాంధ వ్యమును గలిగిన స్వభావలక్షణములు గలది యగుటచే, అద్వై తుల శూన్యమైన పరబ్రహ్మ సంబంధముకంటె నధికతర ఆకర్షవంతముగను, ఉత్తేజకరముగను భక్తి తత్త్వము రూపొందెను.

ఆచార్య నాగరాజరావు వాక్యములలో నీ మధ్వాచార్య ద్వైతసిద్ధాంతమునకు A robust independence, sound logic, cogent array of quotations, refreshing originality of treatment, and unfailing loyalty to the Sruti and the spirit of the scriptures, are a few remarkable feautures of Dvaita Vedanta [71] ప్రబల స్వాతంత్ర్యము, సహేతుక న్యాయము, ఉచిత ప్రమాణవాక్య ప్రవాహము, మధురసహజ విధానము, మరియు శ్రుతి స్మృతి తాత్పర్యములయందు అకుంఠిత విశ్వాసములు, కొన్ని అద్భుత లక్షణములై విరాజిల్లి యున్నవి. అందుచే నిది కేవలము సంఘ సంస్కరణోద్యమము గాక, It is a type of revolutionary idealism that estranges the revolutionary by its idealism, and the conservative by a drastic evolution of his earthly goods [71]

---

70 Dr R. Nagaraja Sarma Reign of Realism in Indian Philosophy, p. 10

71. Prof P. Nagaraja Rao Vedanta Kesari, 1937 p 232, 230

ఈ ద్వైతవాదము, విప్లవకారుని తన భావధారచే విభ్రమపర చుచు, పూర్వవాదిని తన ఐహిక సంపదనుండియు ప్రబల విప్లవ ముచే దూరముగావించు నొకవిధమైనవిప్లవ భావవిధానమునని ఆచార్య నాగరాజరావు వాక్యములు. ఆతని యుద్దేశ్యమున Madhva's Vedanta is a pluralistic realistic and theistic system [71] మధ్వాచార్య వేదాంతము ద్వైతమై, సత్యమై ఆస్తికమైనసిద్ధాంతము. అందుచేత నది an open and a powerful reaction against the absolutistic monism of Sankara [71] శంకర అద్వైతవాదమునకు ప్రస్ఫుటమై, ప్రబలమైన ప్రతికృతియై నలుముఖముల నద్దాని నెదుర్కొని పోరాటము సలుపగలిగి యున్నది. రామానుజ సిద్ధాంతముతో ననేక విషయముల సామ్యత్వముగలిగియున్నను, ఆచార్య రాధాకృష్ణ వచనములలో నీ మధ్వమతమే A leading form of reaction against Sankara's Advaitism [72] శంకరాద్వైతమునకు ప్రబముఖమైన ప్రత్యర్థి యగుచున్నది. అంతియగాక, In the evolution of Indian philosophic thought, Madhva appeared as an uncompromising critic of the Advaita of Sankara [73] భారతీయ తత్త్వశాస్త్ర పరిణామ చారిత్రములోగూడ మధ్వాచార్యుడు శంకరాద్వైతమునకు ఎదురులేని విమర్శకుడై ప్రకాశించెను.

అట్లు, తా, శాస్త్రవిదూరమని గాఢముగ విశ్వసించిన అద్వైతవాద నిరాసమునకై మధ్వాచార్యుడు వచన రచన

71. Prof P Nagaraja Rao Vedanta Kesari, 1937, p 232, 230
72. Dr. S, Radhakrishnan Indian Philosophy, Vol. 2, p 737
73 Sri Kowlagi Seshacharya Prabuddha Bharata, 1960, p. 148

విధానముల సవ్యసాచివలె నుపయోగించుకొనెను. అందులకై శంకరాద్వైతమున జీవబ్రహ్మముల ఐక్యతను బ్రతిపాదించు మహావాక్యములను, మరియు నితర ఉపనిషద్వాక్య సంతతిని అతడు గ్రహించి, వాని అద్వైతార్థముల నిరసించి, ద్వైత భావార్థముల రూపించి ప్రకటించెను. ముఖ్యముగ ఛాందోగ్యశ్రుతిగతమైన 'తత్త్వమసి' వాక్యమునకు మధ్వాచార్యుని అన్వయము magnificient metaphysical master stroke [74] అద్భుత తాత్త్వికవివరణా చాతుర్యమని పండిత నగరాజశర్మ విశ్వాసము. ఆవాక్యమునకు బూర్వాచార్యులైన శంకర, రామానుజులు యథాతథార్థమును గ్రహింప, మధ్వాచార్యుడుమాత్రము దాని దోషిరాజని, జీవబ్రహ్మముల విభిన్నత్వము నన్వయించుచు సమర్థించెను. భగవంతుడు మానవుడును అత్యధిక వ్యత్యస్తము గలవారుకారు. వీ రిరువురికి వైరుధ్యమే పరిబలముగ నున్నచో, భక్తి శ్రద్ధా అర్చనాదులు మానవునకును, కృపాపాలనత్వాది లక్షణములు భగవంతునికి నెట్లు గలిగియుండును అని ప్రశ్న. అంతరాత్మగనున్న బ్రహ్మము, జీవున కంతరమున నుండుటచే నేకత్వము తెలుపబడినది. ఇరువురు వ్యక్తులు అతి సన్నిహితులైయున్నచో, ఆలంకారికముగ వారిరువు రొక్కటియే అనుట సహజముగదా! అటులే అఖండమునాబడు బ్రహ్మము, జీవునిలో అంతర్యామి రూపమునను, ప్రభువుగను, సమరస భాంధవ్యమున నుండుటచే జీవునితో నేకత్వము తెలుపబడియున్నది. 'తత్త్వమసి' అనగ, జీవుని దివ్యత్వమును మాత్రము

74. Dr. R. Nagaraja Sarma . Reign of Realism in Indian Philosophy, p. 324

సూచించును గాని బ్రహ్మైక్యత్వము నేమాత్రము వచింపదు. మానవుని దివ్యత్వ స్మరణార్థము ఆవాక్య మేర్పడినది. మానవుని పారమార్థిక గమ్యము మరుగుపడి యుండుటచే దాని నుద్ధరింప నీ ప్రబోధ వాక్యము పుట్టుండెను. ఈవిధముగ నీ వాక్యము స్తుతి వచనముమాత్ర మగును. అందుచే నపాయము ఏమాత్రము లేక, దానివలన ప్రయోజనము గలుగునని తాత్పర్యము. శిష్యుల నుద్ధరించుటకై, ఆచార్యవర్యులు ఉపయోగించు విధానములలో నీస్తుతి యొకటి. జీవ బ్రహ్మముల కసంఖ్యాక విరుద్ధ లక్షణములు గోచరము కావున ఈ వాక్యార్థము ఏకత్వముగా గ్రహింపరాదు అని మధ్వాచార్య వివరణము.[75] మరియు నా వాక్యమునకు త్వం= నీవు, తత్ = ఆపరమాత్మయొక్క అధీనుడవై, అసి = ఉన్నావు అనియు అన్వయము సాధ్యమని ద్వైతసిద్ధాంతము[76] అంతియగాక మధ్వాచార్య తాత్పర్యమున 'ఆత్మా - అతత్' అను రెండు పదములకు 'అక స్సవర్ణే దీర్ఘః' అను పాణినీసూత్రము ననుసరించి సవర్ణ దీర్ఘ సంధి పర్వడి 'ఆత్మాతత్' అని యైనది అందుచే 'అతత్' అని పదవిభాగము సాధ్యము. అందుచే 'స ఆత్మా తత్త్వమసి' అనువాక్యము త్వం = నీవు, అతత్ = పరమాత్మకంటె భిన్నుడవై, అసి = ఉన్నావు అని అర్థముగలిగి జీవ పరమాత్మల భిన్నత్వమును వక్కాణించుచున్నది.[77] నీవు అది కాదు అని ఆ వాక్యము బోధించును. This may be interpreted also as, "just as the

75. Dr. R. Nagaraja Sarma Reign of Realism in Indian Philosophy p 601

76. శ్రీమదానందతీర్థస్వామి : సివిల్ కేసు. 3వ ఇస్యూ పు. 46

77. Prof. V. Sethu Rao. Vedanta Kesari, 1930, p. 98

Supreme Self is Sat, real, thou the individual Self art also Sat or real." [77] ఎట్లు పరమాత్మ సత్యమో అటులే జీవుడవైన నీవుకూడ సత్యమే యనియు నీ వాక్య మును అన్వయింపనగునని మధ్వ భావము. ఆ వాక్య సంద ర్భము ననుసరించి అన్వయించినను జీవపరమాత్మల విభిన్న త్వమునే ఆ వాక్యము సూచించును. విద్యాధికుడై అహం కారమున నేతెంచిన శ్వేతకేతువను పుత్రుని తండ్రి ఉద్దాల కుడు గమనించి, 'యేనాశ్రుతం శ్రుతం భవతి' (6.1.3) అశ్రుతముల నేది శ్రుతమొనరించునో అద్దాని విషయము గ్రహించియుంటివా అని ప్రశ్నించెను. దాని దెలియని సుతుడు వివరణమునకై పిత నర్థింప 'యథా సోమ్యైక మృత్పిండేన సర్వం మృణ్మయం విజ్ఞాతం స్యాత్ వాచా రంభణం వికారో నామధేయం మృత్తికేత్యేవ సత్యం' (6.1.4) మృత్పిండ జ్ఞానము మృద్వికారముల జ్ఞానము నెట్లు తెలియజేయునో, మృత్తికయే సత్యమై నామధేయములు ఎట్లు వాచారంభణములో అని వివిధోపమానములచే వివరించి, 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీ దేకమేవాద్వితీయం' (6.2.1) వత్సా, ఇది తొలుత సద్రూపమై అద్వితీయమై యుండె ననియు, అందుండి నిఖిలము జనించెననియు వచించెను. ఆ సృష్టియు నా సత్ ఎస్తుసంకల్పముచే నానాత్వముగ నెట్లుద్భ వించెనో గూడ వివరింపబడెను. అంత మధువులో నంతరము లైన సర్వేసుష్వపసములు తమ వ్యష్టిత్వమును మరచు చంద మున, నమలు సంద్రమును జేరి తమ రూపముల నంతరించు విధాన మొసలకు సుషుప్తానముల వివరించి, 'స య ఏ[illegible]

77 Prof V. Sethu Rao Vedanta Kesari 1930, p. 98

మైతదాత్మ్యమిదం సర్వం తత్సత్యం స ఆత్మా తత్త్వమసి శ్వేతకేతో॥' (6.15.3) సర్వమునకు అంతరమైన యీ యణు రూపాత్మ సత్యపదార్థము అది ఆత్మ. ఆయాత్మవే నీవు అని చెప్పబడుటచే, వ్యష్టిరూపాత్మ సూచింపబడి, అది సర్వాత్మతో తత్త్వతః ఏకత్వ యోగ్యముగ బోధింపబడినది అనియు ద్వైతవాదము. పై విషయముల సాకల్యముగ పండిత నగరాజ శర్మ చర్చించి, If the illustrative instances mean anything at all, then differences between the finite and the Infinite is the only doctrine which they are capable of illustrating and elucidating in their own natural and unstrained significance [78] ఉదాహరింపబడిన విషయముల ఏదైన అర్థనిర్ణయము గావించినచో, వాని స్వాభావిక అకృత్రిమ తాత్పర్యముననవి వానినుదాహరించుచు వివరింప గలుగుచో, జీవపరమాత్మల విభిన్నత్వ సిద్ధాంతమునే అవి స్పష్టపరచునని వాకొనెను మరియు Not one of the nine instances can be claimed to support identity between the finite and the infinite [78] ఈతొమ్మిది యుదాహరణములలో నొక్కటియైనను జీవబ్రహ్మ ఐక్యతను బలపరచుచున్నట్లు నచింపజాల మనియు నాతని దృఢభావము. ఈవిధముగా అద్వైత శ్రుతులు నా ప్రఖ్యాత మైన వాక్యముల నన్నింటిని, మధ్వాచార్యుడు ఏరి, ద్వైత పదములనుగ నన్వయించి భాష్యముల రచించెను. అంతటను

78. Dr. R. Nagaraja Sarma Reign of Realism in Indian Philosophy, p. 599

జీవేశ్వర విభేదమువూత్రమే ద్యోతకము గాని, అభేదము కాదని అతని స్పష్టసిద్ధాంతము.

మరియు జగత్తుయొక్క మిథ్యాత్వ ఖండనమునుగూడ ప్రబలముగా మధ్వాచార్యుడు గావించియున్నాడు. 'విశ్వం సత్యం తదేత త్సత్యం, (ముం. 1. 2. 1) వాక్యములు విశ్వ సత్యత్వమును స్పష్టపరచుచున్నవి. అందుచే మిథ్యాత్వవాదము నిరసింపబడినది అధ్యాస ఖండనము గావించుచు, (1) అధి ష్ఠానము (2) భ్రాంతుడగు పురుషుడు (3) అధిష్ఠాన సామాన్య ధర్మము (4) అధిష్ఠాన విశేషధర్మము (5) ఆరోపిత సాదృ శ్యము (6) సామాన్య ధర్మజ్ఞానము (7) విశేషధర్మముయొక్క అజ్ఞానము (8) సాదృశ్యజ్ఞానము (9) అజ్ఞానకారణములైన దేహేంద్రియాదులు మొదలగు అంశములు అధ్యాస హేతువు లుగనుండవలెను. కాని యీ యంశములు అఖండైక బ్రహ్మము నందెటు పొసగగిలవో అనూహ్యము. అందుచే అధ్యాస మేర్ప డుట కెట్టి అవకాశము అగోచరమని ద్వైతమతము

అతనికాలమునకు పూర్వము దేశమున మిగుల వ్యాప్తి నొంది, సర్వానలంబనీయమై వెలుగొందుచున్న శంకరాద్వైత సిద్ధాంతమునకు అనేకవిధముల మధ్వాచార్యుడు అభూతముల నొసంగి, పెజల నిరాధారముగ నుంచ సమ్మతింపక, ద్వైతము సంస్థాపించి, అందు పూర్వోక్తమరీతి నిర్గుణ అగోచర బ్రహ్మ ప్రతిపాదనముగాని సగుణరూప భగవంతుని హరిని ముముక్షు లోకమునకు ముందుంచి 'బ్రహ్మశబ్దశ్చ విష్ణ్వా వేద' (1 1.1) బ్రహ్మశబ్దమునకు విష్ణువనియే తాత్పర్యమని సూత్రభాష్య మున స్పష్టపరచి, 'తస్మాదనంత మాహాత్మ్య గుణపూర్ణో

జనార్దనః' అందుచే నారాయణుడై అనంత అద్భుత కల్యాణ గుణ పూర్ణుడని బోధించి, అతడే సర్వ సృష్టికర్తగ వివరించి, 'కురు భుంక్ష్వ చ కర్మ నిజం నియతం। హరిపాద వినమ్ర ధియా సతతం। హరిరేవ పరో హరిరేవ గురుః హరిరేవ జగత్పితృ మాతృ గతిః' హరిపాదములకు వినమ్రచిత్తమున ప్రసన్నుడవై నీ విధికృత్యముల నొనరించి ఫలితముల ననుభవింపుము హరియే పరబ్రహ్మము, హరియే గురువు, హరియే తండ్రి, హరియే తల్లియు, నాహరియే సర్వమునకు శరణ్యము అనియు, బ్రహ్మము,స్వతంత్రము. స్వతంత్రమనగా స్వాపేక్షికము,అదియే గుణపూర్ణత్వమును దెలుపును అనగా నాగుణములు అనంత త్వముగలిగినవి అను యర్థముగ శ్రీహరికి కల్యాణగుణ సముచ్చయమును బూర్ణముగ నన్వయించి, భక్త్యున్మత్తచిత్తుడై ప్రబోధ, మధ్వాచార్యుడు గావించి, ముముక్షువులకు మార్గదర్శకుడును ఉపదేశికుడునై రాజిల్లెను.

ఈ విధానమంతయు స్వకపోల కల్పితమని గాక, మధ్వాచార్యుడు తనపూర్వసంప్రదాయముల గవేషించి, పరిశీలించి, తన కవసరసిద్ధాంతమును స్థిరించినట్లు తెలియుచున్నది. రామానుజుడు తన మతమును బోధాయనవృత్తి నాబడు బ్రహ్మసూత్రములకుగల వ్యాఖ్యానమునపై నాధారపడి నిర్మింప, the later (Madhva) institutes a comparitive study of the common and oldest authorities and interprets them in the light of sound logic [79] తర్వాతవాడైన మధ్వాచార్యుడు సామాన్యమును ప్రాచీనమునైన ప్రపూర్ణ గ్రంథముల సమగ్ర

79 Prof S. Subba Rao The Three Great Acharyas, p 238

విచారణము గావించి, చక్కని తర్కమున వాని వాఖ్యానిం చును అని ఆచార్య సుబ్బారావు వాక్యములు. 'అతః కలౌ భవిష్యంతి చత్వారస్సంప్రదాయినః॥ శ్రీ బ్రహ్మరుద్ర సనకా వైష్ణవాః' కలియుగమున నాల్గు సంప్రదాయము లుండును. ఇవి శ్రీబ్రహ్మ రుద్ర సనక సంప్రదాయము లనబడు వైష్ణవ ములు. ఈవిషయము భవిష్యత్పురాణముగూడ 'శ్రీ బ్రహ్మ రుద్ర సనకాది వైష్ణవాః క్షితిపావనాః। చత్వార స్తే కలౌ భావ్యాస్సంప్రదాయ ప్రవర్తకా॥' అని తెలుపుచు, 'శ్రీవిష్ణు స్వామి నింబార్క మధ్వ రామానుజాఖ్యయా। భవిష్యంతి ప్రసిద్ధా' అనియు చతు స్సంప్రదాయముల విష్ణు స్వామి నింబార్క మధ్వ రామానుజులు ఆచార్యులనియు తెలిపి యున్నది అందు 'రామానుజః శ్రీః స్వచక్రే మధ్వాచార్యం చతుర్ముఖం। శ్రీవిష్ణుస్వామినం రుద్రో నింబాదిత్యం చతు స్సనకః॥' అనియుగూడ వివరించిన దీ పురాణము. శ్రీసంప్ర దాయమును జేపట్టిన రామానుజుడు విశిష్టాద్వైతమును నిర్మింప, బ్రహ్మసంప్రదాయమును గైకొనిన మధ్వాచార్యుడు ద్వైతమును నెలకొల్పెను. సనకసంప్రదాయమును ఆధారముగ గొనిన నింబార్కుడు ద్వైతాద్వైతవాదమును వచింప, రుద్ర సంప్రదాయమును గ్రహించి విష్ణుస్వామి శుద్ధాద్వైతమును ప్రబోధించెను ఈ శుద్ధాద్వైతమునే వల్లభాచార్యుడు స్వీక రించెను.

మరియు నీ మధ్వాచార్య నిర్మిత ద్వైతముకూడ వైష్ణవ మున భాగమై యొప్పుటచే, రామానుజీయమునుండి దాని ప్రత్యేకించుటకై యిది 'సద్వైష్ణవ'మనియు బ్రఖ్యాతము.

రామానుజీయము శ్రీవైష్ణవము నాబరగును. మధ్వాచార్యుని ద్వైతము ఉత్తరమున వ్యాప్తమై, ముఖ్యముగా శ్రీకృష్ణ చైతన్యదేవుని కాధారసిద్ధాంతముగా రూపొందినట్లు గోచరము. ఈవిషయమును 'ముందు గాంచెదముగాక! మరియు నీసిద్ధాంతప్రాభవము మహారాష్ట్ర యతీశ్వరులలో ముఖ్యులైన సమర్థరామదాసుపైగూడ గోచరించును. ఈతడే శివాజీ ఛత్ర పతియొక్క గురువరేణ్యుడు.

మధ్వాచార్యుని ద్వైతమునకు నింతగ బూర్వచారిత్రము గలిగియుండ, బరమాత్మతర్వాత మిగుల ప్రాధాన్యత వాయుదేవున కీ సిద్ధాంతమున నీయబడుట గాంచి, అది క్రైస్తవమున Holy ghost అను దైవదూతకు నొసంగబడిన ప్రాముఖ్యము వలె దోచుటచే, క్రైస్తవమున యహోవా, దేవదూత, దేవునిపుత్రుడగు ఏసువలెనే యీమతమునగూడ హరి, వాయువు, మధ్వాచార్యుడను తత్త్రితయము గోచరమగుటచే, కొందరు, మధ్వాచార్యుడు తన సిద్ధాంత విషయముల క్రైస్తవమునుండి స్వీకరించినటుల అపోహ గలిగి వాకొనిరి. కాని యీ ద్వైతము మధ్వాచార్యునికి బూర్వమే సంఘముననుండి, మధ్వాచార్యునిచే నుద్ధరింపబడినట్లు వారు గ్రహింపనేరరు శంకరునకు బూర్వము వేదకాలములనుండి ప్రవహించుచున్న అద్వైత భావవాహినిని శంకరుడు స్వీకరించి, బహుళ మొనరించి, దేశవ్యాప్త ప్రవాహముగ నొనరించి నట్లు, రామానుజుడు వేదకాలములనున్న పాంచరాత్ర వైఖానస భాగవత నారాయణీయాది సిద్ధాంత భావముల గైకొని, సమన్వయము గావించి, వైష్ణవముగ నాకారము

నిదుచందము, మధ్వాచార్యుడనబడు ఆనంద తీర్థుడుగూడ నుపనిషత్తుల ప్రస్ఫుటముగ దోచు ద్వైత తత్త్వమును జే గ్రహించి, సమర్థించి, వివరించె ననుట విస్మరింపరాదు. అందు చేతనే పండిత రాధాకృష్ణ మహాశయుడుగూడ The doctrines of exclusive mediatorship through Vayu, the son of Vishnu, eternal hell as well as the missionary fervour of Madhva's faith suggest the influence of Christianity, though there is little evidence in support of it [80] విష్ణుతనయుడగు వాయుదేవుని ప్రత్యేక మధ్యవర్తిత్వము, శాశ్వత నరకముగలదను సిద్ధాంతములును, మధ్వాచార్యుని మత ప్రచారమునకు మిగుల ఉత్సాహములు జేరి, మధ్వునిలో క్రైస్తవ సిద్ధాంత ప్రభావము గోచరమని దోచును. కాని అందుల కెట్టి ప్రమాణాధారములు గానరాను. ఎందుచేనన In view of the fact that Madhva's commentary on the Kena Upanishad is taken from Brahmasara, it is reasonalble to think that there was the tradition of dualism even prior to Madhva. As we shall see, Madhva makes a clever use of Sankhya and the Nyaya - Vaiseshika theories [80] మధ్వా చార్యుడు కేనోపనిషద్భాష్య విషయముల బ్రహ్మసార గ్రంథ మునుండి గ్రహించెను. అందుచే మధ్వాచార్యునికి బూర్వమే ద్వైతసిద్ధాంత సంప్రదాయము గలదని స్పష్టము. అంతియ గాక మధ్వాచార్యుడు సాంఖ్య న్యాయ వైశేషికముల మిగుల ధీకుశలతతో నుపయోగించుకొనియున్నాడు. ఆ సిద్ధాంత ములు కేవల ద్వైత ప్రతిపాదకములు గదా! మీదు మిక్కిలి, అతి ప్రాచీనములైన లక్ష్మీ బ్రహ్మ రుద్ర సనక

80. Dr S Radhakrishnan Indian Philosophy, Vol. 2, p 738

ములు నాఁడు నాలుగు వైష్ణవ విధానముల, రామానుజ మధ్వ విష్ణుస్వామి నింబార్క లుద్ధరించినట్లును స్మృతి వాక్యములు గదా ! అట్టిచో క్రైస్తవముండి విషయముల స్వీకరించి వివరించుకొను నవసరము భారతీయ ఆచార్యులకు ముఖ్యముగ నాచార్యత్రితయము నాఁబడు శంకర రామానుజ మధ్వులకు లేదని గ్రహింపనగును. వారికి, అజేయమును విస్ప ష్టమును అతి ప్రాచీనమును శ్రుతిబద్ధమును అయిన సత్సంప దాయము అతి ప్రాచీనకాలమునుండి పరంపరాగతముగ నను దెంచి, వారిని జేరియుండుట చారిత్రక సత్యము. దాని నెవ్వ రును కాదనజాలరు గదా. ఈ విషయమును బస్తావించి నగ రాజశర్మ పండితుడు Students of Christianity and those of Madhva's workes will readily see that the development of doctrines in the latter is strictly on the traditional lines of Indian Philosophy, and above all it should never be forgotten that Christianity is pre eminently a religion, but Madhva's Dvaita is pre-eminently a system of metaphysics [81] క్రైస్తవ మధ్వ గ్రంథముల పరిచయము గలవారు, మధ్వాచార్యుని సిద్ధాంత పరిశీలనాభి వృద్ధులు శుద్ధ భారతీయ తత్త్వ సాంప్రదాయికముగ నున్న వనియు, క్రైస్తవము ముఖ్యముగ మతరూపమైయుండ, మాధ్వము తాత్త్వికస్వరూపము గలదనియు గాంచుగురు అని నొక్కి వక్కాణించెను. క్రైస్తవమునకు తాత్త్విక ప్రాతిపదిక అభావమగుచు, కేవలము ఆస్తికమతముగ నుండి, మాధ్వము ప్రముఖముగ తాత్త్వికసిద్ధాంత ప్రతిపాదనారూపమున నెలు

81. Dr. N. Nagaraja Sarma Reign of Realism in Indian Philosophy, p. 663

గొందుచు, నా తాత్త్విక గమ్యమైన శ్రీహరి సాన్నిధ్యమును జేర భక్తివిధానముల బొధించు ఆస్తికమతముగకూడ నల రారుచున్నదనుట నెవరును విస్మరింపరాదు. అందుచే మాధ్వము కైస్తవ ప్రబోధితము కాదని విదితము.

పై విషయముల బరిశీలించినచో మధ్వాచార సిద్ధాంతము కేవలము ఆస్తికమతము మాత్రముగాక దానికి దాత్త్విక ప్రాతిపదికగలిగి, భారతీయ తాత్త్విక చారిత్రమున నొక ప్రముఖస్థానము నలంకరించియున్నదని విజ్ఞుల నుడి. ఈ సిద్ధాంతము ద్వైత సత్యత్వమును బోధించును. కాల దేశ ప్రాణ ప్రకృతి బ్రహ్మము లనెడు నిత్య పదార్థముల బ్రతిపాదించి, మధ్వాచార్యుడు, తన మతమును ద్వైతముగా రూపొందించెను. The highest importance attached to the eternal difference between Jiva, Brahman and Prakriti, as well as to the relationship which exists between subject and object of knowledge is the basis for also naming his system as dualism [82] జీవ బ్రహ్మ జగత్తులకును జ్ఞానవిషయమున కర్త కర్మలకునుగల సంబంధములతో నిత్య విభిన్నత్వమునకు నొసంగబడిన అధిక ప్రాముఖ్యతయే దీని ద్వైతము నా కారణములు. మరియు :His workes clearly show that he worked at his system with such a persuation and he has written more on points of philosophy than on those of religion [83] మధ్వాచార్యుడు మతవిషయములకంటె తాత్త్వికముల నెక్కువగ రచించి, తన సిద్ధాంతమును మిగుల

82. Prof. V Sethu Rao Vedanta Kesari, 1930, p, 99
83. Prof. S, Subbarao The Three Graat Acnaryas, p 242

సమ్మతముగ నిర్మించినట్లు అతని రచనములు విదిత మొనరించు చున్నవని సుబ్బరాయ మహాశయుని భావము. అందుచేత Madhva's system cannot be lightly and thoughtlessly dismissed as belonging to the religious history of Indian thought. It is on a par with those of Ramanuja, Sankara, Srikanta and others. It represents an important and significant epock in the history of the Indian Philosophy [84] మధ్వసిద్ధాంతమును, భారతీయా స్తిక చారిత్రమున కేమాత్రము చెందినదని సులభముగ, యోచనారహితముగ దోసిపుచ్చరాదు. అది రామానుజ, శంకర, శ్రీకంఠాదుల సిద్ధాంతములతో సమముగ నున్నది భారతీయ తత్వశాస్త్ర చరిత్రలో నది యొక ముఖ్య ఘట్టమును దెలుపుచున్నదని పండిత నగరాజశర్మ విశ్వాసము మరియు In the light of the criterion of spiritual satisfyingness, Madhva's doctrines of Radical Realism and Pluralistic Theism are bound to make a very powerful appeal to thinking minds [85] పారమార్థిక సంతృప్తికి దగు ముఖ్యసూత్ర ప్రదర్శన ముతో మధ్వాచార్యుని స్వాభావిక సత్యత్వము, ద్వైతమత త్వ ములు యోచనాశీలచిత్తములకు బలీయముగ నాటక తప్ప దనియు నా పండితవర్యుని గాఢతరమగు నమ్మకము.

రాఘవేంద్రాచారి మహాశయుని అభిప్రాయమున భార తీయ సంస్కృతికేగాక యధార్థమున సర్వ ప్రాపంచిక సంస్కృతికి మధ్వాచార్యుడు అసమానమైన దెన్నిధని నొసంగను. తత్వ శాస్త్రమే సరియైన సాధనమనియు, శాస్త్రము కేవలము శబ్ద

84. Dr R. Nagaraja Sarma Reign of Realism in Indian Philosophy, p 677

85. Dr R. Nagaraja Sarma Reign of Realism in Indian Philosophy, p 670

ప్రమాణ మాత్రమునాక పరిశుద్ధత త్వశాస్త్రమనియు, నంగు బ్రహ్మమీమాంస సర్వోత్తమ యోచనాసహిత తత్వశాస్త్ర మనియు మధ్వాచార్యుని పరిగణనము. మరియు నతని దృష్టికి, జీవునకు కర్తృత్వభావమే యథార్థమైన బంధము నాబడు ననియు, తన సంపూర్ణ పారతంత్ర్యమును గ్రహించి జీవుడు ప్రవర్తించుటయుచిత కర్తృత్వ మగుననియు మధ్వాచార్యుని బోధ. అంతియగాక జగత్తుయొక్క సత్యత్వ గ్రహణమే పర మార్థ సత్యగ్రహణమునకు మార్గమనుట నా ఆచార్యవర్యుని విశ్వాసము. ఆపరిమార్థము నిర్దోషమై గుణపూర్ణమై యుండును. అదియే జ్ఞేయము గమ్యము, అదియే నారాయణుడు. ఈ పర మార్థమును గ్రహించినచో ముముక్షువునకు శాంతి లభించును బ్రహ్మమీమాంసాధ్యయనముచే నది లభ్యము. ఈ విచారణమే ఆనందదాయకమని మధ్వాచార్యుని ఉపదేశము ఈ విధముగ Madhvahas thus in his exposition of Brahma-Mimamsa brought the monism expounded by the Vedas and Upanishads to its culmination. His position is essentially Brahmavada [86] మధ్వాచార్యుడు వేదోపనిషత్ ప్రోక్త ఏకేశ్వరోపాసనమును దాని పర్యవసాన పరిపక్వత్వమునకు గొనిపోయెను. అతనిది ముఖ్యముగ బ్రహ్మవాదము

ఈవిధముగ సతి ప్రధానమగు తత్వశాస్త్రవిధానమును, అనుష్ఠానసిద్ధతిని భారతీయ పారమార్థిక శాస్త్రమునకు బ్రసాదించిన మధ్వాచార్య నామకి ఆనందతీర్థుల జీవిత విశేషములు గూడ నొకించుక గ్రహించి, ఆనందింప యత్నించెదము గాక!

86 Sri H. N Raghavendracharlar The Cultural Heritage of India, Vol 3, p. 331

శ్రీ మధ్వాచార్య జీవిత సంగ్రహము

—: ప్ర శ స్తి :—

శ్లో॥ నిర్యదీం బుధ్నా న్మహిషస్య వర్పస
ఈశానాసః శవసా క్రంత సూరయః।
యదీమను ప్రదివో మధ్వ ఆధవే
గుహా సంతం మాతరిష్వా మథాయతి॥ (1.141 3)

ఈ ఋగ్వేదీయ బళిత్థాసూక్తమున మధ్వ మాతరిష్వ శబ్దము లుభయములును గానబడును. అందుచే నీ యుభయ శబ్దములు వాయుదేవునకును మధ్వాచార్యునకును అన్వయించి వాయుదేవుని మూడవ యవతారముగ మధ్వాచార్య ఆగమన మును ఋగ్వేదము ముందుగ సూచించియున్నదని ద్వైత వాదము. వాయుదేవుని ప్రథమ ద్వితీయ అవతారములు ఆ సూక్తమున ప్రథమ ద్వితీయ మంత్రములలో అన్వయ మనియు వారి భావము. 'వళిత్థా తద్ వపుషే ధాయి దర్శతం, దేవస్య భర్గః సహసో యతో జని। యదీముపహ్వరతే సాధతే మదిర్ క్రతస్య ధేనా అనయంత సస్రుతః' (1 141.1) ఘృణో వపుః పితుమాన్ నిత్య ఆశయే, ద్వితీయమా సప్తశివాసు మాతృషు। తృతీయమస్య వృషభస్య దోహసే, దశ ప్రమతిం జనయంత యోషణాః, (1.141 2) అను రెండు మంత్రముల ఆంజనేయ భీమసేనులు సూచితములని ద్వైతమతము. 'అగ్ని దేవుని ప్రస్ఫుట ప్రకాశము దేహాధారమునకై నవలోకింపబడి నది. అందుకొరకు అది దేహబలమున బుట్టింపబడెను. ఆ

చిత్తము దాని గ్రహించి, ఉపయోగించుకొనుటకు ఆహుతుల గూడిన ప్రార్థనముల వారు గావించియుండిరి' (1.141.1). 'నిత్యుడై, అన్న గ్రాహకుడై, స్వరూపకుడై, పృథ్వీమాద నతను జీర్ణశక్తిగ నుండుట ప్రథమము. సారభూతమగు శుభ మాత్మసప్తకమున నతడు వసించుట ద్వితీయము వర్షకారణు డైన నితని నుపయోగించుకొనుటకు, దశదిక్కుల నానందము నొంది దిశలు అతని గలుగజేసెను' (1.141.2). 'శక్తివంతులైన పండితుల ప్రార్థనాశక్తిచే దన స్థానమునుండి అగ్నిని నుద్ధరించి నట్లు, తన గుప్తస్థానమునుండి హవిస్సుల నర్పింప వాయువతని మేలొల్కొలిపినట్లు' (1.141 3) అని పై మంత్రముల తాత్పర్యము గలదు. ఈ మంత్రార్థములనుండి ద్వైతవాదులు హనుమద్, భీమ మధ్వాచార్యుల నన్వయించి, వీరు మువ్వురును వాయు దేవుని అవతారములని వాకొని, అందుచే మధ్వాచార్యుని వాయుదేవుని తృతీయావతారముగ వక్కాణించియున్నారు

ఈ విషయమును ప్రస్తావించి The role of Vayu in Dwaita Vedanta can favourably be compared with the role of Jesus, the son of God, in Christianity, and the role of Lakshmi in Visishtadvaita. Tradition and scripture with a sustained and cogent array of quotations maintain that Sri Madhva is the third incarnation of Vayu. An explicit statement of this fact is found in the Balikta Sukta of Rig - Veda [87] ద్వైతవాదమున వాయుస్థానము, శ్రీస్తవమున దేవకుమారుని వలెను, విశిష్టాద్వైతమున లక్ష్మి వలెను గలదు. సంప్రదాయము శాస్త్రము, అనేక ఉచిత

87. Prof. P Nagaraja Rao . Vedanta Kesari. 1937. p 231

ప్రమాణ వాక్యములతో శ్రీ మధ్వాచార్యుడు వాయుదేవుని మూడవ యవతారమని తెలుపుచున్నవి. ఋగ్వేదీయ బళిక్థ సూత్రమున నీ విషయ సత్యత్వము ప్రస్ఫుటవాక్యమున నున్న దని ఆచార్య నాగరాజరావు వాకొనెను. మధ్వాచార్యుడు గూడ వాయుదేవుడు, శ్రీమహావిష్ణువును బొందింపజేయును అనియు (సూ. భా. 1.2.16), వాయుమూర్తి జీవుని దేహ మున ఆత్మరూపమునను, జీవస్వరూపమున నంతరాత్మగనున్న శ్రీమహావిష్ణువును సేవించుటకై జీవశరీరములోనికి ప్రవేశించు చుండును (సూ. భా. 1.2.11) అనుచు అనేక స్థానముల దన రచనములలో వాయుదేవుని గీర్తించుచు, నా దేవుని జీవే శ్వరులకు మధ్య మధ్యవర్తిత్వమున నెలకొల్పును. అంతియ గాక Throughout his works Madhva speaks after the manner of a Messiah with a misson [87a] మధ్వాచార్యుడు తన గ్రంథముల నెల్లెడల ప్రత్యేక కార్యముగల ప్రవక్త చందము వాకొనును అనియు ఆచార్య నాగరాజరావు వాక్యము. మరియు శంకరాద్వైత ఖండనము గావించుచు He openly declares in many of his works that he is the chosen prophet of Lord Vishnu, commissioned to interpret correctly the sacred texts and refute the misinterpretations foisted thereon by the other commentators [87a] మధ్వాచార్యుడు తన యనేక రచనములలో దా శ్రీవిష్ణువుచే నెన్నుకొనబడిన ప్రవక్తయనియు, ఇతర వ్యాఖ్యా తలు శాస్త్రముల అపార్థముల గల్పింప వాని సక్రమవిధాన

87. Prof. P. Nagaraja Rao The Schools of Philosophy, p. 82

వ్యాఖ్యానించుటకై యరుదెంచినట్లు తెలుపుకొని యున్నాడు. ఈ కారణములచేత మధ్వాచార్యుడు కేవలము శ్రీమహావిష్ణువునకు అతిసన్నిహితుడై భక్తుల వైకుంఠమునకు జేర్చు వాయుదేవుని అవతారమనియు ద్వైతమతావలంబకుల ప్రగాఢ విశ్వాసము. 'మధ్వాచార్యో హరిః' ప్రియుః (3. 118. 72) 'మధ్వాచార్యో కృష్ణ; రో జ్ఞాతా యజ్ఞాంశమూర్తిమం, (3. 118. 52) మధ్వాచార్యుడు హరిప్రియుడనియు, మధ్వాచార్యుడు కృష్ణపరుడును, జ్ఞానము గలవాడును, యజ్ఞాంశమూర్తి యనియు భవిష్యత్పురాణము మధ్వాచార్యుని స్తుతించియున్నది.

జననము

దక్షిణభారతమున, సౌందర్యవంతమైన పశ్చిమ పర్వత శ్రేణి గలిగియున్న ఉత్తర కెనరా మండలములు కలవు పూర్వము ఎనిమిదవ శతాబ్దమున, నా తులవ దేశమును మయూరవర్మ యను రాజు పాలించుచుండెను అతడు బ్రాహ్మణుల నితర ప్రాంతములనుండి తన రాజ్యమునకు గొందరి నాహ్వానింప, కుమారిలభట్టుయొక్క కర్మమార్గము ననుసరించు కొందరు బ్రాహ్మణులు దూరదేశములనుండి వచ్చి అట చేరిరి. వారు భట్టు లనబడెడువారు. కాలక్రమమున శ్రీ శంకరాచార్యు డుద్భవించి అద్వైతవాదమును యీ ప్రాంతముల ప్రచారము గావించి, యీ దేశమునకు జేరువనగల తుంగభద్రానదీతీరమున శ్రీ శృంగగిరిలో నొక మరమునుగూడ స్థాపింప నీ వంశజులందరు శంకరానుచరులుగ మారిపోయిరి

But Sankara's system, like every other system that the world has seen, had undoubtedly had weak points about it, which, though hid from men's gaze, in the morning splender, had silently grown with its growth and had begun to discover many ugly features, the worst of which bore indirectly or otherwise on character [88] లోకమున సర్వేతర మతములవలె శంకరవాదము గూడ నిస్సందేహముగ గొన్ని లోపముల గలిగియుండెను ప్రారంభదశలయందు అవి దాగియుండి కనుపింపక పోయినను, సిద్ధాంతాభివృద్ధితో నవిగూడ బెరిగి, ప్రత్యక్షప్రత్యక్ష ముగ ప్రవర్తనముపై గూడ ప్రభావమును జూపించిన యనేక అసహ్యకర లక్షణములుగగూడ గోచరించెను అంగుచే Several pious people had begun to feel dissatisfied with the prevalent philosophy and its influence on character [88] వ్యాప్తమైన యీ సిద్ధాంతము, ప్రవర్తనముపై దాని ప్రభావము ఆస్తిక ప్రజాలోకమున నసేకులకు నసంతృప్తిని గలుగ జేయుచొచ్చెను.

మరియు నాకాలమున శంకరాద్వైతమునకు దోడుగ నింక నిరువది సిద్ధాంతములు దేశము నావరించి, ప్రజాసంఘమును బెడత్రోవలకు నడుపుచుండెను. అట్టి సమయమున, నా కర్ణాటక దేశమున వేదవతీ మధ్వగేహులను ప్రాహ్మణ పుణ్యదంపతు లొండుగలరు. 'మధ్వగేహ' యను నామము వ్యక్తి పేరుగాదనియు, నది ఆ కుటుంబముయొక్క గృహ నామమనియు, ఆంధ్రదేశమున గల 'నడిమింటి' అను యింటిపేరు

88 Sri C N. Krishnaswami Aiyar The Three Great Acharyas, p. 196

సంస్కృతమున 'మధ్యగేహ' అని మార్పుచెందియున్న దనియు నొందరి భావము.[89] Literally, middle-house, an evident rendering into Sanskrit of the Varnacular clan name or distinctive family name [90] శబ్దార్థము ప్రకారము, మధ్యగేహ- అన వంశము కాక కుటుంబముయొక్క దేశభాషా పదమునకు సంస్కృతరూపముగ నున్నదనియు కృష్ణస్వామి అయ్యరు నమ్మకము. అందుచే నీ వంశీయులు మయూరవర్మ కాలమున ఆంధ్రదేశమునుండి వలసవెళ్ళిన బ్రాహ్మణులై యుండవచ్చునని తెఱ్ఱుల తాత్పర్యము. ఆ దేశమున, ప్రశస్తమైన ఉడిపిపట్టణమునకు నాగ్నేయదిక్కున ఆరుమైళ్ళలో గల 'బెల్లి' అనుగ్రామము వీరి నివాసము. మధ్యగేహుడు వేదవేదాంగ విద్యాపారంగతుడై యుండుటచే, నితనికి భట్టు అనియు గీర్తి యుండెను. అతడు కాలక్రమమున వేదవతి యను కన్యను వివాహమాడి, యిరువురు పుత్రులను ఒక పుత్రికను గాంచెను. కాల కర్మవశమున నా పుత్రద్వయము మరణింప విచారమున మునిగి, వంశపరంపరను నిలుప నెవ్వరు లేకుండుటకు గుంది, అనేక వ్రతోపవాస యాత్రాదుల సలుపుచు, ఉడిపిలో వేంచేసి యున్న శ్రీ అనంతేశ్వరస్వామిని గూర్చియు పండ్రెండు సంవత్సరములు జపతపంబుల వారర్చించిరి. అంత ఆ దేవదేవుని కృపావిశేషమున కలియుగాది 4300 సంవత్సరము అనగా క్రీ. శ. 1199 వ సంవత్సరము ఆశ్వయుజ శుద్ధ నవమి తిథిన నొక పుత్రుడు వేదవతికి గలిగెను. అదియే మహార్ణవమి అని

89. శ్రీ కోట వేంకటాచలము కవిజ్ఞానము, 3 భాగము, పు. 67

90 Sri C. N. Krishnaswami Aiyar The Three Great Acharyas, p. 198

దేశమంతట పర్వదినమైయుండ, నది యే మధ్వనవమి అనియు ద్వైతమతావలంబులకు ముఖ్య పర్వదినముగ నున్నది.

పుత్రోద్భవము ఆ దంపతుల కధికానందదాయకమై యొప్పారెననుట కాశ్చర్యములేదు. రూపవంతుడైన ఆ బాలకు నకు వాసుదేవుడని నామకరణముగూడ గావించిరి. బాలుడు సౌష్ఠవశరీరుడై, ఆరోగ్యవంతుడై, సుందరుడై, అల్లారుముద్దుగ నెల్లర కానందముగ బెరుగుచుండ, దండ్రియు బిడ్డనికి అయిదవ సంవత్సరమున అక్షరాభ్యాసాదుల సక్రమవిధాన గావించి సంస్కృతవిద్యా ప్రవేశము జేయించెను. దేవాంశసంభవుడు కావుటచే, నీ అసాధారణబాలకుడు చిన్ననాటనుండియే అసంఖ్యాక మహాకార్యముల గావించుచుండెను భక్తిభావమున దలిదండ్రులకు జెప్పకయే ఉడిపి కేతెంచి, అనంతేశ్వరుని ఆరాధించి, స్వగ్రామమునకు అరుగుచుండెడివాడా బాలకుడు. అష్టవర్ష ప్రాయమున ఉపనయనముగూడ గావింపబడి వాసుదేవుడు వేదవిద్యాసాధమున ప్రవేశించెను.

విద్యాభ్యాసము

కాని, వాసుదేవుడు శారీరక వ్యాయామము ఆటపాటల యందు జూపించు ఉత్సాహము, శ్రద్ధ, విద్యలయందు వ్యక్తపరుపక పోవుటచే మాతాపితలకు జింతగనుండెడిది. ఆబాలుని బల శౌర్యములు నాటి సంఘమున హనుమద్, భీముల స్మరింప జేయు చుండెడివి. విద్యాలయమునకు మాత్రము సరిగా వెళ్లెడి వాడు కాడు. అందుచే నుపాధ్యాయుడుగూడ విసివి, ఆతని పాఠశాలనుండి పంపివైచె ననియు గాథ కలదు. అట్లుగాక

నితడు చిన్ననాటినుండి ప్రజ్ఞావంతుడనియు గొందరి భావము. ఒకదినమున, విద్యయం దాసక్తిచూపని వాసుదేవుని యుపాధ్యాయుడు దండింప నలిగి అశ్వాలకుడు పూర్వపారముల నన్నింటిని వరుసగా జెప్పి, యుపాధ్యాయుని కాశ్చర్యము గలుగజేసెననియు చారిత్రము కాని పాఠశాల విద్య అతనికి ఎక్కువకాలము సాగలేదు.

సన్న్యాసము

ఇట్లు వాసుదేవుడు విద్యా వ్యాసంగముల నభివృద్ధి గాంచుచు, అగోచర కారణమున నతనియం దిమిడియున్న అజ్ఞాత వివేకవైరాగ్యములు ప్రజ్వలింప, జీవితముపై రోసి, సన్న్యసించుటకు అతడు సంకల్పించెను. కాని ఏకపుత్రకులైన ఆదంపతులకు సమ్మతము కాజాలదయ్యెను అటులైన, తన జనసీ జనకులకు పుత్రు డొక డుద్భవించుననియు, నా యనంతరమె సన్న్యసించెదననియు భవిష్యత్తును వాసుదేవుడు దెలిపి యుండెనని కిఫినము. అతని వాక్కునుసరించి తనకు సోదరుడొకడు గలుగుటయు నంత దన పితరుల సమ్మతింపజేసి వాసుదేవుడు ఉడిపి నగరమున ప్రభ్యాతుడైన శ్రీపాదరాజ ప్రేష్ఠులు, ప్రకాశాచార్యులు అనియు. పురుషోత్తమ తీర్థులు అను యతీశ్వరు నర్థించి సన్న్యసించెను

ప్రథమతః విద్యాభ్యాసమున శ్రద్ధచూపకున్నను, వాసుదేవుడు యీ మధ్యకాలమున శ్రద్ధాసక్తులతో దర్క-వ్యాకరణ వేద వేదాంతాది విద్యలయం దుత్తీర్ణుడై యుండి, గురువును చేరి సన్న్యసించుటచే, నా ఆచార్యుడును ఆనందము పొంది,

వాసుదేవునకు పూర్ణప్రజ్ఞుడని నామకరణము చేసినట్లును అందురు. పురుషోత్తమతీర్థుడు శిష్యునకు సన్న్యాసమొసంగి, సన్న్యాస సంప్రదాయము ననుసరించి, ఆనంద తీర్థులని నామకరణ మొసంగెననియు కొందరి వాదము ఇది సముచిత నామమై యుండును. మధు+న= మధ్వ అను పదమునకు గూడ మోక్షప్రద శాస్త్రములకు గర్త యను అన్వయమున ఆనందతీర్థునకు మధ్వాచార్యుడనియు బ్రఖ్యాతనామ మేర్పడెను. అటులే అనుమాన తీర్థులనిగూడ పర్యాయనామ మొండు యీతనికి గలదు ఆ నామముల యన్నింటిలో మధ్వాచార్య పదమే బహుళ ప్రఖ్యాతము, వ్యాప్తము. వాసుదేవుని సన్న్యాస దీక్షాకాలము, అతని తొమ్మిదవ వత్సరపర్యాయము అని ద్వైతమతావలంబకుల విశ్వాసము. తా సన్న్యసింప దీర్ఘనించుకొనిన పిమ్మట, నేకైకపుత్రుడు తమ్ము వీడుట కిచ్చపడని జననీజనకులకు పుత్రోద్భవమగు నంతదనుక నతడు నిరీక్షించుచు నుండుటచే, సుమారు ఇరువదియయిదవ వత్సరపర్యాయమున వాసుదేవు డానందతీర్థుడయి యుండునని అధికసంఖ్యాక పండితుల భావము.

అంత గురు సన్నిధానమున, నధికతర శ్రద్ధావిశేషముల నానందతీర్థుడు విద్యాభ్యాసము గావింపజొచ్చెను. కాని క్రమముగా పురుషోత్తమతీర్థుని శాస్త్రవివరణవిధానము, ఆనంద తీర్థునకు నచ్చదయ్యెను. పురుషోత్తమాచార్యుడు అద్వైతవాది యగుటచే, శంకరభాష్యానుసారముగ సకల వేదాంతముల వ్యాఖ్యానించుచుండుట సహజము. అట్టి అద్వైతవాదిదగ్గర శిష్యుడుగ జేరి, తురీయాశ్రమ స్వీకారము గావించియున్నను

మధ్వాచార్యునకు అద్వైతభావములు మనోక్షోభమును గలిగింప జొచ్చెను. మొదట ని భావవైరుధ్యము ప్రస్ఫుటము కాకపోయినను, గాలక్రమమున నది వ్యక్తమై, అధికమై, గురువాక్య నిరసనముగ ఖండనముగ బరిణమించి, గురుశిష్యుల కైకభావలోప మేర్పడుచుండెను. ఈ సంఘటనములు గురుమనస్తాపమునకు హేతువు లగుచున్నను, మధ్వాచార్యుని మేధాశక్తి నలుగడల ప్రసరించి, ఆతనికి ఖ్యాతి జేగూర్చుచు, నతని ప్రభావము సంఘమున సోకుచుండెను. ఆకాలమునకు పూర్వమే, పురుషోత్తమ తీర్థుడు శిష్యుని పాండితీగరిమకు నెంతయో ఆనందించి, తన యనంతేశ్వర మఠమునకు అధిపతిగ గూడ గావించెను. కాని మధ్వాచార్యునకు అద్వైతసిద్ధాంతము దోషయుక్తముగ దోచి, నానాటికి దద్విరుద్ధమైన ద్వైతవాదముపై అభినివేశము గాఢమై పోయెను.

ఆకాలమున, నాప్రాంతముల కేగుదెంచు పండితవర్యులతో సిద్ధాంతచర్చల గావించుచు, బరవాదుల నోడించుచు, స్వకీయ, ద్వైతమతమును స్థిరపరచుచు నాతడుండెను తమును ద్వజించి సన్న్యసించిన పుత్రుపై కోపగించుకొనిన మధ్వగేహుడు కుమారుని కీర్తి చంద్రికల వీక్షించి, ఆనందించి, కోపతాపముల నప్పటికి గాని వీడలేదని చారిత్రము. అట్టి, ఘట్టములు మహాపురుష జీవితముల సామాన్యమేగదా. తండ్రి కుమారులకు లక్ష్యవ్యత్యాస మేర్పడి, పుత్రుని విశ్వాసము దృఢమై, జనకుని ధిక్కరించి, యాతనికి మనఃసంతాపము గలిగించుట సహజమే. అట్లు కాకున్న, నేతెండ్రి తన పుత్రు సన్న్యాసమున కియ్యకొనునా! అట్లుకాక, దండ్రిపై చేయిచేపుతుడు

తన స్థిరభావముల సమన్వయము గావించుకొనినంత నిక నాతడు సామాన్యవ్యక్తిగనే యుండి చరితార్థుడు కాజాలడు గదా!

దిగ్విజయ యాత్ర

అంత మధ్వాచార్యుడు, ఉడిపియందేయున్నచో తన సిద్ధాంతము సంఘమున బహుళవ్యాప్తము కానేరదని గ్రహించి, దేశముల దిరిగి, అందందుగల అన్యమత పండితాగ్రేసరుల నెదుర్కొని, స్వమత ప్రతిష్ఠాపనము అన్యమతనిరాసము గావింప సంకల్పించి, దిగ్విజయయాత్రకు బయల్వెడలెను. ప్రథమతః దక్షిణభారతయాత్ర కుద్యుక్తుడై, మంగుళూరునకు దగ్గరగల విజయమంగళ మను గ్రామమున మధ్వాచార్యుడు విడిది చేసెను. ఇచట దా నధికాహారమును గొనుటయేగాక, తన యోగశక్తిచే నాహారమును గల్పించి, ఆశ్రితుల కెల్లరకు ప్రసాదించినట్లు మధ్వవిజయ చరిత్ర. ఇచట దా భీమసేనుని అవతారమని మధ్వాచార్యుడు నిరూపించెనని తన్మతావలంబకుల నమ్మకము. మహాభారతము ననుసరించి, భీమసేనుడు బకాసురునికై నియోగింపబడిన ఆహారమునంతయు భుజించెను గదా!

మధ్వ - శంకర సంఘర్షణము

అనంతశయనము నాబడు తిరువనంతపురమునకు మధ్వాచార్యుడు తరువాత వెడలెను ఈపట్టణమున నొక అపూర్వ సంఘటనము గలిగి, మధ్వాచార్య చారిత్రమున మాత్రమేగాక, ద్వైతమతమునగూడ నొక విచిత్ర పరిణామమును గలిగించినది.

దేశపర్యటనమునన్న నాటి శృంగగిరి పీఠాధిపతులైన శంకరాచార్యుడుగూడ నందే యుండెను. అందుచే, నీ విరుద్ధ సిద్ధాంతవాదుల కా నగరప్రభువు ఆస్థానమున వాదోపవాదములు జరిగెను. మధ్వాచార్యుడు పూర్వమెందరపండితులనో ఓడించియుండెను గాని, యీ శంకరాచార్యుని దన కర్కశ తర్కమునగాని శాస్త్రయుక్తులచేగాని యోడింప జాలక పోయెను. ఇరుపురును కొంతకాలము శాస్త్రముల జర్చించి, స్వమతమండన, పరమతఖండనముల గావించి, విద్వజ్జన సంతోషముగ సర్వశాస్త్ర మీమాంసల నొనరించియు, నొక సమ్మత సిద్ధాంతమునకు రాజాలక, గోపోద్దీపితులై, పరస్పర వైషమ్యమున అసూయాద్వేషముల జీలిపోయిరి. 'మధ్వ విజయ' 'మణి మంజరీ' గ్రంథముల గర్తయగు నారాయణ పండితుడు, ఆది శంకరుడే మధ్వాచార్యు నోడింప నరుదెంచినట్లు రచించి పరాభూతుడైనట్లు వాకొనెను. కాని నాడు శృంగేరి పీఠాధిపత్యమును వహించియున్న విద్యాశంకరుడు, క్రీ శ. 1228 వ వత్సరమున పీఠాధిపతియై, దేశ పర్యటనమునకు ప్రారంభించెను. అందుచే నాదిశంకరుని ప్రస్థాననము పూర్తిగ నసందర్భము. విద్యాశంకరుడు తన యసామాన్య విద్యాప్రభావముచే బూర్ణప్రజ్ఞుని వాదములకు లొంగక నెనురొక్కుటచే, మధ్వాచార్యుని మనస్తాపమునకు గారణమయ్యెను. దీనికి దోడుగ దర్వాతకాలమున నీ గురుద్వంద్వమునకు నేర్పడిన వాదోపవాదములును, తజ్జనిత వైషమ్యములును మూలకారణములై, సిద్ధాంతచర్చల దాటి, వ్యక్తిదూషణముల కాకరమై పరిణమించెను. తత్ఫలితముగ 'మధ్వవిజయ' 'మణి

మంజరి' గ్రంథకర్త యగు నారాయణపండితుడు, శంకర శబ్దమును సంకర శబ్దముగ వికారము గావించుటతో సంతృప్తి గాంచక, శ్రీమహావిష్ణువునకు బద్ధశత్రువులై, విష్ణుభక్తుల బాధించు రాక్షస శ్రేణికి జెందినవాడే సంకరుడనియు, శ్రీమహావిష్ణువు అవతారముల దాల్చి, యీ రాక్షస సంఘమును దునుమాడు వేళల దాగూడ భూలోకమున నవతరించి, తన తండ్రియైన విష్ణువునకు తోడ్పడు వాయుదేవుడే మధ్వాచార్యుడనియు, బూర్వము శ్రీరామ శ్రీకృష్ణావతార సమయముల హనుమంత భీమసేన రూపములదాల్చి నేడు మధ్వాచార్యుని ఆకారము నా వాయుదేవుడే పొందెననియు, మహాభారతకాలమున భీమునిచే హతము గాంచక శాపిపోయిన మణిమానుడను రాక్షసుడే యీ సంకరాచార్యుడనియు రచించెను.[91] ఈ గ్రంథకర్త పండిత త్రివిక్రమాచార్యుని పుత్రుడు. త్రివిక్రముడు అద్వైత సంప్రదాయమున జనించి, బహుముఖపాండిత్యము నార్జించి, అసంఖ్యాకమైన అనుచరకోటిని పొందినవాడు కాని క్రమముగ నద్వైతము అతనికి సంతృప్తి నొసంగజాలకుండుటచే మార్గాంతరము నన్వేషించుచు నుండ, మధ్వాచార్యుడట కేతెంచి, కొన్నిదిన ములు త్రివిక్రమపండితునితో వాదించి, జయింప, నా త్రివిక్రమాచార్యుడు ద్వైతమతావలంబకుడైనట్లు పుత్రుడు నారాయణ పండిత కథనము నారాయణ పండితుడు సాక్షాత్తు మధ్వకాలమునకు జెందకపోయినను తన కాలమున వ్యాప్త విషయముల సేకరించి రచించెను ఈ రచయిత, తన గురు

91. Sri C. N. Krishnaswami Aiyar The Three Great Acharyas, p. 209

ప్రాశస్త్య ప్రకటనమునకై ప్రత్యర్థుల వ్యక్తిదూషణమునకు బూనుకొని, గ్రంథమును రచించుట అనుచితమని పండితాభిప్రాయము. మధ్వాచార్య జీవితమును దెలుపుటకై పూర్వోక్త నారాయణ రచన గ్రంథద్వయమునకు మించి మరొక ఆధారము గానరాదు. అది చింతనీయము.

తిరువనంతపురమున, ఆచార్య ద్వయము పరస్పరాంగీకార సిద్ధాంతమునకు రాజాలక, ద్వేషభూయిష్ట వాతావరణమును నెలకొల్పి, పరస్పర పరాజయమునపేక్షించియు, జయింపజాలక, విడిపోయిన పిమ్మట దలవని తలంపుగ నిరువురు రామేశ్వర మహాక్షేత్రమున జాతుర్మాస్య దీక్షార్థము చేరిరి. అచ్చట ముఖాముఖి వీరిరువురును గలిసి తర్కింపకపోయినను, ఎడముఖము పెడముఖములుగా పరస్పర ద్వేషములతో నిందాదూషణములతో నుండి, ద్వేషమును బెంచుకొనిరి. అంత, మధ్వాచార్యుడు, శ్రీరంగమున కేతెంచి రామానుజాచార్య శిష్యులతో సంప్రతించెను. ఈ విశిష్టాద్వైత, ద్వైతవాదములకు అద్వైతము ఒక్కటి సామాన్య ప్రత్యర్థిగ నిలుచుటయు, అద్వైత సిద్ధాంత మాయావాద ఖండనమున విశిష్టాద్వైతులు తనకు బూర్వమే గావించిన అసమానకృషికి మధ్వాచార్య డానందమునొంది, అంతవరకు జరిగిన కార్య మసంపూర్ణమును అసంతృప్తికరమని తా భావించుటచే, భవిష్యత్కార్య విధానమును అందే నిర్ణయించుకొనెను. కాని విశిష్టాద్వైత సిద్ధాంతమున భగవంతుడు సృష్టికి ఉపాదానకారణమను భావము మధ్వాచార్యునికి సమ్మతము కాజాలదయ్యెను. అటులే ముక్తిదశలో జీవుడు ఈశ్వరసమానభోగముల ననుభవించుటను

సిద్ధాంత మాతనికి దోషముగా గోచరించెను. అంతటితో దక్షిణదేశపర్యటనమును ఆచార్యుడు ముగించి, ఉడిపినగరము నకు జేరెను.

భాష్యగ్రంథ రచనము

ఈ దక్షిణదేశయాత్ర, తన అప్రతిహత విద్యా సౌష్ఠవమును మధ్వాచార్యునకు ముందుంచెను. కాని బలీయమైన ప్రత్యర్థులైన అద్వైత వాదముయొక్క అజేయత్వముగూడ బ్రహ్మస్ఫుటమయ్యెను. అందుచే యీ పర్యటనా పర్యవసానము మధ్వాచార్య శృంగేరీ శంకరాచార్యులకు మధ్య వైషమ్యము నధికము గావించినదని చెప్పనొప్పును. పండితులతో వాదించు నప్పుడు తా రచించిన గ్రంథము లుండవలసిన ఆవశ్యకతను గుర్తించి, మధ్వాచార్యుడు, ఉడిపి జేరినవెంటనే తన భావ ముల గ్రంథస్థము గావించు నభీష్టమున బభూవుతుః భగవద్గీతా భాష్య రచనమునకు గడంగి పూర్తిగావించెను. ఇది అతని భావి గ్రంథరచనమునకును, సిద్ధాంతప్రచారమునకును ప్రాతిపదిక యని విజ్ఞుల తలంపు. అటులే కొంతకాలమునకు సూత్రభాష్యమును గూడ నిట రచించి, కాలాంతరమున వాసిగాసినగర పండిత బృందముతో వాదోపవాదముల సల్పి, తదనుగుణముగ గొన్ని సవరణముల గావించి, వేదాంతసూత్ర భాష్యమును మధ్వాచార్యుడు తన ఉత్తరదేశ పర్యటనమున ముగించెనని కృష్ణస్వామి అయ్యరు భావించును.[92]

92. Sri C. N. Krishnaswami Aiyar The Three Great Acharyas, p 212

ఉత్తరయాత్ర

అంత మతప్రచారకాంక్ష బలీయమగుటచే, మధ్వాచార్యుడు ఉత్తరదేశ పర్యటనమునకై గడంగెను. మార్గమధ్యమున ఉగారణ్యముల నసంఖ్యాక విచిత్ర అద్భుత సంఘటనములు నెగర్కొనుచు, అందందుగల మహామ్మదీయ ప్రభువుల బాధల ననుభవించుచు, గొన్ని ప్రదేశముల, నాప్రభువులతో, వారి పారసీక, ఉరుదు భాషలలో సహితము భాషించి, వారి సంతృప్తిచిత్తుల గావించుచు, నెట్టకేలకు హరిద్వార క్షేత్రము నాతడు చేరెను

అచట గొంతకాలము మౌనదీక్షతో దపమున మునిగి, అటనుండి న్యాసస్థానమైన బదరికాశ్రమారణ్యముల నెందెందో ప్రజాసమూహమునకు దూరముగ నెనయికి దెలియరాక నుండి, తీవ్ర తపోవిహారము నా యతీశ్వరుడు నెరపెను. తత్తపోదీక్షా ఫలితముగ నాతనికి విరక్తిభావము విజృంభించి, ప్రచారమునకు దక్షిణదేశమున పునఃప్రవేశమునకు విముఖత్వము గలిగి, మధ్వాచార్యునకు నిస్పృహ ప్రబలిపోయెను.

కాని తీవ్ర యోచనావేదనానంతరము ఆచార్యవర్యుడు మతోద్ధరణకార్యమునకే సంకల్పించి, తిరిగి హరిద్వారమున కిగ్గుదెంచెను. పూర్తియయిన తన వేదాంతసూత్రభాష్యమును ప్రచారము గావించుచు, జ్యోతిరాజ్యనగరమైన కల్యాణపట్టణమున కేతెంచి, అట, సుప్రసిద్ధ అద్వైతపండితుడైన శోభనభట్టు అను నాతని పరాభూతుని నొనరించెను. ఇదియే మధ్వాచార్యుని ప్రథమ జయము. ఈ శోభనభట్టు మధ్వాచా

ర్యుని శిష్యుడై, ద్వైతమతావలంబకుడై, పద్మనాభ తీర్థులను నామాంతరమును స్వీకరించెను. ఇతడు మధ్వానంతరము ఆ పీఠాధిపతియై, అనేక ఉపమఠస్థాపనాచార్యుడై, ప్రఖ్యాతుడై ద్వైతమతప్రచారమున అసంఖ్యాక అనుచరుల నాకర్షణమున సుప్రఖ్యాతి నార్జించెను.

మ ర స్థా ప న ము

మరియు నందే గల సామిశాస్త్రి యను అద్వైతపండితుడును గూడ మధ్వాచార్యునిచే నోడి, ద్వైతమతావలంబకుడై నరహరి తీర్థుడను పట్టము నొందెను. అతడు ఉత్తరాదిమఠమునకును వ్యాసరాయమఠమునకు మూలాచార్యుడుగ స్వీకరింప బడెను. ఆంధ్రదేశమున లభించిన యీ జయశ్రీని అలంకరించుకొని, ఆచార్యుడు ఉడిపికి జేరి, తన గురువైన అచ్యుత ప్రేక్షులకు తన సూత్రభాష్యమును జూపి, అతనితో వాదించి, అద్వైతవాదము లోపభూయిష్టముగ సమ్మతింపజేసి అతని గూడ మతాంతరునిగ నొనరించెను.

ఈవిధముగ ననుచరు లధికమగుట జూచి, యనేక నియమముల చక్రాంకాది విధానముల నెలకొల్పి, సంఘీయు లందరికి గమ్యముగనుండుటకై యుడిపియందే సర్వాకర్షణమూర్తియైన శ్రీకృష్ణుని కాలయము నిర్మించి, మధ్వమతావలంబకులకు మహాక్షేత్రముగ నుడిపి నొనరించెను. ఆ శ్రీకృష్ణభగవానుడే ద్వైతమతస్థులకు సదా యిలవేల్పునలె భాసించెను.

అయినను మధ్వాచార్యుని ప్రశస్తియు, ప్రముఖ అద్వైత పండితుల మతాంతర స్వీకారము మొదలగు అనేక

విషయములు శృంగేరి అద్వైతాచార్యులకును మధ్వాచార్యునకును విద్వేషమును బెంచెను. ఉడిపి, శృంగేరి స్థానములు దూరములు కాకుండుటయు, ఇరువు రాచార్యుల అనుచర కోటియు సన్నిహితులై యుండుటయు నీ విరోధమును దీవ్రమొనరించెను. అందుచే సహజముగ బరస్పర నిందాదూషణములేగాక, పరస్పర హింసాదులుగూడ ప్రబలిపోయెను. ఈ కాలమునసే మధ్వాచార్యుడు వ్యాసాజ్ఞచే 'మహాభారత తాత్పర్య నిర్ణయము'ను రచించినట్లు గాథ. వ్యాసభావము లపార్థమున కెరయయినవని దోచి, మధ్వాచార్యుడు మహాభారతమునకు సవరింపులు గావించి వ్యాఖ్యానమును రచించెను. అందు భీమసేన, మణిమంతుని వృత్తాంతమునుగూడ సాకల్యముగ నా యాచార్యుడు వర్ణించెను. తన విధానమునతడు అనేకరీతుల సమర్థించుకొనెను.

మరల మధ్వాచార్యుడు, ఉత్తరదేశాటనము గావించి, అంగ వంగాది రాష్ట్రీముల బహుళప్రచార మొనరించి, ఉడిపి నగరమునకు దగ్గరనున్న విష్ణుమంగళ గ్రామమును కేంద్రముగ నొనరించుకొని ప్రచారము జేయుచుండెను. వంగ రాష్ట్రీమున నీ ఆచార్యుని మత ప్రచారము కాలాంతర శ్రీకృష్ణ చైతన్య సంప్రదాయమునకు మార్గగామి అయినది. స్వస్థానమును జేరిన ఆచార్యుడు, తన ప్రచార విధానమును అధికతరము గావించెను.

కాని పూర్వ మేర్పడిన వైషమ్యములు శృంగేరీ మధ్వాచార్యులకు అధికతరమై ప్రబలము కాజొచ్చెను.

శృంగేరీపీఠమును బూర్వముఅధిష్ఠించియున్న ఆచార్యుడువిద్యా తీర్థుడు గతించి, ఆతని శిష్యుడైన విద్యాప్రభావోపేతుడైన పద్మతీర్థుడు ఆ పీఠమున కధిపతి యయ్యెను. మధ్వాచార్యుని ద్వైతప్రచారముచే నద్వైతమునకు గలుగుచున్న ప్రమాద మును పద్మతీర్థుడు గ్రహించెను. మధ్వాచార్యుని భాష్య ప్రాశస్త్యము, శోభనభట్టాది మతాంతరములు సంఘమున కడు ప్రభావమును జూపెట్టుచుండెను. అందుచే మధ్వాచార్య కృత భాష్యగ్రంథముల నశింపజేసినగాని యీ ప్రచారము నశింపదని విశ్వసించి, కొంద రద్వైతవాదులు ఎట్టులో మధ్వ స్థానమును జొచ్చి ముఖ్యగ్రంథముల దొంగిలించి ముద్రణా లయములు అభావములైన ఆ దినములలో వ్రాతప్రతుల కెట్టి ప్రాధాన్యత యుండునో మన కగ్రాహ్యముగదా! పూర్వ మెట్టి యుద్గ్రంథములు అసంఖ్యాకముగ గాలగర్భమున లయించిపోయినవో! అందుచేతనే లక్షలాదిగనున్న సంస్కృత విద్యారత్నములు నేడు సహస్రములుగమాత్రము గోచరము గదా!

దీని గాంచిన మధ్వాచార్యుడు సంతాపించి, చాళుక్య వంశమునకు జెంది, విష్ణుమంగళమునే రాజ్యకేంద్రముగ నుంచి, అందే వసించుచున్న జయసింహ ప్రభువునకు దెలుపు కొనగ,నా రాజచంద్రుడు ఆ గ్రంథముల నాసాంతముదెప్పించి, మధ్వాచార్యునకు ఒసంగెను. ఈ రాజకుమారుడు మధ్వ సిద్ధాంతస్వీకరణము గావింపలేదని చరిత్ర. కాని న్యాయపాలనా దక్షుడగుటచే, మధ్వాచార్యునకు జరిగిన అన్యాయమునకు వెతజెంది గ్రంథముల నిప్పించెను.

అటు పిమ్మట త్రివిక్రమ పండితుడు విష్ణుమంగళమున మధ్వాచార్య నెనరొంది, తొమ్మిది దినములు అద్వితీయ ముగ వాదించి, అద్వైతము యుక్తిసారమనియు ద్వైతమే పరమార్థమనియు సమ్మతించి మతాంతరుడయ్యెను

ఈ కాలమున మధ్వాచార్యుని జననీజనకులు కాలగతి నొంద, జంతించి, నాటికే వ్యాపారమున నష్టముగల్గియున్న మధ్వాచార్య సోదరుడు విరక్తుడై, ఆచార్యుని జేరి, తురీ యాశ్రమ స్వీకారమున విష్ణుతీర్థ నామమును ధరించెను. ఈ కాలమున మధ్వాచార్య నాశయించి, యెనిమిదిమంది శిష్యులు ఆశ్రమస్వీకారము గావించిరి. వీరే మధ్వానంతరమున మధ్వమఠములకు అష్టాచార్యులై విరాజిల్లిరి.

ఈవిధముగ మధ్వాచార్యుడు, తీవ్రమైన జీవితమును సాగించి, తన అవసానకాలమును గ్రంథరచనమున గడిపెను. న్యాయ వివరణము, కృష్ణామృత మహోదధి, కర్మనిర్ణయము లీకాలనిర్మితములు. ఉపనిష ద్వేదాంతసూత్ర గీతా శాస్త్రముల భాష్యముల మూలమేగాక, అనేక ప్రకరణ గ్రంథములను, తంత్ర స్తోత్ర గ్రంథములను అతడు రచించెను అణు భాష్య, అణు వ్యాఖ్యాన, భారతతాత్పర్య నిర్ణయ, భాగవత తాత్పర్యనిర్ణయ, మాయావాద ఖండనాది గ్రంథ ములు మొత్తమునకు ముప్పదిపైడు రచనములు మధ్వాచార్య నిర్మితములు. ఇవి సర్వమూల గ్రంథములని మధ్వమతస్థుల భావము బ్రహ్మసూత్రముల యథార్థార్థ ప్రతిపాదనార్థము తా నరుదెంచినట్లు మధ్వుని విశ్వాసము.

మహాసమాధి

ఇవ్విధముగ అశేషప్రచారము ద్వైతసిద్ధాంత ప్రసరణమునకై మధ్వాచార్యుడు గావించి, డెబ్బదితొమ్మిదవ ప్రాయమున 1198 వ సంవత్సరమున పరమపదించినట్లు చరిత్ర కాని పూర్ణపర్జ్ఞులు మగణించుటను నిర్ధారింప శక్యముకాదు. అతడు ఒక దినమున అంతర్ధానమైనట్లును వ్యాసభగవానుని జేరినట్లును కథనము అందుచే నాఆచార్యుని అవసానకాలము, దేహసంస్కారాదులు తెలుపబడలేదు అదృశ్యమగుటకు పూర్వమే ఆనందతీర్థుడు, పద్మనాభతీర్థునకు సర్వాధీకారాధిపత్యమును ఒప్పగించి, శ్రీకృష్ణ మందిరమును ధర్మకర్తల స్వాధీనమొనరించినట్లు స్పష్టము మధ్వాచార్యుడింకను వ్యాసభగవానుని సన్నిధి నున్నట్లు తన్మతస్థుల విశ్వాసము.

కాలాంతరమున నీ మధ్వమతమున అభిప్రాయభేదములేర్పడి, త్రివిధముగ విచ్ఛిన్నమాయెను వానికి బరస్పర సంబంధముకూడ నున్నట్లు కానరాదు అవియే వ్యాసరాయమతము, ఉత్తరాది మతము, సుమతీంద్రమతము నా ప్రభ్యాతము. మరియు వీరిలో సిద్ధాంతభాగమున గొన్ని అవాంతర భేదములుగూడ గోచరము అంతియగాక రాఘవేంద్ర యోగియను ద్వైతమతానలంబకుడు అమోఘ తపోగరిమచే ననేక సిద్ధుల గడించి, తుంగభద్రానదీతీరమున మంచిరాల పదేశమున స్థావర మేర్పరచుకొని, అత్యంత ప్రఖ్యాతిని సహస్రాధిక శిష్యవర్యుల నేర్పరచుకొని, దివంగతు డయ్యెను ఆ మతము గూడ మధ్వమతస్థులకు చాల ప్రేమాస్పదము

ఈరీతిగ మధ్వాచార్యుడు, తన యసమాన శేముషీ సౌష్ఠవముచే నాటి అసంఖ్యాక మతముల నెదుర్కొని, ప్రభువుల యాదరణమునొల్లక, కేవలము తన విద్యాబలముపై నాధార పడుచు, దేశము నెల్లెడల పర్యటించి, విద్వాధికుల నెదుర్కొని, స్వీయసిద్ధాంత స్థాపన ప్రాపనములు గావించుచు నజేయుడై, ద్వైతమత సంస్థాపనాచార్యుడై, సర్వభారతీయ తత్త్వశాస్త్ర మున నొక మహాదలంకారమై, శంకర రామానుజులతో బాటు ప్రముఖస్థానము నధిష్ఠించి, ఆచార్య త్రయమున జేర్పబడి శోభిల్లెను. ప్రత్యక్షముగగోచరించు ప్రపంచముయొక్క సత్యత్వమును స్థిరపరచి, అసంఖ్యాకుల సందేహనివారణము గావించి, ఆ సత్యప్రపంచమున కాధారభూతుడైన శ్రీహరిని సేవించి, ఆతని కృపార్జనమున ముక్తిగాంచుటయే తరుణోపాయమని ముముక్షుకోటికి ఆదర్శ ఆచార్యుడై ప్రకాశించెను. అట్టి ముక్తి నధిష్ఠింప హనుమంతుని దాస్యభావమే ముఖ్యమని, చిత్త శుద్ధికారకమై ముక్తిప్రదాతయగు భక్తిసిద్ధాంతమును మానవ సమ్ముఖమున నుంచి చరితార్థుడై యొప్పెను ఆ మూర్తియొక్క శారీరక సౌష్ఠవముతో బుద్ధిబలము విద్యాశక్తులు ఏకమై, పారమార్థిక గగన విహారమున నాతని విహరింపజేసి, ముముక్షు లోకమునకు దారిజూప విరికి మహదవకాశము నొసంగెను. అట్టి ఆచార్యశ్రేష్ఠునకు సర్వభక్తికోటియు కృతజ్ఞతాభివందన సహస్రముల నర్పించెదరుగాక !

ద్వైత సిద్ధాంత తాత్పర్యము

శ్రీ మధ్వః ప్రాహ విష్ణుం పరతమ మఖిలామ్నాయ వేద్యంచ విశ్వం
సత్యం భేదం చ హరిచరణ తారతమ్యం చ తేషాం।
మోక్షం విష్ణ్వంఘ్రిలాభం తదనుభజనం తస్యహేతుం ప్రమాణం
ప్రత్యక్షాది త్రయం చేత్యుపదిశతి హరిః కృష్ణ చైతన్య చంద్రః॥

విష్ణువే పరతమ తత్త్వము, విష్ణువు సకల వేదములచే దెలియదగినవాడు, భేదరూపమైన జగదాదికము సత్యము, జీవులు హరిచరణానుచరులు, జీవులయందు బరస్పర తారతమ్యము గలదు, విష్ణుపాదలబ్ధియే మోక్షము, అద్దానికై నిర్మల భక్తియే సాధనము, ప్రత్యక్షానుమాన శబ్దములు మూడును ప్రమాణములు అని మధ్వాచార్యుడు వచించెను. అదేవిధముగ హరియగు కృష్ణచైతన్య చంద్రుడుగూడ వర్ణించును ఈ కృష్ణచైతన్య చంద్రుని శ్లోకరాజము మధ్వమత ముఖ్యవిషయముల జక్కగ గ్రోడీకరించుచున్నది ఉపోద్ఘాతమున బూర్వము మనము గాంచియున్నరీతి, మధ్వాచార్య సిద్ధాంతమున 'బ్రహ్మ'పదము విష్ణువున కన్వయింపబడి, చాల వరకు పూర్వశబ్దము లోపించి, ఉత్తరశబ్దము ప్రాధాన్యమై యొప్పారినదని యననగును. తన ద్వైతసిద్ధాంత నిర్ణయము నకు ప్రమాణములుగ 'ఋగ్యజుస్సామాథర్వణ శ్చ భారతం పంచరాత్రకం। మూల రామాయణ' (సూ భా. 1.1.3) ములున్నవని ఆచార్యుడు వచించుకొనియున్నాడు. ప్రజానీకము

నకు అందుబాటున నున్న భారత, రామాయణములను విశిష్టా ద్వైత ప్రచారముచే సంఘమున వ్యాప్తమైయున్న పాంచ రాత్రాగమమును, నీ ఆచార్యుడు ప్రమాణములుగ గైకొని ప్రజాదరణమును జూరగొన యత్నించినట్లు ద్యోతకము. ఈ విధముగ నితడు, ప్రస్థాన త్రయముమీదకంటె బురాణములపై నాధారపడినట్లు సువిదితమనియు పండిత రాధాకృష్ణని వచనము.[93] పై నుదాహరింపబడిన శ్లోకవిషయముల నెట్లు ఆనందతీర్థుడు ప్రతిపాదించెనో సుమంత చూచెదముగాక.

బ్రహ్మము - విష్ణువు

'బ్రహ్మ శబ్దశ్చ విష్ణ్వా దేవ' (సూ. భా. 1.1.1) బ్రహ్మశబ్దము విష్ణువే యగును అని బ్రహ్మశబ్దమును అన్వయించి, 'విష్ణురేవ హి తత్రోచ్యతే (1.1.1) అట విష్ణువే తెలుపబడినది యని వచించి, విష్ణువే 'వేదే రామాయణే చైవ పురాణే భారతే తథా ఆదా వంత్యే చ మధ్యే చ విష్ణు స్సర్వత్ర గీయతే॥' వేదములందు రామాయణమునందు బురాణములందు అటులే భారతమునందు, ఆదిమధ్యాంతముల విష్ణువే సర్వత్ర గీర్తింపబడుచున్నాడను హరినంశ వాక్యమును సూచించి, బ్రహ్మశబ్దమునకు విష్ణుపదమే అన్వయమని మధ్వాచార్యుడు నిరూపించెను.

'జన్మాద్యస్య యతః' (1.1.2) అను వేదాంతసూత్రార్థము ఈ విధముగ విష్ణువునకే సమన్వయింపబడి 'సృష్టి స్థితి

93. Dr. S. Radhakrishnan Indian Philosophy, Vol 2, p 739

సంహార నియమన జ్ఞానాజ్ఞాన బంధమోక్షౌ యతః' (1.1.2) ఎవనివలన సృష్టిస్థితిలయములు జ్ఞానాజ్ఞానములు బంధమోక్షములు జరుగుచున్నవో అతడే హరి యనియు వచింపబడెను. 'బ్రహ్మేతి పరమాత్మేతి భగవానితి శబ్ద్యతే వాసుదేవాత్మకం బ్రహ్మ' (1.1.13) బ్రహ్మమనగా పరమాత్మ యనియు భగవంతుడనియు అర్థము. వాసుదేవుడే బ్రహ్మము అని బ్రహ్మశబ్దము విష్ణువునకేగాక శ్రీకృష్ణునికిగూడ నన్వయింప బడెను ఈ విధముగ బ్రహ్మము సర్వ సగుణస్వరూపముగ జెప్పబడినది. సృష్టికార్యము విష్ణువున కగుగాని సంహార కార్యము రుద్రునిదిగదా అని సంశయించి, సర్వ జగతికి సంహారకుడు విష్ణువనియు, రుద్రుడు నిమిత్తమాత్రుడనియు రూఢిపరుపబడెను (1 2 9). శాస్త్రముల రుద్రుడు గోచరించి నచో నతడు విష్ణువున కధీనుడుగగూడ వచింపబడును.

అట్టి సర్వాధికార సర్వశక్తుడైన శ్రీమహావిష్ణువు, తన స్వరూపాత్మకమైన మాయాశక్తిచే సర్వకార్య నిర్వహణము గావించుటచే, 'మాయామయం విష్ణుం' (3 2 27) విష్ణువు మాయా మయుడగు ననియు, కాన దానే జగత్కర్తయనియు, మాయ యన 'మాయా వయునం జ్ఞానం' అని నిఘంటు తాత్పర్యమనియు, నందుచే ఈ జ్ఞానశక్తిగలవాడు విష్ణువగు ననియు మధ్వ భాష్యము. జీవునిలో ప్రాణాదులు ప్రవేశించి, సర్వకార్యముల నెట్లు చేయించునో అట్లు 'ప్రకృతిం పురుషం చైవ తథ్విశ్య పురుషోత్తమః' (2 1.20) ప్రకృతియందు పురుషోత్తముడు ప్రవేశించి సృష్టికార్యమును జరుపును. శ్రీహరి వలన అవ్యక్తము, అవ్యక్తమునుండి మహత్తత్వము, దాని

నుండి విజ్ఞానము, విజ్ఞానత త్వము నుండి మనస్సు, దానినుండి ఆకాశము మొదలగు సృష్టియంతయు జనించెను (2.3.16). అట్లు శ్రీవిష్ణువు సృష్టికర్త అయినను, పరబ్రహ్మము జగత్తు నకు నిమిత్తకారణమగును గాని ఉపాదానకారణముమాత్రము కాదు (1 4.23). హరి యీవిధముగ నీ అపారసృష్టిని గావించుచున్నను, యిందతని కెట్టి సంబంధములేక, 'యథా లోకే మత్తస్య సుఖోద్రేకాదేవ నృత్తగానాది లీలా నతు ప్రయోజనాపేక్షయా। ఏవమేవేశ్వరస్య నారాయణ సంహితా యాం చ సృష్ట్యాదికం హరిర్నైవ ప్రయోజన మపేక్ష్యతు' (2 1. 33) ఉన్మత్తుడు లోకమున జేయు నృత్యగీతాది క్రియలు కేవలము లీలలుగామాత్రముండి స్వప్రయోజన మెట్లుండదో అటులే పరమేశ్వరుడు కేవలము ప్రయోజనాపేక్ష లేకయే సృష్టిని గావించుచున్నాడు. 'నారాయణ భాసా వా సర్వం విభాతి' (1. 3. 22) నారాయణుడు ప్రకాశింప సర్వము ప్రకాశించును. అనగా సూర్యచంద్రాదులు ఆతని ప్రకాశమువలన మాత్రమే ప్రకాశింపగలుగుచున్నారు. ఆత డనంతుడై, పాద త్రయమున నిత్యలోక వైకుంఠాదికమును గలిగి, నతని విరాడ్దేహమున స్వల్పభాగమున నిబ్రహ్మాండ ముండును (1.1.26).

మరల నీ హరి సర్వకాల సర్వదేశములందు అవ్యక్త రూపుడై యున్నను, స్వేచ్ఛానుసారముగ స్థూలరూపముల దాల్చుచుండును (3.2.25). అయినను అతని కెట్టి జననాది వికారములు గలుగనేరవు (1.3 13) అట్టివి అవతారములు నాబడును. శ్రీరామ కృష్ణా ద్యవతారము లందుండి వచ్చినవే యని భావము. అవి లయకాలమున మరల మూలమైన శ్రీమహా

విష్ణువు నందే లయించును (1.1.9). అయినను నీ అవతారముల కార్యములతో నాతని కెట్టి సంబంధము నుండనేరదు. అటులే నతడు నిరవయవుడై యుండియు, జీవునిలో నంతర్యామిగ నుండి, అతనిచే కార్యముల జేయించును. అది పరమేశ్వరుని విచిత్రశక్తిమూలమున జరుగును (2.1.27).

జీవులు

జీవులణుపరిమాణము గలవారై, ఈశ్వరునకు నిత్యముగా భిన్నులైయున్నారు. జీవేశ్వర విభేదము పారమార్థికముగ నున్నది (1.3.5). అతడు పరమాత్మయొక్క ప్రతిబింబమగుటచే జీవునకు నాశములేదు. కావున నతడుగూడ నిత్యుడే అగుచున్నాడు. పరమాత్మవలన జనించిన జీవుడు నిత్యుడే అగును (2 3 18) అందుచే జీవేశ్వర భేదము భ్రాంతి కానేరదు (1.1.19).

జీవులవలెనే అవతారపురుషులునుగూడ ఈశ్వర ప్రతిబింబములైనను వ్యత్యాసము గలదు. ఈ జీవులలో నిరంశ జీవులనియు, సాంశజీవులనియు ద్వివిధము. అందు నిరంశ జీవులు మనుష్యాది జీవరాసు లగుచుండ, దేవగంధర్వాదులు సాంశజీవు లగుదురు మత్స్యావతారాదులు ప్రతిబింబములు గాక సాంశములే యగుచున్నవి. జీవులకు సమ్యక్‌శక్తి అభావము, కాని అవతారముల కట్టిశక్తి గలదు. జీవులు భిన్నాంశులైయుండ, అవతారములు స్వాంశము లగును. కాని శ్రీకృష్ణుడుమాత్రము అంశముగాక సాక్షాత్తు భగవంతుడే యని మధ్వమత సిద్ధాంతము (2.3.45).

అందుచే జీవులు ప్రళయాగ్నికిని మిణుగురు పుర్వానకు గల వ్యత్యాసమును బోలిన తారతమ్యమును ఈశ్వరునితో గలిగి (2.3.45), 'సర్వజ్ఞోల్ప జ్ఞతా భేదా త్సర్వ శక్త్యల్ప శక్తితః। స్వాతంత్ర్య పారతంత్ర్యాభ్యాం సుభోగే నేశజీవయోః॥' (1.2 8) సర్వజ్ఞత్వ అల్పజ్ఞత్వములును, సర్వశక్తిత్వ అల్ప శక్తిత్వములును గలిగి, ఈశ్వర జీవులు స్వాతంత్ర్య పారతంత్ర్య ములతో నుందురు. అందుచే జీవుడు అస్వతంత్రుడై పరమేశ్వర ప్రేరణమున ప్రవర్తించుచుండును (2.3.40) మను ష్యుని చేతగల క్రియ విగ్రహమువలె, జీవుడు పరమేశ్వ రాధీనుడు (2 1 23). అటుల జీవునకు భగవదధీన కర్తృత్వము మాత్రము గలిగి (2 3 39), ప్రపంచమున వ్యవహరించును ఆ భగవదధీన కర్తృత్వముగూడ నతని పూర్వకర్మానుసార మేర్పడుచుండును. అందుచే బరమాత్మయొక్క సమత్వదృష్టికి లోపము వాటిల్ల నేరదు (2 3.41) అటుల జీవుడు ప్రతిబింబ మగుటచే స్వాభావికముగ ఆనంద విజ్ఞానములు బలతేజముల గలిగియున్నను, పరమాత్మ అనుగ్రహముచేతమాత్రమే అవి వికసించును (2 3 30). అవియు ఉత్తమ మధ్యమాధమ తార తమ్యము ననుసరించి, జీవులలో బరస్పర విభేదమునకు కార ణములగును (3.2.34). ఈవిధముగ జీవేశ్వరులు సర్వవిధముల భిన్నులై రాజిల్లుచున్నారు. ఇటుల వీరిరువురు అత్యంత భిన్నులై యుండుటచే వీరికి భారమార్థిక విభిన్నత్వము గల దని ద్వైత సిద్ధాంతము. మరియు నీజీవులుగూడ బంధదశలో వలె ముక్తదశలోగూడ, అన్యత్వముగలిగి సదా భిన్నులుగ నుందురనియు యీ మత విశ్వాసము.

సాధన

అట్లయ్యును జీవుడు సాధనాతత్పరబుద్ధి, తపోగరిమ సాధించినచో నతడు ముక్తిని బొందు నవకాశ ముండును. మధ్వసిద్ధాంతము ననుసరించి అపరోక్షజ్ఞాన భక్తులు రెండును సాధనకు మూలాంగములు. కాని, అవి సిద్ధించుటకు, జ్ఞాన ప్రతిబంధములగు సంశయ విపరీతజ్ఞానములు తొలంగుటకు, శ్రవణ మననము లుపయుక్తములు. అయినను ధ్యానమే భగవద్దర్శనమునకు ముఖ్యసాధనముగ గ్రాహ్యము (3.3 42). శమ దమాది సాధనసంపత్తియు, శ్రీవిష్ణువును గూర్చి శ్రవణ మననాదులును, భక్తిసాధనమునకు బరమోపయోగములు అవి విష్ణు కృపాప్రసాదమున కవసరము. కాని, ముక్తికి కర్మ పరంపరాసాధనమగుచుండ జ్ఞానము ముఖ్యసాధనమే యగును కర్మ ననుసరించుటచే జ్ఞానోపలబ్ధి జనించును (1.1.1) ఆవిధ ముగ గర్మ, జ్ఞానమునకు సహకారిసాధనము అగుచున్నది (3 4 33) కర్మ, జ్ఞానముల ప్రతిపాదించిన జైమిని, వ్యాసులు శిష్య గురు సంబంధమునన్న వారి సిద్ధాంతముల పరస్పర వైరుధ్యము ఎట్లుండును (3 4 9)? ఇచట జ్ఞానము అనగా శ్రీహరితత్త్వజ్ఞానమని గ్రాహ్యము. అనగా ద్వైతసిద్ధాంతము యొక్క పంచవిభేద జ్ఞాన మనియు విదితము అందులకు శాస్త్రాధ్యయనము, తద్జ్ఞానములును అత్యవసరములు అందు చేతనే వేదాధ్యయనపరునకే అపరోక్షానుభూతి కధికారముగ మధ్వాచార్య నిర్ణయము (3.4.12) ఆవిధముగ సుపనిష త్సూత్ర గీత నాబడు ప్రస్థానత్రయముల కూలంకషజ్ఞానము, బ్రహ్మతత్త్వనిర్ణయము గావించి బ్రహ్మధ్యానమునకు ప్రయో

నకారాదియై, పరమాత్మని గుణపూర్ణధ్యానమును గలుగ జేయును. అట్టి ధ్యాననిమగ్నత పరమేశ్వరానుగ్రహ హేతు వగును ఆ యీశ్వరకృపయే ముక్తికారణము. కావున ఆత్మను, బరమాత్మభావముతో ధ్యానింపవలెనని స్పష్టము. ఆత్మ జ్ఞానము గాంచనివాడు ఆ భగవంతుని తన యజమాని అను దృష్టితో భావించి ధ్యానింపవలెను (శే 3.15).

మరల నీ ఉపాసనావిధానము ద్వివిధము శాస్త్రాభ్యాస స్వరూపిణి అనియు ధ్యానరూప మనియు గ్రాహ్యము. పూర్వోక్తచందము శాస్త్రాభ్యాసము ధ్యానమునకు బూర్వమై యుపకరించును. ధ్యానమున ధారణాదికము అంతర్గతము. ఈ భక్తి, సాధారణి, పరమా, స్వరూప పద్ధతుల మరల త్రివిధము శాస్త్రాధ్యయనమునకు బూర్వము సాధారణ భక్తి యన బడును. జ్ఞానానంతరము పరమభక్తి నాబడును. స్వరూపభక్తి మూడవదియై అధికానందము ననుభవింపజేయును. దానినే సాధ్యభక్తి యనియు నైజసుఖానుభూతి యనియు నందురు

మధ్వాచార్యుడు, తన మహాభారత తాత్పర్య నిర్ణయమున భక్తినిగూర్చి యీవిధముగ వివరించియున్నాడు. 'మాహాత్మ్యజ్ఞాన పూర్వస్తు సుదృఢః సర్వతోధికః। స్నేహో భక్తి రితి ప్రోక్త స్తయో ముక్తి ర్నచాన్యథా॥' (1.86) పర మాత్మను సర్వేతరములకంటె నత్యధికతరముగ, నతని గ్రహించి, ప్రేమించుట భక్తియని నిర్వచనము. అట్టి భక్తి మూలమున మాత్రమే ముక్తిగాని యితరములచే గాదు. 'భక్తిర్మోక్షాయ కేవలా। ముక్తానామపి భక్తిర్హి నిత్యానంద స్వరూపిణీ' (1.106) భక్తియే మోక్షము. ముక్తులకుగూడ

భక్తియే నిత్యానందస్వరూపము అనియు ఆచార్యుని వివరణము.

శ్రీహరిధ్యానసమయమున ఆతని దుష్టశిక్షణాది లక్షణముల ధ్యానింపక, శిష్టరక్షణాది గుణముల ధ్యానింపవలయును. సర్వవిద్యలు ఆపరమాత్మని నామములు కావున నతని సమస్త కల్యాణగుణ పరిపూర్ణునిగ ధ్యానింపవలెను (3 3.8) హృదయమునందును, ప్రతిమాదులయందును, అధిష్ఠానమైన శ్రీహరియందును ధ్యాన ముంచవలెను. వీనినే అంతర్గత భగవదుపాసనము, బహిర్గత భగవదుపాసనము అంతర్బహిస్సర్వగత భగవదుపాసనము అనియునందురు (1 1 31).

ఈవిధముగ పరమాత్మని నియమబద్ధముగ ధ్యానించుటవలనను, ఆ తత్త్వ స్వరూపమును యోచించుటవలనను, సాధన పూర్తియగుటతోడ సాధకునకు పరమాత్మ దర్శనమొసంగును (3.2 26). అందుల కా పరమేశ్వరుని నిర్హేతుక జాయమాన కటాక్షముగాక అన్య సాధనము గానరాదు (3.2.23). మరియు నిందులకై సద్గురూపదేశ మవసరము. ఒక గురువువద్ద సాధనోపదేశమైన పిమ్మట, అధికతర సామర్థ్య సంపన్నుడైన గురువు లభించినచో నతని ఆశ్రయింపవచ్చును (3.3.45). అట్లయ్యును, దేవతలలో శ్రేష్ఠుడును (4 2 3) సర్వవ్యాపియునైన వాయుదేవుని అనుగ్రహము లేనిది, ఎద్దియు సాధ్యము కానేరదు అందుచే నీ మధ్వసిద్ధాంతమున వాయుదేవునకును ఆతని పుత్రుడైన ఆంజనేయునకును, గురువుకంటె ఉన్నతస్థాన మీయబడి, వారి కృపాసిద్ధికై సాధనములు గోచరము.

జ్ఞానులు

మైవిధముగ భక్తియందు నిష్ణాతులై భగవద్దర్శన మహాభాగ్యము నొందినవారే జ్ఞానులు. వారే సిద్ధులు. వీరికి ఫలాపేక్షతో చేయబడిన పారిభాషికకర్మలుగాక నిత్య కర్మలన్నియు నశించును (4.1 ఎ). వారు కర్మలు చేయుటయందుగాని మానుటయందుగాని స్వతంత్రులు (3.3.28) మానుటచే వారికి కెట్టి ప్రత్యవాయము లేదు (3.3.29) కొందరు బ్రహ్మజ్ఞానులు గృహస్థాశ్రమమునుగూడ ద్వేషించి, తురీయాశ్రమమును స్వీకరించిరిగదా! అందుచే వారికి కర్మనియమము గానము (3.4.15). కర్మ నాతడు ఆచరించినను అది లీలామాత్రమై యుండును. స్వాధ్యాయానంతరము సామగాన విధిలేకున్నను గానము చేయుచుండునట్లు జ్ఞానులుగూడ నుపాసనము జేయుచునే యుందురు (3.3.6). శ్రీహరిని తన స్వామిగ నుపాసించుటుచితమేగాని, తానే శ్రీహరి యని ధ్యానము చేయరాదు (4.1 ఏ).

ముక్తి

పరమాత్మయందు ధ్యాననిష్ఠచే జీవుడనియం దంతర్గతమై న్వాభావికమైయున్న శాశ్వదానందమును జీవుడు పొందును. ఇంత వరకు నా యానందము అజ్ఞానావరణముచే నావృతమై అనుభూతిము కాకుండెను. అంత నాతడు పరమాత్ముని ముఖా ముఖి దర్శనమును నందిజాలును. ఆ పరమాత్మయొక్క అనుగ్రహము ఆ ముక్తునికి లభించును. సంసారోత్పత్తికి అనగా

జన్మకారణమైన అజ్ఞాన బీజము లంతటితో సర్వనాశము నొందును

అచటగూడ జీవులు పరమాత్మతో నైక్యము నొందక అన్యముగ, ప్రత్యేకముగ నుందురు. జీవేశ్వరవిభేదము పారమార్థికముగదా. అంతియగాక ముక్తులలోగూడ నాని ఆనందానుభూతిలో వ్యత్యాసముండును. ఉత్తమ భక్తులకు నానంద మధికతరముగ నుండును చతుర్ముఖ బ్రహ్మయొక్క అనుభవము సర్వాధికముగాన నతడు శతానందుడని అనబడెను (3.2.21) మనుష్యులకంటె గంధర్వులకు, వారికంటె ఋషులకు, వారికంటె దేవతలకు, దేవతలకంటె రుద్రునకు, ఆరుద్రుని కంటె బ్రహ్మకు ఆనందానుభూతి అధికము (3 2 31) అయినను వారిలో అసూయాద్వేషము లభావము. వారందరును బరస్పరోపయుక్త కర్మనహారముల నుందురు (3 2.33) సాధనచే భగవద్ధర్మస్వరూపప్రాప్తి నొందినవారందరును ముక్తి నొందెదరు (4 1 12) ముక్తులుగూడ వారి కుచిత ఉపాసనము గావించుచు నుందురు వారికి ఉపాసనావిధానము స్వాభావికమగును (4 1 12).

భగవద్ధర్మస్వరూపమునొందిన ఉపాసకులు ముక్తి బొంది, ప్రథమతః సత్యలోకమున కరుగుదురు అంత, బ్రహ్మ ప్రళయ కాలమున అతనితో శ్రీహరి సాన్నిధ్యమునకు జేరి (3 3.10). శ్రీహరితో నైక్యముగాక, అన్యముగ నుండి (2 1 13), విభాగములేని భోగముల ననుభవించెదరు (4.4.4) వారికి స్థూల శరీరములుగాక ప్రత్యేక శరీరప్రాప్తి కలుగును (4 4 6). వారు ప్రత్యేకమైన, స్వతంత్రమైన కోశములేక అవిభాగ సంక

ల్వులై, భగవదధీనులై, భోగముల ననుభవించుచుండురని మధ్వాచార్యవర్యుని సిద్ధాంతము. వీరికి సర్వజ్ఞత్వ, సర్వ శక్తిత్వ, సర్వవ్యాపకత్వాది ఈశ్వరలక్షణములు ఎవ్వియు ప్రాప్తింపవు. వారు సృష్ట్యాది కార్యముల నిర్వహింప శక్తులు కారు.

ఈవిధముగ, మధ్వాచార్యవర్యుడు జీవేశ్వర, జగదీశ్వర, ప్రకృతిప్రకృతి, జీవజీవ, జీవజగత్తులకు నిత్యవిభిన్నత్వమును ప్రకటించి, స్థూలదృష్టికి గోచరించు యీ విభేదములు నిత్యములైనవని చాటి, వానికి పారమార్థిక స్థానమునుగూడ నొసంగి, బద్ధదశలోమాత్రమేగాక మోక్షదశలోగూడ నీ భిన్నత్వమును గొంపోయెను. అందుచే ముముక్షువులకు దార్శనికవిషయ సంశయములు దూరమై, నిర్గుణబ్రహ్మస్థానమున గుణపూర్ణుడైన శ్రీహరి సర్వాకర్షణమూర్తియై వెలుగొందుటచే భక్త్యుపాసనముల గమ్యము సుస్థిరమై, ప్రత్యక్షమై యున్నది. అందుచే, ముముక్షువులకు అధికతరముగ సరోపయుక్త సాధనావిధానమును బోధించె ననుట విదితము తార్కిక కాఠిన్యమును నీ ఆచార్యుడు మృదువుగ జేసి, సాధకులకు అసాధారణముగ మేలు నొనరించె ననిన యుత్తమము. అటుల, సాధకుల సాధకబాధకముల గమనించి, వారి ఆధ్యాత్మికాభివృద్ధికై తపించి, సుగమ విధానమును వారికి ప్రసాదించిన ఆనందతీర్థ నామక మధ్వాచార్యవర్యునకు సర్వదా కృతజ్ఞులము.

భేదాభేద సిద్ధాంతము

శ్రీ నింబార్కాచార్యుడు

రామానుజం శ్రీ స్వీచక్రే మధ్వాచార్యం చతుర్ముఖః ।
శ్రీవిష్ణుస్వామినం రుద్రో నింబాదిత్యం చతు స్సనః ॥

ప్రమేయరత్నావళి

రామానుజాచార్యుడు శ్రీదేవి సంప్రదాయమును స్వీకరించెను. మధ్వాచార్యుడు బ్రహ్మ, విష్ణుస్వామి రుద్ర, నింబాదిత్యుడు సనకసనందాదుల సంప్రదాయముల స్వీకరించిరి. ఈ సనక సంప్రదాయము భేదాభేద మనియు ద్వైతాద్వైత మనియు, స్వాభావిక భేదాభేదవాద మనియు వర్ణితము. The theory of Bhedabheda is based on the integrity of normal experience, satisfies the tests of reasoning and Sruti [94] భేదాభేదవాదము సామాన్య అనుభవ సత్యత్వమ్ముపై నాధారపడియున్నది. అది యుక్తి, శ్రుతుల పరీక్షల సంతృప్తి పరుపగలదు. మరియు Does full justice to the philosophical demands of monism and pluralism without in any degree sharing in their defects [94] అద్వైత ద్వైత వాద ముల తాత్త్విక విషయములకు సంపూర్తి న్యాయమును గలిగించుచు, వాని లోపముల నేమాత్రము భాగస్వామిగాకయున్న దని ఆచార్య శ్రీనివాసాచారి దృఢాభిప్రాయము. పండితా

94. Prof P. N. Srinivasachariar The Philosophy of Bhedabheda, p. 15

చార్య కోకిలేశ్వరశాస్త్రి అభి ప్రాయమున గూడ. This doctrine of Nimbarka has a fascination of its own, especially for those who donot care to dive deep into the labyrinth of subtle logical and metaphisical arguments, and yet desire to know what the celebrated system of Vadanta has to teach [95] నింబార్క సిద్ధాంతము ముఖ్యముగా సూక్ష్మ తార్కిక, అభౌతిక వాద వ్యూహమున లోతునకు పోయి నిచ్చగింపక పరుగుళి వేదాంత సిద్ధాంతోపదేశములు దెలియనోరు వారికి బ్రహ్మైక్యాకర్షణము గలిగియున్నది. ఉపనిషచ్ఛాస్త్రములు బ్రహ్మైకత్వమును దెలుపుచున్నను, ఒక్కొక్కచోట జీవ బ్రహ్మ విభిన్నత్వమును బ్రహ్మ జగత్తుల అన్యన్యోపులను బ్రకటించుచున్నవి ఈ యుప నిషద్వాక్య పరస్పర వైరుధ్యము, కొందరు శాస్త్ర అపౌరుషేయవాములకు కేవలము అప్రధాన్యముగ దోచవచ్చు నని వాదించి, Nevertheless the discrepancy has somehow to be explained, and the easiest way to do it is to assign equal validity to the two teachings. That will yeild the Bhedabheda view, and the ultimate Reality, as taught in the Upanishads, will be neither a bare unity, nor a mere plurality, but a vital synthesis of both [96] అయినను యీ వైరుధ్యమును నెట్టులైన సమన్వయింపవలెను. దానికై ద్వివిధ బోధలకు సమ్రపామాణికత్వము నొసంగుటయే సులభోపాయము. అట్టి సమన్వయము భేదాభేదవాద

95. Prof Kokileswar Sastri The Vedanta Philosophy of Sridhar Muzumdar, p. 4

96. Prof. M Hirayanna The Philosophy of Bhedabheda of Srinivasachariar, p. xiii

మొసంగును సత్పదార్థము ఉపనిషత్తుల బోధింపబడిన చందము, కేవలము ఏకమును గాక, కేవలము నానాత్వమును గాక, ఏకత్వ నానాత్వముల ఏకస్వరూపము అని ఆచార్య హీరయన్నాని స్పష్టీకరణము. కాన్పున Acharya Nimbarka reconciles all the different views, regarding the Lord, taken by Acharyas Sankara, Ramanuja, Madhva and others, and proves that their views are all true in respect of the particular aspect of Brahman dealt with by them [97] ఆచార్య నింబార్కుడు, శంకర, రామానుజ మధ్వాది ఆచార్యులు, భగవంతునిగూర్చి గలిగియున్న వివిధాభిప్రాయముల సమన్వయించి, ఆ యాచార్యులు బ్రహ్మమొక్క ఒక్కొక్క ప్రత్యేకస్థితిని గూర్చి అభిపర్ణించుటచే, నన్నియు సత్యములే యని నిరూపించెను అని పండిత శేఖరి ముజుందారుని విశ్వాసము. ఎట్లన, బ్రహ్మమొక్క సర్వాతీతస్థితిని శంకరుడు స్వీకరింప, రామానుజుడు ముఖ్యముగ అంతర్యామిత్వస్థితిని గైకొనెను వీనిని సమన్వయించుటయే నింబార్కాచార్యుడు గాంచిన మహాకార్యము.

ఈవిధముగ ఆచార్య రోమా చౌధురి తాత్పర్యమున It is here that Nimbarka does the greatest service to mankind by pointing to a path which satisfies both intellect and feeling, head and heart, without over-emphasizing the one at the expence of the other [98] ఇచ్చుటనే ధీ యుద్వేగముల, బుద్ధి హృదయముల సంతృప్తి

97 Sri Sridhar Muzumdar The Vedanta Philosophy, Pro p 3

98 Prof. Roma Chaudhuri The Cultural Heritage of India, Vol. 3, p. 348

పరచుచు, నొకదానిచే రెండవదానికి బాధ కలుగునట్లు అతిగ సమర్థించుటచేత, నొక మార్గమును సూచించుచు, మానవ కోటికి మహోత్కృష్టసేవ నింబార్కుడు గావించెను. అందుచే నీతడు తత్త్వశాస్త్ర చరిత్రాకథనమున నొక ప్రముఖస్థానము నలంకరించి, పంచతత్త్వములనబడు రామానుజ, మధ్వ, వల్లభ నింబార్క, చైతన్య లనబడు పంచ వైష్ణవాచార్యులలో గూడ ముఖ్యస్థానము నధిష్ఠించి, ముముక్షులోకమున కసాధారణమగు మేలు గావించియున్నాడు. పూర్వాచార్యుల మార్గము ననుసరించి, కాని తాత్త్వికవిషయముల వ్యక్తిత్వమును ప్రబదర్శించి, ఏకత్వ నానాత్వములకు, జగదీశ్వరులకు గల అగాధ సంబంధమును అగాధసమస్యను తెలిపి నివారింప గలిగె నీ నింబార్కుడు తన అసాధారణ ప్రజ్ఞాయుధమున.

'అతః కలౌ భవిష్యంతి చత్వార స్సంప్రదాయినః। శ్రీ బ్రహ్మరుద్రసనకా వైష్ణవాః క్షితి పావనాః॥' కలియుగమున లోకపావనమైన వైష్ణవులు, లక్ష్మి, బ్రహ్మ, రుద్ర, సనక సంప్రదాయములని నాలుగు విధములుగ నుందురు. అందు పూర్వశ్లోకార్థము ననుసరించి సనకసంప్రదాయము నింబార్కాచార్య సంబంధము. అసగ నీసంప్రదాయసిద్ధాంతము నింబార్కునితో ప్రారంభముకాక, అంతకుమున్ను ప్రఖ్యాతులైన సనక సనంద సనత్కుమారాదులుగ గలిగి అనాది పరంపరా సిద్ధమై యొప్పారుచున్నది. నారదమహర్షియు నీ సంప్రదాయమునకు మూలాచార్యుడుగ జెప్పబడును. కాని యీయాచార్య వర్యుల తత్సంబంధరచనలు లుప్తము. అంత నీ సంప్రదాయ బీజములు వేదాంతసూత్రముల 1.4.21; 3.4 45; 4.4.6;

సూత్రముల సూచితమైన బొడులోచూర్యాచార్యునిలో ప్రస్ఫుట గోచరము. అయినను అశ్వపూర్వుడైన సనకుని పేర సంప్రదాయము ప్రఖ్యాతమగుట నా మునివరేణ్యుడు దీని నాకాలమున బహుళ ప్రచారమొనర్చుట యిందుకని తోచును

ఈ నింబార్కాచార్యుడు ఆంధ్రదేశమున బళ్లారి మండలమున గల ముంజీ పట్టణవాసి అనియు, అదియే నింబగ్రామమనియు కొందరి అభిప్రాయము. [99] అంత బృందావనమున కేగి అతడు నివసించెనని వారి తాత్పర్యము అట్లుగాక అతడు బృందావనమున యమునాతీరమున జనించెననియు, గొందరి యుద్దేశ్యము. అదియునుగాక ఆంధ్రదేశమున కడపమండలమున జమ్మలమడక తాలూకా మంగపట్టణమున నీతడు జనించినట్లు వాసుదాసస్వామి రచనము. [100] సరస్వతీ జగన్నాథులు అతని మాతాపితలు. వైష్ణవవంశమునగల బ్రాహ్మణకుటుంబమున నింబార్కాచార్యుని అవతరణము. అతడు ఆజన్మ నైష్ఠిక బ్రహ్మచర్యవ్రతస్థుడు. పదమూడవ శతాబ్దమున కాతడు జెందియుండునని రాధాకృష్ణ పండితుని భావము అట్లుగాక క్రీ. శ. 1162వ సంవత్సరము నింబార్కాచార్యుని మరణకాలముగ భండార్కరు పండితుని నిర్ణయమనియు సదియే సమ్మతమనియు ఘుర్యే పండితుని అభిప్రాయము. [101] ఈతడు నింబార్క, నింబాదిత్య, నిత్యానంద, హరిప్రియ నామముల చేతను, నియమానంద నామమునను ప్రఖ్యాతము.

99. Dr. S Radhakrishnan . The Brahma Sutras. p. 78
100. శ్రీ వావిలికొలను సుబ్బారావు. : భక్తసంజీవని, 1935, పు. 343
101. Prof G. S. Ghurye Indian Sadhus, p 173

'వేదాంత పారిజాత సౌరభము' నాబడు తన సూత్ర భాష్యమున 'పరమాచార్యైః శ్రీకుమారైః అస్మద్గురవే శ్రీమన్నారదాయ ఉపదిష్టః' (1.3.8) పరమాచార్యుడైన సనత్కుమారుడు శ్రీ నారదునకు నుపదేశించినది అనుటయు నందుచే సనత్కుమారు డీ భూమవిద్యను నారదున కుపదేశించె ననుటయేగాక నిట, 'అస్మద్గురు' శబ్ద ముండుటచే నింబార్కునకు నారదుడు గురువు అయినట్లు విదితము. అటులైన యీ నారదు డెవరు? ఉపనిషత్పురాణేతిహాసములలో ప్రసిద్ధుడైన నారదుడా? అను సందేహముదయించుట సామాన్యము. కాని ఆ నారదుడే యితడైనచో నింబార్కునకు సమకాలీనుడు గాకపోయినను ఆతనిపై దనకుగల అపార భక్తి విశ్వాసములచే నింబాదిత్యుడు అతని స్వీయ గురుదేవునిగ స్తుతించినట్లు ద్యోతకము. అంతియగాని సాక్షాత్ గురువు కానేరడు ఛాందోగ్య శ్రుతిలోగల నారద సనత్కుమార సంవాద గాథ యిట ప్రస్తాపితముగాన అర్వాచీన నారదు డెవ్వడును యిట అప్రస్తుతము. కావున నింబాదిత్యుని సాక్షాత్తు గురువర్యు డెవడో అగాధ్యము గాని, నారదమునీంద్రుని వ్యక్తియు, బోధనలును యితని నెక్కువగ నాకర్షించియున్నట్లు స్పష్టము. ఈతని సంప్రదాయము సనకాది లేక సనాతన సంప్రదాయమని స్పష్టము. మరియు నింబార్కుడు శ్రీవిష్ణువు యొక్క సుదర్శనచక్రావతారమని సంప్రదాయజ్ఞుల విశ్వాసము. కావున నిది సుదర్శన సంప్రదాయమునియు ప్రతీతి.

పూర్వముండిన రామానుజీయ మాధ్వ వైష్ణవముల కంటె, నేవిశిష్టత్వము నింబార్కవైష్ణవముననుండి, ఉత్తరదేశ

మునబహుళవ్యాప్తి నొంది, అసంఖ్యాకమైన అనుచరకోటిని సంపాదించియున్నది! ఇది చాల విచారణీయాంశమే పూర్వము వచింపబడినచందము మానవ హృదయము, తన యింద్రియముల కానందకర వస్తుసముదాయమునకై అన్వేషించి, తత్ప్రాప్తిచే తన్మయత నొందు ప్రవృత్తిని గలిగియున్నచందము, మానవహృదయవీణయు దత్తదానందదాయక విషయములకై ఆకాంక్షించి, తత్ప్రాప్తిచే ఆనందతన్మయత్వము నొందును. తన ప్రవృత్తులలో మానవునకు ప్రేమ అతిసున్నితమై, సర్వ సుఖదాయకమై విరాజిల్లుటయు, నది ఐహికము అగుచోట నారాగముతో సహా, వెలుగువెంట నీడవలె ద్వేష ముండుటయు, నందుచే నా రాగమాధుర్యము సంకుచిత మగుటయు మానవ అనుభవవేద్యము. అట్లుకాక ఆ యీ ప్రేమవాహిని యెప్పుడు పరమై ప్రసరించి, Love for Love's sake ప్రేమ ప్రేమకొరకు అను సూక్తి ననుసరించి, ఆ పరమేశ్వర పాదారవింద దర్శన, స్పర్శన, సేవనాభాగ్యమునకై ఆరాటపడుచు అందే గమ్యమునుంచి మైమరచు స్థితినుండునో అది భక్తి నాబడును. అట్టి భక్తిమాధుర్య రుచులు భక్తాగ్రేసరులైన మహాత్ములకే ఎరుక!

కాని, అట్టి అసమానమైన భక్తికి, మానవ ప్రవృత్తులలో నతిసూక్ష్మమై పవిత్రమైన యీ మానవహృదయ స్పందనశక్తికి గమ్యముగా దత్తుల్యమైన విషయము ముందుండవలెను. కేవలము, అవాఙ్మానసగోచరమైన పరతత్త్వముగాక, సచ్చిదానంద లక్షణ సంశోభితమై, 'సత్యం శివం సుందరం' అను సల్లక్షణోపేతమై, 'రసో వై సః' అనురీతి రసస్వరూపమై,

'ఆనందో వై బ్రహ్మేతి' అనుమాడిక్ ఆనందరూపమై యున్న అద్భుత తత్త్వము ఎట్టిదుటనున్నగాని మానవ హృదయసూచిక అయస్కాంతముచే నాకర్షింపబడనేరదు

అందుచేత శంకరుని సర్వాతీత పరబ్రహ్మము, రామానుజునికి శ్రీమహావిష్ణువై, లక్ష్మీసమేతుడై, అనంతకళ్యాణ గుణగణాలంకారుడై, మానవహృదయముల గొంత నాకర్షించెను. కాని ఆ మహావిష్ణువు ఒకి మహాప్రభువు భక్తుని హృదయమును అతిసన్నిహితస్థానమునకు జేర్చుకొనగల విధాన మందు లోపించిన దననగును. అటులే మధ్వాచార్యుని శ్రీహరియు రామానుజుని విష్ణువువలె భక్తునికి ఆప్తుడు కాడేమో అనిదోచును అదియునుగాక, బై యిరువురు వైష్ణవాచార్యులు తమ రచనముల నెప్పుడు తాత్త్వికమొనర్చి, భక్తుని యాకర్షించు నా భగవత్తత్త్వ అభినర్ణనముల గావింపలేదేమో! మధ్వాచార్య డంనులకు సర్వాకర్షణమూర్తిగ భక్తునికై శ్రీకృష్ణుని గైకొని, శ్రీకృష్ణుడే శ్రీహరి యని అన్వయించి యున్నను, వాయుదేవుని, అతని సుతుడైన ఆంజనేయునిగూడ భక్తుని ముందుంచి, శ్రీహరి సేవాధర్మమును గానుపింపజేసినను, అవి అప్రధానమైనవని చెప్పనొప్పను. అయినను యిట శ్రీకృష్ణుడు సంపూర్ణస్వరూపుడు కాలేక, భక్తుల నెక్కువగ నాకర్షింపజాలడయ్యెను.

ఈవిషయముల సమగ్రముగ నాలోచించి, నింబాదిత్యాచార్యుడు శ్రీకృష్ణత్వమును సంపూర్ణము గావింప శ్రీరాధికను బ్రవేశపెట్టి ఆ మూర్తిద్వయముతో భక్తుడుగూడ నాటల పాటల కేళీవినోదముల యమునాతీర సైకతతలముల

విహరించి ఆనందించి తన్మయతనొందు నవకాశ మొసర్చి ముముక్షులోకమున కెంతయో ఉపకారము సేసెను. 'నాన్యా గతిః కృష్ణపదారవిందాత్ సందృశ్యతే బ్రహ్మ శివాది వంది తాత్ । భక్తేచ్ఛ యోపాత్త సుచింత్య విగ్రహా దచింత్య శక్తే రవిచింత్య శాసనాత్॥' శ్రీకృష్ణ పాదారవింద ములకంటె నన్య శరణ్యము లేదు. బ్రహ్మ శివాదులచే నవి అర్చింపబడుటయే నిదర్శనము. శ్రీకృష్ణుని విగ్రహ శక్తి శాసనములెల్ల నచింత్యములైయున్నను భక్తుల కోర్కె-ననుసరించి సుగమ ధ్యానమునకై ఆ పరమాత్మ శరీరధారణము గావించెను అని నింబార్యుని గాఢ విశ్వాసము. ఘుర్యే మహాశయ వచనములలో Another aspect of Vaishnava crystalization substituted Krishna and Radha in place of Vishnu and Lakshmi representing Radha as the wife of Krishna. In the philosophical aspect the leaven worked to produce the comprehensive philosophical doctrine of duality - non - duality. This work was achieved by Nimbarka [102] వైష్ణవమత సంస్థాపనకార్యమున రాధను శ్రీకృష్ణుని సతిగ రూపించి, లక్ష్మీ విష్ణువుల స్థానమున రాధాకృష్ణుల నెల కొల్పుట మరియొక విశేషము. తాత్త్వికవిధానమున నీ ప్రభావము పనిజేసి, ద్వైతాద్వైతసిద్ధాంతమున నొక సమగ్ర స్వరూపమును గలిగించెను ఈమహాకార్యము నింబార్యాచార్యునిచే సిద్ధించెను. 'సర్వభిన్నాభిన్నో భగవాన్ వాసుదేవో విశ్వా తైవ' (సూ.భా 1.1.4) భగవాన్ వాసుదేవుడు సర్వ ద్వైత

102. Prof. G. S. Ghurye : Indian Sadhus, p 61

అద్వైత మూర్తియై విశ్వాత్ముడే యగును అని నింబార్క వచనము. జయదేవునిపై నింబార్క ప్రభావమెంత జూపెనోగాని, it was Nimbarka who brought Radha with Krishna to the forefront as the tutelary deity [103] రాధాసహిత శ్రీకృష్ణుని అధిష్ఠానదైవముగ ముందుకు దెచ్చినది నింబార్కుడే అని విజ్ఞుల అభిప్రాయము. ఈ సాంప్రదాయిక సాధుపుంగవులు పరస్పరాభివందన మాచరించు సమయముల 'రాధేశ్యామ్' అనియు నుచ్చరించుటయు గమనార్హము. వారు ఎల్లవేళల 'రాధేశ్యాం' అనియు, నామసంకీర్తనమును వ్యష్టిగను సమష్టిగను చేయుచుందురు అటుల వీరికి రాధాకృష్ణమూర్తులే హృదయాధివాసులు, అధిష్ఠాన దైవములు. మానవ హృదయ ముహరము జొచ్చి, అందుండు లలిత ప్రవృత్తుల బరిశీలించి, వాని కేంద్రస్థానము నరసి, వాని గమ్యముపకై సముచిత మూర్తిని శ్రీకృష్ణభగవానుని నెలకొల్పుటయేగాక, బ్రహ్మైక్యమునకై వేదన ననుభవించు జీవునిస్థానమున, రాధికాదేవిని గూడ నిలిపి రాధాకృష్ణస్వరూపముగ నేకమూర్తిగ రూపొందించి, భక్తకోటి కొసంగిన నింబార్కాచార్యవర్యు డెంత మాన్యుడు ! To emphasize this sweet personal relation between man and God, Nimbarka describes God as Gopala Krishna, accompanied by Radha and Gopies, and engaged in play with them [104] మానవ భగవంతులకు మధ్యగల యీ మధురవృత్తిగల సంబంధమును సమర్థింప, నింబార్కుడు, రాధికా గోపికలతో క్రీడామగ్నత నున్న

103. Prof. G. S. Ghurye Indian Sadhus, p. 174
104. Prof. Roma Chaudhuri : The Cultural Heritage of India, Vol. 3, p. 344

గోపాలకృష్ణునిగ భగవంతుని వర్ణించెను. Thus Nimbarka is a prominent propounder of Radha - Krishna cult, one of the most popular and influential cults that ever flourished in India, which even today claims millions of adherents all over the country[104] భారతావనిలో విరాజిల్లు సంప్రదాయములలో నత్యధిక ప్రభావమును జనాదరణమును బొంది, నేటికిని దేశవ్యాప్త అనుచరకోటిని బొందిన యీ రాధాకృష్ణ సంప్రదాయవిధానమునకు, నింబార్కాచార్యు డీ విధముగ నొక ప్రముఖ ప్రవక్త అనియు పండిత రోనూ చౌధురి అభివర్ణనము.

ఈవిధముగ నింబాదిత్యునిచే బునరుద్ధరింపబడిన నీ రాధాకృష్ణ భక్తిసంప్రదాయము, వల్లభ, గౌరాంగ, మీరాది భక్తాగ్రేసరుల హృదయముల జొచ్చి, విశాలమై, వ్యాప్తమై, పెనుపెల్లువయై దేశముల ప్రబసరించి, అసంఖ్యాక భక్తహృదయ క్షేత్రముల ప్రబవహించి, సస్యశ్యామల మొనరించి, ఫలప్రదము గావించి యున్నది. అట్టి అద్భుతకార్యమును నిర్వహించిన మహోవ్యక్తి మన నింబార్కాచార్యవరేణ్యుడు.

ఈతని జీవిత విశేషములు కాలగర్భమున నంతరములు. తత్సేకరమునకు ప్రమాణములుగూడ నభావము. ఈతడు వేద భాష్యము నొండు నిర్మించినట్లు సంప్రదాయజ్ఞుల నుడి. కాని అది యెందును గానరాదు. ఈతడు అధిక గ్రంథకర్తయుగాక, 'వేదాంత పారిజాత సౌరభము' నా చిన్న సూత్రభాష్యము

104. Prof. Roma Chaudhuri : The Cultural Heritage of India, Vol. 3, p. 344

నొండు లిఖించెను. విచిత్రముగ నతడు తన సూత్రభాష్యమున నే యితర భాష్యకర్తలగాని సిద్ధాంతములగాని ప్రస్తావింపక, నెందును వాని ఖండింపక, the most unbiased of the 'commentators [105] బ్రహ్మసూత్ర వ్యాఖ్యాతలందరిలో అత్యధిక నిష్పాక్షిక భాష్యకారుడనియు గీర్తిగాంచి, the bhedabheda of Nimbarka mediating between pluralism and monism the only system that best fits in with the Sutras [106] నింబార్కుని భేదాభేద వాదము ద్వైతాద్వైతముల మధ్య సమాధాన పరచుచు, సూత్రములకు నిగుల ఉచితస్థితినొందిన ఒక సిద్ధాంతమనియు యశస్సు నార్జించినది.

దశశ్లోకి యను నొక ప్రకరణమును నిర్మించి, అందు, తన సనత్సంప్రదాయ సిద్ధాంతముల నింబార్కుడు వ్యక్త పరచెను. ఇందు బూర్వభాష్యకర్తయైన రామానుజుని అధికముగ సూత్రభాష్యమున ననుసరించుచు, రామానుజ శంకరులకు, మధ్యకాలగతుడైన భట్టభాస్కరునియొక్క భేదాభేద వాదమును అనువదించుచు, మరియు, నాభాస్కరుని కాధారమైన వ్యాససూత్రముల సూచింపబడిన ఔడులోమి ఆచార్యుని భావముల ననుసరించుచు, నింబాదిత్యుడు తన సరస సిద్ధాంత నిర్మాణమును గావించెను. సిద్ధాంతి విషయముల ఔడులోమి భాస్కరులు, నింబార్కున కందిడ, భక్తివిషయముల రామానుజు డొసంగెను అనుటయు నుచితము.

---

105. Sri Sridhar Muzumdar. The Vedanta Philosophy, p. 3
106 Prof. P. N. Srinivasachariar : The Philosophy of Bhedabheda, p. 183

ఈతని సంప్రదాయము ఉత్తరదేశమున బహుళ వ్యాప్తినొంది బైరాగులు నిమావతులు బావాజీలు అనియు ననబడుచు వ్యాప్తము. వైష్ణవమున చతుస్సంప్రదాయ బైరాగులలో నింబార్కానుచరులు ఒకరు. ఈ సంప్రదాయస్థులు రాజస్థానము, ఉత్తరప్రదేశము, నేపాళము, వంగరాష్ట్రము లలో బహుళముగ గలరు వీరి ముఖ్య కేంద్రము రాజస్థానము లోని పరశురామ పురిలో నున్నది. మరియొకటి కలకత్తా నగరమునకు నలువదిమైళ్ళ దూరమునగల వర్ధమాన పురమున గలదు. అటులే బృందావనక్షేత్రమున ధృవ క్షేత్రముగూడ వీరి కేంద్రస్థానముగ వెలుగొందుచున్నది. ఈ సంప్రదాయము మరల దొమ్మిది ద్వారములుగ విభజనము నొందినది. ద్వార మనగ శాఖ యని యర్థము. కాలాంతరమున నవి రెండుగ జీలి పదియారవ శతాబ్దమున కేశవ భట్టుచే విరక్త శాఖయు, హరివ్యాసునిచే గృహస్థశాఖయు నెలకొల్పబడెను. హరిదాసి, హరివ్యాసి అనియు రెండు ఉపశాఖలుకూడ గలవట. హరి వ్యాసుడు, అతని ఆకర్షణీయ మూర్తిమత్వముచేతను, రచన ములచేతను, నిర్మాణ శక్తినామర్థ్యములచేతను, నింబార్క సిద్ధాంతముల ప్రచార మొసంగుటచే, నీతని నామము ప్రఖ్యాత మయ్యెను. అటులే పదునెనిమిదవ శతాబ్దమునకు జెందిన కేశవ కాశ్మీరి యను కేశవభట్టుగూడ ప్రఖ్యాతుడు. శ్రీనివాస, దేవాచార్య, మాధవ, ముకుంద, అనంతరామ, పురుషోత్తమాచార్యాదిక గ్రంథకర్తలు, యీసిద్ధాంతప్రాపక మునకెక్కువ తోడ్పడిరి. ఈసంప్రదాయములవారు దాస, శరణ అను పట్టమును నామాంతమునగలిగి, ముఖమున శ్వేత

ఊర్ధ్వరేఖాద్వయమును వానిమధ్య నొక నల్లనిచుక్కయు గలిగి యుందురు. కంఠమున తులసీమాలయు వీరి కవసరము. అవి రాధాకృష్ణ సంజ్ఞారూపమని వీరి విశ్వాసము.

భేదాభేదవాద తాత్పర్యము

'ఉత్క్రమిష్యత ఏవం భావాది త్యౌడులోమిః' (బ్ర. సూ. 1.4 21) ఈ సూత్రమున వ్యాసభగవానుడు తన పూర్వాచార్యుడై తత్త్వాచార్యుడై వెలుగొందిన ఔడులోమిని సూచించి, ఆ మహర్షివర్యుని సిద్ధాంతమునుగూడ దెలుపును. వాక్యాన్వయాధికరణమున 'ఆత్మా వా ఽరే ద్రష్టవ్యః' (బృహ. ఉ. 2.4 5) అను శ్రుతివాక్యమున, ఆత్మ శబ్దము నన్వయించు సందర్భమున, వ్యాసభగవానుడు, తన పూర్వాచార్యుల సిద్ధాంతముల సూచించెను. దీని ముందు సూత్రమున ఆస్మరథ్యుని భేదాభేదవాదమును దెలిపి, యిందు ఔడులోమియొక్క భేదాభేదవాదమును వచించెను. ఆస్మరథ్యుని వాదమున జీవబ్రహ్మములు కార్యకారణ సంబంధముగలిగి, విస్ఫులింగాగ్నులవలె భిన్నములుకాక, మఱియు నభిన్నములుగూడగాక భిన్నాభిన్న సంబంధమున నున్నట్లు వివరణము. అనగా జీవుడు బ్రహ్మమునకు కార్యరూపమున భిన్నుడై, కారణరూపమున నభిన్నముగ నుండునని తాత్పర్యము. దాని వివరణమునకై సముద్ర తరంగములు, సూర్య ఆతపములు, సూచితములు సముద్రమునందుత్పన్న తరంగములు సముద్రమున, భిన్నాభిన్న సంబంధమున నేకకాలమున నున్న తెరంగున, జీవుడు బ్రహ్మముతో కార్యరూపుడై

ప్రత్యేకముగ నున్నట్లు గోచరించినను దత్వతః ఏకమై అభిన్నత్వమున నుండునని తాత్పర్యము. కాని 1.4 21 వ సూత్రమున, ప్రస్తాపితమైన ఔడులోమిసిద్ధాంతముగూడ భేదాభేదమే అయియున్నది. కాని కొంచెము వ్యత్యాసము గలదు. బద్ధజీవుడు ప్రహ్మ భిన్నముగనుండి ముక్తి నొందినపెంట ప్రహ్మమై యొప్పారి అభిన్నమున నుండునని అతని సిద్ధాంతము. అనగా అవస్థాభేదముచే భిన్నత్వము గోచరమై, బద్ధావస్థ తొలగుట తోడ ప్రహ్మభిన్నత్వమున జీవు డుండుననియు, నందుచే ప్రథమదశలో భిన్నత్వము, చరమదశలో అభిన్నత్వము జీవునకు ప్రహ్మముతో నుండునని ఆ యాచార్యుని తాత్పర్యము. ఈ ఆచార్యుడు వ్యాసపూర్వకాలీనుడై, సుప్రసిద్ధ వేదాంత తత్త్వ విదుడుగ నుండును గాని యాతని గ్రంథ మొక్కటి యైన నలభ్యము

భాస్కరాచార్యుడు

అంత, శంకర రామానుజ మధ్వకాలమున క్రీ. శ. తొమ్మిదవ శతాబ్దమునకు జెందిన భట్టభాస్కరాచార్యుడు యీసిద్ధాంతమును స్వీకరించి, భేదాభేదమును వివరించుచు, వేదాంతసూత్రములకు భాష్యమును నిర్మించెను ఈతని సిద్ధాంతము శంకర రామానుజ మధ్వల మధ్యమార్గమై కనుపించును. ఇచట ప్రహ్మము సగుణ నిర్గుణత్వముల గలిగియుండును. 'కార్యరూపేణ నానాత్వం అభేదః కారణాత్మనా' (సూ. భా. 1 1.4) అను వచనరీతి, కార్యరూపమున నానాత్వము నొంది, కారణతః ప్రహ్మము అభేదమున నుండును,

అందుచే ఏకత్వనానాత్వములు అనగా జీవజగత్తుల రూపమున గోచరించు నానాత్వముకూడ సత్యమే భ్రాంతి యనునది అభావము. 'బ్రహ్మ శబ్దేన ఈశ్వరో గ్రాహ్యతే' (సూ. భా. 1.1.1) అను విధానమున బ్రహ్మ శబ్దమునకు ఈశ్వరుడు స్వీకరింపబడి, అతనికి భోక్తృ భోగ్య శక్తి లుండుననియు, నవియే పరిణమించి భోక్తృశక్తి చేతనుడునై భోక్తయగు జీవరూపమునను, భోగ్యశక్తి అచేతనమైన ప్రపంచరూపమునను బరిణమించునని భాస్కరీయము. ఈ శక్తి బ్రహ్మమునకు నైసర్గికమై, సర్వదా నతనిలో నుండును. అందుచే నితడు, తన సూత్రభాష్యమున, శంకరాచార్యుని మాయావాద ఖండనమును బహుళముగ గావించెను. అతని విధానమున బ్రహ్మము జీవ జగత్తులకు భిన్నాభిన్నము. జీవబ్రహ్మములకు ఉపాధితః తత్త్వతః భిన్నాభిన్నము. అనగా ఆగంతుకము భిన్నత్వము తత్త్వతః అభిన్నము. అది స్వాభావికము. భిన్నాభిన్నత్వము, బ్రహ్మ సగుణత్వము, ప్రపంచరూపమున బ్రహ్మ పరిణామత్వము, జ్ఞాన కర్మ సముచ్చయము, జీవన్ముక్తికాక, విదేహముక్తి యను నీ అయిదు సూత్రములు భాస్కరీయమునందు ముఖ్య సూత్రములు. బ్రహ్మము జీవజగత్తులుగ బరిణమించి, అందంతర్యామియై యొప్పారును. జీవుడన, అవిద్యా కామ కర్మలతోగూడిన బ్రహ్మమే యగును. ముక్తితో నీ సంసార మండలమును భేదించి, బ్రహ్మముతో నేకీభావమును జీవుడు పొందును. భాస్కరవాదమున భేదాభేదవాదము పై విధానమున వ్యక్తము.

భర్తృప్రపంచాచార్యుడు

అటులే నింబార్కునకు పూర్వము కొందరు భేదాభేద వాదులు గలరు. అందు శంకరాచార్య పూర్వుడైన భర్తృ ప్రపంచాచార్యుడును ఒకడు. అతడు సముచ్చయ వాదము నాబడు భేదాభేదవాదమును బోధించెను. అద్వైతులు, ద్వైత శ్రుతుల ననువాదము లనియు, ద్వైతులు అద్వైతవచనముల ననువాదము లనియు నన్వయింప, భర్తృప్రపంచాచార్యుడు రెంటిని సమన్వయించి ద్వైతాద్వైతమును స్థాపించెను. సర్పము దాని వలయాకారము, భానుడు అతని తేజములవలె కారణము కార్యమున నంతర్గతము. తరంగరహిత సాగరము తరంగ సహితమైనను తన వ్యక్తిత్వమును గోల్పోవదు. అటులే బ్రహ్మము జీవ జగద్రూపముగ బరిణమించియు దన అద్వితీయానంతత్వముల బాయక నేకముగమాత్రమే యుండు ననియు నీవిధముగ ద్వైతాద్వైతములుభయములు సమన్వయ ములై ద్వైతాద్వైతసిద్ధాంతమునకు మార్గగాములనియు నతని సిద్ధాంతము. బ్రహ్మము పరాపరరూపము. అందుచే నానా త్వము భిన్నముగ గోచరించినను బ్రహ్మాభిన్నమే యగును. శంకరుడు వివర్తవాదమును బోధింప, భర్తృప్రపంచాది ఆచా ర్యులు పరిణామవాదమును వచించెదరు.

యాదవప్రకాశాచార్యుడు

యాదవప్రకాశుడను మరియొక ఆచార్యుడును యీ భేదాభేదవాదమును అనుసరించెను. రామానుజునకు గొంత

కాలము ఆచార్యుడైన యాదవుడు అద్వైతవాది యని యట గాననగును. కాని యీ యాదవుడు ద్వైతాద్వైత వాది. ఈతడు ఆస్మరథ్యుని అనుసరించినట్లు రామానుజ భాష్య వ్యాఖ్యాత అయిన సుదర్శన భట్టు తాత్పర్యము. యాదవ ప్రకాశాచార్యుడు భాస్కరునివలె నిర్గుణ బ్రహ్మభావమును ఖండించును. మాయావాదమును ద్రోసిపుచ్చును. అందుచే బ్రహ్మపరిణామ వాదమును ఈతడుగూడ సమర్థించెను. ఈతడు గూడ సముద్రతరంగ దృష్టాంతము నుదాహరించెను. అందుచే నీతడుగూడ నింబార్కుని పూర్వకాలిక భేదాభేదవాది యగు చున్నాడు.

నింబార్కాచార్య వాదము

ఇక నింబార్కాచార్యుని భేదాభేదవాదమును స్పష్ట ముగ గాంచెదముగాక! యాదవ, రామానుజ సిద్ధాంతముల మధ్యసిద్ధాంతముగ నింబార్కుని భేదాభేదవాదము గలదు. నింబార్కుని వాదప్రకారము బ్రహ్మము జగదంతర బాహ్య ముల భిన్నాభిన్నములుగ గలదు. భిన్నత్వమున అభిన్నత్వము అంతరమై, భిన్నత్వమున కాధారమగుచున్నది. 'బ్రహ్మణ్ణ భిన్నోపి క్షేత్రజ్ఞః స్వస్వరూపతో భిన్నఏవ' (2 1.22) క్షేత్ర జ్ఞుడు బ్రహ్మముతో నభిన్నముగ నున్నను, స్వరూపముతో భిన్నుడు అని తన సూత్రభాష్యమున నింబార్కుడు రచిం చెను. యథార్థ భిన్నత్వము గాని, అభిన్నత్వముగాని సత్యము గాదని అతని మతము. జగదతీతుడయ్యును బ్రహ్మము అంతర మునగూడ నుండును. అగ్ని విస్ఫులింగముల చందము, జల

తరంగములరీతి బ్రహ్మము నానాత్వమున నేకము. అందుచే నేకత్వ నానాత్వములు పరస్పర విరుద్ధములుగాక సహావర్తనములు. The Advaitic theory of pan-illusoriness explains away the manyness of reality. Bhaskara's theory of upadhis predicates imperfections to the absolute and the Dvaita theory posits eternal distinctions and presupposes their externality [107] అద్వైతవాదముయొక్క మాయాసిద్ధాంతము, నానాత్వముయొక్క సత్యత్వమును ద్రోసిపుచ్చును భాస్కరవాదములోని ఉపాధులు బ్రహ్మములో గళంకమును సూచించుచు, ద్వైతవాదము నిత్యవిభిన్నత్వమును సమర్థించి భాహ్యత్వమును గలిగియున్నది. The philosophy of Nimbarka is a kind of mono-dualism which avoids the perils of radical monism and pluralism and preserves the integral experience of bhedabheda [107] నింబార్క సిద్ధాంతము ఒకవిధమైన ద్వైతాద్వైతమై. ద్వైతాద్వైతములగల దోషముల దూర మొనరించి, భేదాభేదములయొక్క సమగ్రమైన అనుభవమును నిలిపియున్నది The universal or the whole is immanent in the particular and yet remains beyond, without losing its wholeness [107] సమష్టి వ్యష్టిలో నంతర్భమై యుండియు, దన సమష్టిత్వమును గోల్పోవక నతీతముగ నుండును అని నింబార్కాచార్యుని వాదము.

---

107. Prof. P N. Srinivasachariar The Philosophy of Bhedabheda, p. 105

బ్రహ్మము

నింబార్కునకు సగుణ నిర్గుణ భేదము బ్రహ్మములో గానరాదు. అతనిదృష్టికి నుభయము పరమాత్మయే అందు చేత 'సర్వ భిన్నాభిన్నో భగవాన్ వాసుదేవో విశ్వాత్మేవ' (1.1.4) సర్వ భిన్నాభిన్నుడైన భగవాన్ వాసుదేవుడే విశ్వాత్మ అని అతడు వాకొనెను. బ్రహ్మము హరి అనియు, శ్రీకృష్ణుడనియు నాతని విశ్వాసము. అతడు సగుణమే గదా! బ్రహ్మము జడాజడములు రెండును అగును అనియు నాతని సమన్వయము. జగత్సంబంధమున అది చైతన్యవంతము, జగదతీతముగ బ్రశాంతము. సాలెపురుగు తన నూడును తన నుండి సృజించినట్లు ఈశ్వరుడు జగమును సృజించియు దాని కతీతుడు. భోక్తయగు జీవునితోడను, భోగ్యమైన ప్రపంచము తోడను, నియంతయైన ఈశ్వరునితోడనుగూడ నిది పరమార్థము. అభేదస్థితిలో స్వతంత్ర సద్భావమునను, భేదస్థితిలో పారతంత్ర సద్భావమునను అది యుండును అందుచే బ్రహ్మము జీవ జగత్తులకు నిమిత్త ఉపాదానకారణములు రెండునై విరాజిల్లును. బ్రహ్మశక్తియే జీవజగత్తులుగ బరిణమించును. కాన అవి మాయాజన్యములై మిథ్యారూపములు కావు. బ్రహ్మాంతర్గత శక్తి సృష్టికార్యనిర్వహణము నొనర్చి ప్రళయకాలమున సృష్టిని నంతరమున ధరించియుండును. సృష్టి లయములు సర్పముయొక్క సంకోచ వికాసములవంటివని వివరణము. అందుచే నీ శక్తిమాన్నుడైన బ్రహ్మము సగుణ బ్రహ్మముగ నింబార్క సిద్ధాంతమున వ్యక్తము.

జీవుడు

అటులే జీవుడు తత్వతః బ్రహ్మముతో నేకమై వ్యక్తి గతముగ భిన్నమై యుండును అతడు చేతనుడు అణు పరిమాణుడు. జీవు డొక్కడుగాక నానాత్వమై అసంఖ్యాకములు అని నిశ్చయము. పూర్వోక్తమురీతి నతడు భోక్త యయి యుండ, జగత్తు అనగా సర్వసృష్టియు నతనికి భోగ్యము. కాని యాతని భోక్తృత్వము ఈశ్వరు నియామకమునై అపేక్షించి యుండును. జీవుడు జ్ఞాతృత్వ కర్తృత్వ భోక్తృత్వ లక్షణముల గలిగియుండును. జీవుడు బ్రహ్మముతో అంశాంశిభావమున నుండును. బ్రహ్మాంతర్గత అంశమే అనగా శక్తియే చిదచిద్రూప సృష్టిగ బరిణమించును. అయినను జీవునికి బ్రత్యేక స్థానము సృష్టిలో గోచరము. అఖండము యీ ఖండములో నుండుచు నీఖండముయొక్క సుఖదుఃఖములకు నతీతమైయుండును. జీవుని సాంసారిక సాధక బాధకములకు బ్రహ్మము అతీతుడు. తత్వమస్యాది మహావాక్యములు యీ అర్థమునే బోధించును. ఈ మహావాక్యములోని 'తద్' పదము నిత్యవ్యాప్త బ్రహ్మమును సూచింప, 'త్వం' పదము బ్రహ్మాధీనుడైన జీవుని నన్వయించును. 'అసి' పదము యీ యిరువురికి గల అభిన్నత్వమునకు భంగముకాని భిన్నత్వ సంబంధమును దెలుపును అని నింబారుకుని వ్యాఖ్యానము. అట్టి సంబంధమే సూర్య తేజములకును, అగ్ని విస్ఫులింగములకును గలదని యుదాహరణము. జీవ విశ్వములు భగవంతునకు స్పష్టముగ నన్యమైయున్నను, జలతరంగములు జలముల కనన్యస్థితి నున్నచందము బ్రహ్మముతో ననన్య సంబంధమున నొప్పారును. అందుచే వని బ్రహ్మ

ముతో నేక అనేక సంబంధమున వెలుగొందును. భిన్నాభిన్న త్వములు పరస్పర విరుద్ధములు గాక, నా ద్వయము సత్య ములై ఏకస్థానమున నుండగలవు. కాని విశ్వజీవులు పారతం త్ర్యములై ఈశ్వరాధీనములు. మహాప్రళయ సమయమున నివి ఈశ్వరలయము నొందియుండును.

జీవ జగ దీశ్వర త్రయము బ్రహ్మశరీరముగా నింభా ర్కుడు సమ్మతింపడు. ఆతని శరీరమే జగత్తుగ స్థూలరూపముగ బరిణమించునని అతని తాత్పర్యము కాదు. కాని బ్రహ్మము యొక్క అంతర్గత శక్తియే జగదుపాదాన కారణముగ నతని సిద్ధాంతము. అందుచే బ్రహ్మముయొక్క నిర్వికారత్వమునకు భంగమురాదని అతని విశ్వాసము బ్రహ్మము సర్వశక్తుడు కావుటచే నతనికి సృష్టి కవసర పదార్థమునకై యన్వేషణ మనవసరము.

సాధన - ముక్తి

జీవుని శుద్ధతత్వము అవిద్యాకార్యమైన కర్మచే నావృతమై యున్నది అనాదిసిద్ధమైన మాయావిద్య భగవదను గ్రహముచే నంతరించి, జీవుడు ముక్తి బొందును. భగవ త్కృపా సముపార్జనమునకు ప్రపత్తియే మార్గము. భగ వంతుడు తన భేదాభేదస్థితిని జీవున కెరుకపరచి అతని సంసార బంధముల ద్రెంచును.

ముక్తి యనగ అంశము అంశత్వమును విస్మరించుట అగును. బ్రహ్మముతో జీవు డా స్థితిలో అవిభాగమున

నుండును. అది లయమనిగాని సంయోగమనిగాని చెప్పతగదు. అది స్వరూపైక్యము కాదు, విశిష్టైక్యము కాదు, ఏకీభావము గూడ కాదు. కాని భిన్నాభిన్నముగ బ్రహ్మముతో జీవు డుండును.

బద్ధముక్తులు నిత్యముక్తులు నా జీవులు త్రివిధముగ రామానుజ మధ్వాదులతో నింబార్కుడుగూడ నంగీక రించును బద్ధ జీవుడు ముక్తు డగుటకు కర్మ, జ్ఞాన, ఉపాసన, ప్రపత్తి, గురూపపత్తి అను పంచవిధసాధన లవసరము. నిత్య కర్మానుష్ఠానము, భగవంతుని భేదాభేదస్థితి జ్ఞానము, భగవ దుపాసనము, భగవత్ప్రపత్తి, గురుకులవాస గురు సేవా దులు ముక్తిహేతువులు. నిత్యకర్మ జ్ఞానమును అజేయముగ జేయును (సూ. భా. 3.4.35). కాని యీ నిత్యకర్మానుష్ఠానము సామాన్యునికే బోధింపబడినది (3 4.13). అందుచే వర్ణాశ్రమకర్మలు గృహస్థులకు విధి యగుచుండ, సన్న్యాసు లకు మాత్రము జ్ఞానోత్పత్తి సాధనములుగ మాత్రముండును (3.4 34) ప్రపత్తి ముక్తికి మార్గము. ప్రపన్నులను భగవంతు డనుగ్రహించి, బ్రహ్మసాక్షాత్కార కారణమైన భక్తిని వారియం దుంచును. సూర్య దర్శనమునకు దర్పణ మవసర మైనట్లు పరమేశ్వర సాక్షాత్కారమునకు భక్తి అవసరము (3.2.24) రామానుజునిది ఐశ్వర్య ప్రధానభక్తియై ఆశ్చర్య గౌరవములచే భగవంతుని దూరమునందుంప, నింబార్కుని మాధుర్య ప్రధానభక్తి ప్రేమ స్నేహములచే భగవంతుని సన్నిహితుని గావించునని రోమా చౌధురి పండితుని అభి

ప్రాయము.[108] In this sense, Nimbarka has given us the last word, the inner core, the real essence of religion[108] ఈ తాత్పర్యమున మతజీవనమునయొక్క ముఖ్య సారమును, అంతర్హృదయమును అయిన చరమ వాక్యమును నింబార్కుడు మనకు ప్రసాదించెననియు నా పండితాగ్రేసరుని గాఢవిశ్వాసము.

ఈవిధముగ నింబార్కాచార్యుడు, మనో హృదయములకు, జ్ఞాన కర్మలకు, ద్వైతాద్వైతములకు, సర్వ సమరస సమన్వయము గావించి, పూర్వ వ్యాఖ్యాతల నెందును నొక్క పరుషవాక్యమునైన బలుకక, నెల్లర ముఖ్యతాత్పర్యముల గ్రహించి, ఇతరములతో సమన్వయించి, ముముక్షుహృదయములగల సంక్లిష్ట సంశయముల్ల బారద్రోలి, మహోపకారము గావించినట్లు దీన స్పష్టము. ఆతని విశాలహృదయము బరమాత్మని శ్రీకృష్ణునిగ గావించి, సర్వాకర్షణీయ పద్ధతిని వివరించి, మార్గదర్శిగ రాధికను స్వీకరించి, మార్గగమ్యముల భక్తులకు సులభగాహ్యము గావించెను. ఆ యాచార్యవర్యుని కృషికి సాధకలోకము బద్ధాంజలులై, సద్వినియోగము గావించుకొందురుగాక !

---

108. Prof. Roma Chaudhuri. The Cultural Heritage of India, Vol. 3, p. 345

శుద్ధాద్వైతవాదము

శ్రీ వల్లభాచార్యుడు

సర్వదా సర్వభావేన భజన యో ప్రజాపతిపః।
స్వస్యాయమేవ ధర్మో హి నాన్యః క్వాపి కదాచన॥

భగవంతుని సర్వవేళల, సర్వభావముల, ప్రేమించి కీర్తించుటయే సర్వోత్తమ మార్గము. దీని నధిగమించు ధర్మమన్య మెప్పుడును గానము. 'మార్గోయం సర్వ మార్గాణాముత్తమః పరికీర్తితః। యస్మిన్ పాత భయం నాస్తి మోచకః సర్వథా యతః॥' ఇదియే సర్వశ్రేష్ఠవిధానము. దానినుండి పతనభయము అభావము. భగవంతుడు సర్వదా భక్తుల రక్షించును, అని భక్తులకు నండయై నిలచి, అభయ హస్తము నొసంగు నీ ఆచార్యశ్రేష్ఠు డెవడు? 'అనుగ్రహ రూపో భగవద్ధర్మః పుష్టిః' భగవంతుని అనుగ్రహరూప ధర్మమే పుష్టి యనియు, 'పోషణం తదనుగ్రహః' అనియు నిర్వచించి, భగవదనుగ్రహమే జీవునియొక్క వాస్తవికమైన పోషణమను రహస్యమును, భాగవత గ్రంథస్థమైన 'పుష్టి' (2.16.30) అను శబ్దము మార్గగామియై, 'పుష్టిస్తు రసపరిణామతః స్థౌల్యం॥' పుష్టి యనునది రస పరిణామముచే స్థూలత్వము అనియు గ్రహించి, జీవుని యారోగ్యమున కది యెట్లు అత్యవసరమో, పుష్టి ఆధ్యాత్మికానందమునకుగూడ అవసరమనియు, అందులకు జీవకృషికంటె భగవానుని అనుగ్రహమే ముఖ్యమనియు, 'స ఏవేదం జగద్ధాతా భగవాన్ ధర్మరూప ధృత్। పుష్ణాతి

స్థాపయన్ విశ్వం తిర్య జ్నరసురాదిభిః॥' (2.10.42) జగద్ధా తయు, భగవంతుడును, ధర్మరూపధరుడును అయిన అతడు, తిర్యజ్మానవ దేవతాగణములతో గూడిన యీ విశ్వమును స్థాపించి, పోషించును. అనగా 'ధర్మరూపేణ పుష్ణాతి' ధర్మ రూపమున బోషించును అను భాగవత సూక్తిని గమనించి, సర్వపాలనకర్త ఆ భగవంతుడే గాన, నతని అనుగ్రహమే అతని ధర్మమై, భక్తులకు పుష్టి తుష్టుల నొసంగి రక్షించుననను రహస్య మును భాగవతశాస్త్రమునుండి మథించి, తీసి, శుద్ధాద్వైత సిద్ధాంతరూపముగ లోకమునకు నిడిన యీ ఆచార్యవరేణ్యు డెవడు? అతడే వల్లభాచార్య నామక ప్రముఖ ఆచార్య వర్యుడు. అతని అసాధారణ రాధాకృష్ణభక్తి ప్రభావము చేతను, అకుంఠిత విద్వాత్వైభవముచేతను, అసమాన ఆకర్ష ణీయ వ్యక్తిత్వముచేతను, నాటి ముముక్షుకోటి నాకర్షించి, ఏక త్రాటి నడిపించి, అసంఖ్యాకుల నుద్ధరించి, అనేకులకు మార్గదర్శి యగుటచే, వైష్ణవ పంచాచార్యతత్త్వముల స్థానము గడించెను. రామానుజ మధ్వ నింబార్క వల్లభ చైతన్యులే యీ పంచ తత్త్వములు.

కాని పద్మపురాణ వాక్యము 'రామానుజం శ్రీః స్వీచక్రే మధ్వాచార్యంచ చతుర్ముఖః। శ్రీవిష్ణుస్వామినం రుద్రో నింబాదిత్యం చతుస్సనః॥' అని వచించుచు, రామా నుజ, మధ్వ, నింబార్క, విష్ణుస్వామి నా గురుచతుష్టయమును బ్రస్తావించి, 'అతః కలౌ భవిష్యంతి చత్వార స్సంప్రదా యినః। శ్రీ బ్రహ్మ రుద్ర సనకా వైష్ణవాః క్షితి పావనాః। చత్వారః...॥' శ్రీలక్ష్మీ బ్రహ్మ రుద్ర సనక సంప్రదాయము

లనబడు నాలుగు వైష్ణవ సంప్రదాయములు లోకపావనములై కలియుగమున నుండును అనియు వచించెను. పూర్వోక్తముగ నొక్కొక్కరికి ఒక్కొక సంప్రదాయము తెలుపబడియున్నది. కాని యిందు ప్రఖ్యాతమైన వల్లభుని ప్రస్తావనము గోచరముకాదు, కాని వల్లభుడు ఆ యాచార్యచతుష్టయమున, రుద్రసంప్రదాయమును స్వీకరించి, చాలవరకు విష్ణుస్వామిని అనుసరించి యుండుటచే అత్యధిక ప్రతిభ నతడు ఆర్జించియున్నను – ప్రథమాచార్యుని యీ శాస్త్రము పేరొక్కనియున్నది అట్లయినను, విష్ణుస్వామికంటె వల్లభాచార్యుడే అత్యంత ప్రతీతి సంపాదించి, ప్రథమాచార్యుని మించిన యశస్సు గాంచె ననుటయం దాశ్చర్యము గానము. సంప్రదాయ మొకటియైయున్నను, వల్లభాచార్యుడు విష్ణుస్వామి సిద్ధాంతములనుండి గొన్నింట విభిన్నత్వమునుగూడ జూపెను.

రుద్ర సంప్రదాయ ప్రథమాచార్యుడైన విష్ణుస్వామి, భవిష్యత్పురాణమున కొన్నిస్థానముల బేరొక్కనబడెను (3.97. 61., 3.118 45). Vishnuswami was the promulgator of the 4 th Vaishnava sect, which has Radha-Krishna as its tutelary deity and was a senior contemporary of Jnaneswara [109] రాధాకృష్ణుల నధిష్ఠానదైవములుగ నుంచిన నాలుగవ వైష్ణవశాఖకు విష్ణుస్వామి సంస్థాపకుడై జ్ఞానదేవు నకు జ్యేష్ఠ సమకాలికుడుగా నుండెను అని ఘుర్యే పండితుని వచనము. ఇతడు సన్న్యాసియై, సన్న్యాసులకై యీ రుద్ర సంప్రదాయమును నెలకొల్పినట్లును అతని భావము. కాని

109 Prof. G. S. Ghurye . Indian Sadhus, p. 65

వల్లభుని స్పర్శచే నా సంప్రదాయము గృహస్థుల కాకరమై శుద్ధాద్వైతము, పుష్టిమార్గము నా ప్రఖ్యాతమై రూపాంతరము నొందినది. విష్ణుస్వామి దక్షిణాపథమున పాండ్యదేశ ప్రభువుయొక్క యాస్థానపండితుడైన దేవేశ్వరుని కుమారుడనియు తెలియుచున్నది. [110] అతడు పదమూడవ శతాబ్దము నకు జెందినవా డని R. G. Bhandarker భండార్కరు పండితుని తాత్పర్యము. [110] మహారాష్ట్రమున నధిక ప్రఖ్యాతులైన జ్ఞానదేవ నామదేవులు విష్ణుస్వామికి శిష్యులనియు, వల్లభుని దండ్రి, విష్ణుస్వామి వంశమునకు చెందినవా డనియు గొందరి భావము. [110] వల్లభుని జనకుడు లక్ష్మణభట్టు ఉత్తర దేశమున కరుగుదెంచి యందే స్థిరవాస మేర్పరచుకొనెను.

తన సిద్ధాంత ప్రచారార్థము విష్ణుస్వామి ఒక భాష్యమును 'సర్వజ్ఞసూక్తము' నా నామమున నిర్మించెనట. కాని కాలాంతరమున వల్లభాచార్యునిచే రచితమైన అణు భాష్యమే ప్రఖ్యాతము. విష్ణుస్వామిని గురించి జీవిత విశేషములుగాని యితర ఆధారములుగాని ఎవ్వియు గానరావు. ఈ రుద్రసంప్రదాయము అతి ప్రాచీనమని స్పష్టము. విష్ణుస్వామి నిర్మితము కాదని విజ్ఞుల తాత్పర్యము. ఇతడును అతి ప్రాచీనుడని యందురు. అట్లుకాక క్రీ. త. ఐదవ శతాబ్దమువాడని కొందరు వచింప నీవిషయమును సమగ్రపరిశీలనము గావించిన భండార్కరు పండితుని తాత్పర్యమున విష్ణుస్వామి ఆచార్యుడు క్రీ. త. పదమూడవ శతాబ్దమునకు జెందెను. ఈ సంప్రదాయమున వల్లభాచార్యునికి బూర్వము ఏడువందల ఆచార్య పరం

110. Prof. G. S. Ghurye Indian Sadhus, p. 17

పరచియున్నట్లు గొందరు భావించిరి. అది చారిత్రాత్మకము కాదేమో! విష్ణుస్వామి అతి ప్రతిభావంతుడు, విద్వాంసుడు, కఠిన తపోగరిష్ఠతచే ఆత్మానుభూతి నొందిన మహాత్ముడు. అద్వితీయ బ్రహ్మము సాకారమని యాతని విశ్వాసము. ఉపాసనా విధానమునకు శ్రీకృష్ణుడే ప్రధానము అని యాతని తాత్పర్యము. ఇతడు సన్న్యసించి వైష్ణవమును సన్న్యాస ప్రధానముగ జేసినట్లు తలంపు. కాని దీనిని అనుసరించుచు వల్లభాచార్యుడు గృహస్థ వైష్ణవముగ బరిణమింపజేసె నని తజ్ఞులు భావించెదరు. కాని వల్లభుని వేదాంత సిద్ధాంతము ప్రథమాచార్యుడైన విష్ణుస్వామినే అనుసరించియున్నదని పండితాభిప్రాయము. అందుచే బుష్టిమార్గము నాబడు వల్లభాచార్యుని శుద్ధాద్వైతమున విష్ణుస్వామి భావజాలములు వ్యాప్తమై యున్నవని స్పష్టము. అందుచే వల్లభాచార్యునకు ముఖ్య మార్గదర్శకుడు విష్ణుస్వామి అనియే యెంచనగును.

అయినను బూర్వము వచించినరీతి నతడు కేవలము అనువాదకుడు గాక స్వతంత్రభావజాలములు గలిగి స్వకీయ వ్యక్తిత్వమున నచట నచట సంస్కరించి, ఒక ప్రత్యేక వైష్ణవశాఖానిర్మాతగ వెలుగొందెను. గోవిందలాల్ హరగోవిందపండితాభిప్రాయమున,

The abstract philosophical speculations of Sankara could not naturally make much appeal to the masses, who found sufficient spritual food in the bhakti schools of Ramanuja and others [111] శంకరుని నిగూఢ దార్శనిక విచారణ

111. Prof. Govindalal Hargovind Bhatt The Cultural Heritage of India, Vol. 3, p. 347

ములు సామాన్య ప్రజాసంఘమును నాకర్షింప జాలవయ్యెను. ప్రజాసామాన్యము, రామానుజాది ఆచార్యుల భక్తిమార్గము లలో దగు పారమార్థిక ఆహారమును బొందెను. అందుచే వల్ల భుడే తన అణుభాష్యమున (2.2 26), 'సుబోధిని' అను భాగవత దశమాది స్కంధ టీకయందును (1 1.1) ప్రాసికొనిన చందము, శ్రీకృష్ణ భగవానుని ఆజ్ఞ ననుసరించి, శంకరునిచే విరుద్ధ వ్యాఖ్యానముల నొందిన, ఉపనిష ద్గీతా సూత్రాది శాస్త్ర ములకు సక్రమార్థ వివరణమునకై తా బూనుకొనెను శాస్త్ర ములు పరిశుద్ధాద్వైత సిద్ధాంతము నుపదేశించుచున్నవి కాని, శంకర ప్రతిపాదితమైన మాయ అందులేదని అతని గాఢ విశ్వాసము. అందు నౌపనిషదమైన అద్వైతము మాయా సిద్ధాంత రహితమై, శుద్ధమై యుండుటచే నతడు, శుద్ధాద్వైత మును బోధించెను. అందుచే నతని సిద్ధాంతము 'శుద్ధాద్వైత వాదము' నాబడినది. మరల జగద్రూపమున బ్రహ్మము బరిణ మించినను, బ్రహ్మము అవికృతముగాన, అవికృత పరిణామ వాద' మనియు దీనికి నామాంతరము. అదేవిధముగ, భక్తుడు ముక్తి నొందుటకు భగవద్ధర్మమగు పుష్టి నాబడు అనుగ్రహ మత్యంతావసరము గావున, దీనికి బుష్టిమార్గమనియు బేరు.

వల్లభాచార్యుడు అసాధారణ ప్రజ్ఞాస్వరూపుడై, చిన్న నాటనే విద్యాధికుడై, తార్కికుడై. ఎనిమిది పర్యాయములు దేశవ్యాప్త పర్యటనము గావించి, అసంఖ్యాక రచనముల, వాదోపవాదముల నిర్వహించి, సర్వత్ర అన్య సిద్ధాంతుల నోడించుచు, స్వసిద్ధాంత స్థాపకము గావించియుండెను. అందు

కను/పణ్యముగ నాతని అనుచరకోటియు, నసామాన్య శక్తి ప్రతిభలతో ననేక గ్రంథరచనముల గావించి, భక్తిశ్రద్ధా యుక్తులై నూత్న సిద్ధాంతమును దేశవ్యాప్తము నొనర్చిరి. ఆతని పుత్రద్వయము, పౌత్రసప్తకముగూడ అప్రతిహతోత్సా హమున దీని ప్రచారము గావించిరి. వల్లభకాలమునకే జెందిన ఘూర్జరదేశీయుడైన నరసింహ మెహతా భక్తమణియు, (1415-1481) రాజపుత్రస్థానమునకు జెందిన రాజ్ఞి, కృష్ణభక్తి తన్మయత్వమున నాట్యము సల్పిన భక్త మీరాబాయియు (1504-1550), ఆగ్రా ప్రాంతములకు జెందిన సూరదాసభక్త వరేణ్యుడును వల్లభాచార్యుని ప్రభావ కిరణములు సోకి, కృష్ణ నామామృత మధురాస్వాదన తత్పరులై చరితార్థులైరి.

అందుచే Among the several sects that arose in Mediaval India, none has spread more widely or attracted more popular attention in India and outside than the one connected with the name and teachings of Vallabhacharya [112] భారతావనిలో మధ్యయుగమున దల లెత్తిన అనేక మతశాఖలలో, దేశమునందును ఇతరదేశముల లోను వల్లభాచార్యుని బోధనలతో సంబంధించిన దీనికంటె నెద్దియు నధికతర ఆకర్షణము, ఆదరణమును, వ్యాప్తిని నొంద లేదని నిశ్చయము. సంస్కృతభాషయందు మాత్రముగాక, హిందీ, వ్రజ, గుజరాతీ మొదలగు అనేక దేశభాషలలోగూడ

112. Ramananda to Rama Tirtha, p. 81

రచనముల గావించి, ఉత్తర పశ్చిమ భారతముల ముఖ్యముగ లక్షల భక్తులకు మార్గదర్శిగ నీ శాఖ రూపొందినది. అందుచే వల్లభాచార్యవర్యుని కీర్తి అమోఘము అద్భుతము. నింబార్కనివలె నీతడును శ్రీరాధాకృష్ణుల భక్తుల కున్ముఖము జేసి, సర్వోత్తమస్థితి ముక్తిగాక, దివ్య బృందావన క్షేత్రమున శ్రీకృష్ణ సేవాభాగ్యమున మనుచు, నాతని లీలాక్రీడాదుల నానందించుటయే యని, శ్రీకృష్ణుని జగన్మోహన దివ్య స్వరూపముచే నెల్లర నానందవార్నిధి ముంచిన వల్లభాచార్యుడు వందనీయుడు. ఆతని అద్భుత జీవిత విశేషముల నొకించుక గాంచెదముగాక !

శ్రీ వల్లభాచార్య జీవిత సంగ్రహము

యది శ్రీగోకులాధీశో ధృతః సర్వాత్మనా హృది।
తతః కిమపరం బ్రూహి లౌకికై ర్వైదికై రపి॥
అతః సర్వాత్మనా శశ్వద్ గోకులేశ్వర పాదయోః।
స్మరణం భజనం చాపి న త్యాజ్యమితి మే మతిః॥

శ్రీ గోకులాధీశుడైన కృష్ణుడు, సర్వాత్మగా సర్వ హృదయములలో నున్నచో, లౌకిక వైదిక ధర్మములచే నింకేమి సాధింపవలయునో తెలుపుడు! అందుచే, సర్వాత్మతః ఆ గోకులేశ్వర పాదారవిందముల సంస్మరణము భజనముల నెప్పుడును విస్మరింపజనదు. ఇది నా అభిప్రాయము - అని తన హృదయస్థ శ్రీకృష్ణ చరణసరోజజన్య మధుర సేవాలబ్ధిచే దన్మయుడైన వల్లభాచార్యుని నిశ్చితాభిప్రాయము. ఈ అద్భుత జీవి, తన యానందరుచుల నెల్లర కనుభవవేద్యము గావింప, మధుపముపగిది బర్యటనము గావించి, ఉన్మత్తుని వోలె దేశముల దిరిగి, తన్మయతా మాధుర్యమును సర్వ ప్రాప్తము గావించెను.

అట్లు 'స తరతి స తరతి లోకాన్ తారయతి' అను నారదసూక్తిని యథాతథముగ ననుసరించిన యీ వల్లభా చార్యుడు, ఆంధ్రదేశస్థుడైన లక్ష్మణభట్టుపుత్రుడని స్పష్టము. గోదావరీతీరమున కాంకరవాడ అను గ్రామము ఈతని స్వస్థ లము. లక్ష్మణభట్టు ఇల్లమ్మ యను సాధ్వీమణిని భార్యగా నడసి, ప్రథమసూనునిగ రామకృష్ణుని, ద్వితీయునిగ వల్లభుని

దృతీయునిగ నేశవుని బుత్రులనుగ బడసెను. కొందరి అభిప్రాయమున నీ లక్ష్మణభట్టు విష్ణుస్వామి వంశమువాడని గలదుగాని, విష్ణుస్వామి పాండ్యదేశమునకు జెందినవాడని పూర్వము చూచియున్నారము. అందుచే విష్ణుస్వామికి ఆంధ్రత్వము లోపించుటచే వల్ల భాచార్యుని వంశీయుడన జెల్లదు.

లక్ష్మణభట్టు వెలనాటి శాఖయ బ్రాహ్మణుడు. అతడు గొప్ప విద్వాంసుడునై, ధర్మనిష్ఠాగరిష్ఠుడై ఆచారవంతుడై యుండెను. నేటికిని యీ సంప్రదాయ పీఠాధిపతులు ఉత్తర భారతమున స్థిరవాస మేర్పరచుకొనియున్నను, పుత్ర వివాహములకు గన్యలకై ఆంధ్రదేశమున కేతెంచి, వెలనాటి కుటుంబములనుండి, ఎంచి, గైకొని పోవుచుందురు. కాని చిర కాల మాదేశముల నివసించుటచే వారిలో ఆంధ్రత్వ మావంతయు గోచరింపదు. భాషయేగాక, ఆచార వ్యవహారములు, సర్వము వారిలో నేడు ఔత్తరాదికములుగనే గోచరించును.

కొంతకాలమునకు, లక్ష్మణభట్టునకు తీర్థయాత్రా కాంక్ష యొడమి, కాశి, గయ, ప్రయాగాది క్షేత్రదర్శనార్థమై సతీసమేతముగా వెడలి, సర్వక్షేత్రముల సందర్శించి, పునీతుడై, మహాక్షేత్రమైన వారణాసియందే నివసించి తరించు నుద్దేశ్యమున తీర్థయాత్రానంతరము కాశియందు స్థిరవాస మేర్పరచుకొని సుఖజీవితము గడుపుకొనుచుండెను.

కాని కొంతకాలమునకు ఆతనికేగాక, వారణాసీ పౌరుల ప్రశాంత జీవితమునకు అంతరాయ మేర్పడెను. హైందవ సన్న్యాసులకును, మహమ్మదీయులకును మునపర్థలేర్పడి,

పోగాటములు జరుగుటయు, మీదుమిక్కిలి ఢిల్లీ పాదుషాయైన 'బహాలోలు లోడీ' కాశీనగరముపై దండయాత్రకు బూనుకొనుటయు నేర్పడెను. అందులకు ప్రజాసమూహము వెరచి, నలుదిక్కులకు బలాయనము జేయుచుండిరి అందరితోగలిసి కుటుంబ సమేతుడై లక్ష్మణభట్టుగూడ దక్షిణదేశమునకై బయలుదేరి మధ్యప్రదేశమునగల రాయపురమండల చంపారణ్య ప్రాంతముల కేగుదెంచెను.

ఆ సమయమునకు అతని సతీమణి ఇల్లమ్మ పూర్ణ గర్భిణి. ఎనిమిదిమాసములు నిండి యుండి, విశ్రాంతి గానని ప్రయాణ ప్రయాసచే నామెకు ప్రసవవేదన జూపెట్టెను. తోటి పాంథులతోసహా సాయంకాలమునకు ముందున్న చౌడా నగరమును జేర దలంపు గలిగినను, అవకాశ మభావ మగుటచే నా రాత్రి యా యుగారణ్యమధ్యమున నీ కుటుంబము మాత్రముండవలసి వచ్చెను. అయినను ఎట్టి కష్టమును లేక పరమేశ్వరానుగ్రహ విశేషమున ఇల్లమ్మ సుఖ ప్రసూతి గాంచెను కాని జన్మించిన మగశిశువు అచేతనుని వలె బలనము లేక పుట్టుటచే భార్యాభర్తలు వగచి, ఆ శిశువు మరణించినది అని భావించి ఒకచో వృక్షచ్ఛాయను ఎండు టాకులలో నుంచి, మరుసటిదినము ప్రయాణమును సాగించి చౌడా నగరమును జేరిరి.

కాని యా మరుసటి దినమే కాశీనుండి వార్తలు రాసాగెను. అచట ఏర్పడిన అలజడి తగ్గి పోయి, ప్రజాసమూహము సామాన్యజీవితము గడుపుచున్నదని తెలిసెను. అందులకు సంతోషించి, కొందరు తిరిగి కాశికానగరము జేర ప్రయాణ

మైరి అందు లక్ష్మణభట్టు కుటుంబముకూడ ఒకటి. అందుచే మరల తిరుగు ప్రయాణము పూర్వమార్గమున సాగించుచు, గతరాత్రి చంపారణ్యముల తమచే గుప్తముగా నుంపబడిన శిశువు ఏమయ్యెనో గ్రహింప వీరు అట కేగ నా బిడ్డడు ఏడ్చు చుండుట గాంచి ఎల్ల రానందాశ్చర్యమగ్నులైరి. వెంటనే ఆ శిశువును గరముల నెత్తి, హృదయమున జేర్చి ముద్దిడుకొని, ఆదంపతు లెంతయో ఆనందించి, పరమేశ్వరునకు కృతజ్ఞతా వందనముల నర్పించి, ఆతనికి వల్లభుడని నామకరణ మొన రించిరి.

వల్లభ జననకాలమునుగూర్చి పండితలోకమున అభి ప్రాయ భేదములు గలవు. పండిత రాధాకృష్ణ మహాశయుడు, క్రీ. శ. 1401 అని వ్రాయగ, విక్రమ శక 1535 వ సంవత్సర మున వైశాఖ బహుళ ఏకాదశి ఆదివారమున వల్లభు జనన ముగ, అనగ క్రీ.శ. 1459వ సంవత్సరముగ కొందరు భావించిరి. అట్లుగాక, క్రీ. శ. 1479 వ సంవత్సర మనియు గొందరు తెలుప, క్రీ. శ. 1481 వ సంవత్సరమనియు కొందరు తలంచిరి. మరియు, గొందరు, వల్లభుని జననకాలము క్రీ. శ. 1535 వ సంవత్స రము వైశాఖశుద్ధ ఏకాదశి ఆదివారమనియు వచించిరి.

పునః కాశికాపురీ వాస మేర్పరచుకొనిన లక్ష్మణ భట్టు తనయుని విద్యాబుద్ధుల అభివృద్ధికై ఆరవయేటనే అతి రాభ్యాసముగావించి, నారాయణభట్టు నా విద్వాంసు వద్దకు బంపెను. అమానుష మేధాశక్తి యుక్తుడుగాన వల్లభుడు, ఆచార్యునివద్ద చతుర్వేదములను, షట్శాస్త్రములను, అష్టాదశ పురాణములను, వేదాంగములను అచిరకాలమున నధ్యయనము

గావించి, నాటి సర్వశాస్త్రములు బఠించి సర్వవిద్యావిభూషిత ప్రజ్ఞా వైభవ ప్రకాశములతో విరాజిల్లెను వల్లభుడు పదియవ వత్సర ప్రాయమునసే అపార విద్యా వైభవము నార్జించుట అసాధారణము, అమానుషము అంచుచేతనేయై యుండ నోపు కాలాంతరమున నితని అనుచరులు ఇతని "నగ్ని దేవుని అవతారముగ విశ్వసించి అర్చింపసాగిరి. కేవలము ప్రథమాచార్యుడైన నారాయణపండితునిమాత్రమే ఆశ్రయించి యుండక ఏ యే ఆచార్యులదగ్గర నేయే విద్యలు గలవో వాని నెల్ల నాశ్రయించి, గడించి, మధుపమురీతి విద్యామధువును సేకరించి, తా నానందించి, యెల్లరకు పంచియిచ్చెను. మధ్వ సాంప్రదాయిక గ్రంథముల బూర్ణముగ పఠించెను.

చిరుప్రాయమునందు కాశికాపురీ విద్వన్మండలి సభలలో బాల్యానుచు, ననేకుల దన అద్భుత మేధాసంపత్తిచే నిరుత్తరులనుగ వల్లభుడు గావించుచుండెను. అందుచే బిన్న యయినను అతడు సభాగౌరవముల బెద్దలతో బాటు బొందుచు, ననేకులకు ఆనందోత్సాహముల గలిగించెచివాడు.

ఇంతలో వల్లభుడు తన పదునొకండవయేట పితృ వియోగమును బొందెను. అంత, దల్లిని దక్షిణదేశమున స్వస్థానమునకు బంపి, వల్లభుడు తన సిద్ధాంతప్రచారము గావించు నిచ్ఛతో దేశపర్యటనమునకు గడంగెను. అఖిల సిద్ధాంతముల గూలంకషముగ బఠించినను, మధ్వ యతీంద్ర శాస్త్రముల ప్రత్యేకముగ విచారించి, పూర్వాచార్యుడైన విష్ణుస్వామి భావములగూడ అధికతర శ్రద్ధతో నవగాహన మొనరించి, స్వసిద్ధాంతమున కనుకూలవిషయముల బహుళ

ముగనందుండి స్వీకరించి, ప్రత్యేకముగ శుద్ధాద్వైత వాదము నాపేర స్వసిద్ధాంతము నొండు రూపొందించి, దేశముల నా అద్భుత వృష్టిని వల్లభుడు వెదజల్లెను.

పితృతర్పణాది నిర్వహణమునకై అతడు పితృమరణ వత్సరమున జగదీశపుర యాత్ర గావించి, ఆసమయమున నందు జేరి, సభల విద్వాన్వాసంగముల జరుపుచున్న అద్వైత విశిష్టాద్వైత పండితులతో జర్చించి. విశిష్టాద్వైత వాదముల సమర్థించుచు,అద్వైతమాయావాదమును ఖండించుచు నుపన్యసించి, పండితలోకముచే గౌరవమును వల్లభుడు పొందెను. ఇట్టి గౌరవాదరణములు ఎల్లెడల నాతనికి జరుగుచుండుటచే, నాతని ప్రోత్సాహము సహస్రాధికమై, దేశము నల్లడల బర్యటించి, తన 'పుష్టిమార్గము' ను ప్రబసరింపజేయ వల్లభుడు సంకల్పించెను.

అందులకై ప్రథమతః నాతడు, తన పండ్రెండవ వత్సర ప్రాయమున నుజ్జయినీనగరమున కరిగెను. అచట నసేకుల శుద్ధాద్వైతమున జేర్చి, దక్షిణదేశమునకై బయలుదేరి, మార్గమధ్యమున నొక శ్రీమంతుని పుత్రుడు దామోదరుడను వాని వల్లభుడు మంత్రంతరుని గావించి శిష్యునిగ నొనరించెను. పర్యటన కాలములగూడ నీ యాచార్యుడు అతిశ్రద్ధాళుడై, అందందు గల వివిధ సిద్ధాంతముల గ్రహించుచుండెను ఈవిధముగ దిరుగుచు, వల్లభుడు తన మాతామహులుండు విద్యానగరమునకు జేరుకొనెను.

విద్యానగరము సార్థక నామధేయమై వివిధమత పండిత వర్యులచే నలంకృతమైన పండితప్రభువు కృష్ణదేవరాయల

పాలన పోషణముల నలరారుచుండెను. వల్లభుని రాక నెరింగి, ఆ రాజచంద్రుడు సభ నేర్పాటు గావింప, నందు వివిధసిద్ధాంతుల, వాదోపవాదములతో వేదవేదాంగ ప్రమాణసంచయధ్వనులతో సభ మారుమ్రోగెను వల్లభుడు తన అసాధారణ ప్రజ్ఞచే వివిధసిద్ధాంతముల ఖండనము గావించి, ముఖ్యముగ శంకర మాయావాద నిరాసము నమోఘముగ నొనరించుట గాంచి, సభాధ్యక్షుడైన కృష్ణదేవరాయ విద్వన్మణి, సంతృప్తచిత్తుడై, వల్లభుని, అనేక విధముల సన్మానములచే బహూకరణములచే విభూషితుని గావించి, గౌరవించెను. నాటికి వల్లభాచార్యుని వయస్సు పదునాలుగు వత్సరములు మాత్రమే యగుట ఆశ్చర్యకరముగదా !

ఇట్లు, సర్వసమర్థుడై, వివిధ గౌరవముల నందుకొనిన వల్లభుని గాంచి, పెన్నిధి దొరికినట్లు విశ్వసించి, విద్యానగర వైష్ణవసంఘము వైష్ణవపీరమునకు ఆచార్యునిగ నెన్నుకొని, 'ఆచార్య' అనియు, 'ఆచార్య చక్రచూడామణి జగద్గురు శ్రీమదాచార్య మహాప్రభువు' అనియు, బిరుదముచే సత్కరించిరి. నాటినుండి వల్లభుడు వల్లభాచార్యుడై ప్రశస్తి గాంచెను. నాటనుండి అతని ప్రతీతి దిగంతముల ప్రబసరించెను. రాజగౌరవము బొందుటయు, పీఠాధిపతి యగుటయు వల్లభుని కలంకారములుగ వెలుగొందెను

అంత వల్లభాచార్యుడు ఉత్తరదేశమునకై వెడలి, గోకుల ప్రజప్రాంతముల బర్యటించి, గోకులమందు భాగవత సప్తాహమును నిర్వహించి, శిష్యులకు మంత్రోపదేశము నాటనుండి ప్రసాదింప ప్రారంభించెను. అంత మధుర, చూనార్

మొదలగు ప్రదేశముల ప్రచారము సాగించి, మహారాష్ట్ర రాజస్థానముల శుద్ధాద్వైతవాదము నెలకొల్పి, కాశికానగరమును చేరెను. ఈ ప్రథమయాత్ర యంతయు సుమారు పది సంవత్సరములు సాగెనని యందురు.

వారణాసీ నగరమున గొంతకాలము బోధన సాధనలలో మునిగియుండి, తృప్తిగాంచక, మరల దిగ్విజయ యాత్రకై వల్లభుడు బయలుదేరెను. హిమనగప్రాంతములు గుమ్మరుచు, హరిద్వార, హృషీకేశములమాత్రముగాక కేదార బదరికాశ్రమములగూడ దర్శించి, సుమారు తొమ్మిది వత్సరములకు బృందావన క్షేత్రమును జేరి, అందు వల్లభాచార్యుడు వాసం బుండెను. ఈ ద్వితీయ యాత్రా సందర్భమున వల్లభాచార్యుడు, పండరి విరలనాథుని దర్శించు సమయమున వివాహవాంఛ గలిగెను. అందుచే తన ఇరువదిమూడవ ఏట కాశీపుర మునగల సజాతీయ బ్రాహ్మణకుటుంబమునకు జెందిన మహాలక్ష్మి యను కన్యకను బరిణయము జేసికొని వల్లభాచార్యుడు అందు నివసించు చుండెను. ఆమెకు క్రీ త. 1511 వ సంవత్సరమున గోపీనాథుడును, క్రీ త. 1516 వ వత్సరమున విరలనాథుడును జనించిరి.

తృతీయ పర్యాయము వల్లభుడు యాత్రకై బయలుదేరి గోవర్ధనగిరికి గుదేర నచట భూగర్భమున శ్రీనాథస్వామిమూర్తి గలదని గ్రహించి, త్రవ్వించి, ఉద్ధరించి, అంబాలా పురవాసి 'పూర్ణమల్లుత్రి' ధనసహాయమున నొక మందిరమును నిర్మించి, అందు వల్లభాచార్యుడు ఆ శ్రీనాథ విగ్రహప్రతిష్ఠగావించెను.

ఈ ప్రతిష్ఠమూలమున వల్లభాచార్యుని ప్రతీతి, శక్తులు దేశములు వ్యాపించి, అనుచరకోటి అధికమయ్యెను.

అంతట వల్లభాచార్యుడు తన కాలమును గాశి, బృందావనములలో గడుపుచు, నందుగల మాయావాదుల నోడించి, తన భావజాలముల గ్రంథస్థ మొనరింప బూనుకొనెను. ప్రయాగ క్షేత్రమున, యమునానదీ తటమున, అడైలు గ్రామమున వల్లభాచార్యుడు స్థిరవాసర మేర్పరచుకొనెను. అయినను మత ప్రచారమునకై అందందు నరుగుచు, బరసిద్ధాంతుల నోడించుచు, అత్యధిక ప్రఖ్యాతిని వల్లభాచార్యుడు ఆర్జించెను. బ్రాహ్మణాది వర్ణములు, స్త్రీలు, అధికముగ నితని శిష్యులై, ముఖ్యశిష్యులు ఎనుబది నలుగు రుండ,సామాన్యానుచరులు ఒక లక్ష ఎనుబదినాలుగు సహస్రములుగ నుండెనని తెలిసెడిని.

వల్లభాచార్య సంప్రదాయమునకు జెందిన పీఠములు ఎనుబదినాలుగు గలవు. అందు ఇరువదిరెండు ప్రజాప్రాంతముల గలవు. వల్లభాచార్యుని మరణానంతరము పీఠాధిపత్యము నకై పుత్రులిరువురు కయ్యములాడి, నాటి ప్రభువునకు విషయము నివేదింప, జ్యేష్ఠుడగు గోపీనాథునకు పీఠాధిపత్యము స్థిరపడెను. కాని అతడు అకాలమరణమునకు బాల్పడుటచే, ద్వితీయుడైన విఠలనాథుడే పీఠము నలంకరించెను. సుతులిర్వురుగూడ మహా ప్రజ్ఞావిశేషములుగల విద్వాంసులు. కాన విఠలనాథుడు పీఠాధిపతియయిన పిమ్మట, అతని అఖండ ప్రచారముచే 'పుష్టిమార్గము' అధికతర వ్యాప్తిని, ప్రబలస్థిని బొంది, లక్షాధిక అవలంబకుల బొందెను. ఇతడు 1576 వ

సంవత్సరమున గాలగతుడయ్యెను. అతని ఏడ్గురు పుత్రులలో చతుర్థ కుమారుడు గోకులనాథుడు సుప్రశస్తుడై, బహు గ్రంథ రచయితయై 'మహారాజు' అను బిరుదమును గడించిన కీర్తి మంతుడై, గోస్వామి అనియు నాబడుచు, దేశవ్యాప్త యశస్సును గాంచెను.

అనుచరుల విషయము అట్లుండ, వల్లభాచార్యుడు బహు విస్తారవిద్యా పారంగతుడు మాత్రముగాక, అకుంఠిత వాద చాతుర్య శీలుడనియు విదితము. అంతియగాక, అతడు బహుళ గ్రంథకర్త, మహాకవియు అని స్పష్టము. ఈ గ్రంథ ముల నాతడు దేశపర్యటనా కాలముల, బృందావన వారణాసీ నివాస సమయముల నిర్మించెను. ఈ విధముగ వల్లభా చార్యునిచే రచింపబడిన గ్రంథములు ఎనుబదినాలుగు అని తెలియుచున్నది. ముప్పదియయిదు మాత్రమని కొందరందురు. అందు ముప్పదిమూతము సుప్రఖ్యాతములు. అవి (1) అణు భాష్యము (2) సుబోధిని (3) పూర్వమీమాంసా భాష్యము (4) తత్త్వదీప నిబంధము (5) పురుషోత్తమ సహస్రనామము (6) దశమస్కంధ క్రమణిక (7) యమునాష్టకము (8) సిద్ధాంత రహస్యము (9) నవరత్నములు (10) పుష్టిప్రవాహ మర్యాద (11) అంతఃకరణ ప్రబోధము (12) భక్తి వర్ధిని (13) నిరోధ లక్షణము (14) సన్న్యాస నిర్ణయము (15) కృష్ణాశ్రయము (16) సేవా ఫలము (17) చుతుఃశ్లోకి (18) సిద్ధాంత ముక్తా వళి (19) బాల బోధ (20) వివేకధైర్యాశ్రయములు (21) జల భేదము (22) పంచ పద్యము (23) ప్రతావలంబనము (24) త్రివిధ నామావళి (25) ప్రేమామృతము (26) శిక్షా

శ్లోకము (27) న్యాయాధీవము (28) సేవాఫల వివరణము (29) మధురాష్టకము (30) పరివృఢాష్టకము మొదలైనవి. ఇందు అణుభాష్యము వేదాంత సూత్రములకు భాష్యము, సుబోధిని భాగవత శాస్త్రమునకు ప్రథమ నాలుగు స్కంధములకు, దశమైకాదశ స్కంధములకు వ్యాఖ్యానము. ఇవి చాల ప్రఛానములు

సంస్కృత భాషాపాండిత్యము గలవాడైనను, వల్లభాచార్యుడు, దేశభాషలగూడ నుపయోగించుచు, ముఖ్యముగ, ప్రజదేశమున ప్రజభాషనే వాడుచు, ప్రజాబాహుళ్య హృదయముల జొచ్చెను. శ్రీకృష్ణుడు తన లీలావిభూతిని ప్రబర్శించిన దేశమునకు జెందినదగుటచే దీని బురుషోత్తమ భాషయనియు నందురు. వల్లభుని శిష్యులుగూడ నీభాషనే తమ వచన రచనములకు ఉపయోగించిరి ఆ నిధముగ నీ సంప్రదాయము ప్రజాప్రీతికారకమై వ్యాప్తిగాంచెను.

వల్లభాచార్యుడు తన చరమ జీవితమును వారణాసీ నగరమునందు గడుప బూనుకొనెను. అచట కరుదెంచి, గృహస్థాశ్రమమును విసర్జించి, తురీయాశ్రమ స్వీకారమునుగూడ వల్లభుడు గావించి పూర్ణానంద స్వామియై, అంత నలువది దినములు తపోనిష్ఠలోనుండి, తన ఏబది రెండవయేట క్రీ. శ. 1531 వ సంవత్సరమున, గంగాజలముల కాలధర్మము నొందెను. స్నానార్థము గంగకరిగి, గంగాజలముల మునింగి, పవిత్ర గంగాప్రవంతినుండి యుత్తీర్ణుడు కాకపోయెను. ఈ మరణము అతి ఆశ్చర్యకరము. శరీరత్యాగము తా గావింప

బోవుచున్నటులనైన ఎవరికిగూడ దెలియజేయక వల్ల భా చార్యుడు, సంకుచిత శరీరత్యాగము జేసి, శాశ్వత బృందా వన కృష్ణ సాన్నిధ్యవాస యోకాంక్షచే నందరిగి పోయెను. కాశీనగరమున గల హనుమాఘట్టము, ఆచార్య దేహమును గంగ లయము గావించి, ఖ్యాతినార్జించి, అందు ఆ యాచార్య వర్యుని ఆలయము నొండు నిర్మించుకొని చిరస్మరణీయ మయ్యెను.

కాని తన కాల మాసన్నమైనదని యాచార్యునకు దెలిసియే యుండును. అందుచేత నాదినము గంగాతీరమున నిలువబడి, వల్ల భాచార్య మహా ప్రభువు తన సుతులకు, దేశ వ్యాప్త శిష్యకోటికి, ఒక మహోత్కృష్ట సందేశము నొసం గెను. ఈ సందేశమును సువర్ణాక్షరముల హృదయముల లిఖించి, భక్తు లుంచుకొనవలెనని రోమా చౌధురి విశ్వాసము. ఈ సందేశ మెయ్యది ?

'భక్తులారా, ప్రియతములారా, శక్తిసామర్థ్యములతో సర్వదా శ్రీకృష్ణ మహాప్రభు సేవ గావింపుడు శ్రీకృష్ణుని మానవగురు సామాన్యుడని యెంచకుడు. మీరు ఆతనివారైన వెంట, ఆతడు మీ సర్వభారముల వహించును. కాని, ఎవ్వి ధముగనైన మీరు ఆ ప్రభువును మరచి ప్రాపంచిక విషయ ముల మునిగెదరా, మీరు పతితులగుదురు.'

శుద్ధాద్వైత వాదము

ఆస న్సిద్ధాంత కర్తార శ్చత్వారో వైష్ణవా ద్విజాః ।
యైరయం పృథివీ మధ్యే భక్తిమార్గో దృఢీకృతః ॥
విష్ణుస్వామి ప్రథమో నింబాదిత్యో ద్వితీయకః ।
మధ్వాచార్య స్తృతీయస్తు తుర్యో రామానుజః స్మృతః ॥

భూతలమున భక్తిమార్గమును దృఢీకరణము గావించిన సిద్ధాంతకర్తలు నల్వురు వైష్ణవ బ్రాహ్మణులు గలరు. అందు విష్ణుస్వామి ప్రథముడు, ద్వితీయుడు నింబార్కుడు, మధ్వాచార్యుడు తృతీయుడై యుండ నాల్గవవాడు రామానుజుడు ఆని పద్మ, విభవ్యత్పురాణ వచనములు.

అందు విష్ణుస్వామియొక్క రుద్ర సంప్రదాయమును వల్లభాచార్యుడు స్వీకరించెను ఈ సిద్ధాంతము, శ్రీ మహా విష్ణువునకు పరమ భక్తుడైన పరమశివుడే ఉపదేశించి యుండుటచే రుద్రసంప్రదాయ మని ప్రతీతి. శ్రీగురుస్వామినుండి వాల ఖిల్యాది ఋషిపుంగవులు స్వీకరింప బరంపరా న్యాయముగ విష్ణుస్వామి కది సంప్రాప్తించెను అద్దాని గ్రహించి, తన వ్యక్తిత్వము నందు జొన్పి, ప్రజాసమూహమున కందుబాటుగ విష్ణుస్వామి గావించుటచే నీ యాచార్యుడు పూర్వాచార్యుల కంటె బ్రథానుడై, అతని నామమున నీ సంప్రదాయము ప్రసిద్ధ మయ్యెను. ఇతడు బ్రహ్మసూత్ర, గీతా, భాగవతములకు భాష్యముల రచించెనటగాని ఆగ్రంథములు నేడు అలభ్యములు.

ఈతని సిద్ధాంతము చాలవరకు వల్లభుని శుద్ధాద్వైతమే అని భండార్కరు పండితుని తాత్పర్యము. Vallabha's Vedantic theory is the same as that of an earlier author of the name of Vishnuswami [113] వల్లభుని వేదాంత సిద్ధాంతము పూర్వరచయితయైన విష్ణుస్వామి సిద్ధాంతసమము అని అతడు వ్రాసెను.

సగుణ బ్రహ్మము

వల్లభాచార్యుడు, సాకారబ్రహ్మ సిద్ధాంతము నొండు చిత్రించి, శంకర రామానుజులనుండి ప్రత్యేకత జూపించును. శుద్ధాద్వైత మనగ పరిశుద్ధమైన అద్వైతమని అతని భావము. శంకరుని కేవలాద్వైత సిద్ధాంతమున బ్రహ్మము సర్వ అనుకూల లక్షణములు లేక, సర్వదూరుడై, అగోచరుడై యొప్పును. కాని వల్లభాద్వైత బ్రహ్మము సగుణుడై వెలయును శంకరునిచే బ్రతిపాదింపబడిన మాయా ప్రాబల్యమున నీ సృష్టికార్యము జరుగుచున్నది. అదియే సర్వకారణము, కాని దానికి బ్రహ్మభిన్న సత్తా అభావమగుటచే బ్రహ్మమే నిమిత్తోపాదానకారణము అని అద్వైత శాస్త్ర ప్రవచనము కాని వల్లభుని దృష్టికి యీ మాయా స్థానము బ్రహ్మమునకు గళంకహేతువై అతని నశుద్ధపరచునని విశ్వాసము. అందుచే నీ మాయాశక్తిని అతడు సర్వవిధ తర్కములచే నిరాస మొనరించి, మాయారహిత బ్రహ్మమును బ్రతిపాదించి, శుద్ధాద్వైతమును నెలకొల్పెను. మాయాసహకారము నపేక్షింపకయే బ్రహ్మము సృష్టికార్య

113. Bhandarkar.

మును నిర్వహించునని అతని మతము. కావున శుద్ధాద్వైత వాదమున బ్రహ్మముతో జగత్తుకూడ సద్రూపమగుచున్నది. జీవ జగత్తులు బ్రహ్మస్వరూపమే అగుచున్నవి. మిథ్యా జగత్తు అనియు, జీవుడు మిథ్య యనియు ననుట సిద్ధాంత భంగముగ నతడు భావించును. మాయ బ్రహ్మముయొక్క అవినాభావ రూపశక్తియై, అగ్ని తేజములవలె, అనన్యత్వ మున నుండును. అందుచే నది బ్రహ్మను నెపుడుగూడ నావరించి, మిథ్యాసృష్టికి కారణము కానేరదు.

బ్రహ్మము, ప్రకృతి గుణరహితుడు గాన నిర్గుణుడగు గాని సర్వగుణశూన్యుడని తాత్పర్యము కాదు. అతడు సచ్చి దానంద లక్షణోపేతుడు. అందుచే సగుణుడనియే నిశ్చయము. ఆ విధముగ సగుణ నిర్గుణముల సమరస సమన్వయ స్వరూ పమే బ్రహ్మము. సగుణమును ద్యజించి, నిర్గుణమును గ్రహింపరాదు. అటులే నిర్గుణమును వర్జించి సగుణమును మాత్రము స్వీకరింప జనదు. బ్రహ్మ మద్వితీయుడే యగును.

జీవుడు

ఈ బ్రహ్మమునుండి ద్వివిధరూప సృష్టి ఉద్భవము. చేతనాత్మకము జడాత్మకము నాబడును. అనగ జీవ జగత్తుల సృష్టి యగును. అక్షరమైన బ్రహ్మము, భౌతికముగ విశ్వరూపము దాల్చుచుండ, చిదంశము జీవరూపమును బొందును. సచ్చి దానందరూపుడైన అక్షరుడే యీద్వివిధ సృష్టి యయ్యెను. అగ్నిజ్వాలనుండి మిణుగురు లుద్భవించినట్లు, సముద్రమున దరంగములు పుట్టుచందునట్లు అక్షరునుండియే జీవులు జనిత

ములు. అగ్ని విస్ఫులింగములకు తత్వతః అభేదమున్నట్లు బ్రహ్మ జీవులకు అభేదము గలదు. అందుచేత బ్రహ్మమువలె జీవుడు గూడ సత్ పదార్థమే యగుచున్నాడు. కాని జీవుడు బ్రహ్మము మాత్రము కాజాలడు. ఆతడు బ్రహ్మాంశము, సేవకుడు గూడ అగును. జీవుడు అణురూపమున వెలుగొందును. అందు చేతనే జీవునిగూర్చి బ్రహ్మసూత్రములు విచారించునుగాన దానికి భాష్యమును రచించి, అణు భాష్యమని వల్లభాచార్యుడు నామమొసంగియుండుట గమనార్హము బ్రహ్మ మీ విధముగ జీవ ప్రపంచరూపము నొందుటకు మాయయను మూడవ తత్వము అనావశ్యకమగుటచే వల్లభాచార్యుడు మాయారహిత బ్రహ్మమును సమర్థించి, మాయారహిత అద్వైత సిద్ధాంతమును బ్రతిపాదించి, శుద్ధాద్వైతమును నెలకొల్పెనని సంప్రదాయకుల విశ్వాసము. అట్టి అక్షర పరబ్రహ్మ స్వరూపమే శ్రీకృష్ణపరమాత్మ యని సిద్ధాంతము. ఆతని కరచరణాదిక శరీరము అప్రాకృత దివ్యతత్వ నిర్మితము. అతడు సచ్చిదానంద విగ్రహుడు. అతడే పురుషోత్తముడు

శ్రీకృష్ణభగవానుని శుద్ధ సత్త్వాంశము విష్ణురూపమును ధరించి, సర్వపాలన పోషణకార్యమును నిర్వహించును. అటులే ఆతని రజోతమోంశములు చతుర్ముఖబ్రహ్మ శివరూపముల దాల్చి, సృష్టి సంహారకార్యముల నొనరించుననియు బుష్టి మార్గ వాక్యము. జ్ఞాన క్రియా శక్తుల అభివ్యక్తస్వరూపమే శ్రీకృష్ణభగవానుడు. సృష్టిని తన సంకల్పశక్తిచే సృజించి, తానే భోక్త భోగ్యములై, పరమాత్మ రాణించును. భక్త పరాధీన స్వభావుడు కావుటచే, నా పరమాత్మయే భక్త

వాంఛల ననుసరించి అనేక స్వరూపముల నవతారముల దాల్చి, భక్తుల దరింపజేయుచుండును. కర్మసంబంధమున నా బ్రహ్మము యజ్ఞరూపుడై, యజ్ఞయాగాదిక కర్మల నంది కొనును. జ్ఞానసంబంధమున బ్రహ్మము నాబరగి, జ్ఞాన గమ్యముగ నలరారును కృష్ణపరమాత్మరూపమున గీతా భాగవతానుసార భక్తికి గేంద్రస్థానమై, సర్వాకర్షణీయ మూర్తియై భక్తుల దనియింపజేయును.

జీవులలో సచ్చిదానంద లక్షణములలో నానంద విశేషము మరుగుబడ, జడరూప సృష్టిలో చిదంశముగూడ లోపించును. ఆ పరమాత్మయే సచ్చిదానంద లక్షణ పరిపూర్ణుడు. బ్రహ్మము తన ఆవిర్భావ తిరోభావ స్వభావముచే, నీ చేతన అచేతనాత్మక సృష్టియంతయు నగుచుండును. బ్రహ్మమున, అగ్నినుండి విస్ఫులింగములరీతి జీవు లుద్భవించి, అణు పరిమాణమున వెలసి, ఆనందరహితులై యొప్పారుదురు అని తాత్పర్యము.

జీవులు, శుద్ధ బద్ధ ముక్త రీతి త్రివిధము. శుద్ధజీవులు, అవిద్యావరణమును బొందక, ఐశ్వర్యాదిక శక్తియుక్తులై యుందురు. బద్ధులు సంసారులై, జనన మరణ పరంపరల నిరికి, స్థూల సూక్ష్మ శరీరధారులై, సుఖదుఃఖాదుల మునిగి తేలుచుందురు. అవిద్యా నాశనమున సంసార బంధముల ద్రెంచి, విముక్తి నొందినవారు ముక్తులు. ముక్తులు పూర్వ ఆనందాది లక్షణముల గడించి, భగవంతునితో ఏకత్వము నొందుదురు. బద్ధుడు శరీరేంద్రియాదుల నాత్మగ భావించి, సంసార పాశముల దగులొని బాధ నొందుచుండును. ఈ బద్ధుడు సర్వ

తాత్కాలికత్వ జ్ఞానమును గడించి, సాంసారిక సుఖదుఃఖాదుల నశ్వరత్వముల గ్రహించి, భగవంతునిపై ప్రేమ నభివృద్ధిగావించి, ధ్యానాదులచే ముక్తుడగును.

జగత్తు

జగత్తుగూడ బ్రహ్మాత్మకమే అయినను, జడమై, పూర్వోక్తము రీతి బ్రహ్మముయొక్క సచ్చిదానంద లక్షణములలో చిదానందముల గోల్పోయి శుద్ధ సత్త్వాంశమున ననగా సదంశమున బ్రహ్మముయొక్క ఆవిర్భావ తిరోభావ విశేషములచే సృష్టి లయముల బొందుచుండును. అనగా బ్రహ్మము ఆవిర్భావరూపమున విశ్వరూపుడైయుండి, తిరోభావరూపమున అదృశ్యుడై అవ్యక్తముగ నుండునని విదితము. అందుచేత నీ విశ్వము బ్రహ్మమువలె సత్స్వరూపము అని నిశ్చయము. లయకాలమున నది నశింపక, రూపాంతర స్థితి నుండుటచే అభావమని నిశ్చయింపదగదు. నశ్వరమన రూపాంతరత్వము అని స్పష్టము. బ్రహ్మముయొక్క శక్తిచే నది పై విధముగ అవస్థాభేదమును బొందుచుండును గాని నశింపదు. అందుచే నది భ్రాంతి ఎట్లగును? కానేరదని నిశ్చయము. అట్లే అది బ్రహ్మమునకు భిన్న మెట్లగును? కానేరదు. అది బ్రహ్మపదార్థమే. ఆ బ్రహ్మము తన తత్త్వమున కెట్టి లోపము రానీయని విధాన, జీవ జగత్తుల రూపమును సంకల్పించి, దానే యగును. అనంత శక్తియుక్తునకు అసాధ్యమెద్ది యుండును? అందుచే నతడే జగదుపాదాన నిమిత్తకారణములు అని శుద్ధాద్వైతవాదము. అతడు కర్తయు విశ్వరూపు

డునై యలరారును. మాయ భ్రాంతి కాక, బ్రహ్మము యొక్క శక్తియై, ఆతని ఆవిర్భావ తిరోభావ కార్యముల జేయించును. అందుచే మాయ అవిద్యారూపము కానేరదు.

జగదీశ్వర విభేదదృష్టియే అజ్ఞానము. దీనిచే జీవుడు ప్రపంచ బద్ధుడై, నానా యాతనలకు లోనయి దుఃఖితుడగును. దీనినుండి కడతేరుటకు భగవదనుగ్రహము నాబడు పుష్టిగాక నన్యమార్గము అభావము. జ్ఞానముగూడ నుపయుక్తమైనను భక్తియే ప్రధానము, ముఖ్యము. భగవంతునియందు సంపూర్ణ భక్తి గలిగినచో నాతని అనుగ్రహము సంప్రాప్తించి, సర్వ పాపపరిహారము జీవునికగును భక్తి సఫలత్వము పుష్టి ననుసరించి గ్రాహ్యము ఫలితములు లౌకిక అలౌకికములుగ ద్వివిధము. లోకమున ధర్మార్థ కామమోక్షములు నా పురుషార్థముల నా పుష్టియే యొసంగును. కాని మహాపుష్టి జీవునికి సర్వ ఆటంకముల నివారించి, పరమాత్మప్రాప్తిని గలిగించును.

పుష్టి స్వరూపము

పుష్టిచే భక్తియు నినుమడించును. దానిని పుష్టి భక్తి యందురు. దీనిలో ఐహిక వాంఛలు సమసి, పరమాత్మను భూతియే ప్రధానముగ నుండును. ఈ పుష్టిభక్తి (1) ప్రవాహ పుష్టిభక్తి (2) మర్యాద పుష్టిభక్తి (3) పుష్టి పుష్టిభక్తి (4) శుద్ధ పుష్టిభక్తియని చతుర్విధము. ప్రవాహ పుష్టి భక్తిలో సాధకుడు ప్రపంచ ప్రవాహమున బయనించుచు, భగవదనుగ్రహప్రాప్తికై భక్తి ననుసరించును. ద్వితీయమైన మర్యాద పుష్టిభక్తిలో, సాధకుడు ప్రపంచవాసనల నిరసించి, శ్రవణ

మనన కీర్తనముల సాగించుచు భగవత్ప్రాప్తికై యన్వే షించుచుండును. పుష్టి పుష్టిభక్తిలో సాధకుడు పుష్టిని గాంత బొంది. భగవంతుని లీలల గ్రహించి, తత్త్వజ్ఞానమున భగ వంతునికి సన్నిహితుడుగ నొప్పారుటకు, అధికతర పుష్టికై యత్నించుచుండును. శుద్ధ పుష్టిభక్తిలో, సాధకుడు భక్తి కొరకై భగవత్సంకీర్తనాదుల మునుగుచు నుండును ఈ భక్తి కేవలము ఈశ్వరానుగ్రహప్రాప్తముగాని, కృషి ఫలి తముకాదని పుష్టిమార్గ సిద్ధాంతము.

ఈ స్థితుల నార్జింప ప్రేమాసక్తులు పరిపక్వమై, భక్తి, వ్యసనరూపము దాల్చవలెను. ఈ వ్యసనము పరమానంద స్థితిని లభింపజేయును. ఈ స్థితిని జేరిన భక్తులు ప్రపంచవాస నల ద్రోసిపుచ్చుటయేగాక, సాలోక్య సామీప్య సారూప్య సాయుజ్యములు నాబడు చతుర్విధ ముక్తులనుగూడ నిరసించి, శ్రీహరి సేవాలాలసత్వమునే అపేక్షించెదరు పాంచరాత్ర సిద్ధాంతముగూడ నదే స్థితిని బోధించునుగదా! ఈ వ్యసన రూపభక్తిచే, సాధకునకు శ్రీహరి సర్వత్ర గోచరించును. అందుచే సర్వము ప్రేమపాత్రముగ బరిణమించును. కాన అంతఃబహిష్ప్రపంచము అంతయు నా భగవన్మయముగ గోచరించును

దీని ఫలితముగ భక్తుడు శ్రీకృష్ణ లీలా విభూతిని దర్శించి, అందు బాల్లోను మహాభాగ్యము వీర్పడును. ఆ లీలా రంగమున బహు పక్షి వృక్షాది రూపముల ధరించి, భక్తులు ఆనందించెదరు, పురుషోత్తమ సాన్నిధ్యమున మహదానందము ననుభవించెదరు ఆ భక్తులు భౌతికమైన బృందావననునగాక,

నీ ముక్తులు దివ్యమైన బృందావనమున పర బ్రహ్మమైన శ్రీకృష్ణ పరమాత్మతో నిత్యలీలాదుల మునిగి, ఆనంద సాగర మున విహరించుచుందురు. మర్యాదభక్తులు సాయుజ్యము క్తిని బొంద, పుష్టిభక్తులు దాని నిరసించి, శ్రీహరి లీలా తరంగ ముల దేలియాడుచు ఆనందమున తన్మయు లగుచుందురు.

వల్లభాచార్యుడు విష్ణుస్వామినుండి తా త్విక విషయ గ్రహణము గావించియున్నను యీ పుష్టివిధానమును దన యాంతరంగిక ప్రబోధవలన జనింపజేసి, పెంపొందించి సిద్ధాం తీకరించెను పాంచరాత్ర వైఖానసాదికములు, యితర వైష్ణవ సంప్రదాయములకు ప్రధానాను మేయములై తనరార, విష్ణుస్వామి ఆత్మనివేదనా భక్తిని ప్రబోధించెను. అద్దానిని వల్లభుడు స్వీకరించి, భగవదనుగ్రహ ప్రాధాన్యమునుగు ర్తించి, అనుగ్రహమార్గమైన పుష్టిమార్గమను ఆత్మనివేదన విధానమును నిర్మాణాత్మకముగ నభివృద్ధి గావించెను.

పుష్టిమార్గమున సేన అతిప్రధానము అది నామసేవ, స్వరూపసేవ అని ద్వివిధము. నామసేవ యనగా భగవల్లీలా విభూతుల గీర్తించుచుండుట నాబడును. స్వరూపసేవ తనుజ విత్తజ మానసీరూపముల త్రివిధము శరీరముతో గావించు సేవ తనుజము నాబరగును. ధనధాన్యాదిమూలమున నాచ రించు సేవ విత్తజమగును. మనస్సుచే జేయు సేవ మానసీసేవ యనబడును. మరల నీమానసీ సేవ మర్యాదా, పుష్టి మార్గము లని ద్వివిధము. మర్యాదా మార్గమున మానవ సేవ గావించుటకై శాస్త్రార్థజ్ఞానము గలిగి యుండవలెను. ఈ సాధ కుడు లోకపాశాబద్ధుడై యుండి ఆత్మజ్ఞానము నొందును. అంత

భగవదారాధనలో మునుగును. క్రమమున అహంకార మమకారముల బోనాడి, ఈప్సితార్థమును బొంది ఆనందించును. పుష్టిమార్గాయానువర్తకుడు ప్రథమమునుండి కేవలము ఈశ్వరానుగ్రహమునకై కృషి గావించును. లోకవిషయము లతనికి సదా దూరములు. విష్ణుస్వామి సంప్రదాయమున భక్తి సగుణము, తామసికముగనుండును సగుణభక్తి విష్ణుసంప్రదాయము విష్ణుస్వామిని అనుసరించినను వల్లభాచార్యుడు, భక్తి అనుసరణమున దన వ్యక్తిత్వముల ప్రకటించి, అన్నింటికి దైవానుగ్రహ మత్యవసర మగుటచే నీ పుష్టిమార్గమును రూపొందించెను. ఈతని భక్తికి ప్రేమ ముఖ్య లక్షణము. నిర్గుణమే యీ భక్తి తాత్పర్యము. అనగా నిష్కామభక్తి యని యనదగును. ఇందు భక్తి భక్తికొరకై. ముఖ్యముగ శ్రీకృష్ణ కృపాసిద్ధికై యుండుట గమనార్హము ఇది సాత్వికము.

ఈ విధముగ బూర్వాచార్య నిర్మిత భక్తిమార్గమున కును, వల్లభాచార్యసంస్థాపిత పుష్టిమార్గమునకును వ్యత్యాసము గోచరము ఇది భక్తి జ్ఞాన మార్గములకంటె విశిష్టము, ప్రశస్తము. ప్రేమలక్షణా భక్తి అను నిర్వచనముచే నిది శుద్ధ ప్రేమ రూపముగాన నతి పవిత్రమై ప్రధానమై యొప్పారును.

గోపికాదర్శము

ఈ పుష్టి మార్గావలంబకులకు ఆదర్శము గోపికా భక్తి. అది విశుద్ధము. ఆ గోపికా సమూహమే యీ శాఖయులకు గురు సమానము. ఈ గోపికలు మువ్విధముగ వల్లభునిచే విభజింపబడిరి. 1. వ్రజాంగనలు 2. కుమారికలు 3. గోపాంగనలు

అని యందురు. అందు ప్రభములు ప్రజాంగనలు శ్రీకృష్ణుని గోప కిశోరునిగ భావించి, వాత్సల్యభక్తితో నతని నర్చించి ఆనందించెదరు. వాత్సల్యభావమునాబడు భక్తి పుష్టిమార్గమున ముఖ్యము. ద్వితీయ శ్రేణికి జెందిన కుమారికలు శ్రీకృష్ణుని బతిగ భావనజేసి భజించెదరు. వీరి భక్తి మధురభావము నా భక్తి మార్గములలో ప్రసిద్ధము. తృతీయులైన గోపాంగనలు వీరిరువురికి అతీతులై, పవిత్ర ప్రేమ వాహినీ నిమగ్నులై, సర్వ లౌకికభావనా రహితులై సర్వధర్మముల త్యజించి, కేవలము శ్రీకృష్ణప్రీత్యర్థమై భజించెదరు ఇందు స్వార్థము శూన్యము గాన దీని బరకీయభావనాపూరితము అందురు. ఈ విధముగ బుష్టిమార్గమున వాత్సల్య, మధుర, పరకీయ భక్తులు మాతృముగాక గోపబృందము, ఆదర్శముగనున్న సఖ్యభక్తియు ముఖ్యము. ఈ సంప్రదాయమున రాధకు ఎక్కువ ప్రాధాన్యము గావము. వల్లభుడు, రాధను గోపాంగనాదర్శముగ నైతొలినను, ప్రాముఖ్యము నీయలేదు. కాని కాలాంతరమున రాధారాణికి ముఖ్యస్థానము లభించి, రాధ శ్రీకృష్ణ పర బ్రహ్మముయొక్క ముఖ్యశక్తి స్వరూపముగ రూపొందెను. అందుచే రాధికారాణియు నీ పుష్టిమార్గమున ముఖ్యస్థానము నలంకరించినది

వల్లభ ప్రాశస్త్యము

ఈ విధమున వల్లభాచార్య గురుసత్తముడు పూర్వ వైష్ణవాచార్యుల మార్గానువర్తియైనట్లుండియు, దన ప్రత్యేకతను ప్రతిష్ఠించుకొని, నిష్కామ భక్తిప్రధానమైన పుష్టి

మార్గమును బదర్శించి, భక్త భగవంతులకు మధ్యనున్న స్వార్థావనికినుగూడ దొలగించి, భక్తుని, భగవంతుని పవిత్ర సన్నిధానమునకు దోసి, భక్తుని ఆదర్శ, పావన, నిస్వార్థ భక్తిమాహాత్మ్యముచే 'పుష్టి' అను భగవదనుగ్రహమును భగవంతునుండి సాధించి, ఆ పరమాత్మ సాన్నిధ్య మహాభాగ్యమును బాపిలజేసికొని, సదా అంను ఆతని లీలాప్రభావమున నుండు ఆనందము నొందునట్లు వల్లభాచార్యుడు గావించి, ముముక్షుకోటికి వినూత్న మార్గము నుపదేశించి చరితార్థత నార్జించెను. కర్మయం దెట్లు నిష్కామత్వముగలదో, అటువలె భక్తియందుగూడ గలదని నిరూపించి, 'భక్తిని పావన మొనరించె' నా గురుకులాలంకారుడు. ఆ భక్తిలో సాక్షాత్తు శ్రీకృష్ణ భగవానుడుగాక నితరమున కెట్టి స్థానము గానరాదు. భగవంతునికి భక్తునికి సంబంధము శారీరికాదికముచే గాక, బవిత్ర హృదయమూలమున యని ఆ ఆచార్యశ్రేష్ఠుడు స్పష్ట పరచెను అదియే ముక్తిదాయకముగాని అన్యభక్తికాదని అతడు నిరూపించెను. అదియే ముఖ్యము. అట్టి భక్తియే తారకము అట్టి అసమాన భక్తివిశేషమును అనుష్ఠించి, ఆనందించి, లోకమునకు బంచిపెట్టిన వల్లభాచార్యుని భక్తు లెవరును మరువనేరరు. ఆతనికి సర్వ ముముక్షువులు సర్వదా సర్వధా కృతజ్ఞులు.

'శ్రీకృష్ణ శరణం మమ। సహస్ర పరివత్సర మిత కాల జాత కృష్ణవియోగ జనితతాప క్లేశానంద తిరోభావోఽహం। భగవతే కృష్ణాయ దేవాయ దేహేంద్రియ ప్రాణాంతఃకరణాని తద్ధర్మాశ్చ దారాగార పుత్ర విత్తేహాపరాణి ఆత్మనా

సహా సమర్పయామి। దాసోహం కృష్ణ తవాస్మి॥' నేను శ్రీకృష్ణుని శరణమం దున్నాడను. సహస్రాధిక వత్సరముల నుండి శ్రీకృష్ణ వియోగము నాకు గలిగెను. ఆ విరహముచే గలిగిన తాపముచే నా యానందము వెనుదిరిగినది. అందుచే నేను దేహేంద్రియ ప్రాణాంతఃకరణములను, ధర్మము, దారా సుత గృహ ధన ఆత్మలను సర్వము నాతనికి సమర్పించితిని. ఓ కృష్ణా! నేను నీ దాసుడను. నేను నీవాడను' అని విశుద్ధ పుష్టి భక్తిచే భక్తుడు భగవంతుని నవలోకింప,

'యే దారాగార పుత్రాప్త ప్రాణాన్ విత్తమిమంపరం
హిత్వాత్మాశరణం యాతాఃకథంతాం స్త్యక్తుముత్సహే॥'
'ఏ వ్యక్తి దారాగారపుత్రాప్త ప్రాణవిత్తములతో నా శరణు బొందునో నే నాతని నెట్లు త్యజింపగలవాడను' అని ప్రకటించుచు, శ్రీకృష్ణభగవానుడు పుష్టిరూపానుగ్రహమును భక్తునిపై వర్షింపజేసి, తన సన్నిధానమునకు గొంపోయి, అద్వితీయానందమును ప్రసాదించును.

యే త్యక్తలోక ధర్మాశ్చ
మదర్థే తాన్బిభర్మ్యహం (భాగవత. 10.46.5)

కం॥ లౌకిక మొల్లక నన్నా
లోకించు ప్రపన్నులకును లోబడి కరుణా
లోకనముల బోషింతును
నా కాశ్రిత రక్షణములు నైసర్గికముల్॥
(భాగవత. పూ. 10 1435)

అచింత్య భేదాభేద వాదము

శ్రీ కృష్ణ చైతన్యుడు

నామ సంకీర్తనము

కలేర్దోష నిధే రాజన్నస్తి హ్యేకో మహాన్ గుణః।
కీర్తనాదేవ కృష్ణస్య ముక్తబంధః పరం వ్రజేత్ ॥

12. 3. 51

కలిదోష సంఘమునుండి తరింప శ్రీకృష్ణ కీర్తనమున మాత్రమే సాధ్యము అని పైశ్లోక రూపమున శ్రీ శుకబ్రహ్మ పరీక్షిన్మహారాజున కుపదేశించెను. ఈ కలిదోష పరిహారము నకు హరికీర్తనముగాక నితర మభావముగ మరల నా మహర్షి చంద్రుడు 'కృతే యద్ధ్యాయతో విష్ణుం త్రేతాయాం యజతో మఖైః। ద్వాపరే పరిచర్యాయాం కలౌ తద్ధరి కీర్తనాత్ ॥' (12 3.52) కృతయుగమున విష్ణుధ్యానముచేతను, త్రేతాయుగ మున యజ్ఞములచేతను, ద్వాపరమున పరిచర్యచేతను, కలిలో హరికీర్తనముచేతను మానవులు తరించెదరు అనియు, కలిలో హరికీర్తనమునూత్రము ముక్తిహేతువని శుకయోగీంద్రుడు బోధించినట్లు భాగవత శాస్త్ర కథనము.

మరియు నీ పురాణము అవ్యిధమున కీర్తనముగ్గడించు టయే గాక, మహాభారతముగూడ భీష్ముముఖమున హరినామ కీర్తనమును స్తుతింపజేసి, సర్వ ధర్మములకు శ్రేష్ఠమైన ధర్మమును, మరియు ముక్తిదాయకమును నైన విష్ణు సహస్ర

నామ పఠనమును ప్రకటించి యున్నది. బ్రహ్మపురాణమును 'కలౌ సంకీర్త్య కేశవం' (97 166) అనియు సంకీర్తన విధాన మును కీర్తించియున్నది.

ఇట్లు పురాణాది గ్రంథముల మూలముగాక నామ జప సంకీర్తన పద్ధతి ఋగ్వేదాదికమునగూడ సూచింపబడి యున్నది. 'ఆస్యజ్ఞానంతో నామచిద్విఎక్తన। మహాత్తే। విష్ణో సుమతిం భజామహే' నామ జప, నామ కీర్తనములయొక్క శక్తిని స్థాపించుటకు సుమతియైన విష్ణువును భజించుచున్నాము అను దీర్ఘతమని విష్ణుసూక్తమున విష్ణుభజనము ప్రస్తావితము. అందు నామజప నామకీర్తనములు సూచితములై, వాని శక్తి ఉగ్గడింపబడినది అదే విధముగ గొన్ని విష్ణు సూక్తముల ఋగ్వేదము, విష్ణువు విశ్వమోని యని స్పష్టపరచి, ఆతని అనుగ్రహము విశ్వముపై వర్షింప నతని భక్తులు ప్రార్థింపగల రనియు, అతనినామము వంద్యము ప్రకాశవంతమనియు దెలిపి పురుషార్థ సాధనమునకు హృదయ పూర్వక నామసంకీర్తనము మార్గమని బోధించినది. అంత నా సూక్తము 'హే విష్ణూ, నీ నామజపముచే మేము నీ యనుగ్రహమునుబొంది, చివరకు దరించెదము' అనియు దెలిపియున్నది అందుచే వేదాది స్తోత్ర సాహిత్య పర్యంత సర్వ భారతీయ శాస్త్ర సంచయము, హరి కీర్తన మాహాత్మ్యమును ప్రస్తావించి, వివరించి, ప్రశంసించి, భక్తుల కుపదేశించి యుండుట సర్వ ముముక్షుజన విదితము.

ఈ సంకీర్తనా ప్రవాహముయొక్క యునికిని గ్రహించి, పండిత రాజగోపాలాచారి వాక్యరీతి, రానూనుజాది ఆచార్య కాలముల; Bhajanas, Sankirtanas, festive songs etc.

were practically unheard of in those days, and religious fervour never took the form of violent demonstrations or indecent exhibitions [114] భజన సంకీర్తన ఉత్సవ గానాదులు హేయప్రదర్శనములు పూర్తిగ నశ్రుతములై భక్త్యుత్సాహము తీవ్ర ప్రదర్శనరూపము దాల్చి యుండకున్నను, భాగవత ప్రధానమైన గోపికా ప్రేమమాధుర్యమును గ్రహింప నేరక, ఆచార్యులు అద్దాని విస్మరించిరని చింతించి, ప్రేమ భక్తియే మానవత్వమునకు పరమావధియనియు, అది ధర్మార్థ కామమోక్షములకు మించిన పంచమ పురుషార్థమనియు, నందుచే నది ముక్తికంటె అధికతమస్థానమునం దధిష్ఠితమనియు, నా ప్రేమ సాధనజన్యముగాక భక్తిప్రభూతమనియు, వంగరాష్ట్రమున జనించి యావద్భారతమును దరింపజేసిన శ్రీకృష్ణ చైతన్య మహాప్రభువు, యీ ప్రేమభక్తి నుద్ధరించి, అనుష్ఠించి, ఎల్లర ననుభవింపచేసెను. ఈ Prophet of Bhakti భక్తి ప్రవక్త, ఈ Prophet of Prema ప్రేమ తత్త్వోద్ధారకుడు, ప్రేమ భక్తి ననుసరించి, భక్తకోటిలో సంకీర్తనావిధానమును ప్రవేశింపజేసి, కీర్తన భజన పద్ధతుల రూపొందించెను. ఆ మహాప్రభుని స్వభావము అధిక ఉద్రేకపూరితము గాన, తన ప్రేమభక్తి తన్మయత్వమున నానంద నృత్యమున మునిగి, పరిసరముల నొక ప్రేమ వృష్టిని గురిపించి, బాహ్య స్మృతిని మరచునట్టి సమాధుల లయ మొందుచుండెడివాడు. సర్వ విధైహికానందసందోహములకంటె, శ్రీకృష్ణపరిష్వంగ సుఖాను

114. Sri T. Raghavachariar The Vaishnavite Reformers of India, p. 113

భూతి శ్రేష్ఠతరము. కాని అద్దానికంటె శ్రీకృష్ణ విరహవేదనా జన్యమైన సుఖము సర్వోత్తమము దానిని మహాభావ మందురు. అట్టి మహాభావ సమాధులలో శ్రీకృష్ణ చైతన్యుడు సర్వదా మునిగియుండును. ఈ విధమున Prophet of Divine Name భగవన్నామ ప్రవక్త, ఒక అద్భుత Spiritual Dynamo పారమార్థికశక్తి ప్రసార యంత్రరూపమునుదాల్చి అతని స్పృశించిన వారికిగూడ, నట్టి దన్మయత్వమును ప్రసాదించు ఆధ్యాత్మిక శక్తిస్వరూపుడై యలరారెను.

గౌరాంగ ప్రతిభ

ఏశాస్త్రమునకునైన వ్యాఖ్యానముల రచింపక, తన హృదయకుహరమునుండి, తన ఆధ్యాత్మిక అనుభూతినుండి ప్రసంగించుటచేత ప్రజాసంఘమున నతని అసాధారణ ప్రభావము అజేయముగ విజృంభించి, ఇస్లాము మతావలంబకులు కూడ మతాంతరులై భక్తులు కాగల్గిరి. అందులకు దారాకాణము హరిదాసాది భక్తాగ్రేసరులేగాక, ఉత్తర ప్రదేశమున పరాక్ వైష్ణవగ్రామము ముఖ్యము అందున్న మహమ్మదీయులు ఎల్లరు చైతన్యభక్తులై వైష్ణవమును స్వీకరించిరి. శ్రీరామకృష్ణుడు వచించినట్లు Gouranga cxperienced all three states In the inmost state he would remain in samadhi, unconscious of the outer world In the semi-conscious state he could only dance. In the conscious state he chanted the name of God [115] గౌరాంగుడు త్రివిధ అనుభవముల నొందెను హృదయాంతరమున లయమునన్న

115. Sri Ramakrishna The Gospel of Sri Ramakrishna, p. 179

సమయములు నతడు సమూహులనుండి బాహ్య ప్రపంచమును మరచియుండును. తన్మయ సమయముల, నాతడు నృత్యమును మాత్రము సేయగలుగును. జాగ్రతస్థితిలో నతడు భగవన్నామము నుచ్చరించును అదేవిధముగ In some mood he would dance, some times sing, some times weep, and with him danced, sang and wept for God the whole of Bengal, Orissa and Assam for a pretty long time [116] ఒక మానసికస్థితిలో నతడు నృత్యముచేయును, కొన్ని సమయముల గానముచేయును, కొన్ని వేళల నేడ్చును. అతనితో సంపూర్ణముగ వంగ, ఒరిస్సా, అస్సాము రాష్ట్రములు చాల కాలము ఆడి పాడి ఏడ్చి యున్నవి అని సంఘముపై ఆతని ప్రభావము చక్కగ నభివర్ణితము. శర్మ మహాశయుడు వచించిన రీతి Chaitanya's success was due to the sincerity of the over-poworing religious experience which he had [117] చైతన్యని శక్తియుక్తమైన హృదయపూర్వక పారమార్థికానుభవమే అతని కార్యసిద్ధికి కారణము.

Sri Chaitanya, thus was a great social reformer and he is remembered, followed and worshipped by thousands of people as a great devotee, a founder of Bhakti cult, a prophet of Divine Name, nay, as an incarnation of the Lord Himself [118] ఈ విధముగ శ్రీ చైతన్యదేవుడు గొప్ప సంఘసంస్కర్త యయ్యెను. అతని నొక అద్భుత భక్తునిగను, భక్తిసిద్ధాంత సంస్థాపకుడుగను, భగవ

116. Editor. Vedanta Kesari, 1958, p 458
117. Prof. D. S Sarma : Bhavan's Journal, 3-6-56, p. 44
118. Editor: Vedanta Kesari, 1958, p.458

న్నామ ప్రవక్తగను, అంతియగాక సాక్షాత్తు భగవదవతారము గను అసంఖ్యాక ప్రజానీకము అతని స్మరించుచు, అనుసరించుచు, ఆరాధించుచుండును. ఆతని జీవితకాలమునసే అవతార పురుషుడుగ నత డర్చింపబడెను Whatever may be the truth about Chaitanya's Divinity, it is clear that he was in actual life, the Sri Krishna for the sixteenth Century [119] ఆతని దివ్యత్వముయొక్క సత్యత్వ మెట్లున్నను, యథార్థజీవితమున చైతన్యుడు పదునారవ శతాబ్ద శ్రీకృష్ణుడే యని విస్పష్టము. రాధికారాణి శ్రీకృష్ణమాధుర్యము నెట్లు అనుభవించుచున్నదో, అట్లు తాగూడ శ్రీకృష్ణామృతాను భవము నాస్వాదింప శ్రీకృష్ణునకు వాంఛ గలిగెను కాని తా కృష్ణుడుగ నున్నంతకాలము అది యసాధ్యము మరియు రాధాతత్వము దా బొందినగాని సుసాధ్యము కానేరదు. అట్లైన తాను రాధాతత్వమును బొందుచో కృష్ణు డెట్లు? అందుచే యోచించి, బృందావన లీలావిభూతి సంపన్నుడైన కృష్ణుని తత్వముతోడను, అట్టి రాధాతత్వముతోడను, సమ్మిశ్రిత ఏకైక స్వరూపముగ రూపముదాల్చి, తన యమా నుష దివ్య మాధుర్యరుచుల శ్రీకృష్ణు డానందింప సంకల్పించెను. అదియే రాధాకృష్ణసమరసైక స్వరూపము. అదియే శ్రీకృష్ణచైతన్య స్వరూప నిజతత్వము. అందుచే నా మూర్తిలో శ్రీకృష్ణుని జగన్మోహన స్వరూపాది లక్షణములు, రాధికారాణిలోని అద్వితీయ ప్రేమభక్తి పారవశ్యత్వ సౌందర్యములు నేకోన్ముఖముగ లయించి, నాటి భక్తకోటికి రాధా

119. Sri T. Raghavachariar The Vaishnavite Reformers of India, p. 127

కృష్ణ తత్త్వద్వయ ప్రదర్శన మహాభాగ్యము శ్రీ చైతన్య దేవుని ద్వారముగ నొనగూడెను.

వల్లభ నింబార్కాది ఆచార్యుల సిద్ధాంతముల రాధిక కూడ శ్రీకృష్ణ అర్చాపీఠము నలంకరించియున్నను, చైతన్య నిలో నీ మూర్తిద్వయము మేళవించి, సమరసస్థాయిని ప్రబ ర్శితమగుటచే నిందు రాధాకృష్ణతత్త్వము ముమ్మూర్తుల మూర్తీభవించెను. వైష్ణవ సిద్ధాంతములగల శాంత, దాస్య, సఖ్య, వాత్సల్య, మధుర భావములనెడు సాధనా విధానము లలో నితరములు అన్యులకు ప్రధానమై యొప్ప, శ్రీ చైతన్య నికి మాత్రము అవి రుచింపక, పంచమమైన మధురభావము ముక్తిదముగ దోచి, అసమాన యోగ్యముగ నాతడు పరిణ మింపజేసెను. చైతన్యుని భక్తి పారవశ్యమును తిలకించిన ప్రజానీకమునకు శాస్త్రార్థములు ప్రత్యక్షము లయ్యెను. చారి త్రాత్మకముగ రాధ లేకున్నను, శాస్త్రముల నభివర్ణిత భక్తి తన్మయత్వాది అనుభూతి సంచయమును ప్రత్యక్షముగ నాస్వా దించిన చైతన్యుడు శాస్త్ర వచనముల సత్యత్వమును స్థిర పర చెను. రాధాదేవి యనుభవసంపద యంతయు నతనిలో మూర్తీభవించి యుండుటచే, ముఖ్యముగ నా దేవియొక్క మధురభావము సువ్యక్తమగుటచే, నతడు రాధికావతార మనియు గొందరి విశ్వాసము. శ్రీకృష్ణుని మాధుర్య రూపాను భూతిని రాధికవలె బొందగోరు వారు యీ మార్గము ననుస రింపవలెనని చైతన్యుడు అనుభవ యోగ్యముగ జూపరచెను. శ్రీకృష్ణుని ఐశ్వర్యరూపముగాక, అతని మాధుర్యరూపము మాత్రము భక్తులకు ప్రధానము అని అతని తాత్పర్యము.

వంగరాష్ట్రమున శాక్తేయ విధానమునగల శివశక్తుల నాధారముగ నైకొని, విష్ణుపురాణ, హరివంశ, భాగవతాది మహా శాస్త్రముల మూర్తిభవించిన శ్రీకృష్ణ తత్త్వమును నైకొని, నింబార్క- వల్లభులనుండి రాధికామూర్తిని స్వీకరించి, by his personality and character gave a new form to the Vaishnava faith [120] చైతన్యుడు వైష్ణవమతమునకు తన స్వభావ మూర్తిమత్వములచే నొక వినూత్న స్వరూపము నొసంగెను. అతడు వంగీయ వైష్ణవ సాహిత్యమునకు గేంద్ర మూర్తి యగుటయేగాక, తన సువిశాల సర్వ స్వామ్యభావ ప్రాబల్యమున అసంఖ్యాక అనుచరుల నార్జించి, వివేకానంద వచనములలో became one of the greatest teachers of Bhakti, the world has ever known, mad Chaitanya! [121] ని యున్మత్తుడైన చైతన్యుడు, ప్రపంచము మున్నెన్నడు ఎరుంగని అత్యద్భుత భక్తిమార్గ ప్రవక్తలలో నొకడుగ రూపొందెను.

రా ధా దే వి

I have only one pair of eyes; they blink and so hinder my vision. And further, on account of streams of tears I could not see enough of my Beloved. O! friends I shall not be able of keep my life-breath. After my death, place my body on a branch of the dark tamala tree and inscribe on my body Krishna's sweet name [122] నా కొకే చక్షుద్వయము గలదు. అది నిమేషములచే నా

120. Dr S. Radhakrishnan Indian Philosophy, Vol. 2, p 761
121. Swami Vivekananda : The Complete Works, Vol. 3, p. 266
122. Sri Ramakrishna . The Gospel of Sri Ramakrishna, p. 145

దృష్టి నాటంక పరచుచున్నది. మరియు, •గన్నిటిధారలచే నా ప్రియతముని నా తృప్తిదీర వీక్షింప జాలకున్నాను. ఓ మిత్రులారా, నాప్రాణమును నేను బట్టియుంప లేకున్నాను. నేను మరణించిన పిమ్మట, నా దేహము నా కృష్ణతమాల వృక్షశాఖలపై నునిచి, నా తనువుపై శ్రీకృష్ణ మధుర నామమును లిఖింపు డని వాంఛించు రాధికాదేవి విరహవేదనా స్వరూపము నెవరు గ్రహింపగలరు? How can people, who are vicious to their very core, and have no idea of what morality is, understand all this? [123] సమూలము క్రూర చిత్తులై నీతియన నేమో నెరుంగనివా రెట్లు గ్రహింపగలరు అని వికావేనందుడు రాధికాభక్తిని ప్రస్తావించి, ప్రశ్నించెను.

కాని రాధికాపాత్ర అద్భుతము. ఆ నామమున కృష్ణ లీలల వర్ణించు హరివంశ, విష్ణుపురాణ, భాగవతాది గ్రంథముల నా మూర్తి అభావము. పాంచరాత్ర భాగవత సిద్ధాంతముల నా తత్త్వము గానము. కాని నింబార్క, వల్లభ, చైతన్య సంప్రదాయముల, నామె, సంపూర్ణ వ్యక్తిత్వమును బొంది, శ్రీకృష్ణు సహధర్మచారిణియై, మహారాష్ట్ర భక్తకోటిచే శ్రీకృష్ణునితో నర్చించబడుచున్న రుక్మిణీదేవిని మరుగున ద్రోసి, జయదేవ, విద్యాపతి, చండీదాసాది భక్త కవివరేణ్య రచనములతో నమ్మతత్త్వము నందిన దీ రాధికాదేవి. భాగవతమున నొక ప్రత్యేక గోపిక ఏకాంతముగ శ్రీకృష్ణునితో నరణ్యముల గ్రిమ్మరుచు, నితర గోపికాకన్యల అసూయాదృష్టుల కెరయైనట్లు గాంతును కాని, అందు రాధానామము

123. Swami Vivekananda . The Complete Works, Vol. 3, p. 364

లుప్తము. Out of this shadowy figure arose Radha; who became in later literature the symbol of the most passionate love which human heart is capable of [124] ఈ ఛాయామాత్రమూర్తినుండి కాలాంతర వాఙ్మయమున మానవహృదయసాధ్యమైన, ఆవేదనాపూరిత, అద్భుత ప్రేమ చిహ్నముగ నీ రాధామూర్తి ఆవిర్భవించెను. అట్లుద్భవించిన అద్భుతమూర్తి Took captive the hearts of innumerable men and women and became the heroine of thousands of songs, poems and dramas and, what is most astonishing, the live centre of more than one theology and the queen of more than one paradise [125] అగణిత స్త్రీ పురుషహృదయముల బంధించి, అసంఖ్యాక, కీర్తన పద్య నాటక ముల నాయికయై, అన్నింటికంటె విచిత్రముగ అనేక సిద్ధాం తములకు సజీవకేంద్రముగను, అనేక వైకుంఠధామములకు రాణిగను ఆమె అధిష్ఠించెను.

'జప దాన వ్రత హోమ సంయమ తపస్స్వాధ్యాయ ముఖ్యంబులన్, నిపుణుల్ గోరియు నేవిభున్ మనములన్ నిల్పంగ లే రట్టి సత్। విపులాకారునిపై మహామహిముపై విశ్వేశుపై మీకజ, ప్రపటుధ్యానము లిట్లు నిల్చునె భవ చ్చారిత్రముల్ చిత్రముల్' (భాగవత. పూ.10 1466) అని శ్రీకృష్ణు పనుపున వ్రజమున కేతెంచి, గోపికాస్త్రీల అతుల భక్తి పారవశ్యముల దిలకించి, ఆశ్చర్యానందతన్మయత్వమున ఉద్ధవునిచే స్తుతింపబడిన గోపాంగనా సంఘమున అసమ

124. Prof D. S. Sarma Bhavan's Journal, 3-6-56, p 42
125. Prof. D. S. Sarma Bhavan's Journal, 3-6-56, p 44

స్థానము నధిష్ఠించిన యీ రాధాంగన ఎవరు? ఈమె విచిత్ర లీల విచిత్రమైన సంబంధమున శ్రీకృష్ణునితో మెలగి, అట్టి చిరస్మరణీయ విచిత్రస్థానము భక్త హృదయముల నలంకరించి నది ఆమె కృష్ణునకు దూరము, దగ్గరకాని బంధుత్వము గలది. కేవలము క్రొత్తయగుచో కృష్ణునితో నెక్కువ చనవున మనుట కష్టసాధ్యమై యుండెడిది. లేక, సన్నిహిత బంధువే యైన నీ సంబంధము సామాన్యమై యుండెడిది. అటులే ఆమె అవి వాహితయుగాదు. వివాహితయై యున్నను, భక్తుడై కృష్ణ సాంగత్యమున కాటంకపరుపని భర్తను గలిగియున్నది. అవి వాహితలు, కన్యలు యువకుడైన శ్రీకృష్ణునితో జనవునుండు టయం దేమియు విశేషము గానము. భర్తయుండగా నాతని ఎదుటనే పరపురుషునివెంట దిరుగుటలో విశేషము గ్రాహ్యము. కేవలము భార్యయైయుండి, ఏకాంతమున భర్తయగు పురుషు నితో వ్యవహరించుటయు సామాన్యమే. కాని భార్య కాక, భర్తకాని పురుషుడైన కృష్ణునితో రాధిక విహరించుటయం దధికతర విశేష మిమిడియున్నది. ఈవిధముగ నీమె శ్రీకృష్ణు నితో నపూర్వ సంబంధమున చారిత్రకయై రాజిల్లుట ఆమె యొక్క అనైహిక, నిర్విషయ, అలౌకిక దృష్టియె యని చెప్పకతప్పదు అతీంద్రియ మానసిక స్థితిలో భక్తి తన్మ యత్వమున స్త్రీ యెందు ఎట్లున్న ఏమి? ఎవనితో వ్యవహ రించిన యేమి? విషయత్వము అభావమైన ఆ వ్యక్తి అగ్నివలె బరమ పవిత్ర, మేరువువలె అచంచల, సర్వవిధ సమారాధ్య. అందును రాధికకు బరమాత్ముడైన శ్రీకృష్ణ సాంగత్యమే లభింప నందు దోష మెటనుండును! అందుచేత నసంఖ్యాక

గోపాంగనలలో నీమెయే ఆద్వితీయము స్థానము శ్రీకృష్ణు చెంత నార్జించి, సార్థకజన్మయై వసేకులకు పూర్ణదర్శియై వెలుగొంది నది ఏంచ మహో భావములలో మధుర భావము యీమె ద్వారమున అనిన్య స్థాయి ఆవర్మమైనది

ఈ విధముగ రాధికారాణి గోపీభావమును అత్యున్నత స్థాయిని వ్యక్తి పరచి ధన్యురాలై, నంగీయ వైష్ణవమునకే తల్లి. మధుర భావాపేక్షితులన్న సర్వ ముముక్షుల హృదయ పీఠము నలంకరించినది 'రాధాకృష్ణ స్న భగవాన్ పూర్ణ బ్రహ్మ సనాతనః' (3.118 71) సనాతనుడైన పూర్ణబ్రహ్మమే భగవాన్ రాధాకృష్ణుడు అని భవిష్యత్పురాణము వచించు రీతి, శ్రీకృష్ణుని సాన్నిధ్యాన్ని అర్థాంగలక్ష్మియై శ్రీకృష్ణుని అవతారమునకు శక్తియై రా బాంచినది

ఈ ఆదర్శముచే సంగీయ వైష్ణవము శ్రీకృష్ణుని బుర బో త్తమునిగ బరిగణించి, విశ్వమునలల సర్వ సూనవులు స్త్రీ పురుష నిశేషములేక స్త్రీసమూహం బుగుపొంతము గహించి నని అంగుచే నీ కృష్ణపథిక్షు ను గోపిభావము నవలంబించి, గొలదను స్త్రీవేషధారులయ్యాడి చాల్చి నాపన గావించు చుండును శ్రీరామకృష్ణ పరమహం సయు ఎట్లు మధుర భావ నాధనసమయమున, స్త్రీరూపాంధారియై, సిద్ధి గాంచిరగదా. కేవలము సాధనకాలములలో తముగాక, పూర్వజన్మ స్త్రీ రూపము ధరించిన కాలము గడిపినవారును సంగరాష్ట్రములు గలరు

ప్రజాహృదయముల నింత ఎవిధ ర్షణమునకు కారణము ఏమి? ఏగ్రబహ్మమయొక్క అతిమధుర సర్వాకర్షణయ గుణ

సంపద్విభూతితో మూర్తీభవించిన జగన్మోహన శ్రీకృష్ణ మూర్తియే యని వేరుగ వచింపనేల? స్కాంద పురాణమురీతి నతని నామ మెంత మధురము! సర్వ మధుర శబ్దములకంటె సహస్రాధిక మాధుర్యముగల దాతని నామము ఒక్క పర్యాయము నామమును భక్తితో నుచ్చరించిన, కైవల్యము హస్తామలకముకదా!

దీని నిరూపించి వర్ణించుచు, మానవ హృదయముల గడలించురీతి గోపికాకృష్ణ లీలల భక్తుల ముందుంచు 'సర్వ వేదాంతసారం యచ్ఛ్రీ భాగవత ముచ్యతే' (భాగ. 12.13.15) అనియు, 'నిమ్నగానాం యథా గంగా దేవానామచ్యుతో యథా। వైష్ణవానాం యథా శంభుః పురాణానా మిదం తథా॥' (భాగ. 12.13 16) నదులలో గంగయు, దేవతలలో అచ్యుతుడును, వైష్ణవులలో శివుడును ఎట్లు శ్రేష్ఠమో, అట్లు పురాణము లన్నింటిలో భాగవత పురాణము శ్రేష్ఠము అని స్తుతింపబడిన, భాగవతపురాణము రసభూయిష్ఠమై 'తద్రసామృత తృప్తస్య నాన్యత్ర స్యా ద్రతిః క్వచిత్' (భాగ. 12 13.15) ఆ రస సంతృప్తచిత్తుల కెక్కడను ఏరసముగూడ రుచింపదనినరీతి అసమానమైన దీ భాగవత గ్రంథము. అందుచే నది ముఖ్యముగ వంగీయ వైష్ణవమునకు సర్వోత్తమ ప్రామాణిక గ్రంథముగ బరిగణింపబడినది.

దీనికి ప్రబల సహకారిగ, వంగీయ శ్రీకృష్ణుడనియు, పదునారవ శతాబ్ద కృష్ణుడనియు, ప్రభస్తుడైన శ్రీకృష్ణ చైతన్యుని అవతరణము అత్యధికోత్సాహమును వంగరాష్ట్రమున గల్పించి, దేశము నల్లడల మహాసంచలనము గలిగించి, భక్తి

సిద్ధాంతమునకు వినూత్న శోభను, వికాసమును సిద్ధించి, వైష్ణవసిద్ధాంతమును అనుష్ఠానమున నుచ్చస్థాయికి గొనిపోయినది

అంగుచే వైష్ణవమున నింత మహోన్నత పరిణామమునకు గారణుడైన శ్రీకృష్ణచైతన్యుని జీవిత కథా గమనమును గూడ సుమంత గావించెదముగాక

శ్రీకృష్ణ చైతన్యము

జీవనము

ఏమూర్తి తన అసాధారణ దివ్యసుందర స్వరూపము చేతను, అసాధారణ భక్తి సామ్రాజ్యాధిపత్యము చేతను, ఆ బ్రహ్మస్తంబపర్యంత జీవరాసులకు స్థానమొసంగి, తన సువిశాల పాండిత్య హృదయ అగాధత్వము చేతను, శ్రీకృష్ణ నామ సంకీర్తనా కిరణ ప్రసారకాంతులచే మానవ అజ్ఞాన తిమిర విచ్ఛిన్నత్వము నొనరించగల అనుపమాన శక్తి సామర్థ్యములచేతను దేశము నుద్భూత లుగించి, పాశ్చాత్యులను మించి, అలౌకిక సృష్టుల బ్రసాదించి, భక్తిమూర్తి అనియు, రాధాపతారమనియు, పరునాదావ శిఖాబ్ధికృష్ణుడనియు, మధురావతారమనియు ప్రశస్తి గనిన యీ శ్రీకృష్ణచైతన్య మహాప్రభువు ఎవరు? ఆ ప్రభువుయొక్క మహాత్మ్యమెట్టిది?

వంగరాష్ట్రమున, బవిత్ర గంగానదీతీరమున, నవద్వీప మున, జగన్నాథ మిశ్ర శచీదేవీ దంపతులకు ద్వితీయ పుత్ర రత్నము. ప్రస్తుతము పాకిస్థానమునునున్న నిల్వేటు మండలము ప్రథమమున వీరి వాసస్థానము. కాని కారణాంతరములచే నీ దంపతులు నవద్వీపమున కేతెంచి నివసింప దొడంగిరి. వీరు సద్బ్రాహ్మణులై సదాచారసంపన్నులై, శుద్ధసంస్కారులై ఆదర్శ దంపతులై యలరారుచుండిరి. జగన్నాథుడు అసమాన పండితోత్తముడని ప్రతీతి వీరికి విశ్వరూపుడను ప్రథమ కుమారుడుండెను.

అంత క్రీ. శ. 1486 వ సంవత్సరము ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ శుభదినమున, నవద్వీప పట్టణమున ద్వితీయుడైన మహాప్రభువు జనించెను. జాతకర్మాదికములు యథోక్త రీతి గావించి. జగన్నాథుడు పుత్రునికి విశ్వంభరుడు అని నామకరణము గావించెను. కాని బిడ్డని స్వరూపము అతి సుందరమును గౌరవర్ణమును గలిగియుండుటచే గౌరాంగుడు అని యెల్లరు బిలువజొచ్చిరి. ఈనామమే మిగుల ప్రఖ్యాతిని గడించెను. మరియు శిశువు వేపచెట్లక్రింద జనించుటచే, నింబ వృక్షముగ సంస్కృత నామమైనందుచే నిమాయి అనియు శచీదేవి మొదలైనవారు పిలువజొచ్చిరి. ఆ నిమాయినామము గూడ వంగదేశమున అధిక వ్యవహారమునునున్నది.

శిశువు అసాధారణ తేజోసంపన్నుడై, చూపర కానంద దాయకుడై యలరారుచుండెను. తరచు నా శిశువు దివ్యత్వ మును జననీజనకులకు ప్రదర్శించుచు నుండెను. బాల్యమున, బాలుని సౌందర్యము ననుసరించి, తల్లియు నతని వస్త్రాభరణ

పుష్పాదులతో నలంకరించి ఎంతగనో ఆనందించెడిది చిన్న తనమునుండియే యీ బాలుడు మధుర కంఠమున శ్రీకృష్ణ సంకీర్తనము గావించుచు, బ్రజానీకము నాకర్షించుచు, తన ఆనంద నృత్యమున నెల్లర నా బీడ్డడు తన్మయుల గావించును.

బా ల్య ము

బాలునకు బంచ వర్షములు నిండగ, జగన్నాథుడు సుమూహూర్తమున నక్షరాభ్యాసము జరిపించి, పాఠశాలకు నంపెను. విద్యాసముపార్జనమునందు బాలుడు తన అద్వితీయ కౌశల్యమును బ్రకటించెను. అచిరకాలమున నీబాలుడు సంస్కృత విద్వాంసుడనియు గీర్తి నార్జింపగలిగెను. ఆ కాలమున గొప్ప కీర్తిగలిగియున్న రఘునాథశిరోమణియే గౌరాంగుని ఆచార్యుడు. రఘునాథ శిరోమణి గౌరాంగుని సహాధ్యాయి యనియు, వీరిరువురికి బ్రఖ్యాత పండితుడైన వాసుదేవ సార్వ భౌముడే ఆచార్యుడనియు కొందరు వాకొందురు. ఈవిధముగ నసాధారణ ప్రజ్ఞచే విద్యల నభ్యసించుచున్నను, గౌరాంగుడు యింట గొంతెపనుల జేయుచు, భక్తిగీతముల, నామ సంకీర్త నమున బారవశ్యమునుబొందుచు నుండెడివాడు. ఎంత పాండిత్య మును గడించినను, భగవచ్చింతనామృత పానమునుమాత్రము నేనాడును మరచెడువాడుకాదు. అట్లయ్యును పండిత ప్రకాండు లచే నిండిన నవద్వీపమున జరుగుచుండు విద్వత్సభలలో బాల్యా నుచు, తన అసమాన ధీకుశలతను జూపెట్టును గౌరాంగుడు. ముఖ్యముగ న్యాయ, వ్యాకరణశాస్త్రముల నాతని కాతడే సాటి యని యశస్సును గౌరాంగు డార్జించెను.

విద్యాభ్యాసము పూర్తియగు నంత నచ్చటనే యొక సంస్కృత పాఠశాలను నెలకొల్పి, శిష్యుల జేర్చి విద్యను గౌరాంగుడు బోధించుచుండెను. ఈ కాలమున కాశ్మీరము నుండి ఓటమి నెరుంగని కేశవ మిశ్ర పండితుడు నవద్వీపము నకు అరుదేర, ఆ పట్టణమునగల పండితవర్గము అతని నెదిరింప వెనుకంజవేయ, గౌరాంగుడతని నెదుర్కొని, శాస్త్ర విషయముల బరాభూతుని గావించి పంపెను. ఈ సంఘటనముచే గౌరాంగుని కీర్తి దిగంతవ్యాప్త మయ్యెను. పాఠశాలా స్థాపన కాలమునకు అతనికి పదునారువత్సరములుమాత్రమే వయస్సు. తనకంటె ముందు 1486 వ సంవత్సరమున సోదరుడుగ జనించిన విశ్వరూపుడు అతని పదునారవయేట విరాగమున తల్లిదండ్రుల త్యజించి సన్న్యసించి దేశాంతరముల వెడలిపోవుటయు, దన పదునాల్గవయేట దండి జగన్నాథుడు లోకాంతరగతు డగుటయు, నందుచే మాతృమూర్తియగు శచీదేవియొక్క పోషణ భారము తనపై బడుటచే గౌరాంగుడు చిరు ప్రాయమున మాత్రమే పాఠశాలను స్థాపింపబలసివచ్చెను కాని దేహము బాల్యమునన్నను, అతని బుద్ధి వికసించి, పెద్దలకుగూడ నలభ్యమైన పాండిత్యాకర్ష ప్రౌఢత్వముల గలిగియుండుటచే, నతని మూర్తియు నత్యంతాకర్షణీయ మగుటయు ప్రవర్తనము గూడ పవిత్రమగుటచే ననేక విద్యార్థిసంఘము లతని జేరెను.

కాని నవద్వీప పండితులకు గౌరాంగుని ప్రతిష్ఠ అసూయాజనకమయ్యెను అయినను ఎందును వారు గౌరాంగునితో సమము కాకుండుటచే చింతించుచుండిరి. కాని గౌరాంగుడు వారిని లక్ష్యపెట్టక, వారిజోక్యములకు బోవక, దన పాఠశాలా కార్యమును నిర్వహించుకొనుచు నుండెడివాడు.

వివాహము

ఇట్లుండ, గుమారుని రూపలావణ్యములచే బొంగిపోయిన తల్లి, పుత్రుని అసమాన పాండిత్యగరిమకు సంపాదనా సామర్థ్యమునకుగూడ ఆనందించి, అతని కొక కన్యకారత్నమును పరిణయము గావించి, అతని గృహస్థాశ్రమ ప్రవేశము జేయింప సంకల్పించెను. అందుల కనుకూలముగ లక్ష్మీదేవియను కన్యను సుముహూర్తమున గౌరాంగుని కిడి వివాహము గావించిరి. కాని భగవదిచ్ఛ అన్యముగ నుండుటచే నా సాధ్వి అకాల మృత్యువాత బడియెను. అందులకు వగచి, శచీదేవి నవద్వీపపురీ నివాసి సనాతనమిశ్రుని కుమార్తె విష్ణుప్రియ అను కన్యకామణిని నిచ్చి గౌరాంగునకు ద్వితీయ వివాహము చేయించెను. అత్తవారింటికి నరుదెంచిన నాటి నుండి విష్ణుప్రియ, అత్తకు భర్తకు కూడ ప్రియరూపిణియై తలలోని నాలుకవలె మెలగుచు, వారికి ప్రీతికరముగ నుండెను. అట్లు యీ కుటుంబము సంతోషకరముగ మనుచుండెను.

సద్గురు కృప

అంత గొన్నాళ్ళకు దన తండ్రి జగన్నాథునికి గయాక్షేత్రమున శ్రీ గదాధర పాదపద్మముల సన్నిధి పిండప్రదానము గావింప గౌరాంగునకు సంకల్పము గలిగెను అట్లు గయాక్షేత్రమున సర్వకార్యమును గావించిన పిమ్మట, దలవని దలంపుగ, మధ్వమతమునకు జెందిన మాధవేంద్రపురీ స్వామియొక్క ముఖ్యశిష్యుడు, ఈశ్వరపురీ స్వామియొక్క సందర్శన ప్రాప్తి గౌరాంగునకు గలిగెను. ఈశ్వరపురీ స్వామి పరివ్రాజ

కుడై దిరుగుచుండువాడు. ఒండొరులకు సన్నిహితత్వ మచిర కాలమున నేర్పడి, ఈశ్వరపురీ స్వామి గౌరాంగుని భక్తి శ్రద్ధలకు విద్యాసాధనలకు సంతోషించి, మంత్రోపదేశము జేసెను. ఆ ఋణమునుండి గౌరాంగుని దృష్టి మారిపోయెను అతనికి ప్రాపంచిక వ్యవహారములపై హేయ్యభావ మేర్పడెను. ప్రపంచము నిస్సారముగ నతనికి జూపడెను. శ్రీకృష్ణ పాదార విందజన్య మకరందాస్వాదనా మాధుర్యములేని జీవితము వ్యర్థమని అతనికి గాఢవిశ్వాస మేర్పడెను.

గయాక్షేత్రమునుండి నవద్వీపమునకు దిరిగి వచ్చినను గౌరాంగుని దృష్టి మారలేదు. మీదుమిక్కిలి అతని వైరాగ్యము అధిగమింప జొచ్చెను. పాఠశాల గాని, తల్లి గాని, భార్య గాని అతని మనస్సును ఏవిధమునైన మార్పు చేయ జాలక పోయిరి. సంతత ధారావృష్టిగ నతని కన్నులనుండి అశ్రువులు ప్రవహించును. అతని నేత్రములు ఎందెందో చూచుచుండును గాని ప్రత్యక్షముల జూడవు. చిత్త మెందో దిరుగుచుండును గాని లౌకికములగూర్చి యోచింపదు. అతని పనుల నతడే నిర్వహింపజాలని స్థితియు నేర్పడెను. శ్రీకృష్ణ సందర్శన, సంస్పర్శన, సంభాషణ, ఆలింగన మహాభాగ్యము నకై అతని చిత్తము ఆతుర పడజొచ్చెను.

గౌరాంగుడు పాఠశాలను నిర్వహింపజాలని స్థితియు నేర్పడెను. అతడు బిగ్గరగ శ్రీకృష్ణ సంకీర్తనము గావించుచు మైమరచుచుండును క్రమముగ ననేకులు అతని వెంట సంకీర్త నామృతమును ఆరగించుచు, దన్మయు లగుచుండిరి. నానాటికి సంకీర్తనలు అధికమయ్యెను. రాత్రియు లేక పగలు అని లేక,

సర్వ బాహ్యాసుల మరచి తదేకనిష్ఠతో సంకీర్తనా పారవశ్యమున గౌరాంగుని కాలము గడుచుచుండెను. ఈకాలమున నతని కనేక సిద్ధులుగూడ లభించి అనేక మహాకార్యముల జేయజొచ్చెను. కొందరు భక్తుల కాతడు సాక్షాత్తు శ్రీకృష్ణ పరమాత్మవలె దర్శనమిచ్చెను.

అనుచరులు

ఈకాలమున నిత్యాయి, అని గౌరాంగుని అనుచరులలో ప్రథముడైన నిత్యానందుడు గౌరాంగుని జేరెను. ఈతడు తన పండ్రెండవ సంవత్సర ప్రాయమున ప్రపంచమును త్యజించి, సన్న్యసియై, దేశదేశములబర్యటించి, గౌరాంగుని అద్వితీయ భక్తితన్మయత్వముల గర్ణాకర్ణిగ విని, నవద్వీపమున కరుగు దెంచెను. ఇతడు బృందావనక్షేత్రమున ఈశ్వరపురీ స్వామిని కలిసికొని యుండెను. ఇతడుగూడ మాధవేంద్రపురీ స్వామి శిష్యుడని వాకొందురు. ఒకదినమున గౌరాంగుడు భక్తితన్మయత్వమున మైమరచి ఆసమయమున నున్న భక్తాదులకు శ్రీకృష్ణమూర్తిగ గనుపించెను. అందు నిత్యానందునకు ఆరు హస్తములతో దర్శనమిచ్చెను. నాటనుండి నిత్యానందుడు గౌరాంగుని ఋణమైన వీడక నుండెను.

అటులే నవద్వీపమునకు దగ్గరనున్న అద్వైతాచార్యుడును, తన అపార పాండిత్యమును ద్రోసిపుచ్చి, నవద్వీపమున కరుదెంచి, గౌరాంగుని పాదముల ప్రాలి అనుచరుడయ్యెను. అతడుగూడ మాధవేంద్రపురీ శిష్యుడనియు గొందరి మతము. ఈవిధముగ శిష్యులును, అనుచరులును అధికము అగుటతోడ

గౌరాంగుని సంకీర్తనములును భారవశ్యములును అధికమై, దేశవ్యాప్త కీర్తియు గలిగెను.

నవద్వీపమున మాధవజగన్నాథులను వారిరువురుగలరు. అతిదుర్మార్గులై, ప్రజల బీడించుచు హింసించుచు నుండిరి. వారికి భక్తిప్రబోధము గావింప నిత్యానందుడును, మహమ్మదీయుడైన హరిదాసును చాల ప్రయత్నము జేసిరి. కాని తత్ఫలితముగ వారిచే దెబ్బలదినిరి. ఒకనాడు నిత్యానందుని వారు గట్టిగ గొట్టుటచే నాతని ముఖము రక్తసిక్తమయ్యెను. అందులకు వగచి, గౌరాంగుడే అట కరిగి, మాధవ జగన్నాథుల సంబోధించి ప్రబోధింప, వారు పరివర్తనము నొంది, భక్తులై వెంటనే నిత్యానందుని గౌగిలించుకొని గౌరాంగశిష్యులైరి.

ఈవిధముగ అనంత లీలా విభూతుల జూపించుచు, నవద్వీప పౌరులలో మహాసంచలనమును కలుగజేయుచున్న గౌరాంగుని మహత్వమును జూచి ఓర్వలేనివారుకూడ నసేకు లుండిరి. వారు ఆ ప్రాంతముల ప్రభువైన నవాబునకు ఫిర్యాదు జేసిరి. గౌరాంగుడు హిందూమత విరుద్ధమైన నగర సంకీర్తనాదుల గావించుచు, సంఘమును జెరచుచున్నాడని వీరి కష్టము. అనుచరులతో తమ గృహములు ప్రవేశించి, తమ ధనముల దొంగలించునేమో యనియు వీరి ఆలాపము. ఈయవకాశమును గొని, నవాబు తన సిపాయిల నవద్వీపమునకు బంపెను. నగరసంకీర్తనలు బహిష్కరింపబడెను. కాని గౌరాంగుడు, సుల్తానుని సంకీర్తనా బహిష్కారాజ్ఞను నిరసించి సంకీర్తనాబృందముతో వీధుల బయలుదేర సంకల్పించెను. అందులకు ఆ నవాబు అలిగి, తానే స్వయముగ నేతెంచి, ఒక

సంకీర్తనబృందమును జెల్లాచెదురు గావించి, మృదంగముల బగుల గొట్టించెను. అనేకులు చెరసాల నుంపబడిరి. ఆవార్తనాలకించి గౌరాంగప్రభువు నాటిరాత్రి స్త్రీపురుష భక్త సంఘముతో వీధులవెంట నొక గొప్ప సంకీర్తనము ప్రారంభించెను. మెడలలో పుష్పహారములు, చేతులలో దివిటీలు, కంఠముల భగవన్నామముతో నా సంఘము ఎంతయో ఆనందజనకముగ నొప్పారెను. సుల్తానునగరి చేరునంతలో, నా భజన సంఘమునకు ఆశ్చర్యచకితులై, సుల్తాను మారిన వాడై గౌరాంగానుచరుడుగ నయ్యెను.

ఈరీతిగ నసూయగనున్న పండితబృందము గౌరాంగుని యగౌరవము పాలుజేయ గావించిన యత్నములన్నియు విఫలము లగుటచే చింతించి, వాసుదేవ సార్వభౌముని వద్ద పాఠశాలలో గౌరాంగుని సహపాఠియైన కృష్ణానందుడను తంత్రజ్ఞుని గౌరాంగునితో శాస్త్రచర్చ గావించి అగౌరవపరుప పంపిరి. కాని కృష్ణానందుడు సఫలీకృతుడుగాక పారిపోయెను. ఈవిధముగ బరిసర సంఘమున ముఖ్యులు తనను గుర్తింపకున్నను, శాంతముగ నూరకుండక తన మార్గమున కాటంకముల గల్పించి బాధింప జూచుచుండుటకు గౌరాంగుడు చింతించి, వారి నెట్లయిన మార్పు జేయనెంచి, దానికై తానే మార్పుజెంద సంకల్పించుకొనెను. అంతియగాక, గృహస్థాశ్రమము తన మార్గమునకు సహకారి కాజాలనిదయ్యెను. అందుచే సన్న్యాసము నాశ్రయించినచో దా స్వతంత్రముగ సంకీర్తనా ఉన్మత్తనిచందము ఎటనున్నను ఎట్లున్నను ఆటంకము కానేరదనియు దలంచి గౌరాంగుడు సన్న్యసింప సన్నద్ధు

డయ్యెను. శ్రీకృష్ణ సాన్నిధ్య మహాభాగ్యము యీ సంసార విదూరము. ఇది దగ్గర నుండునంతకాలము ఆ యదృష్ట ప్రాప్తి దుర్లభమనియు నాతడు తీర్మానించుకొనెను.

సన్న్యాసము

కాని సన్న్యసించుటకు బూర్వము మాతా సతుల అనుజ్ఞ గైకొనవలయునని శాస్త్ర వచనము. నాటి కాతనికి నిరువది నాలుగు వత్సరముల ప్రాయము, జననికి నలువదియేడు వర్ష ములు. పెద్ద కుమారుడైన విశ్వరూపుడు సన్న్యసించుటచే జింతించుచుండిన తల్లి యీ కుమారునిగూడ బోగొట్టుకొన స్థిచ్చగించునా? అది కల్ల. అటులే భార్యయగు విష్ణుప్రియయు గూడ గౌరాంగుని సన్న్యాసమున కానతి నిడ విముఖత్వమును ప్రబర్శింప, అయినను గౌరాంగుడు పట్టువిడువక మాత్రాజ్ఞ కొరకు సమాధాన వచనముల నెంతయో యత్నించుచుండెను. ఒకనాడు అతడు తన తల్లిని జేరి, ఆమెకు సంకల్పబలముచే జ్ఞానమునొసంగి, తన సన్న్యాసమునకు అనుజ్ఞను బడసి, మరల నాజ్ఞానము నామెనుండి గ్రహించినట్లు కొందరు వాఖ్యానిరి. అట్లుగాక, నొకనాడు గౌరాంగుడు కడుపునొప్పి వచ్చినట్లు నటించి, మరణావస్థలో నున్నట్లు, బాధ నొందినట్లు అభిన యించుచు, కైవల్య ప్రాప్తికి సన్న్యాస మావశ్యకమని మాతా భార్యలకు నచ్చజెప్పి, సన్న్యసింప వారి యాజ్ఞనుబొంది, శాంతముగ శరీరత్యాగము గావించెదనని వేడుకొనగ, వా రాజ్ఞ నిడిరనియు, నంత నాతడు ఆనందము జెందెననియు గొందరికథనము. ఏది ఎట్లున్నను గౌరాంగుడు ఎటులో ఆ స్త్రీ

ద్వయమునుండి అనుజ్ఞ బొందెనని చరిత్ర. ఈ విధముగ ననుజ్ఞా సంపాదనము గావించి, వారికి సమ్మతముగ వారి సంతృప్తికై దూరదేశవాసము గాక, నవద్వీపమునకు అతిదూరముగాని జగన్నాథక్షేత్రమున దా నుండునట్లును, వారు దలంచునంత దర్శన మొసంగునట్లును ఆన నిడి, యా వనితామణుల జిత్తములు నాతడు గుదుట పరచెను.

అంత 1509 వ సంవత్సరమున, తన యిరువది నాల్గవ యేట, నర్ధరాత్రమున గౌరాంగుడు గృహాదుల విసర్జించి, ఆ చీకటిరాత్రి పయనించి, గంగను దాటి, కాట్వానగరమున గల కేశవభారతీ స్వామి ఆశ్రమమును చేరుకొనెను. కేశవ భారతియు యువకుని స్వరూప సౌందర్యాదికమును మాత్రమే గాక విద్యావినయాది సర్వసుగుణ సంపత్తిని గ్రహించి, సన్న్యసింప సంపూర్ణాధికారియని నిర్ణయించి, గౌరాంగునికి సన్న్యాస మొసంగి, శ్రీకృష్ణ నామామృతపాన పారవశ్యము గలవాడగుటచే శ్రీకృష్ణ చైతన్యుడను యోగపట్ట ప్రదానముజేసెను.

కేశవ భారతిని జేరుటకు బూర్వము, గయాక్షేత్రమున గౌరాంగుడు ఈశ్వరపురీ స్వామి దగ్గర మంత్రోపదేశమును గైకొనినట్లు చూచియున్నాము. ఈశ్వరపురీ మాధవేంద్ర పురీ స్వామి శిష్యుడనియు గనియున్నాము. ఈతడు మాధ్వ వైష్ణవ సంప్రదాయమునకు జెందినవాడనియు ప్రతీతి. కేశవ భారతియు మాధవేంద్రుని శిష్యుడని కొందరి వాదము. కాని అతడు రామానుజీయ సంప్రదాయమునకు జెందిన సన్న్యాసి అని కొందరి భావము. అందుచే చైతన్య సంప్రదాయము మాధ్వమా రామానుజీయమా అను ప్రశ్నయు విద్వల్లోకమున

కలిగెను. మంత్రోపదేశ మటమైనను తురీయాశ్రమము కేశవునివద్ద గౌరాంగుడు స్వీకరించుటచే గౌరాంగుని గురువు కేశవ భారతియే యగుననియు, నందుచే గౌరాంగుని సంప్రదాయము రామానుజీయమనియు విశ్వసించి, వంగీయ వైష్ణవము అనగా శ్రీకృష్ణచైతన్య సంప్రదాయము రామానుజీయ వైష్ణవముగ రూపొందించిరి కొందరు. ఈశాఖ ప్రాచీనము అనియే చెప్పనొప్పును. కాని యీమిమాంసను బైకి నుద్ధరించి, అది మాధ్వమనియే నిర్ణయించి, చైతన్య సంప్రదాయము వారు కొందరు గౌడీయమతమునొకదానిని నెలకొల్పిరి. నవద్వీప పట్టణమున గంగ కావలిదరినున్న మియాపురము దీనికేంద్రము. ప్రథమ శాఖీయులు, పూర్వాచారపరీణులైయుండ, గౌడీయులు కొంచెమాధునిక భావవిభూషితులై, పాశ్చాత్యదేశ గమనమునుగూడ శ్రీరామకృష్ణమఠ సన్న్యాసులవలె జేసి, అందందు మఠముల స్థాపించి, దేశవ్యాప్త ప్రచారముగావించుచున్నారు. కించి దభిప్రాయభేదము లుత్పన్నములైనను ఈ శాఖాద్వయమునకు శ్రీకృష్ణచైతన్యుడే ఆదర్శము, ఆరాధ్యుడు.

కాని వైష్ణవమున దశనామ సన్న్యాసము గానము. మాధ్వమతమున తీర్థసంప్రదాయముమాత్రము దక్షిణదేశమున గలదు. మధ్వాచార్యుడుగూడ అద్వైతసంప్రదాయమున సన్న్యసించి, ఆనందతీర్థు డయ్యెనుగదా. రామానుజీయ సంప్రదాయ సన్న్యాసులు జియ్యరు అనియు, నుత్తర దేశమున గోస్వామిగ నింబార్క వల్లభాదుల సంప్రదాయమున ప్రఖ్యాతము. కాని నింబార్క వల్లభులు సన్న్యాసమును విధింపలేదుగదా. మరియు మాధవేంద్రపురినుండి సన్న్యసించినచో కేశవుడు భారతిగాక

పురి యను దశనామమును బొందియుండనగును. కాని గౌడీయము ఈ నియమమును బాటింపక, వారి సంప్రదాయమున తీర్థ పురి భారతి సరస్వతీ నామముల తమ సన్న్యాసులకు ఒసంగుచున్నారు. శంకర సాంప్రదాయిక మఠములలో నట్లు జరుగుట కవకాశ మావంతయు గానరాదు. సన్న్యాస మే సంప్రదాయమైయున్నను, చైతన్యుడు, పురి భారతి పట్టముల గ్రహింపక, శ్రీకృష్ణచైతన్య నామమును మాత్రము స్వీకరించి, కాలక్రమమున శ్రీకృష్ణచైతన్య మహాప్రభువు అని మహాప్రభు వనెడి వ్యవహారము నొందుట గమనార్హము. అటులేగదా తోతాపురి స్వామిదగ్గర సన్న్యసించిన గదాధరుడు శ్రీరామకృష్ణ పురి స్వామిగాక, శ్రీరామకృష్ణ పరమహంసయై, ప్రపంచవ్యాప్త యశస్సు నార్జించుట! వ్యక్తిత్వము లేనివారికి సంప్రదాయములుగాని, ప్రత్యేక సంప్రదాయకర్త లకు బూర్వ సంప్రదాయము లేల?

జగన్నాథక్షేత్ర వాసము

అంత శ్రీకృష్ణ చైతన్యుడు భక్తులయొక్కయు దల్లియొక్కయు గోర్కి ననుసరించి, జగన్నాథ క్షేత్రముననుండ దీర్మానించుకొనెను జగన్నాథుని ప్రథమ దర్శనమాత్రమున నతడు గర్భాలయమున దేహస్మృతి బాసి పారవశ్యము నొందెను. జగన్నాథమున శ్రీ చైతన్యునికి వాసస్థానము నేర్పాటు గావించి, నిత్యానంద హరిదాసాది భక్త బృంద మంతయు నట కేగుదెంచి, శ్రీకృష్ణ చైతన్య సన్నిధానమున సేవలజేయుచు, నామామృతమును గ్రోలుచు, ఆతని అవ్యయానంద అనుభూతుల వీక్షించుచు, నుండిపోయిరి.

యాత్రలు

స్థిరవాసరము పూరీక్షేత్రమైనను చైతన్యుడు, తరచు యాత్రల కేగుచుండెడివాడు. ఇచట చేరిన బిమ్మట ప్రభ మమున దక్షిణయాత్ర గావింప నాతనికి సంకల్ప ముదయించెను. సన్న్యసించి దక్షిణదేశ మేగియున్న తన సోదరుడు, విశ్వరూపు డెందైన కానిపించునేమో యను భావముండెను. పాదచారియై గోవింద భట్టు నా నొకనిమాత్రము వెంట గొని, యాతడు ప్రగారణ్యముల బయనించి, అనేక గ్రామముల దిరిగి, అసంఖ్యాకులచే సంకీర్తనము గావింపజేయుచు, శ్రీకూర్మమును జేరెను. అట వసుదేవుడను కుష్ఠురోగికి, స్పర్శమాత్రమున నా మహావ్యాధిని నిర్మూలించి, గోదావరీ తీరమునగల రాజమహేంద్రపురిని గౌరాంగుడు చేరెను.

గోదావరి కావలి యొడ్డున, కొవ్వూరు నగరమున రామానందుని గాంచి, చైతన్యుడు కొంత ప్రసంగము గావించి, యీతనికి శ్రీకృష్ణ భక్తి తన్మయత్వము గావించెను. ఈ రామానందుడు సుప్రసిద్ధ రామానంద సన్న్యాసి కాడనియు, నితడు ఒక దేశపాలకుడనియు గొందరందురు. అంత మరల దక్షిణాముఖముగ శ్రీకృష్ణ చైతన్యుడు గమనించి మంగళగిరి, తిరుపతి, కంచి, రామేశ్వర, సేతుబంధ, అనంతశయన, క్షేత్రముల వీక్షించి, యింక, శ్రీరంగాది అనేక దక్షిణ దేశ యాత్రల గావించి, మహారాష్ట్రమునగల పూనా నగరమును జేరెను. అటనుండి బరోడా యాస్థానమును గౌరాంగుడు జేరెను. పండరీక్షేత్రమున దుకారామాది భక్తుల గాంచెను.

ఈవిధముగ సర్వ క్షేత్రముల చైతన్య ప్రభువు రెండు వత్సరములు బర్యటించి మరల జగన్నాథమును జేరెను

మరల గొంతకాలమునకు బృందావన దర్శనాపేక్ష హృదయమున నొడముటచే, శ్రీకృష్ణ చైతన్యుడు శ్రీకృష్ణ విరహవేదన భరింపజాలక నటకు బయనమయ్యెను. మార్గ మధ్యమున వారణాసీ పట్టణమున గొంతకాలముండి, రాత్రిం బవలులు ప్రయాణము సాగించి, చైతన్య స్వామి మధురా నగరమును జేరెను. అటనుండి బృందావనమును జేరి, ఆనంద ముగ సంకీర్తనాదుల మైమరచి, ప్రజానీకమునుగూడ ఆనందో త్సాహముల గారాంగుడు అచట ముంచెను తిరుగు ప్రయాణమున మరల కాశికా క్షేత్రమున గొన్ని దినములు వాసం బుండి, ప్రకాశానంద సరస్వతీ స్వామియను సన్న్యాసిని పరివర్తనునిజేసి, జగన్నాథమును మరల చైతన్యస్వామి జేరెను.

తన్మయత

జగన్నాథ క్షేత్రమున నుండుకాలమున, గారాంగుని, వల్లభాచార్యుడు దర్శించెను. ఒక దినమున చైతన్యునికి కృష్ణ విరహవేదన అధికమై భరింపరానిదయ్యెను. అందుచే నారాత్రి సమయమున నేకాంతముగ సముద్రతీరమున కరిగి, అజలముల ప్రతిబింబించుచున్న చంద్రుని గాంచి, శ్రీకృష్ణుడే యని విశ్వసించి, ఒకదాటున గారాంగుడు సముద్రమున దుమికెను. ఆ ప్రాంతముల మత్స్యములకై వలను వేయుచున్న జాలరి వలలో గారాంగుని శరీరము జిక్కెను. ఒడ్డునకు బలముతో లాగిజూచిన యాచేపలవాడు భయాందోళనములతో నగరి

కేగి, విషయము దెల్ప, శిష్యులు వెళ్ళి గాంచిరి శరీరము బహు స్థూలాకృతి దాల్చియుండుటచే ఆశ్చర్యము నొంది, భయవిహ్వలులై, దుఃఖమున నామ సంకీర్తనము శిష్యులు గావించిరి. క్రమమున శరీర స్థౌల్యము తగ్గి, సహజ శరీరముగా మారి, గౌరాంగప్రభువు కన్నుల దెరచెను. అట్టి అసమాన తన్మయతాలోకమున జగన్నాథమున చైతన్యప్రభువు శిష్యులతో నుండెను.

మహా సమాధి

ఈవిధముగ భక్తి పారవశ్యమున నున్న గౌరాంగుడు క్రీ. శ. 1533, ఆషాఢ మాసమున నొకరాత్రి పూర్వమువలె సముద్రతీరమున కరిగి, అంతర్ధానమయ్యెను. ఆ పవిత్రమైన శరీరము ఎవరికిని లభింపలేదని చరిత్ర. ఈవిధముగ గౌరాంగుడు, సుమారు నలువదిఏడు వత్సరములు భౌతిక దేహమును ధరించి, నాలుగు యుగములకు సరిపడు భక్తివృష్టిని ధరామండలముపై గురిపించి, శ్రీకృష్ణావతారకాలమున బృందావనమున గలిగిన భక్తిచైతన్య తరంగముల మరల గల్పించి, శేకెత్తించి, దేశమునంతటిని ముంచెత్తెనన నగును. ఆ మూర్తి స్వరూప పారవశ్యములు నాడేగాక, నేడును భక్తకోటి హృదయము నావేశించియుండి, సంకల్పించినమాత్రమున భక్త్యావేశముల గల్పించుచు, దారణోపాయమును జూపుచున్నవి ఈవిధముగ శ్రీకృష్ణచైతన్యుడు పూర్వాచార్యులవలె గేవలము గురుతుల్యుడు మాత్రముగాక, సర్వ ముముక్షుహృదయాధివాసుడై, హృదయపతియై, అధినాథుడై, పాలకుడై, మహాప్రభువను

సార్థకనామమును బొందెను. అందుచే నితరులవలెగాక గౌరాం గుడు శ్రీకృష్ణచైతన్యమహాప్రభువని ప్రఖ్యాతి నొందెను. అతని అనుభూతి సంచయము అవాఙ్మానసగోచరము, అతులము. ముముక్షుకోటి కాతని స్థితులు ఆదర్శప్రాయములు అనుభవైక వేద్యము. పూర్వాచార్యులు సిద్ధాంతముల బోధింప, నీ మహా ప్రభువు ఆచరించి, అనుభవించి, అనుభవింప జేసి, ముముక్షు లోకమునకు సర్వదా సర్వధా కృతజ్ఞు డాపాత్రుడు. ఎంతకాలము శ్రీకృష్ణభక్తి విశ్వమున నుండునో అంతకాలమువరకు శ్రీకృష్ణ చైతన్యమహాప్రభు నామము స్థిరస్థాయి నిలచియే యుండును.

Hail thee O Chaitanya - the Victor of my heart,
Mark the rhythm of his mystic dance in lofty
ecstasy quite alone.
Merrily sounds the tabour and the cymbal's note
keeps time.
The joyous band following him sing and dance
merrily - merrily;
He steps a pace or two onwards in his dancing gait,
And knows the rest - intoxicated with his own
over - flowing joy.
Oh my heart's Lord, how can I express the love
I have for thee ?
Saha Akbar craves drop from the sea of thy
piety and love [126]

నా హృదయాధినాథుడైన ఓచైతన్యా! నీకు జయమగుగాక. ఆతని సమున్నత పారవశ్యముతోగూడిన ఆనందనృత్య శ్రావ్య త్వము నేకాంతముగ గాంచుము. మృదంగ మానందముగ ప్రోగ, తాళము లయ వేయుచున్నది. తన్మయులగు భక్త

126. Editor : Vedanta Kesari, 1958, p. 458

బృందము అనుసరించుచు సంతోషముగ నృత్యగానముల గావించుచున్నది. ఆతడు తన నృత్యగమనమున నొకటిరెండడుగులు ముందునకు వేయును. సముధృత పారవశ్యముతో నితరుల నెరుంగును. ఓ నా హృదయ పతీ! నీపై నాప్రేమ నెట్లు తెలుపగలను? సాహో అక్బరు నీ భక్తిప్రేమసాగరమున నొక బిందువుకొరకై అపేక్షించుచున్నాడు.

అచింత్య ద్వైతాద్వైత వాదము

నామసంకీర్తనము

కలేర్దోషనిధే రాజన్నస్తి హ్యేకో మహాన్ గుణః।
కీర్తనాదేవ కృష్ణస్య ముక్తబంధః పరంవ్రజేత్॥

12. 13. 51.

రాజా! కలిదోషనిధి నివారించి, మహాగుణాత్మకమైన శ్రీకృష్ణ సంకీర్తనచేతనే బంధవిముక్తి గలుగునని శుకయోగీంద్రుడు పరీక్షిన్మహారాజునకు భాగవతమున నుపదేశించెను. 'సంకీర్త్యమానో భగవా ననంతశ్శ్రుతానుభావో వ్యసనం హి పుంసాం। ప్రవిశ్య చిత్తం విధునోత్యశేషం యథా తమోఽర్కోఽభ్ర మివాతివాతః॥' (12.12.49) సంకీర్త్యమానుడై, శ్రుతానుభావుడైన భగవానుడు పురుషుని చిత్త

మును ప్రబోధించి, గిరి గుహాంతరమైన అంధకారమును సూర్యుడు నివారించుచందము అతని దుఃఖము నిశ్శేషముగ నిరాస మొనరించును అను భాగవతశాస్త్రవచన విశ్వాసముచే, శ్రీకృష్ణచైతన్యుడు వివిధరూప సిద్ధాంతముల విచారణా గ్రహణము గావించి యుండియు, నవి యన్నియు సారహీనములని నమ్మి, కేవలము హరికీర్తనా మూలమునమాత్రమే సాక్షాత్తు శ్రీకృష్ణ పరమాత్మ దర్శన, స్పర్శన, సంభాషణాది మహా భాగ్యము లభించుననియు గ్రహించి, భక్తిముందు ముక్తియు అసారమనియు, నందును భక్తికంటె ప్రేమమిగుల ఫలదాయక మనియు నాతడు తెలిసి, దానినే అనుష్ఠానమునం దుంచెను. ఎచట కేగినను, ఎవరితో వాదించినను, సంభాషించినను, చైతన్యుడు శాస్త్రచర్చయు సిద్ధాంతవాదముల రానీయక, కేవలము భక్తి సాధనా ఫలితముల గూర్చియు, శ్రీకృష్ణ నామామృతానుభవ ప్రభావమును గూర్చియు దెలుపుచు, తా ననుభవించి, అందలి మాధుర్యమును ప్రదర్శించి పంచి పెట్టుచు, తన సర్వాకర్షణీయ మోహనరూపముచే జనుల నాకర్షించి, సత్యపథాను వర్తులనుగ నొనరించెనుగాని శాస్త్ర చర్చా ఫలితముగ గాదు.

అందుచే నతడు ఇతరాచార్యులచందము నేదేని సిద్ధాంతమును నిర్మింప నెంచి, శాస్త్రవ్యాఖ్యానముల రచింప లేదు. ఆతనిచే రచింపబడిన శిక్షాష్టకము, శ్రీజగన్నాథ స్తోత్ర ములు సిద్ధాంత విషయముల నేమాత్రము దెలిపియుండలేదు.

అయినను శ్రీకృష్ణచైతన్య అనుచరకోటిలో ముఖ్యులైన సనాతనగోస్వామి, రూపగోస్వామి, జీవగోస్వామి, విశ్వనాథ చక్రవర్తి, బలదేవ విద్యాభూషణుడు, నాబడు నియైదుగురు సిద్ధాంతభాగమును గైకొని, యొక సిద్ధాంతముగ రూపొందించి గ్రంథముల రచించిరి. వంగీయ వైష్ణవ సిద్ధాంతమునకు వీరే ఆచార్యులు. వివిధ మాధవము, లలిత మాధవము అను రెండు నాటకములను, భక్తిరసామృత సింధువు, ఉజ్జ్వల నీలమణి, లఘు భాగవతామృతము లనెడు గ్రంథముల రూపగోస్వామి నిర్మించెను. ఇవి వైష్ణవ సిద్ధాంత వివరణమున ముఖ్యములు. బృహద్భాగవతామృతము, వైష్ణవ తోషణి యను భాగవతపురాణవ్యాఖ్యను సనాతన గోస్వామి లిఖించెను. భాగవత సందర్భము అని జీవగోస్వామి నిర్మింప, రసకాదంబిని, భావార్థదీపిక యను భాగవత వ్యాఖ్యను విశ్వనాథ చక్రవర్తి రచించెను. బ్రహ్మసూత్రములకు, గోవిందభాష్యముఅని బలదేవ విద్యాభూషణుడు రచింప, చైతన్యచంద్రోదయ మని పరమానందుడు రచించి, వంగీయ వైష్ణవ సాహిత్య సృష్టి గావించి, సిద్ధాంత స్వరూపమును గల్పింప గలిగిరి.

మాధ్వమా ? రామానుజీయమా ?

The influence of Madhva is very definitely damonstrable in the commentary of Baladeva Vidyabhushana[127] మధ్వాచార్యుని ప్రభావము బలదేవ విద్యా

127. Prof. Surendranath Das Gupta : The Cultural Heritage of India, Vol. 3, p. 6

భూషణుని భాష్యమున స్పష్టముగ ప్రదర్శితము అని సురేంద్ర నాథ దాసుగుప్త అభిప్రాయము. చైతన్య సంప్రదాయము మధ్వ వల్లభాచార్యుల సిద్ధాంతముల ననుసరించెనని కొందరి తాత్పర్యము.[128] Though some of the writers belonging to this school call themselves the followers of Madhva, in their thought they are really nearer Ramanuja, since they emphasize identity, even while they admit differences[129] ఈ వాదమునకు జెందినవాదులు మధ్వానుచరులమని తెలుపుకొనియున్నను, వారు భేదమును దెలుపుచు, నభేదమునుగూడ నొక్కి వక్కాణించుచుండుటచే వీరు తమ భావముల రామానుజునకు సన్నిహితులు అని పండిత రాధాకృష్ణని అభిప్రాయము. మధ్వసాంప్రదాయిక సన్న్యాసులు ఉత్తర హిందూస్థానమున అరుదుగ నుండుటయు, చైతన్య సాంప్రదాయిక సన్న్యాసులు మధ్వానుచరులనియు మాధ్వగౌడీయులనియు తెలియబడుట స్పష్టము అయినను వీరు మధ్వసిద్ధాంతమునకు భిన్నులు. చైతన్యుడు మధ్వకేంద్రమైన ఉడిపి నగరమునకు వెడలియుండునప్పుడు, అచట వైష్ణవమునుగూర్చి ప్రసంగించెనట. అట్లయినను వీనికి, మధ్వమతస్థుల కెట్టి పోలికలును గానరావు. వైష్ణవ చతుస్సంప్రదాయములలో నింబార్క సంప్రదాయమునకు వీరితో మిగుల సామ్యము గోచరమని ఘుర్యే పండితుని తాత్పర్యము.[130]

---

128. Editor : Vedanta Kesari, 1959, p 162

129. Dr. S, Radhakrishnan : Indian Philosophy, Vol. 2, p. 764

130. Prof. G. S. Ghurye : Indian Sadhus, p. 179

ఏ ముఖ్యసిద్ధాంతము ననుసరించినట్లు బాహ్యమునకు దోచినను, చైతన్యేయులు ఒక విశిష్ట సిద్ధాంతమును నెల కొల్ప గలిగిరి. అదియే అచింత్య భేదాభేదవాదము నా బర గును. అది a unique feature in Indian thought [131] అని జగదీశ్వరానందుని విశ్వాసము. అది, రామానుజ మధ్వ విష్ణు స్వామి నింబార్క- వల్లభాది భక్తిసిద్ధాంత ప్రబోధకాచార్యు లకు భిన్నమై యొప్పును. The consorted figure of Radha and Krishna most adequately symbolizes this doctrine. The Bheda and Abheda of Radha and Krishna is Achintya [131] రాధాకృష్ణద్వయమూర్తియే యీ సిద్ధాంత రూపము. రాధాకృష్ణుల భేదాభేదము అచింత్యము. జీవ గోస్వామి అభిప్రాయమున, శక్తిశక్తిమానులైన రాధాకృష్ణులు అభేదమును భేదమునైన సంబంధమున నుందురు. ఇరువురు చిత్స్వరూపులుగాన భేదాభేదమున నుందురు.

బ్రహ్మము

అద్వైతులచే బ్రహ్మము నాబడిన తత్త్వము, భక్తు లకు భగవానుడై, శ్రీకృష్ణరూపమున నవతరించెను. ఈ పర మాత్మ తన అచింత్యశక్తి ప్రభావమున స్వరూప, వైభవ, జీవ ప్రధానరూపముల చతుర్విధమై, సూర్యుడు, తేజోమండ లము, కిరణములు, ప్రతిబింబములు, ప్రకాశము నా చతుర్విధ ముగనై నటుల అగును శ్రుతి, సాకార నిరాకారములను, సగుణ నిర్గుణములను ప్రతిపాదించినది. అటులే భేదశ్రుతులు అభేద

131. Swami Jagadiswarananda. Prabuddha Bharata, 1946, p. 149

శ్రుతులును శాస్త్రముల గలవు. వాని వ్యాఖ్యానమున ముఖ్య వృత్తి పరముగ ననువదించు నర్థముల బోనాడి, లక్షణ గౌణవృత్తులచే దాత్పర్యముల గల్పించుటయు నసమంజసము. మరియు, నిరాకార నిర్గుణత్వములకు అధిక ప్రామాణ్యము నొసంగి, సాకార సగుణములకు ఔపచారిక అర్థముల గల్పించుట అన్యాయమని జీవగోస్వామి తాత్పర్యము. అందుచే నీరెండు సగుణ నిర్గుణములు సత్యములే యగుచున్నవి. ఆతని దృష్టిలో వేదాంతుల బ్రహ్మము, వైష్ణవుల భగవానుడు ఒక్కడే. కాని వివిధ సిద్ధాంతములు ఒకొక్కస్థితికి ప్రాధాన్యము నొసంగియున్నవి. ఆ పరమాత్మ గ్రహణమునకు వేద వేదాంతము లెంత ప్రామాణికములో, పురాణేతిహాసములు గూడ ప్రమాణములే యగును. అవి బ్రహ్మమును సచ్చిదానంద లక్షణోపేతుడైన విష్ణువుగ నిర్వచించుచున్నవిగదా! ప్రాకృతిక గుణశూన్యుడగుటచే నాతడు నిర్గుణుడు అనబడెను. సర్వజ్ఞత్వాది సర్వశక్తిత్వాది లక్షణోపేతుడగుటచే నతడు సగుణుడు. ఈగుణము లతని సూచించి, అతనియం దిమిడియుండును. ఆతడే యీసృష్టికి ఉపాదాన నిమిత్తకారణుడు. అతడు తనపరాశక్తి మూలమున నిమిత్తకారణుడై, అవిద్యాశక్తిద్వారమున ఉపాదానకారణుడగును. అతడనంత అవతారముల దాల్చుచుండును. అందు శ్రీకృష్ణపరమాత్మ సంపూర్ణావతారము.

బ్రహ్మమునకు సచ్చిదానందములతో స్వరూప, మాయా, జీవ శక్తులు నాత్రివిధ శక్తులు గలవు. స్వరూపశక్తి చిచ్ఛక్తి నాబడి ఆతనియందే యుండి, ఆంతరంగిక శక్తి

యనబడినది. అదియే సచ్చిదానందరూపమున సంధినీ, సంవిత్, హ్లాదినీ అనబడు లక్షణముల గలిగియున్నది. సంధినీ గుణము మూలమున బ్రహ్మము తా సత్స్వరూపుడై, ఇతరులకు సత్తా నొసంగును. సంవిదంశమున దా గ్రహించుకొనుచు నితరుల దెలియ సమర్థులజేయును. హ్లాదినీ లక్షణమున దా నానందించుచు నితరులకు ఆనంద ప్రదానము గావించును. ఈ లక్షణా త్రయమే శుద్ధస త్త్వము నాబరగును. దానిలో సంధినీశ క్తి అధికమగుచో ఆధారశ క్తిగను, సంవిదాధిక్యమున ఆత్మవిద్యగను, హ్లాదినీ యభివృద్ధిచే గుహ్యవిద్యయగు భ క్తిగను బరిణమించును.

మాయాశ క్తి బ్రహ్మముయొక్క స్వరూపశ క్తిపై నాధారపడుచు జడమై యుండును. దీని బహిరంగ శ క్తి యనియు నందురు. అది గుణమాయా అనియు, జీవమాయా అనియు ద్వివిధము. గుణమాయ స త్త్వరజ స్తమో రూపమై సృష్టికాలమున స్థూల జగద్రూపము గాంచ, ద్వితీయమైన జీవ మాయ జీవుని తన సహజస్థితి మరచునట్లు జేయుచు సృష్టి కార్యమునకు సహకారి యగును.

జీవశ క్తి సర్వ జీవస్వరూపము. దీనినే తటస్థశ క్తి యనియు నందురు ఈ శ క్తిచే జీవులు సృజింపబడుదురు.

ఈ శ క్తులు బ్రహ్మమున నవినాభావ సంబంధమున నుండి, స్వరూపశ క్తి గుణములమాత్రము బొంది, మాయా గుణముల బొందకుండుటచే, బ్రహ్మము సగుణమనియు నిర్గుణ మనియు నేకకాలమున వచింపబడును. జీవులు అంశరూపము గాక, బ్రహ్మశ క్తియొక్కమూర్తులని బలదేవ, జీవగోస్వాముల సిద్ధాంతము.

మాయాశక్తిబద్ధులై జీవులు తమ నిజ స్థితిని మరచి యున్నారు. మాయాశక్తిపాశముల ద్రెంచి, తమ నిజతత్వము నెరుంగ మార్గము భక్తి. శ్రీకృష్ణ భగవానునియందు రుచి నభివృద్ధి గావింపగ సాధకునికి భగవదనుభూతి సిద్ధించును. ఆ భక్తి సాధనమునకు రాధికాదేవియే యుదాహరణము. ఆమె అనుభవించిన విరహవేదనయే భక్తునకు మార్గదర్శకము. బ్రహ్మమునకై జీవుని నిర్వ్యాజ ఆర్తియొక్క ప్రత్యక్ష నిదర్శనమును, అభివ్యక్తమూర్తియు నా రాధికయగును. అటులే ఆమెయందు శ్రీకృష్ణునికిగల అపార ప్రేమానుగ్రహ సంచయమే బరమాత్మకు జీవునియందుగల ప్రేమ సంపద. అందుచే భక్తి సాధనమునకు రాధావధూటియొక్క శ్రీకృష్ణ సందర్శనా తృష్ణయు, నందుల కామె అనుభవించిన తీవ్రవేదనయు వంగీయ వైష్ణవ మతావలంబకులకు బరమాదర్శము.

విరహవేదన

తత్సాధన సిద్ధికై శ్రీకృష్ణ చైతన్యుడు పూర్వాచార్యుల మార్గమును వీడి, వినూత్న పథమును ద్రొక్కెను. భక్తి యన అర్చనాదిక సాధనములుగాక, ఆ పరమాత్మను ఐహికవిషయముల నన్నింటికంటె నెక్కువగ ప్రేమించుట యని బోధించెను. అందుచే నతనికి బృందావన క్షేత్రమున, యమునా నదీతీరమున, శ్రీకృష్ణు సన్నిధానప్రాప్తికై యలమటించు వ్రజకన్యకలే యాదర్శము. వారిలో నగ్రగణ్యయగు రాధికా దేవియే పరమ గురుమూర్తి.

నామ సంకీర్తనము

శ్రీకృష్ణచైతన్య డందులకై అర్చనాది వైధి భక్తినిద్రోసి, పరాభక్తి యను ఆర్తభక్తినే యుపాసించి, భక్తులచే నుపాసింప జేసెను. కావున ఆ యూర్తి ఉద్భవించి పెంపొందుటకై యీతడు, విరహవేదనాభారమున గన్నీటిని ప్రవాహ తుల్యముగ గార్చుటయేగాక, సంకీర్తనము, సత్సాంగత్యముల భక్తులకు ముఖ్యముగ గావించెను. ఆ సాంగత్య సంకీర్తనములలో గూడ నాతని మార్గమునందు విశిష్టత గాంచెదము. సంకీర్తనమునకు తనకు అర్హులని నమ్మకము గలవారినే రా నవకాశ మొసంగెడివాడు. అర్హతలేక పాల్గొన కౌతూహలమున నున్న వారు లో ప్రవేశింప వలను పడెడిదిగాదు. అటులే సంకీర్తనయు ప్రత్యేకమే. త్యాగరాజు, సూరదాసు, మీరాది భక్తుల వలె నతని సంకీర్తన కీర్తనారూపము గాదు. కీర్తనములు భావయుక్తములై భగవంతునికి భక్తుడు, తన బాధలనో, ఆనందమునో వ్యక్తము గావించునట్లుండును. అట్టి సంబంధము శ్రీచైతన్యునికి మనస్కరించినది కాదు. అది ఏకాగ్రతకు భంగము కలుగునని అతని విశ్వాసమేమో! అందుచే నతడు తన యిష్టదైవమైన శ్రీకృష్ణుని నివిధ నామముల మాత్రము రాగతాళయుక్తముగ జేసి, భావరహితముగ సంకీర్తనము జేయుచుండును. ఒక నామమును సంకీర్తనముగ నైకొనినచో నా నామము కనీసము అర్ధగంటకాలము పట్టెడిదట. సంకీర్తనాసమయమున నెల్లరు కూరుచుండక, మృదంగతాళములు లయస్థానమున ప్రయోగించుండ, ఉచ్చస్వరమున గళ

ములు గానము జేయుచుండ, బాదములు లయ ననుసరించి నృత్యము గావించుచుండ, హస్తాది సర్వేంద్రియములు వివిధ భంగిమముల ప్రబదర్శించుచు, మనోవాక్కాయములు మాత్రమేగాక బరిసరములుగూడ నొక భక్తిపారవశ్య ప్రవాహమున మునిగి తేలుచుండవలెను. మరియు నా నామము ప్రథమతః తదనుగుణ నామములతో గూడియుండియు, క్రమక్రమముగ ముఖ్యమైన నొకే నామముపై సంకీర్తనము నిలచి, హృదయముల నిండి, కంరముల బొంగి, పరిసరముల ప్రబవహించి, నెల్లర నానంద తన్మయత్వమున నీదులాడజేయును. ఉదాహరణమునకు 'నందనందన గోపాలా నవనీతచోరా గోపాలా' అను నామము ప్రథమతః పూర్తిగానున్నను, సంకీర్తన కొంతకాలము కావుటతోడ, సగమున 'నందనందన గోపాలా' శబ్దములకే కేంద్రీకృతమై, మరల కొంతకాలము నకు 'గోపాలా' అను పదముపై నిలచిపోవును.

ఈ సంకీర్తనా విధానముచే, క్రమక్రమముగ హృదయము ప్రచలితమై, సర్వ నాడీ సంచయము పరిస్పందితమై, మనోవాక్కాయములు ఏకస్వనములై, అలౌకికమును, అద్వయమును, అద్వితీయమును అయిన అత్యద్భుతానందమున భక్తులు మునిగిపోవుదురు. ఒక్కొక్కనాడు, సంకీర్తనమున విరహము ప్రదర్శితముకాగా నొక్కొక్కనాడు శ్రీకృష్ణ సందర్శనానందము ప్రకటితమగును. ఆ సంకీర్తనమునకు కేంద్ర స్థానమున గల శ్రీకృష్ణచైతన్యుని యా యా సమయములగల చిత్తప్రవృత్తి నాటి వాతావరణమును సంచలనము గావించి, ఎల్లర హృదయముల నేకప్రకాటి నీడ్చుకొనిపోవును. అందుచే

నెల్లర కేకీభావము ఏకానుభూతి గలిగి, భగవదనుభూతియందు దన్మయు లగుచుండెడివారు.

పూర్వ వైష్ణవవిధానములలో నిట్టి సంకీర్తనాపద్ధతి అభావము. భారతదేశమున నీసంకీర్తన శ్రీకృష్ణచైతన్యుని తోడనే ప్రారంభమేమో! 'పరి త్వా గిర్వణో గిర ఇమా భవంతు విశ్వతః।' (ఋ 1 10.12) ఓ సంకీర్తన ప్రియుడా, ఈ కీర్తనములు నిన్నన్నిదిక్కుల నావరించునుగాక అను ఋగ్యజుర్వేదీయ మంత్రమును వ్యాఖ్యానించుచు, డాక్టరు బోసు మహాశయుడు The Vedic sages discovered the secret that the song was the medium of expression for the intensest feelings. So their love of God expressed itself in songs [132] వేదఋషులు గాఢమైన మనోప్రవృత్తుల నభివ్యక్తము జేయ కీర్తనములు మార్గమును రహస్యమును గ్రహించిరి. అందుచే వారి భగవత్ప్రేమ కీర్తనారూపమున వ్యక్తమయ్యెను అని తెలిపి, This tradition of prayer through song has persisted through the ages in India [132] కీర్తనరూపమున ప్రార్థించు సంప్రదాయము భారతావనిలో యుగములనుండి గలదని వాకొనెను. ఈవిధముగ Down through the ages the sky of India has rung with songs of love and devotion [133] అనేక యుగములనుండి భారతవర్ష గగనము భక్తిప్రేమ కీర్తనములచే మారుమ్రోగినది అనియు నాతడు దెల్పుచు, Here prayer is the musical out-burst from the love-filled heart of man. This simple and direct prayer comes from the

132. Prof. A. C. Bose . The Call of the Vedas, p. 94
133. Prof. A. C. Bose The Call of the Vedas, p. 82

child as well as from the adult [133] ఇచట ప్రార్థన మానవుని ప్రేమప్రపూర్ణ హృదయమునుండి గానరూప ఉద్వేగము. శిశువునుండి వృద్ధునివరకు నెల్లరనుండి యీ నిరాడంబర ప్రత్యక్ష ప్రార్థనము వెలువడును అని వచించును. ఈ సంకీర్తన విధానము హృదయవీణను మీటి సుసూక్ష్మనాడులకూడ గదిలించును. ధీకుశలత లేనివారినిగూడ జలింప జేయును. అందు చేతనే రవీంద్రనాథుడుగూడ, Music is the most direct of the arts, proceeding from the physical to the spiritual with seeking the aid of the intellect [134] సర్వకళలలో సంగీతము ప్రత్యక్షతమమై, ప్రజ్ఞాసహాయము నపేక్షింపక, స్థూలమునుండి పారమార్థికమునకు వెడలును అని వాకొనెను.

ఈ కీర్తన విధానమును బూర్వోక్తచందము నారద, శాండిల్య భక్తి సూత్రములుగూడ నుతించియున్నవి భాగవత శాస్త్రముగూడ 'శ్రవణం కీర్తనం విష్ణోః స్మరణం పాదసేవనం। అర్చనం వందనం దాస్యం సఖ్య మాత్మనివేదనం॥' (7.5.23) అని నవవిధ భక్తి విధానములలో కీర్తనమునుగూడ జేర్చియున్నది. అట 'కీర్తనం నామోచ్చారణాత్మకం' అని నిర్వచింప బడినది.

అందులకు శ్రీకృష్ణనామమును అవిచ్ఛిన్నముగ కీర్తించువారు ముక్తిని బొందుదురని వచించినది. స్కాందపురాణమున శ్రీకృష్ణనామ మాధుర్యమును వర్ణించి, అది మధురతమమనియు, సర్వోత్తమమనియు, దానిని భక్తితో గీర్తించు

133. Prof. A. C. Bose . The Call of the Vedas, p. 82
134. Prof. A. C. Bose . Prabuddha Bharata, 1955, p. 374

మానవుడు ముక్తి గాంచుననియు వాగ్గాన మొసంగినది. అందు చేత, వంగీయ వైష్ణవమునకు నామజప, నామసంకీర్తనములే ప్రధాన సాధనములు.

నేటి నామ సంకీర్తనము

కాని యీవిధాన, అనుష్ఠానవిధానము సర్వత్ర విపరీత ధోరణుల నభివృద్ధి గాంచినది. ఏకాంతిక భక్తి విధానముగ నున్న యీ సంకీర్తన పద్ధతి, బహిరంగ ప్రదర్శన రూపము దాల్చి, ప్రత్యేక ప్రదేశములగాక బహిరంగ స్థలముల, అధికారి నిర్ణయ నియమమునగాక అనర్హులగూడ జేర్చుకొనుచు, సన్నిహిత వాతావరణ పరిశుద్ధ్యము పారవశ్యత్వములకొరకు గాక బాహ్యప్రదేశ, దూరప్రదేశ ఉద్ధరణమునకై యను నట్లు దూరశ్రవణ యంత్రముల ధరించి, వికృత రూపమును దాల్చి హేయత్వము నొందినది. అంతియగాక, ఏకనామ ప్రాధాన్యము గతించి, సర్వ నామసంకీర్తనమై ఏకాగ్రతకుగాక మనోచంచలత్వమునకు దారి దీయుచున్నది. ప్రకృతమున 'హరే రామ హరే రామ రామ రామ హరే హరే! హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే!!' అను షోడశాక్షరీ నామము సర్వత్ర సంకీర్తనముల కుపయుక్తమగుచున్నది. ఇందు ప్రథమపాదము రాముని, ద్వితీయము కృష్ణుని దెలుపుచున్నది. రామత్వ కృష్ణత్వములతో నిర్వురు విష్ణ్వవతారములనెడి దొక్క- విషయము గాక సర్వేతరవిషయముల బోలికల గానము. అయినను ఉపాసకుడు గాని, భక్తుడు గాని, మనస్సును ప్రథమపాద కీర్తనసమయమున రామునిపై గేంద్రీక

రించి, వెంటనే ద్వితీయపాదమున కృష్ణునిపై నుంచుట గష్ట సాధ్యమగుటయేగాక, అట్లు గావింపగల్గినను, అది చిత్తచాంచల్యమును, ఉపాస్య వైరుద్ధ్యమును సూచించునుగాని ఉపాసనము ఏమాత్రము కానేరదు. అది చైతన్యుని విధానమునకు విరుద్ధ మగుటయేగాక ఉపాస్య విధానమునకు గూడ ప్రబల విరుద్ధము. ఇదేవిధముగ ననేక నామములతో దేశమున సంకీర్తనముతో నేకాహాదికములు జరుగుచు భక్తులకు సరియైన మార్గదర్శకములు గాక వ్యర్థముగ వ్యయప్రయాసలతోగూడిన వేడుకలై పరిణమించినవి. అందు ఏమాత్రము భక్తిప్రపత్తులు జనింపక, అర్థాల నుద్ధరింపక, ననర్థాలకు వినోద స్థానములుగ రూపొందినవి. అందుచే భక్తులు దీని గమనించి, శ్రీకృష్ణ చైతన్యుడు జూపిన ఉత్కృష్టపద్ధతిని గ్రహించి అనుసరించెదరు గాక ! 'ఆదౌ శ్రద్ధా తతః సాధుసంగో ఽథ భజనక్రియా। తతోనర్థ నివృత్తిః స్యాత్ తతో నిష్ఠా రుచిస్తతః॥ అథా సక్తి స్తతో భావ స్తతః ప్రేమాభ్యుదంచతి। సాధకానా మయం ప్రేమః ప్రాదుర్భావే భవేత్ క్రమః॥' మొదట శ్రద్ధా అంత సాధుసంగతియు, నంత నామసంకీర్తన భజనయు, గలుగును. అంత ననర్థనివృత్తి జరుగ నిష్ఠయు, భక్తి నాబదు రుచియు జనించును. అంత భావము నాబరగు భగవద్భక్తియు, నట ప్రేమయు నుద్భవించు నని జీవగోస్వామి వాక్యము. అందుచే నాప్రేమ జనించి, భగవత్సాక్షాత్కార ప్రాప్తికి ముందు అపసర సోపానముల గమనించి, అభ్యసించి, అనుభవించి ఆనందించెదరుగాక !

ఈవిధముగ పరిశుద్ధ ప్రేమోన్మత్తత మైమరచి, జీవితము నడుపుకొను సాధకుడు ముక్తిని బొందును. శాశ్వత ప్రీతి అనుభూతియే ముక్తి యని వీరి సిద్ధాంతము. ముక్తిదశలో జీవుడు భగవంతుని సేవకుడుగ గుర్తెరింగి, ఆ పరమేశ్వర సేవా భాగ్యమున నందుండును. బలదేవుని తాత్పర్యమున ముక్తుడు భగవంతునియం దైక్యముగాక సమానత్వము నొందును.

ఈ యసమాన విధానమున శ్రీకృష్ణచైతన్య మహాప్రభువు ఆర్యావర్తమున నచింత్యలీల భక్తి తన్మయత్వమున అవిద్యాగంధమును బారద్రోలి, ప్రపంచ విషయముల పాద ధూళిగా దులిపి, భగవద్దర్శన మహాభాగ్యమునకు ముఖ్యమైన హృదయ పరివర్తనమునకు బరితాపరూప విరహమే ప్రధాన మనియు, నదియు శాంత, దాస్య, సఖ్య, వాత్సల్యభావముల మూలమునగాక అతిసన్నిహితమగు మధురభావమునమాత్రమే సాధ్యమని, యీ మధురరసమును ఉచ్చస్థాయికి బరిణమింపజేసి, శ్రీకృష్ణసన్నిధాన భాగ్యము తా నొంది, భక్తులకు ప్రసాదించి, ఒక్కొక్క సమయమున దానె శ్రీకృష్ణరూప విభూతిని ప్రబదర్శించి, భక్తిసాధన సాధ్యముల నేకమూర్తిలో ప్రబ్బుటము గావించి, మానవహృదయమున సాధ్యముగాని దేదియు లేదని నిరూపించి, సర్వోత్తమాచార్యుడై, భారతీయ పారమార్థిక రంగమున, ముఖ్యముగ భక్తిసాధనా గగనమున కొక మహాదాదర్శక భానుడై ప్రకాశించెను. ఆ మహాపురుషుని ఆదర్శము సర్వదా అనుష్ఠానయోగ్యమై, భక్తకోటి నాకర్షించి, భక్తి తన్మయతానంద సుధాస్వాదనము నెల్లరకు విరివిగ బంచిపెట్టును గాక! అందులకు శ్రీకృష్ణ పరమాత్మ అనుగ్రహించునుగాక!

వైష్ణవసిద్ధాంతము

శ్రీరామచంద్ర ప్రధానము

శ్రీరామచంద్ర శ్రితపారిజాత స్సమస్తకళ్యాణ గుణాభిరామః।
సీతాముఖాంబోరుహచంచరీకో నిరంతరం మంగళమాతనోతు॥
రామాయ రామభద్రాయ రామచంద్రాయ వేధసే।
రఘునాథాయ నాథాయ సీతాయాః పతయే నమః॥

'మత్స్యః కూర్మ వరాహశ్చ నారసింహశ్చ వామనః।
రామో రామ రామశ్చ బుద్ధః కల్కి ... ' అను భారతీయ సంస్కృతీ క్షేత్రమున దుష్టశిక్షణార్థమును, శిష్టరక్షణార్థమును శ్రీమహావిష్ణువు అవతరించినవి దశ రూపములు. ఆ యవతార దశకముయొక్క ముఖ్యోద్దేశ్యమున దారతమ్య మభావమై యున్నను, వాని వాని వ్యక్తిత్వమున వ్యత్యాసము విస్పష్టము. ఆ యా సమయముల భూమిపై నేర్పడిన అవాంతర భయంకర పరిస్థితుల నెదుర్కొని, శిష్టరక్షణార్థము దుష్టనివారణముగావించి, శాంతి నెలకొల్పుట ప్రబలోద్దేశ్య మైనప్పటికిని, ఆ యా సమయముల నేర్పడిన అవతారమూర్తులుమాత్రము వ్యత్యస్తము. అదియు నొక పరిణామముననుసరించి శ్రీమహావిష్ణు వా యవతారముల ధరించెనేమో యను సందియముగూడ పుట్టొందును. ఆ పరిణామము కేవలము స్థూలదేహమునందు మాత్రమే గాక, మానసిక పారమార్థికములగూడ గోచరము.

జలచరమై కరచరణా ద్యవయవములులేనిదై, ప్రేమాను రాగములు గాననిదై అండజమై మత్స్యము జరింప, కూర్మము

జలచర భూచరమైనదై, కంఠ, చరణ విశిష్టత్వముగలదై, మమకారములులేని యండజమై, ప్రాణరక్షణార్థము అహంకార మున మెలంగును. వరాహము బూర్తిగ భూచరమై, జరాయుజమై, జలముల ప్రేమించును, అహంకార మమకారముల గలిగి, గమనవేగముగూడ గలిగి మనును అంత గంతమువరకు మానవాకృతి గలిగి, శిరముమాత్రము మృగరాజ శిరమును ధరించి, మానవత్వము లోపించి, అహంకార జన్య క్రూరత్వ మున నరసింహుడు పరిణమించెను. ఈ యవతారమున వాగింద్రియముగూడ బరిణమించి యుండవచ్చునేమో!

వామనునికి బూర్తి మానవాకృతిగలిగి, వాగింద్రియమే గాక, విద్యాసంపదకూడ అభివృద్ధి గాంచియుండెను. పరశురామునిలో మానవత్వము బూర్తియై అంగ, బుద్ధి సౌష్ఠవములు సిద్ధించి, మంచిచెడ్డల వివేకజ్ఞాన ముదయించి, అనుచిత పాపకార్య వర్తనులపై నాగ్రహము జెంది, వారి ననేకుల బరిమార్చెను. ఇంతవరకు గల యీ ఆరు అవతారములు కేవలము అర్ధావతారములై వారిలో అనుసరింప విశేషము లభావములై యుండుట గమనార్హము.

కాని రామావతారముతో అనుసరణము ప్రారంభము. ముముక్షువులకు ఆతనితోడనే యొక అనుష్ఠానయోగ్యమైన ఆదర్శము వ్యక్తము. మానవత్వము పరిపూర్ణత్వము నొందుటయేగాక, పారమార్థిక స్థితియు బరిణమించుచు, బుణ్యపాప వివేకముమాత్రమునుగాక, బ్రహ్మప్రాప్తికై, బ్రహ్మవిద్యా కుశలత్వములును, తదనుష్ఠాన విధానము, లలితములైన కరుణ ముదిత మైత్ర్యాది కల్యాణగుణ సంపదయు, నీ రామచంద్రుని

నుండి అవతారములలో ప్రారంభము. ఇవి కృష్ణ, బుద్ధ కల్క్యవతారములలో పూర్తిగ బరిణమించి, క్రమముగ ఉచ్చస్థాయినొందును. అందుచే అనుసరణీయమైన రామావతారమునుండియే రామ కృష్ణాద్యవతారములు నాబడువ్యవహారము లోకమున ప్రఖ్యాతము.

ఈ రహస్యము ననుసరించి, వైష్ణవమున ముఖ్యముగ, రామ, కృష్ణమూర్తులే స్వీకరింపబడి, నత్యాదర్శ మూర్తులై అర్చ అనుసరణ స్వరూపులై ముముక్షువుల ననంఖ్యాకముగ దరింపజేయుచున్నారు. సర్వతోముఖాదర్శము యీ మూర్తి ద్వయమున ప్రస్ఫుటముగ గోచరించుటచే, ముముక్షులోకమును వీ రనేక విధముల నాకర్షించి, తమ యడుగుజాడల ననుసరింపజేసి, వైష్ణవమునకు ముఖ్య ఆరాధ్య దేవతలై యలరారుచున్నారు. శ్రీమహావిష్ణు స్థానమును వీ రిరువు రధిష్ఠించి, తామే పరమాత్మ స్వరూపమునుగూడ నావరించి సచ్చిదానందాది లక్షణములనుగూడబొంది, వైష్ణవ, స్మార్త భక్తకోటిని దరియింపజేయుచుండుట సువిస్పష్టము.

పూర్వ మింతవరకు వైష్ణవమున శ్రీకృష్ణభగవానునికి సంబంధించిన శాఖల విషయముమాత్రము ప్రస్తావింపబడిన వేమో అనిపించును. బాహ్యమున కట్లు దోచినను బూర్వోక్త శాఖలు శ్రీరామ ద్వేషమును గలిగినవి లేవు. కాని కృష్ణుని మాత్రము ముఖ్యమూర్తిగ నా శాఖలు గైకొనియుండెను. శ్రీరామచంద్రునికంటె, శ్రీకృష్ణమూర్తి అధికతరముగ వారి నాకర్షించెను.

కాని శ్రీకృష్ణునిలో అభావమైన యనేక ఆదర్శవిషయ ములు శ్రీరాముని లో గోచరము. గృహస్థాశ్రమ నిర్వహణ మున కర్తవ్యంతావసర విషయముల ఆదర్శవంతములుగ శ్రీరా మునిలో మూర్తీభవించియున్నవి. మానవత, బరిపూర్ణత్వము నొంద నర్హత, సాధకులకు అవసర విషయములు, ఆ మూర్తిలో అభివ్యక్తము ఆతని జీవిత చరిత్రము శ్రీకృష్ణుని చరిత్రము భంగి సంక్లిష్టము కాక, ప్రస్ఫుటము స్పష్టము. అవతార పురు షుడై యుండియు, దాని ప్రబర్శింపక, సంఘములో నొక అపూర్వమును ఆదర్శమును అయిన వ్యక్తిమాత్రుడుగ నాతడు వ్యవహరించెను. ఉత్తమోత్తమ గుణసంపదచే నతడు సంఘ మును భావన మొనర్చెను. 'యద్యదాచరతి శ్రేష్ఠః తత్తదే వేతరో జనః' అని భగవద్గీత అనుచందము 'యథా రాజా తథా ప్రజా' అను ఆర్యోక్తిరీతి సీతని జరితము సర్వదా ఆచరణ యోగ్యమై, సంఘమునకు అధికతరోపయుక్తమై యున్నదను టయు నుచితమేమో !

చిన్ననాటినుండి తన కళ్యాణగుణములచే నాబాల గోపాలముచే ప్రేమింపబడి, సంఘ నాయకు చుకాకనివలె నాదర్శకమూర్తి యగుచు, నాతని సముడుగూడ నాటి ప్రపంచమున అభావమని కీర్తిగాంచెను రామచంద్రుడు. విషమఘట్టము అరుగుదెంచి, పితాజ్ఞను బాటించి, సామ్రా జ్యమును బరిత్యజించి, జటావల్క-ల ధారియై యరణ్యముల దపోనిష్ఠ నుండిన అనుద్వేగమూర్తి అతడు. ఆదర్శ పుత్రుడుగ, అనుజుడుగ, భర్తగ, ప్రభువుగ, గురువుగ, విరోధిగ, మిత్రు డుగ, నింక ననేక ప్రపంచ సంబంధములలోగూడ ప్రస్ఫు టాదర్శమూర్తి గదా రామరాఘవుడు !

లౌకిక ధార్మిక విషయములమాత్రము గాక, వాయు నందనునికి గురుస్థానము వహించి, పాత్రోచిత బోధ జేసి, అతని సంపూర్ణ ఆధ్యాత్మికానందమయుని గావించెను. ఆ శ్రీరామానుగ్రహ విశేషముచేతనేగదా ఆ హనుమంతుడు 'దేహబుధ్యాస్మి దాసోహం జీవబుధ్యా త్వదంశకః। ఆత్మ బుధ్యా త్వమేవాహం ఇతి మే నిశ్చితామతిః॥' దేహబుద్ధి నున్నపుడు నీకు దాసుడ ననుబుద్ధితోడను, జీవుడ ననుస్ఫురణము గలుగగా నే నీయంశము ననియు, నే నాత్మ యని దోచువెంట నీవే నేనను స్థిరభానము గలుగుననియు, ఇది నా నిశ్చయమని ఆంజనేయుడు స్థిరప్రజ్ఞుడై, ముముక్షువు క్రమక్రమముగ దేహాత్మభావమున నున్న దైవమునుండి, 'అహం బ్రహ్మాస్మి' యను అద్వైతమున కెట్లు అభివృద్ధిగాంచునో తా ననుభవించి ప్రకటించియున్నాడు. కావున శ్రీరాఘవ రామచంద్రుడు సర్వవిషయముల బురుషోత్తముడై మాన వోద్ధరణకార్యమున అతి ప్రధానపాత్రను ధరించి, సమర్థముగ నిర్వహించి, సర్వతోముఖాదర్శమూర్తిగ ప్రకాశించెను.

అందుచే నిట శ్రీరామాదర్శమును గైకొని, అనుస రించిన గొన్ని వైష్ణవశాఖల గూర్చి విచారించెదము. ఇందు సిద్ధాంత భాగము కొంచెమేనియు గానము. అయినను వైష్ణవ పరిణామమున, ముఖ్యముగ ఆచరణానుష్ఠానముల శ్రీకృష్ణుని వలె శ్రీరామచంద్రమూర్తియు మిగుల తోడ్పడెను. కావున శ్రీరామచంద్రుని కేంద్రస్థానమున నిల్పి, ముముక్షువులకు దారణోపాయమును జూపిన ఆచార్యులగూర్చి కొంతవరకు క్లుప్తసరణి గాంచెదముగాక!

శ్రీ రామానందస్వామి

Both a religious leader and social reformer, Ramananda occupies an eminent position in the history and development of Bhakti cult [135] మతనాయకుడుగను, సంఘ సంస్కర్తగను, భక్తిసిద్ధాంత చారిత్ర పరిణామముల రామానందుడు ఉన్నతస్థానము నలంకరించెనను రీతి, రామానందుడు ఉత్తర హిందూస్థాన వైష్ణవ చారిత్రమున తన యసాధారణ శక్తి సామర్థ్యములచేత, సువిశాల హృదయము చేతను, అద్వితీయ స్థానము నధిష్ఠించెను. శ్రీశంకరాచార్యుని అద్వైత పరబ్రహ్మమువలె కాకున్నను, రామానుజుని శ్రీమహా విష్ణువుగూడ సామాన్య ప్రజాసమూహమునకు అగ్రాహ్యమై సన్నిహితము గాకుండుటచే, యీ మహానుభావుడు సమాలోచించి, పూర్వమే వాల్మీకి మహర్షి రచనము ద్వారమున నెల్లర హృదయముల నాక్రమించియున్న శ్రీరామచంద్రుడే సర్వ సామాన్యమానవుల కాప్తుడనియు, నతడే సర్వవిధాదర్శమనియు గుర్తెరింగి, ఆ శ్రీరామచంద్రుని ప్రబలముంను ఆదర్శముగ, ఆరాధ్యదైవముగ నుంచినచో, మత జీవనము, దానితో సంఘజీవనము, మరియు భక్తియు, నభివృద్ధి గాంచు నని విశ్వసించి, రామానందుడు శ్రీరామచంద్రుని ముందుకు దెచ్చెను.

ఈతడు రామానుజుని చాలవరకు సిద్ధాంతవిషయముల ననుసరించియున్నను, In every way Ramananda tried to

135. Prof. Nonika Handoo : Vedanta Kesari, 1960, p. 278

make his religion more popular and more simple, his sole aim was to make religion an easier affair than what the priests and philosophers made it [136] సర్వవిధ ముల మతజీవనమును రామానందుడు మిగుల సామాన్యమును సర్వజన ప్రియకరమైన దానిగ జేయ యత్నించెను. శాస్త్రజ్ఞులు తత్త్వజ్ఞులు గావించినరీతిగాక, మతమును సులభతరము గావింప రామానందుడు ప్రథమకార్యముగ నెంచెను.

అందులకై రామానుజునిరీతి ఏకేశ్వర సిద్ధాంతమును ప్రబలపాదించుచు, నందు శ్రీరాముడే నిరాకార దైవముగ నాతడే సర్వాంతర్యామియై విశ్వమున నిత్యపరమాత్మునిగ నాతడు బోధించెను. మరియు నా రామచంద్రుని సగుణ దైవముగ అర్చాపీఠమునపై నధిష్ఠింపజేసి, ఆ పరబ్రహ్మము సీతారాములలో నవతరించెనని బోధించెను నింబార్క వల్లభాదులు శ్రీకృష్ణుని బోధింప, రామానందుడు శ్రీరామునిగూర్చి బోధించి, If he did anything new, it is his deification of the greatest hero known in India. It was he who deified Rama and introduced the worship of the great hero all over the Northern India [137] రామానందు డేచేని వినూత్న కార్యమును గావించెనని యనినచో, భారతదేశమున మహోదాత్తుడుగ దెలియబడియున్న శ్రీరాముని దేవునిగ నొనర్చుటయే యగును. ఇతడే శ్రీరాముని దేవుడని బోధించి, ఆతనికి బూజాదుల నుత్తర హిందూస్థానమున ప్రవేశపెట్టెను అను కీర్తిని రామానందు డార్జించెను. ఈతని

136. Prof. Manmath Nath Dath. The Prophets of Ind, p 181
137. Prof. Manmath Nath Dath: The Prophets of Ind, p. 178

అనుచరులైన వైరాగులు, లేక రామాయతులకు యీ సిద్ధాంత మునకు గర్గ సీతామహాదేవిని ఆతడు జూపించెను. ఆ సీతా సాధ్వి యీ సిద్ధాంతమును భక్తశిఖామణియైన అంజనీసుతనకు బోధింప నా మారుతీపుత్రుడు లోకమునకు ప్రకటింపజేసెనట. అందుచే నీ సంప్రదాయము శ్రీ సంప్రదాయముగ వ్యవహార్యము. అందుచే నీ సంప్రదాయమువారికి రామతారక మంత్రము శరణ్యము.

మరియు నీతడు పూర్వాచార్యులవలె సంస్కృతభాష నవలంబింపక, ప్రజాభాషయైన హిందీభాష నుపయోగించు టయు, దా త్రిదండి సన్న్యాసియై యుండియు, నందు జాతి వర్ణ వివక్షతను బాటింపక నెల్లరు హరిసేవకులే యని బోధించి, సర్వజాతుల శిష్యులనుగ జేసికొని, భోజనాది వ్యవహారముల సమానత్వమును ప్రకటించుటచేతను, ఆతని కాలమునుండి, భక్తిప్రవాహము పెల్లుబికి, మీరాబాయి, తులసీదాసు, కబీరు, సూరదాసుల ప్రతిభాయుత గానమాధుర్యముచే దేశ ముల ప్రభవించి, మతజీవన పద్ధతి భక్తిమార్గమున వినూత్న త్వము నొంది, రామానందునిమూలముగ వైష్ణవము శక్తి సామర్థ్యముల సంపాదించుకొనెను. అతని భక్తివిధాన వివరణ ములు నూత్నత్వమును గలిగి, He is the very fountain-head of this gigantic movement[138] అతడు యీ విధాన మునకు నిత్య స్రవంతి యని కీర్తి నార్జించెను. యథార్థమున నాతడు నూత్న సిద్ధాంతమునుగాని, నూత్న మతజీవనమునుగాని నెలకొల్పకపోయినను, అతడు సుప్రశస్తి సంపాదించి, అతని

138. Prof. Nonika Handoo : Vedanta Kesari, 1960, p. 278

సంప్రదాయము అచిరకాలమున జనాదరణమును గడించి, ఉత్తరదేశమున బహుళ వ్యాప్తి గాంచెను.

ఈవిధముగ నితని ప్రభావము దేశవ్యాప్తమై There is a virility in his views, and their expression is new and refreshing [139] అతని భావజాలములలో సామర్థ్యము, ఉచ్చారణమున వినూత్నత్వము, హాయి యుండుటచే, అతని ప్రతిభ, కబీరుదాసు అనుచరుడైన నానకుచే సంస్థాపితమైన శిఖమతమునను, యింక ననేక సంప్రదాయముల కెగ్రాకి భారతావనియం దంతట ప్రసరించెను.

రామానుజాచార్యునికి తర్వాత నైదవ తరమునకు జెందిన వైష్ణవాచార్యుడు రామానందుడు ప్రయాగ క్షేత్ర మునగల కన్యాకుబ్జ బ్రాహ్మణ వంశమునకు జెందిన మహనీ యుడు. తండ్రి పుణ్యసదనుడు, తల్లి సుశీల అని యందురు. ఈ కుటుంబము దక్షిణహిందూస్థానమునకు జెందియు గారణాం తరములచే ఉత్తరదేశము జేరి, ప్రయాగ క్షేత్రమున స్థిరనివా సము నేర్పరచుకొని యుండెను. ఆ పుణ్యదంపతులకు పుణ్య ఫల విశేషమున క్రీ. శ. 1299వ సంవత్సరమున మగశిశువు జనింప, నాతనికి రామదత్తుడను నామకరణ మొనరించిరి.

బాల్యమునుండి యీ బాలుడు మిగుల మేధాయుతుడై, తండ్రిదగ్గర వ్యాకరణ, యోగ విద్యల నార్జించి, అధిక శ్రద్ధతో శ్రీ వాల్మీకిరామాయణ శ్రవణముగూడ గావించెను. ఉప నయనానంతరము తన ఎనిమిదవయేట రామదత్తుడు వారణాసి కేగి, విద్యాభ్యాసము గావింప సంకల్పించినందులకు మాతా పితలు అంగీకరించి, ఓంకారేశ్వరముదగ్గర నివాస మేర్పాటు

139. Ramananda to Rama Tirtha, p, 9

గావించి, పుత్రుని విద్యా సముపార్జనమునకు అవకాశమును గల్పించిరి. బాలునకు పండ్రెండు సంవత్సరముల ప్రాయము వచ్చునాటికి సకలవిద్యా పారంగతు డయ్యెను.

రామదత్తునకు యౌవనము ప్రాప్తించుటతో జనకులు యోచించి, వివాహాయత్నములు జేయ సంకల్పించుచుండ గమనించి, తనకు పరిణయము వలదనియు, తా సన్న్యసింప తలంపు గలదనియు వారికి బాలుడు స్పష్టపరచెను. జనకు లెంత బోధించినను తన పట్టుదలను రామదత్తుడు వీడడయ్యెను. అట్లు జననీజనకుల వీడి, రామదత్తుడు అందేగల రాఘవానంద స్వామి యను రామానుజీయ వైష్ణవ మత సంప్రదాయమునకు జెందిన సన్న్యాసిని ఆశ్రయించెను. రాఘవానందుని గురు పరంపర హరియానందుడను కాశీవాస్తవ్యుడైన సన్న్యాసినిజేరి, అటనుండి ఇరువదియైదు తరములుదాటి, సీతామహాదేవిచే నుపదేశింపబడిన హనుమంతునివరకు నరిగినది. కొంతకాలము గురు శుశ్రూషానంతరము గురు అనుగ్రహమును బొంది, తురీయాశ్రమమును స్వీకరించి, రామానందస్వామి అను యోగ పట్టమును బొంది, వారణాసీనగర పంచగంగాఘట్టమువద్ద నొక కుటీరనిర్మాణముగావించి, అందు ఘోరతపశ్చర్యకు బూనెను.

క్రమన్యాయమున రామానందుని తపోబలముచే అను చరకోటి అధికము కాజొచ్చెను. పండిత పామర వ్యత్యాసము లేక, ఆబాలవృద్ధులాతని జేరి ఆత్మశాంతిని బొందుచుండిరి. అతడు సంకీర్తనకాలమున శంఖారవము జేయ, నా శబ్దముచే నాకర్షింపబడి భక్తులనేకులు జేరుచుండిరి. ఈవిధముగ రామానందుని భక్తిప్రభావము దేశదేశముల ప్రసరించెను.

ఈకాలమున హిందువులను మహమ్మదీయ నవాబులు ఎక్కువ బాధల బెట్టుచుండిరి. హిందూసంఘము తమ కష్టముల రామానందునితో విజ్ఞప్తిజేసికొన, రామానందుడు మహమ్మదీయ ప్రముఖులతో సంప్రతించి, నవాబుచే హిందూ సంఘమునొక్క కష్టముల సమ్మతింపజేసి, కొన్ని శాసనముల గావింప జేసెను. అప్పటినుండి హిందువుల బాధలు సమసి పోయెనట. అందుచే రామానందుని యశశ్చంద్రిక లింకను వ్యాప్తినొందెను.

అంత నాయతిరాజునకు దక్షిణయాత్రలగావింప దలంపు పుట్టి అందులకు శిష్యసమేతముగ బయనమయ్యెను. జగన్నాథమునుండి బయలుదేరి, బుక్కరాయలకాలమున విజయనగరమును రామానందుడు జేరెను. పిమ్మట భారతమునకు దక్షిణ మహాక్షేత్రము నా ప్రఖ్యాతినొందిన రామేశ్వరమును రామానందుడు దర్శించెను. తిరుగుప్రయాణమున నాతడు అనేక మహాక్షేత్రముల దర్శించుచు నందందుగల మహాపురుషులతో సంప్రతించుచు, గొంతకాలమునకు కాశీక్షేత్రమును జేరెను.

కాని అసూయాగ్రస్థులైన వైష్ణవ సంఘము, యాత్రా సమయమున వైష్ణవుల కవసరమైన అహారనియమము రామానందుడు పాటింప నవకాశముండదనియు, అట్లు నియమ విరుద్ధముగ ప్రవర్తించుటచే నతడు సంఘబహిష్కారార్హుడనియు దీర్మానించిరి. సనాతనపరుడైన రాఘవానందునితో రామానందునికి అనేక భేదభావము లుత్పన్నములయ్యెను.

అందుచే విసివి, రామానందుడు వైష్ణవ సంఘమునుండియు గురుదేవునినుండియు దొలగినవాడై, సంతంత్రుడై,

భగవద్భక్తి విశేషముల వర్ణాది వ్యవహిత అసమంజసమనియు, సర్వ ప్రజలకు భగవంతు నారాధించి పొంద నధికారము గలదనియు, ప్రత్యక్షముగ బహిరంగముగ జాటుచు, వర్ణ నియమముల బాటించుట బూర్తిగ విరసించెను. తన సంఘ మున జాతి వర్ణ వ్యవస్థను బాటింపక నెల్లర జేర్చుకొనెను. రామానందుడు సప్తద్వారము లనెడు సన్న్యాసమఠముల నెల కొల్పెను. ఒక్కొక్కదానికి తన ముఖ్యశిష్యుల నొక్కొక్కని అధిపతిని గావించెను. శంకర సంప్రదాయ సన్న్యాస నియమములు యిచ్చట అనుపేయములు. కాని శంకరసంప్రదాయము శివ శక్తుల నర్చింప, రామాయతులు సీతారాముల నారాధించెదరు.

ఇట్లు విస్తరించిన రామానందీయ శాఖ బహుముఖ ముల శాఖోపశాఖలుగ వ్యాపించి, అతనికి సహస్రాధిక శిష్య కోటి యేర్పడ, నందు ముఖ్యు లనబడువారు అయిదువందల మంది గలరు. అందుగూడ పండ్రెండుగురు అతిప్రధానులు, ఆంతరంగికులు. అందు పీపా యను సిపాయి, కబీరు అను మహమ్మదీయుడు, సేన యను మంగలి, ధన్న అను రైతు, రైదాసు అను పంచముడు, అనంతానంద, సుర్సురానంద, నరహరియానంద, భోగానంద, సుఖానందులు బ్రాహ్మ ణులు. పద్మావతి యనియు సుర్సరి యను స్త్రీలును ఉండుట గమనార్హము. ఈ శిష్యుల స్థితి ననుసరించిచూచుచో, రామా నందుడు ఎంత సర్వస్వామ్యముగలవాడో, ఎంతటి విశాల హృదయుడో సువిదితము. వీరిలో రైదాసు మీరాబాయికిని, నరహరియానందుడు తులసీదాసునకును ఉపదేశకులై చరితార్థు లైరి. మరియు నిందు కబీరు, సేన, రైదాసులు ప్రత్యేక

శాఖలకు మూలపురుషులై వెలుగొందిరి. ఈతని ఆచార్య స్థానమున నెలకొల్పుకొను తులసీదాసు ఒకమార్గమున ప్రత్యేకతనార్జింప, కబీరుదాసు మరియొకమార్గము ననుసరించి, ప్రత్యేక శాఖకు మూలపురుషుడై, గురువునకు మించిన శిష్యుడై వెలుగొందుట గమనార్హము.

ఈవిధముగ రామానందస్వామి నూటపదునొకండు వర్షముల ముదిమివరకు సహస్రాధిక శిష్యకోటిచే, దేశవ్యాప్తయశోవిభూతిచే నావరింపబడి, సిద్ధసంకల్పుడై క్రీ శ. 1410 వ వత్సరమున అయోధ్యాపురికి దా బయనించుచున్నట్లు శిష్యకోటికెలిపి శరీరమును జాలించెను

పూర్వాచార్యులనుండి సమస్త విషయముల స్వీకరించి, అందు గల దోషముల త్యజించి, ప్రజాబాహుళ్యమునకు భగవత్సాధన అనుభవముల సులభగ్రాహ్యముగను అనుష్ఠానయోగ్యమును గావించి, ముముక్షుకోటికి అఖండ సేవ యొనరించిన రామానందుడు అసమానుడు. అతడు అతనికే సాటి. ఇట్టి విశిష్టమార్గమును ద్రొక్కి, కాలాంతర ఆచార్యుల కెందరికో ఆదర్శకుడైన రామానందుడు, భారతీయ భక్తి చారిత్రమున ప్రముఖస్థానము నలంకరించి యుండుట స్పష్టము.

రామానందుని మతముల నెవ్వరైన ఆర్తియున్నవారు జేర నర్హులు. ఆవిధముగ He tried to establish Rama-Rajya, or kingdom of the Lord on the earth, by purifying the individual and society, by castelessness and righteousness [140] రామానందుడు వర్ణరహితమును, ధర్మబద్ధములైన

140. Prof. Nonika Handoo : Vedanta Kesari, 1960, p. 280

వ్యక్తులను, సంఘమును, బవిత్రము గావించి, భూమిపై రామ రాజ్యమును స్థాపింప యత్నించెను.

అతని రచనములు దురదృష్టకరముగ నలభ్యములు. భారతీయ సంప్రదాయమున ముఖ్యవిషయముల నాతడు స్వీకరించి సమన్వయము గావించెను. భక్తిప్రపత్తుల నైకొనెను. వర్ణ వ్యవస్థాదికమును ద్రోసివైచెను. అతడు ప్రజాసమూహమునకు జెంది, సదా వారి యవసరముల మోచించువాడు. పార మార్థిక అవసరముల దీర్ప బద్ధకంకణుడై వెలుగొందెను. ఈతని ప్రభావమున, నితని శిష్యుడైన కబీరు మూలముననను, తర్వాత ఆతని శిష్యుడైన నానకు శిఖు మతము ద్వారమునను బరస్పర విరుద్ధములైన హిందూమహమ్మదీయ సిద్ధాంతములు సమన్వయము నొందినట్లయ్యెను. ఇతని సన్న్యాస సంప్రదాయము రామాయతులు అనబడి అసంఖ్యాకముగ బరిణమించెను.

ఈవిధముగ రామానందుడు ప్రముఖుడై, భక్తి సంప్రదాయమున మరువరాని వ్యక్తియై, హైందవ సంఘమునకు, ముఖ్యముగ వైష్ణవమునకు అకుంఠిత సేవజేసి, ఆచంద్రార్కస్థాయి యశస్సును సంపాదించెను. ఈతనితో శ్రీరామచంద్రమూర్తి ఆదర్శము, ఆరాధనములు ప్రముఖములై, దేశమున విస్తరించి, అనేకులకు దారణోపాయముగ నయ్యెను. అందుచే రామానందుడు చిరస్మరణీయుడు, ఆదర్శవంతుడు, మాన్యుడు, వంద్యుడు. ఆతని యుద్యమమునకు జయము లభించునుగాక!

కబీర్ దాసు

O servant, where doest thou seek Me?
Lo! I am beside thee.
I am neither in temple nor in mosque;
I am neither in Kaba nor in Kailash;
Neither am I in rites and ceremonies,
nor in Yoga and renunciation.

If thou art a true seeker, thou shalt at
once see Me: thou shalt meet Me
in a moment of time.
Kabir says, O Sadhu! God is the
breath of all breath [141]

ఓ సేవకా, నన్నుగూర్చి నీవెట వెదికెదవు? నేను నీవద్దనే యున్నాను, నేను దేవాలయమునగాని, మసీదునగాని లేను. నేను కాబాలోగాని కైలాసమునగాని లేను. నేను కర్మల గాని ఆచారములగాని లేను. ఆటులనే యోగమున లేను. విరాగమున లేను. నీవు యథార్థమైన అన్వేషివైనచో నన్ను నీవు వెంటనే గాంచగలవు. ఒక క్షణములో నన్ను గలిసికొన గలవు. ఓ సాధువా! భగవంతుడు ప్రాణమునకు ప్రాణమై యున్నాడని కబీరు వచించును అను కీర్తనము కబీరుని భావజాలముల నొకించుక దెలుపుచున్నది.

One of the most interesting personalities in the history of Indian mysticism [142] భారతీయ పారమార్థిక

141. Dr. Rabindra Nath Tagore: Kabir's Poems, 1.
142. Prof. Evelyn Underhill. One Hundred Poems of Kabir, p. v.

చరిత్రమున, అత్యంత మనోహరమైన వ్యక్తులలో నొకడుగ బేర్వడసిన కబీరుదాసుని చరిత్రము అద్భుతము. ఈతని గురువుగ బరిగణింపబడు రామానందుడు ఆహార నియమముల బాటింపలేదని అతని గురువర్యుడైన రాఘవానందునిచే బహిష్కరింపబడుటయు, నందులకు విసివి రామానందుడు పరిపూర్ణ స్వాతంత్ర్య భావజాలములతో వర్ణజాతి వ్యవస్థల బ్రోద్రోసి, పారమార్థిక జీవనవిధానము భగవత్ తృష్ణ గల వారెల్లరికి అవకాశము గలదని బ్రాహ్మణాది ఛండాలుర వరకు, స్త్రీ శూద్రులకుగూడ బోధించి, రామచంద్ర మూర్తిని అధిష్ఠానదైవముగ నెలకొల్పి దేశవ్యాప్త సులభ తర వైష్ణవ మతమును సంస్థాపించినట్లు గాంచితిమి కాని రామానందునిశిష్యులలో ముఖ్యుడని కీర్తిగాంచిన కబీరుదాసు మన్మధనాథ దత్తుని వాక్యములలో surpassed his own master and teacher. He perhaps became a greater man than what Ramananda was,...[143] తన ఆచార్యుని, గురువును అతడు అతీతించెను. బహుశః రామానందునికంటె అతడు గొప్పవాడయ్యెను. రామానందుని పండ్రెండుగురు శిష్యులలో నీతడు seems to have produced, directly or indirectly, a greater effect in the state of popular belief than any other,...[144] ప్రత్యక్షముగగాని, పరోక్ష ముగ గాని, యితరులకంటె బ్రబాదరణరూప మతమున నధిక తర ప్రభావమును జూపినట్లు దోచును అని విల్సను పండితుడు గూడ వచించెను. గురువర్యుడైన రామానందునికంటె మత

143. Prof. Manmath Nath Dath : The Prophets of Ind, p. 181.
144. Prof. H. H. Wilson : Hindu Religions, p. 37

జీవన విధానమును కబీరు సులభతరము గావించెను. రామానందుడు కొంత కర్మకలాపముల బోధింప, Kabir went thoroughly against all rituals and formalities. His religion was a religion of simplicity; his motto was love [145] కబీరుదాసు కర్మకలాపముల, ఆచారముల బూర్తిగ వ్యతిరేకించెను. అతని మతము నిరాడంబరత్వము, ప్రేమ అతని సూత్రము.

ఈతనికి no caste, no creed, he had no worship no adoration, he had no idols, no mythology, he sang the praise of God alone [146] కులము జాతి లేదు. అతనికి పూజ స్తోత్రములు లేవు. అతనికి అర్చామూర్తి గాని, శాస్త్రముగాని అభావము. భగవంతునిగూర్చి అతడు స్తుతిచేయుచు గానము జేసెను. ఎవ్వరినిగూడ దన ననుసరింపమని అతడు ప్రబోధింపక, తన కీర్తనముల గానముచేయుచు దేశముల గ్రుమ్మరువాడు కబీరు. అతని మతము ప్రేమయై, సర్వమానవ సౌభ్రాతృత్వము నతడు ప్రకటించెను. అతని బోధనావిధానములో నొక విశిష్టత గలదు. అతడు బోధింపక, తన పాటల బాడుచు అద్భుత గాన మాధుర్యమునన్నెల్లరమించుచు,శ్రోతలనాకర్షించుచు,ప్రేమముగ దనఅనుయాయుల గావించుకొనుచు బర్యటించువాడు. ఈ విధముగ నక్రాపండితుని వాక్యములలో A simple and unlettered man, Kabir was the poet saint of the common man [147] నిరాడంబరుడును, నిరక్షరుడును అయిన కబీరు సామాన్య

145. Prof. Manmath Nath Dath : The Prophets of Ind, p. 185
146. Prof. Manmath Nath Dath : The Prophets of Ind, p. 188
147. Prof. D. S. Nakra : Vedanta Kesari, 1959, p. 65

మానవులకు కవి, మహోత్కృష్ట వెలుగొందెను. Bold and blunt in expression and rugged in style, his poetry is the out-pouring of a soul that apssionately felt the call of a true faith [147] సాహసవంతమును, నిష్కర్షములైన అభిభాషణమును, కర్కశ శైలితో నాతని కీర్తనము లుండినను, అవి యథార్థ విశ్వాసముయొక్క పిలుపును అనురాగయుక్తముగ ననుభవించి, పెల్లుబికిన హృదయ ఆవేదనములే అతని కీర్తనములు. అట్టి అతని వ్యక్తిత్వమే అతని సిద్ధాంత ప్రాపక వ్యాపకమునకు మిగుల దోడ్పడెను. అతడు నాటి వాతావరణమున కనుగుణమైన మూర్తియై మహమ్మదీయమునకుగల ఏకేశ్వరోపాసనయు, వేదాంతమునగల ముఖ్య సిద్ధాంతములను సమ్మేళన మొనరించి, అమర గాన మొనరించెను. నాటి సంఘమున, హిందూ మహమ్మదీయ సంఘమున గొప్ప విప్లవకారుడై, సంచలనము కలుగజేసి, అండర్ హిల్ వచనముల plainly a heritic; his reputation as a dangerous man [148] శుద్ధమైన వ్యతిరేకిగ నుండి, ప్రమాదకరమైన వాడుగ బరిగణింప బడినను, మహమ్మదీయు లతని సుఫీ ఫకీరుగను, హిందువు లతని రామభక్తి తన్మయునిగను స్వీకరించి, అతని మృత కళేబరమునకై పోరాడియుండుట అతని అద్భుత వ్యక్తిత్వమునకు, ఆకర్షణమునకు, ప్రజాగౌరవమార్యాదలకు దార్ఢ్యములు. అతని తమ మతమువాడని చెప్పుకొనుటయే భాగ్యముగ విశ్వసించి, యిరు మతములవారు పోరాడి

147. Prof. D. S. Nakra : Vedanta Kesari, 1959, p. 65

148. Prof. Evelyn Underhill : One Hundred Poems of Kabir, p. xv

యుండిరిగదా! ఏమి యీ అసమానమూర్తియొక్క వ్యక్తిత్వము! అది అద్భుతము.

రామానందునిచందము యీతనికిగూడ ప్రముఖులైన బండ్రెండుగురు శిష్యులు గలరు. వారెల్లరు ప్రత్యేకమైన మతముల నెలకొల్పి, కబీరు భావజాలముల బహుళ ప్రచారము నొనర్చిరి. ఈవిధముగ నతని ప్రభావము అనేక సంప్రదాయముల దోచి, గరీబ్‌దాసులు, రామస్నేహులు, కిన్నరమి, అఘోరులు మొదలైనవారికి మార్గదర్శకము లగుటయేగాక, హిందూ మహమ్మదీయములకు సమన్వయ మార్గముగ నెల కొల్పబడిన శిఖమతమునకు సంస్థాపక గురువర్యుడైన నానకు మీదగూడ నితని బోధ పనిచేసినది. అటులే దాదు యితనికి సాక్షాత్తు శిష్యుడు కాకపోయినను, యితని భావములు దాదు హృదయమును గదలించి, దాదు సాంప్రదాయిక వైష్ణవమును రూపొందించెను. ఘుర్యే పండిత వాక్యమున, గృహస్థులై రాధాస్వామి సిద్ధాంతము ననుసరించు సత్సంఘీయులు సురత శబ్దయోగము మూలమున కబీరుపంథాను అనుసరించువారే యగుదురు.[149] వీరందరు యిటులుండ, కబీరు పంథ నాబడు సన్న్యాసవర్గము కేవలము కబీరు భావముల ననుసరించుచు కబీరు పరమహంసలు నాబడుచు, నేటికిని ఉత్తర హిందూ స్థానమున ప్రఖ్యాతులై యుండుట గమనార్హము.

కబీరు శాసనముల ననుసరించి, కబీరు పరమహంస సన్న్యాసులు యితర సన్న్యాసులవలెగాక శ్వేతాంబరధారులై

149. Prof. G. S. Ghurye : Indian Sadhus, p. 214

ఏకేశ్వరోపాసకులై, విగ్రహారాధనమును ద్యజించి, బాహ్యాడంబరముల వీడి, మత్తుపదార్థముల దూర మొనర్చి, ఇంద్రియముల జయించి యుందురు. వీరు తీర్థయాత్రలగూడ గావించెదరు. నింబార్క-బైరాగులవలె వీరు తిలకమును నుదుట ధరించెదరు. రెండు శ్వేతరేఖల నూర్ధ్వముగ లిఖించి, మధ్యమున నొక చందన బిందువు నుంచెదరు. కొందరు యీ బిందువునుగూడ దీసివైచిరి. కబీరుపంథలోని వివిధ శాఖయులు వివిధరీతుల తిలకాదుల ధరించెదరు. కొందరు తులసిశావళముల గంఠమున ధరించెదరు. అందరికి నామముల చివర దాస శబ్దముండును. స్త్రీలనుగూడ నీ సంప్రదాయము స్వీకరించి సన్న్యాసము నొసంగెను. ఈవిధముగ భారతీయ మతజీవనమున మహత్తర పరివర్తనమును గలిగించిన కబీరుదాసుని పుట్టుపూర్వోత్తరముల జూచెదముగాక!

కబీరు జీవితము

ఈతని జీవితము అజ్ఞాతమై కాలగర్భమున జాలవరకు అంతరించెను. దేశమున వ్యాప్తముననున్న స్వల్పసంఖ్యాక విషయముల నాధారముగగొని, అనేక అద్భుత సంఘటనము లను, మహత్తులను కాలాంతర రచయితలు జేర్చి, చరిత్రాకథన దూరముగ అతని జీవితము నొనర్చిరి. అది సామాన్యముగ భారతీయ మహాపురుష జీవిత కథనమున గాంచుచున్నాము. అటులే కబీరుదాసుని పుట్టుపూర్వోత్తరములు అభూతకల్పనా యుక్తములైయున్నవి.

అతని జన్మదినవిషయమున ననేక సమస్యలు పుట్టొంది విజ్ఞులలో నభిప్రాయ విభేదముల గల్పించెను. అతడు క్రీ. శ. 1440 వ సంవత్సరమున జనించినట్లు గొందరును, క్రీ. శ. 1398 వ సంవత్సరమున పుట్టినట్లు గొందరును అభిప్రాయముల వెలిబుచ్చిరి. కాలాంతరమున నితడు రామానందునికి శిష్యు డైనట్లు చరిత్ర సంప్రదాయములేగాక, కబీరుకూడ నా రామానందుని శిష్యుడైనట్లును, రామానందుడే తనకు జ్ఞానము గలిగించినట్లును జెప్పుకొని యుండుట గమనార్హము. రామా నందుడు 1299 వ సంవత్సరమున జనించి, 1410 వ సంవత్సర మున, దన 111 వ సంవత్సర ప్రాయమున బరమపదించినట్లు పూర్వము గాంచియున్నాము. అందుచే కబీరుదాసు రామా నందుని గలియుట కనుకూలముగ, రామానందుని చరమ దశలోనైన గలిసియుండుట కనుకూలముగ క్రీ శ. 1398 వ సంవత్సరము అతని జన్మదినముగ దీర్మానించుచో, దన బాల్య

మున కబీరు, వృద్ధుడైన రామానందుని దర్శన ప్రాప్తినొంది, అతని శిష్యుడై యుండుట కవకాశమేర్పడును. అట్లుకాక, కబీరు జననము 1410 వ సంవత్సరమైనచో రామానందునికి కబీరుదాసునకు సంబంధముండనేరదు. అదియునుగాక, జనన కాలము అటులుండ, నీతని మరణకాలమును క్రీ. శ. 1518 వ సంవత్సరమని గొందరు వచించెదరు. దానిని విశ్వసించుచో, నిక కబీరుదాసు రామానందుని శిష్యు డనుటయే పొరపాటు కానగును. కబీరుదాసుని రామానంద శిష్యత్వము, సాంప్ర దాయిక కల్పనమని ఘుర్యే పండితుని తాత్పర్యము.[149] కాని కబీరుదాసు స్వయముగ తన కీర్తనలలో రామానందుడు తన గురువనియు, తనకు అతడు జ్ఞానోదయము గలిగించెనని వాకొనియుండుటచే, నాతని వచనముల వమ్ముగ ద్రోసిపుచ్చుట అసమంజసము. చరిత్రకారుల గణనమున బొరపాటు లుండు నేమోగాని వారి గురుశిష్య బాంధవ్యము అసంభవమని వచించుట దోషభూయిష్టముగ దోచును. అందుచే రామానంద కబీరుదాసుల జనన మరణకాలము లెట్లు పండితులచే గుణింప బడినను వీరి గురుశిష్య బాంధవ్యముమాత్రము సత్యమనియే దోచును.

మరల నతని పుట్టుకగూడ విచిత్రము. అండర్ హిల్ పండితుని అభిప్రాయమున కబీరుదాసు మహమ్మదీయ దంపతుల సుతుడు. పిల్లలులేని మహమ్మదీయ దంపతులు అతని బెంచుకొనిరి.[150] కాని సంప్రదాయ కథనము ప్రకారము, అతడు ఒక బ్రాహ్మణ వితంతువునకు దైవ వరప్రసాదముచే

149. Prof. G. S. Ghurye : Indian Sadhus, p. 214
150. Prof. Evelyn Underhill : One Hundred Poems of Kabir, p. v

జనింప, నామె లజ్జావదనయై గోప్యముగ నతని గని, నరణ్య ముల విసర్జించినదనియు,[151] నట్లు గాక నా శిశువు నదీప్రవాహమున జేలుచు కొట్టుకొని వచ్చి మహమ్మదీయ దంపతులకు దొరికినదనియు, నదియుగాక నా శిశువు వారణాసీ నగరమునగల లాహార్ తాళ్ అను సరస్సులో వారికి లభించెనని యు చరిత్ర.[152] కాని యీ కల్పనము లన్నియు గాలాంతర ప్రక్షిప్తములుగ దోచును. మహమ్మదీయుడై యుండి హైందవ సంప్రదాయమునననుసరించి, ప్రఖ్యాతి నార్జించి యుండుటచే హైందవ సంప్రదాయస్థులు అతనికి హైందవత్వమును నిరూపింప నిట్టి కల్పనముల గావించి యుందురు. రామానందుడు అతని మహమ్మదీయుడే యని నిశ్చయించియు, దన విశాలబుద్ధిచే శిష్యునిగ స్వీకరించియుండ, నతనికి హైందవత్వమును గల్పింప ననావశ్యక మనిపించును. కల్పన మునకు హద్దులు మీరి, శుకయోగీంద్రుడే కబీరుదాసుగ జనించినట్లు గొందరు చిత్రించిరి.

సంతానప్రాప్తి లేని తమాల నిరు దంపతులు అతని గాంచి పుత్రునిగ బెంచుకొనిరి. ఆ బాలుని అసాధారణ స్వరూపమును దిలకించి, ఆనందించి, అతనికి కబీరు అని నామకరణ మొసంగిరి. అరబ్బీభాషలో గొప్పవాడని ఆపదమునకు అర్థము.

బాలుడు చిన్ననాటనుండి అత్యంత భక్తియుక్తుడై సతతము ఏకాంతవాసమున గన్నుల మూసి ధ్యానమగ్నుడై యుండువాడు. తండ్రియైన తమాలుడు వస్త్రముల నేసి, వాని

151. Prof. Manmath Nath Dath : The Prophets of Ind, p. 186
152. Ramanand to Rama Tirtha, p. 17

నగరమున విక్రయించి జీవించు వృత్తిగలవాడు. కాని పుత్రుడు ముద్దుగ బెరుగుచుండుటచే, నా వృత్తిలో నెక్కువ జొరవ కబీరుదాసునకు ప్రథమమున నేర్పడదయ్యెను.

ఈవిధముగ కబీరునకు బాల్యత్వము పోయి యౌవనత్వ ముదయింప, తమాలుడును, బిడ్డనికి నేత పనిని నేర్పి అందు కౌశలమును గలిగించుచుండెను. యౌవనుడై యుండుటచే గబీరునకు వివాహమునుగూడ దండ్రి తమాలుడు గావింప చేసినట్లు కొందరి భావము. కాని కొందరి అభిప్రాయమున, కబీరు భక్తియుక్తుడై దిరుగుచు, తమ పట్టణమైన వారణాసీ నగరమున ప్రఖ్యాతుడై, సహస్రాధిక శిష్యపరివృతుడైయున్న రామానందునిగూర్చి విని, తారణోపాయమునకై యన్వేషించి, అతని శిష్యుడైనట్లు వచించెదరు. ఒక దినమున కబీరు రామానందుని జేరి, యుపదేశింపగోర నా యాచార్యుడు కబీరు మహమ్మదీయు డగుటచే నిరాకరించెను. అందులకు వగచి, కబీరు ఎట్టులైన నా మహాత్మునినుండి యుపదేశము నొంద కాంక్షించి, రామానందుడు నిత్యము గంగాస్నానమున కై యరుదెంచు సమయమునకు, ఆ గంగాఘట్టమునకు జేరి, గంగ యొడ్డునగల సోపానములపై రహస్యముగ బరుండి యుండెను. ప్రతిదినమువలె నా గురువరేణ్యుడు బ్రహ్మముహూర్తమున గంగను జేరి, సోపానముల దిగుచుండ, నా మందాంధకారమున నందు పరుండియున్న బాలునిపై నాతని కాలు పడెను. ఒక యువకుని దెలియక ద్రొక్కుటచే వగచి, తన సహజ విధానమున 'రామ రామ' అని రామానందుడు వచించెను. ఆ రామనామమే రామతారకముగ విశ్వసించి, కార్య

సిద్ధి యైనందులకు ఆనందించి, గురువర్యునకు సాష్టాంగవందన మాచరించి, గురువునకు నెదుట నిలువ, విశాలహృదయుడైన రామానందుడు అమందానందము నొంది, మఠమునకు అతనిని గొనిపోయి, మంత్రోపదేశమును గావించి శిష్యునిగ జేసికొనెను.

ఈ సంఘటనము ననుసరించి చూచుచో, రామానందునికి వర్ణాతీత వ్యవస్థ ఏర్పడకబూర్వము కబీరుదాసు జేరినట్లు వ్యక్తము. అందుచే గబీరు రామానందుని జీవితశేషమున గాక, ప్రథమ దశలలో జేరినట్లు స్పష్టము. కబీరును అట్లు చేర్చిన రామానందునిపై సవర్ణులు తమ అయిష్టతను ప్రకటించి, అతని నిందించినట్లుగూడ చరిత్ర. అందుచే వీ రిరువురి కాలనిర్ణయము యింకను అనిశ్చితమై గవేషణీయాంశమే యని నిశ్చయము.

ఈవిధముగ రామానందుని సన్నిధానమున శుశ్రూషా సాధనాదుల గావించుచు గబీరుండెను. కాని అతడు గురు సాన్నిధ్యమున నెంతకాల ముండినది అనవగతము. అత డే యే సాధనల గావించినదియు కాలగర్భ గుప్తము అంతియగాక, నిత డింతకాలము, అనగా బాల్య యౌవనముల నెట్లు గడిపి యున్నదిగూడ చరిత్ర కందరాదయ్యెను.

రామానందుని జేరక పూర్వమో, లేక యనంతరమో గాని, యితడు లోయి అను కన్యకను పరిణయమాడెను. ఈమెనుగూర్చియు నొక విచిత్ర గాథ గలదు ఈమె యొక పేద కుటుంబమున జనింప, పోషింపజాల మను భయమున నామె జనకులు ఆమెను లోయి అను గుడ్డలో నుంచి, దాని నొక పెట్టెనుంచి, విసర్జించిరి. ఆ పేటిక నీటిపై తేలుచు

నొక నదీ ప్రవాహమున స్నానమాచరించుచున్న నొక సాధువును జేరెను. ఆశ్చర్యమున నాత డాపేటిక దీసిచూడ నందు యీ బాలిక గనబడెను. అందుల కతడు మిగుల అచ్చెరువంది ఆ సంఘటనము ఈశ్వర ప్రేరణజన్యముగ భావించి, ఆ బిడ్డని ఆశ్రమమున బెంచెను. ఆమె వయస్క-యగుటయు, నంత ఆమె దురదృష్టమున నా సాధువర్యుడు దివంగతుడగుటయు నాయెను. కొంతకాలమునకు కబీరు అట కేగి, ఆమెను బరిణయ మాడెను. ఆమె మూలమున అతనికి కమాలుడు, కమలి అని యిర్వురు బాల బాలికలు జనించిరి. అటుల కబీరుదాసు మరణపర్యంతము గృహస్థాశ్రమమునమాత్రమే యుండెను. కుటుంబపోషణార్థము అతడు తండ్రియైన తమాలుని నేత వృత్తినే అవలంబించి ధనార్జనము చేసికొనెడివాడు.

కబీరుదాసుని గురువు రామానందుడు సన్న్యాసియై యుండ, మరల నతని అనుచరు లనేకులు కబీరుపంథ నేర్పాటు జేసి, సన్న్యాసులై, ప్రత్యేక సన్న్యాస సంప్రదాయమును నిర్మింప, నీతడుమాత్రము విచిత్రముగ మరణపర్యంతము గృహస్థుగమాత్రమే యుండెను. ఇత డెంతకాలము గురువు నాశ్రయించి అతని విధానము ననుసరించెనోగాని మన్మథ నాథ దత్తుని వాక్యములలో, whatever be the fact, with in a very short time Kabir became a greater man than Ramananda and his religion became more powerful than any other religion in existence in India [153] యథార్థ మెట్లున్నను కొద్దికాలములో, కబీరు రామానందుని మించిన

153. Prof. Manmath Nath Dath : The Prophets of Ind, p, 187

వాడై, అతని మతము నాటి భారతీయమతముల నన్నింటిలో అధికతర శక్తివంతమై యలరారెను.

గృహస్థాశ్రమ నిర్వహణమున నతని జీవితమున నొక ఘట్టము శ్రుతమగుచున్నది. కొందరు సాధువులు అతని ఆతిథ్యమునకై వచ్చిరి. కాని నాడు యింట పదార్థము లెవ్వియు అభావము. ఎట్లని యోచించి, ఆతని పత్ని దుకాణమున కరిగి, అరువునకు గొన్ని వస్తువుల నర్థించెను. అది యవకాశముగ గైకొని, లోయిపై వ్యామోహమున నున్న వర్తకుడు తన వాంఛను దీర్చినచో సామానుల నుచితముగ నిచ్చెదనని తెలిపెనట. అతిథి సత్కారకాంక్షనున్న యా సాధ్వి అందులకు అంగీకరించి, వస్తువుల దెచ్చి సాధువుల దృప్తిపరచి, రాత్రి సమయమున, విషయమును భర్తకు దెలిపెనట. అందులకు గబీరు సమ్మతించి, తానే ఆమెను వర్తకుని వద్దకు జేర్చి వచ్చెనట. భార్యాభర్తలు యిట్లు వచ్చుట గాంచిన వర్తకుడు ఆశ్చర్యచకితుడై, వారి భక్తి విశ్వాసములకు ఆనందించి, తన కామాతురతకు వగచి, వారి క్షమాపణము గోరి అనుచరుడయ్యెనట ఇందు అసందర్భములు గోచరము. అదేవిధముగ మరియొక పర్యాయము కమాలుని వచనముల నంగీకరించి, తా నూడ చోరత్వమునకై వెడలి, కన్నమువేసి ఒక యింట దొంగిలించి, కమాలుడు చిక్కుపడ నతని గుర్తింపకుండుటకై కబీరు, కన్నమున కావలనున్న తనయుని శిరమును ఖండించి తెచ్చెనట. మరునాడుదయము ఆ శిరమును శేషదేహమునకు అంటింప, కమాలుడు సజీవుడయ్యెనట. ఈ గాథలు కేవలము కల్పితములుగా

జూపడును. కబీరుయొక్క మాహాత్మ్యమును బ్రతింప నవి కాలాంతర కల్పితములని దోచును.

ఈవిధముగ ప్రఖ్యాతుడై, హిందూ మహమ్మదీయ సంఘముల బహుముఖ పరివర్తనమునకు కారణుడై ప్రకాశించు కబీరుదాసు నసంఖ్యాకులు విశ్వసించి, అనుసరించుచుండ యీ రెండు సంఘముల నసూయాపరులుగూడ నధిక సంఖ్యాకులై యుండిరి. అందు నతని బాధింప సంకల్పించు మహమ్మదీయులు, నాటి చక్రవర్తియైన శిక్కిందర్ లోడి నవాబునకు కబీరుదాసునుగూర్చి అనేక కల్పనములతో అభియోగము జేసిరి. అతడు కోపించి, కబీరుదాసును విచారించి, అనేక కష్టములపాలు గావించెను.

అయినను కబీరుదాసు తన పద్ధతుల మార్చుకొనకుండుటచే, నా చక్రవర్తి, వారణాసీ పురమున అతని యునికి శాంతిభద్రతలకు భంగకరమని తీర్మానించి, అటనుండి కబీరుని బహిష్కరించెను. అప్పటి కాతనికి అరువది వర్షముల ప్రాయమని కొందరి యూహకాని కబీరు చింతింపక, వారణాసీ పురమును వీడి, మాఘర్ అను గ్రామమున వాసంబుండెను.

అండర్ హిల్లు కథనము ప్రకారము In 1518, an old man broken in health, and with hands so feebele that he could no longer make the music which he loved, he died at Maghar near Gorakhpur [154] క్రీ. శ. 1518 వ సంవత్సరమున, వృద్ధుడై, ఆరోగ్యభంగమున తనకు ప్రీతికరమైన

154. Prof, Evelyn Underhill : One Hundred Poems of Kabir, p. xviii

గానము గావింపజాలక బలహీన హస్తద్వయముతో గోర ఖ్వారు దగ్గరగల మాఘర గ్రామమున కబీరుదాసు దేహమును ద్యజించెను. అతనికి అప్పుడు ఎనుబది వత్సరముల ప్రాయమని కొందరి అభిప్రాయము. అట్లుగాక కబీరుదాసు నూటపదు నొకండు వత్సరములు జీవించెననియు గొందరి తాత్పర్యము.

ఈవిధముగ నన్యమతస్థుడై యుండియు, సంసారియై యుండియు, విద్యాగంధవిహీనుడై యుండియు, కబీరుదాసు, దేశవ్యాప్త కీర్తి నార్జించి, సిద్ధిపొందుట గాంచి, అతని హిందూమహాత్ములనిగ బరిగణించి అతని దేహమును గైకొని దహన సంస్కారముల గావింప హిందూసంఘము యత్నించెను. అదేవిధముగ, అతడు రామ శబ్దము నుచ్చరించినను, సుఫీమతమునకు జెందిన ఫకీరు అని పరిగణించి, మహమ్మదీయులు అతని శరీరమును ఖననము జేయ యత్నించిరట. అదియు విశేషమేగదా! అది అతని అద్భుత సర్వతోముఖ సర్వాకర్షణీయ జీవితవిధాన మాహాత్మ్యము. అతని దొక మహత్తర పారమార్థిక శక్తిస్వరూపము. అట్టివారు వంద్యులు చిరస్మరణీయులు.

తులసీదాసు

భరోసో జహి దుస్రో సో కరో
మోకో తో రామ్‌కో నామ్
కల్పతరు కలి కల్యాణ ఫరో ॥

— వినయ పత్రిక.

మనుష్యుడు తా విశ్వసించుకార్యమును జేయనిమ్ము. నాకు సంబంధించినంతవరకు గలియుగమునకు రామనామము కల్పతరువు. ఆవృత్తిము పురుషార్థఫలమును ప్రసాదించినది. 'ప్రీతి-ప్రతీతి జహాజాకే, తహం తాకో కాజ్ సరో। మేరే తో రామాయ్ - బాప్ దోఉ ఆఖర్ హూ, సిసు ఆరణి అరో' (వినయపత్రిక) మానవుని జయము అతని నమ్మకముపైనను, ప్రియవస్తువుపైన నాధారము. 'రా' 'మా' శబ్దములు నాకు మాతాపితలు. ఆ తల్లిదండ్రులముందు నేను గొణుగుకొందును అని తన సంపూర్ణ విశ్వాసముతో దన సర్వస్వమును శ్రీరామార్పణముగావించి, తన యసమానశక్తి సామర్థ్యముల నంకితము జేయుచు, ప్రజాభాషయైన హిందీభాషలో అత్యంత మాధుర్యరుచులచే నెల్లర తన్మయుల గావింపగల అమృతమయ రామకథను విరచించిన తులసీదాసునిగూర్చి కొంచెము విచారించెదముగాక! యథార్థమున నీతడు ఏ సిద్ధాంతమునైన ప్రతిపాదింపక, నే మతమునుగాని సంస్థనుగాని నెలకొల్పక, భారతీయ తత్త్వసిద్ధాంతముల కెట్టి సేవయు గావింపకున్నను, అతడు జెందియున్న వైష్ణవమతమునకు దన అవ్యయమైన

రామాయణ కథామృతముచే ఉత్తర హిందూస్థానమున గొప్పసేవ జేసియున్నాడు. అతని కవితామాధుర్య మద్భుతమై, సరస్వతి అతని వాక్కునుండి పలికినట్లు దోచును.

రామానందునితో ప్రారంభింపబడిన, శ్రీరామచంద్ర మూర్తిని ఆరాధ్యదైవముగ గైకొనియున్న వైష్ణవ శాఖ, పూర్వము మనముగాంచినచందము కబీరుదాసుమూలమున నతి విశాలమై, వర్ణ వర్ణాంతర, జాతి జాత్యంతరముల నాలింగనము జేసికొనుచు, దేశవ్యాప్తినొంద, నటులే, రామానందుని శిష్యులలో ముఖ్యుడైన నరహరియానందుడనియు నరహరిదాసుడనియు ప్రతీతుడైన శిష్యునిద్వారమున నా రామానందీయ సిద్ధాంతను తులసీదాసును జేరి, పూర్వాచార సమన్వితమై, సనాతన వైష్ణవ సంప్రదాయమునకు బట్టుగొమ్మయై, ప్రబలమై దేశము నల్దడల వ్యాపించెను. నాటనుండి నేటివరకు, సన్న్యాసులేమి, గృహస్థులేమి, ఉత్తరదేశమున తులసీదాసు రచితమైన రామాయణగాథను పఠించి ఆనందింపని వైష్ణవు డుండడు. కబీరుదాసు గృహస్థ జీవితమును గడుపు, తులసీదాసు సాధు జీవితమును గడిపెను. రామాయతు లనబడు సాధువుల కెల్ల రకు తులసీరామాయణమే నిత్యపారాయణ స్థానము నలంకరించి, వారి హృదయముల గదలించి, రామానందుని గార్య సిద్ధికి గారణమగుచున్నది. అంతియగాక నాతని రామాయణము హిందీభాషకే యొక మహదలంకారమై, భాషాభివృద్ధికి దోహదకారియునైనది. అతని భక్తి అకుంఠితము, మూర్తి అసమానము. ఆతని విశేష విశేషముల బొసుమంతగాంచెదముగాక !

అక్బరు చక్రవర్తి భారతదేశమున ఉత్తర ప్రాంతముల పాలించు కాలమున, హస్తినాపురమున ఆత్మారాముడను నొక బ్రాహ్మణుడు గలడు. అతడు సరయూపారణ బ్రాహ్మణ శాఖకు జెందినవాడని గొందరును, కన్యాకుబ్జశాఖయుడని గొందరును అందురు. ఆ బ్రాహ్మణోత్తమునికి హాల్సిదేవి యను సాధ్వి భార్యగ నుండెను. ఆ పుణ్యదంపతులకు క్రీ. శ. 1532 వ సంవత్సరమున ఒక బాలు డుదయించెను. కాని సుతుడు దుష్టగ్రహ వీక్షణ జాతకుడై జనించెనను గారణము చేత నాతని వారు అరణ్యముల విసర్జించిరి. జనన కాలము స్థిరము కాక, ననేకరీతుల చరిత్రకారులు లిఖించిరి. కొందరు క్రీ. శ. 1536 అని వచింప, గొందరు క్రీ. శ. 1497 అనియు దెలిపిరి. కాని అధికసంఖ్యాకుల విశ్వాసమున క్రీ. శ. 1532 వ వత్సరమే తులసీదాసుయొక్క జన్మసంవత్సరము.

అట్లు విసర్జింపబడిన బాలకుడు ఈశ్వరేచ్ఛచే నట బర్యటించుచున్న నరహరిదాసు అను సాధుపుంగవునిచే నవలోకింపబడి, పెంపబడెను. ఈ సన్న్యాసియే రామానందుని శిష్యుడైన నరహరియానందుడని యందురు. అతడే అబ్బాబల కునకు తులసీదాసు అని నామకరణము నొసంగెను. అట్లుగాక అతని నామము ప్రథమతః రాంబోలా యైయుండెననియు, దర్వాత తులసీదాసుగ సంసారపరిత్యాగమున నేర్పడెననియు గొందరి విశ్వాసము. ఆ బాలుని నత్యంత ప్రేమ వాత్సల్యముల నరహరిదాసు పెంచి, పెద్దవానిగజేసి, అతనికి దారక మంత్రోపదేశముగూడ చేసి, చిన్నతనమునసే తులసిని ఆధ్యాత్మికమార్గమున ప్రవేశింపజేసి, అతని భావి జీవిత విధానము

నకు బునాదుల నిర్మించెను. అంతియగాక శేషసంతానుడను సాధుపుంగవుదగ్గర పదునైదు సంవత్సరములు తులసీదాసు వేదవేదాంతములగూడ బఠించెను.

పైవిధమునగాక మాతాపితలు తులసిని విసర్జింప లేదనియు, వారు బాలుని ఎనిమిదవసంవత్సరప్రాయమున దివం గతులగుటచే, నరహరిపండితుడు చూచి, కరుణించి, బాలుని జేరదీసెననియు గొందరందురు. ఎట్లు అయినను తులసీదాసుని అదృష్టవశమున, చిన్నతనమున తన కాప్తమైన శ్రీరామా ధిష్ఠానముగల వైష్ణవ సంప్రదాయము పరిచయమయ్యెను. శ్రీరామచంద్రునియం దతనికి అధిక భక్తి జనింపజొచ్చెను. అపార విద్యయు, శ్రీరామభక్తియు నతని కలంకారములుగ రాజిల్లెను.

తులసీదాసునకు గొంతకాలమునకు వివాహ వాంఛ గలిగి రత్నావళి యను వనితను బరిణయమాడెను. కొందరి అభిప్రాయమున నతడు ప్రథమమున మాతాదేవి యను సాధ్వని వివాహమాడెననియు, నామె యాతడు కాశీనగరమున విరాగియైయుండుటచే జింతించి, గంగాప్రవాహమున ఆత్మ హత్య గావించుకొనె ననియు, నంతట తులసీదాసు మరల చింతించి, రత్నావళిని బరిణయం బాడెననియు రచించిరి. కాని అధికసంఖ్యాకుల దృష్టికి తులసీదాసు ఒకే వివాహము గావించు కొనినట్లు, రత్నావళియే అతని భార్యయనియు నిశ్చయము. రత్నావళి గర్భమున తారకుడను పుత్రుని తులసీదాసు బొందెను.

తులసీదంపతు లధిక అన్యోన్య ప్రేమలతో నుండిరి. ఒక్కక్షణమైనను తులసీదాసు భార్యను వదలక, అధిక మమకార వ్యామోహముల గ్రుంకి యుండెను. అట్లుండ, అతడు గృహమున లేనిసమయమున రత్నావళియొక్క జననీ జనకులు వచ్చి, రత్నావళిని సమ్మతింపజేసి, తమ గ్రామమునకు గొంపోయిరి. గృహమునకు దిరిగి వచ్చి చూచిన తులసీదాసు, రత్నావళి లేకుండుటగాంచి భరింపజాలక, నామె నెల్లైన ద్వరి తముగ జేర సంకల్పించి బయనమయ్యెను. కాని దురదృష్ట వశమున సూర్య డస్తమించెను, బీభత్సరూపమున వర్షము ప్రారంభించెను. మార్గమధ్యమునగల నదియు గట్టల దన్నుచు ప్రబహించుచుండెను. కాని కామాతురుడైన తులసికి అవి యన్నియు నాటంకములుగ దోచుటలేదు. వర్షమున బూర్తిగ దడిసి, ఒడ్డునగల నొక శవముపై నదిని దాటి, తుపానుగాలిలో నెట్టకేలకు అతడు గ్రామమునుగాంచి, భార్యను జేరెను.

అన్నికష్టములకోర్చి, కామముచే భర్తయిట్లు వచ్చుట గాంచిన సాధ్వి రత్నావళి, అతని అజ్ఞానమునకు జింతించి, విరక్తి వచనముల బోధించి, భార్యయైన తనమీద తులసీదాసు ఉంచిన రీతి మనస్సును ఆ రామచంద్రునిపై నుంచినచో, నా దేవదేవునియొక్క సాక్షాత్కార మహాభాగ్య మెన్నడో సంప్రాప్తించి యుండెడిదిగదా అని చరమ వాక్యముల బల్కెను. అదియే నతనికి మహోపదేశమయ్యెను. ఆ క్షణముతో నతనికి హృదయపరివర్తన మయ్యెను ఒక రెప్పపాటులో ప్రపంచ నశ్వరత్వము అతని గన్నుల గట్టినట్లయ్యెను. శ్రీరామచంద్ర మహాప్రభువుయొక్క సాక్షాత్కార మహాభాగ్యసంపద అతని

దృష్టికి ఒక పర్యాయము దోచెను. ముందున్న భార్య అపర దేవతవలె గోచరించి, తనను దరింపజేయ నేతెంచిన గురు వరేణ్యునిచందము గోచరించెను.

వెంటనే జ్ఞానక్షేత్రము విప్పారిన తులసీదాసు, రత్నా వళికి సాష్టాంగవందన మాచరించి, బయల్వెడలి సన్న్యాసి యయ్యెను. దేశముల బర్యటించి, బదరికాశ్రమాది రామే శ్వర పర్యంత మహాక్షేత్రముల దర్శించి, కాశీనగరమున కేతెంచి, తపోనిష్ఠ నందు వాసంబుండెను.

అంత కొంతకాల మిచట తపోదీక్ష నుండి, తన నలు వది రెండవ సంవత్సరమున రామాయణ కథారచనము గావింప వాంఛ గలిగి, అయోధ్యా నగరమును తులసీదాసు జేరెను. ప్రజాసమూహమునకు సర్థమగు హిందీభాష నుపకర ణముగ నైకొని, పద్యరూపముగ నాతడు రామాయణమును లిఖింపసాగెను. అయోధ్యా కాండమును రచించుచుండగా అయోధ్యా నగరమున గొందరు వైష్ణవులతో నభిప్రాయభేద ములు వొడమటచే తులసీదాసు, మరల వారణాసి కరుగుదెంచి, అట కొన్ని వత్సరములు కృషించి, రామాయణ మహాకావ్య మును సర్వజనాహ్లాదకరముగ లిఖించెను. నృత్యగానముల కను కూల ఛందముల నతడు రామాయణమును నిర్మించుటచే నచిరకాలమున్న నది ప్రజాదరణమును బొంది, దేశదేశముల నల్లినదై, ఎచ్చట జూచిన నదియెయై, ఎల్లరకు నిత్యపారా యణ శాస్త్రమై, ఉపనిషద్గీతాశాస్త్రములకు సీడగుచు, గొంత వరకు వానిమించిన యశస్సునుగూడ సంపాదించెను. ఈ రచన ముచే దులసీదాసుని కీర్తి దిగంతముగ ప్రాకెను.

సామాన్యప్రజలుమాత్రము గాక, అక్బరు పాదుషా యొక్క మంత్రులు, రాజా తోడర్‌మల్, మాన్‌సింగు లిరువు రును దులసీదాసు శిష్యులయిరి. అక్బరు చక్రవర్తియు గాశీ నగరమున కతని యాహ్వానించి, సత్కరించిపంపెనట. రాజస్థానమునకు జెంది, అమోఘకీర్తిని దేశమునం దంతట దన కృష్ణభక్తిచే బొందిన మీరాబాయియు, దులసీదాసుని సలహాప్రకారము సంఘమును బరిత్యజించి, గృహమును బంధు వులను వీడి విరాగియై, బృందావనమును జేరి మహావ్యక్తిగ రూపొందెను.

ఈవిధముగ బహుముఖ యశశ్చ్ఛా విరాజితుడైన తులసీ దాసును జూచి, ఎందరో ఆనందించి, చేరి తరించుచుండ, కొందరు అసూయాపరులై, అతని బాధింప దొడంగిరి. హత్య గావించి, పరివర్తితమనస్కుడై తులసీదాసును ఆశ్రయించి, రామనామోచ్చారణా మాహాత్మ్యమున బునీతుడైననొక భక్తు నితో, తులసీదాసు సపంక్తిభోజనము జేయుటచే సనాతనపరు లతనికి కష్టముల గలుగ జేసిరి. రామనామ మాహాత్మ్యమును వారి కెంత బోధించినను, శాస్త్రపారమున నెంత జూపినను, వారికి సమ్మతము కాజాలదయ్యెను. అంత తులసీదాసు మాన వుల సమ్మతింపజేయుట వెర్రి యని గ్రహించి, తన కాత్మ శాంతి నొసంగ ప్రార్థించుచు శ్రీరామచంద్రునికి 'వినయ పత్రము' నాబడు నొక పద్యగ్రంథమును రచించెను. మరియు రామానందునివలె గొన్ని హిందీ గ్రంథముల ప్రజోపయోగా ర్థమై అతడు నిర్మించెను. అతని గ్రంథములలో నాటి వైష్ణవ సాంప్రదాయిక భావజాలములు పెక్కు గోచరములు. అందుచే

వైష్ణవులకు తులసీదాసు గ్రంథములు ప్రామాణికము లగుటయే గాక, పారాయణస్థానమును పూజాస్థానములగూడ నలంకరించి, వారి హృదయముల నిండినవి.

తులసీదాసు దేశప్రఖ్యాతుడై, అసంఖ్యాక ప్రజానీక గౌరవాదరముల బొందుచున్నను, నిరాడంబరుడై, శిష్యవర్గమును జేర్పక, మఠాది సంస్థల నెలకొల్పక, ఏకాంతవాసమున నుండుచు, శ్రీరామచంద్ర పాదపద్మధ్యాన నిమగ్నచిత్తమున గాశీనగరమునగల అసీఘట్టమున నుండెడివాడు. అతనికి గురు పీఠ వాంఛగాని, చక్రవర్తులు తన చరణముల జేరుచున్నను అధికార కాంక్షగాని, ధనాధికులు తనను శరణుజొచ్చుచున్నను ఐహికసంపదల గోరెక్కగాని లేక, వినిర్మలహృదయమున నుండెను. అవ్విధి తులసీదాస భక్తశిఖామణి మిగుల వృద్ధాప్యము గలుగువరకు అనగా దన తొంబది యొకటవ వత్సరప్రాయమువరకు ప్రశాంత అచంచలజీవితమును గడిపెను. అంత క్రీ. శ. 1623 వ సంవత్సరమున తులసీదాసు తన యసాధారణ భక్తిజీవితమును ముగించి, శ్రీరామచంద్ర చరణయుగ్మమున నిరంతరవాసము జేయు గాంక్ష జనించియుండుటచే నేమియో స్థూలశరీరమును వీడి, పరలోకమున ప్రవేశించెను. దేహత్యాగమునకు బూర్వము అనుచరుల సంబోధించుచు, తులసీదాసు, 'శ్రీరామచంద్రుని నామప్రభావ గానము నేను గావించియుంటిని. ఇకముందు నేను మౌనము వహింపనుంటిని. కావున తులసీపత్రమును, సువర్ణమును నానోట నుంపుము' అని, ఆదేశించి యసువుల నాతడు బాసెను. కాని అతని దివ్య నామము, అతని 'రామచరిత మానస' మను రామాయణము,

భారతీయుల హృదయముల హత్తుకొని చిరస్థాయిని బొంది యున్నవి. అతని తులసీదాస నామము, భారతీయ భక్తకవుల చారిత్రమున సువర్ణాక్షరముల లిఖితము. అతనికి నిత్యమెందరు భక్తులు ప్రణమిల్లుచున్నారో ! అసంఖ్యాకము. అతడు సార్థక జన్ముడు.

చాటత రహో ఖాన్ పాతరీ జ్యోం కవహుం న పేట్ భరో! సో హై సుమిరత్ నాం సుధారస్ పేఖత్ పరూసి ధరో॥ — (వినయపత్రిక).

ప్రజల భుక్తశేషాన్నమును భుజించు శునకమువలె నేను దిరిగితిని ... కాని నాయాకలి దీరలేదు. అంత నేను శ్రీరాముని నామము గైకొంటిని. అందు నాకమృతము సంసిద్ధముగ నే గాంచితిని. నా తిన్నివారణమాయెను.

పరిసమాప్తి

ఈ గ్రంథభాగమున శ్రీ కృష్ణ, శ్రీ రామచంద్ర మూర్తుల సధిష్ఠానదైవముగ విశ్వసించి, ఆమూర్తుల బరబ్రహ్మ రూపముగను, సృష్టిస్థితి లయ శక్తియుక్తుడగు బరమాత్మగను, షడైశ్వర్యసమేతుడైన భగవంతునిగను చూచి, ఆయవతార పురుషుల నాధారముగ జేసికొని కొన్ని తాత్త్వికసిద్ధాంత ములను మోక్షప్రాప్తిహేతువైన సాధనానుష్ఠాన విధానము లను జ్ఞతించి అగణిత ముముక్షువుల కాధారమును ప్రసాదిం చిన గొందరు మహాత్మల జీవిత విశేషములను, వారి మహా కార్యములను, వారి సిద్ధాంత విషయములను క్లుప్తముగ నవ లోకించి యున్నాము. ఆ మహాపురుషుల చైదములు ఒక్కొక్క దాని కొక్కొక మహాగ్రంథరచనము గావించినగాని సర్వవిషయ సాకల్య వివరణము జరుగనేరదు. అయినను 'సౌరభము' తన విశాల కార్యక్రమమున నింతకంటె నవకాశము నొసంగ జాల నందులకు విచారించుచున్నది. ఆమూర్తుల విషయ విజ్ఞాన కాంక్షులు వారి వారి ముఖ్యగ్రంథముల బరిశీలించి, అధికతర ముగ సంతృప్తి గాంచెదరుగాక అని 'సౌరభ' ఆకాంక్ష.

సిద్ధాంత విచారణమునకై బూనిన 'సౌరభము' ముఖ్య ముగ నీభాగమున భారతీయ తత్త్వసిద్ధాంతమున గొంచెమేని విషయముల జేర్చని కొందరు మహామహుల జీవితోల్లేఖ నము గావించినది. ప్రత్యక్షముగ గాకున్నను బరోక్షముగ నా మహనీయులు, నాడేగాక నేటికిని ముముక్షు హృదయముల

గఁబలించి, వారికి దాత్త్వికవిషయ తృప్తినిగూడ నొసంగి, ప్రశాంతచిత్తమున సాధనానుష్ఠాన మార్గముల ననుసరింప మిగుల దోడ్పడుచుండుట విజ్ఞులకు సముచితము. అందుచే నిందు నట్టివారు గొందరు మాత్రము స్వీకరింపఁబడిరి. కాని యీ భాగమున జేర్పబడని మహామహులు యింకెందరో భారత మహాచరిత్రమున గలరు. వారెల్లర గైకొని రచింప బూనుచో యిప్పటికే అగాధముగ బరిణమించిన 'సారభ' కార్యము అనంతమై ఎప్పటికైన బరిపూర్ణత్వము నొందక నసంపూర్తిగ నుండునేమో!

ముఖ్యముగ మహారాష్ట్ర దేశమున జ్ఞానదేవునితో ప్రారంభమైన భక్తసంతతి, తమ అపార భక్తి ప్రకాశము చేత, తన్మయమైన అభంగకీర్తనా వాహినులచేత, నా దేశ మునేగాక భారతావని నంతటను వ్యాపించి, పవిత్రము గావించి యున్నది. జ్ఞానదేవు 'జ్ఞానేశ్వరి' యను గీతాభాష్యము, సమర్థ రామదాసుని 'దాసబోధ', నామదేవ తుకారామాదుల అభంగ గానామృతముల ముముక్షువు లెవరును మరువజాలరు. వారి పవిత్ర ప్రభావము ప్రజానీకముపై బడి, ఎందరికో మార్గ దర్శకమై వెలుగొందినది. కాని వీరు భారతీయ తత్త్వసిద్ధాంత శాస్త్రమునకు ఎక్కువ యుపయుక్తము కాలేదనిపించును. భక్తులుగ మాత్రముండి, భగవంతుని సాక్షాత్కారమునొంది, తన్మయులై, అయస్కాంతములవలె నెల్లర నాకర్షించి, పార వశ్యత్వమును బంచియిడి, అపారముగ భక్తిచారిత్ర గగన మున నిత్యభాస్కరులై ప్రకాశించిరి.

అదేవిధముగ ఆంధ్రదేశమున పూర్వప్రోక్త సిద్ధాంతములు బహుళ వ్యాప్తములైయున్నను, సిద్ధాంత నిర్మాతలు అభావమైయుండుట జింతాకరము. ఆచార్యులలో నధిక సంఖ్యాకులు ఆంధ్రులైయుండియు, ఉత్తర హిందూస్థానమున కరిగి, అందే వాసంబుండి, ఆ ప్రజానీకమునకు ఆ యా భాషలలో బోధించి, రచించి, అందే తరించి తరింపజేసిరి. కాని తెలుగు దేశమున నొక్కరును వాసముజేసి, ఆంధ్రుల కుపయోగించి యుండరైరి. ఎందుచేతనో ? ఆంధ్రులలో నాధ్యాత్మిక తృష్ణ అభావమా? మహాత్ముల నాదరింపగల శక్తి లోపమా? అట్టి గురువరేణ్యుల ననుసరించు నభ్యాసము అరిదియా? ఎందులకో ఆచార్యులెల్లరు జన్మభూమిని వర్జించి, పరభూముల నుద్ధరింప బూనుట ? ఒక్క వైష్ణవమునమాత్రమేగాక, శైవమున, నద్వైతమునగూడ నిదే విచిత్రము ఆంధ్రదేశమున గోచరము. పారమార్థిక రంగమునమాత్రముగాక రాజకీయ సాహిత్యాదికములగూడ నిదియే విధానము దోచెడిని. అందులకు ఆంధ్రమహాశయులు ఆత్మపరీక్ష గావించుకొని, మహాత్ముల మహాపురుషుల నాదరించి, గౌరవించి, అనుసరించి, దేశమునకు, ముముక్షుకోటికి నుపయుక్త మగుదురుగాక ?

అయినను ఆంధ్రులనదగినవారు పైభక్తకోటిలో జేర్పబడదగినవారు కొందరు గలరు. అందు ముఖ్యముగ త్యాగరాజు రామదాసులు గోచరము. త్యాగరాజు ఆంధ్రు

డై నను తిరువైయూరున తమిళదేశస్థ గ్రామమున జనించెను. నాడు ఆ ప్రదేశము ఆంధ్రరాజుల పాలనమున నుండెను. అట నుండి విద్యాభ్యాసము గావించి, సంగీతము నేర్చి, సంసారి యయ్యు విరక్తుడై నిరాడంబరజీవితము గడుపుచు శ్రీ రామా యణమును గీర్తనారూపమున లిఖించి, గానముచేసి తరిం చెను. అవి సర్వథా సంగీతశాస్త్రయుక్తముగ నుండుటచ్చేనై యుండనోపు, నా త్యాగరాజకృతులు సంగీతవిద్వాంసుల కధీనమై ప్రజావ్యాప్తి నొందక, శాస్త్రీయ కర్ణాటక సంగీత వర్ధమానమునకు బహుళోపయుక్తమయ్యెను. ఆసంగీత విద్వాం సులుగూడ ఆ కృతుల సులభగానమునకు అవకాశమీయని విధానమున మలచి, ముముక్షుజన దూరముగ వాని నొనరించి రని దోచును అందుచే త్యాగరాజు తన స్వంత యుపయో గమునకై లిఖించుకొని పాడి, శ్రీరామచంద్ర సందర్శన మహాభాగ్యము నొంది, తరించి, మహాభక్తుడని పేరెన్నిక గాంచినను అతనివలె హృదయస్పందనము గావించురీతి గీర్త నల గానము చేయువారు అభావమగుట త్యాగరాజు సంగీత విద్వాంసుల సృజించినట్లు అయ్యెనుగాని తనవలె భక్తాగ్ర గణ్యుల కాదర్శము కాజాలడయ్యెను ఆతని కృతులు భుక్తి కుపయోగించుచున్నటుల ముక్తి కుపయోగించుచుండుట లేదేమో అని యనిపించును.

రామదాసుకూడ మహాభక్తుడు. కాని అతనికి నితాం జోక్య మవసర మనిపించలేదు. తానే ఏకాంతభక్తుడై, శ్రీరామ

కైంకర్య కార్యదీక్షాదక్షుడై యలరారెను. అతనికాలమున నతనిచే బ్రేరేపింపబడి, భక్తులై తరించినవారి గానము. తన తృప్తికొరకై దాశరథీ శతకము రచించుకొనెనుగాని యితరుల కొరకు గాదు. అందుచే నతనికాలమున నతని ప్రభావము, నాటి సంఘమున వ్యాప్తము కాజాలదయ్యెను. కాని కాలాంతరమున, నతని చరిత్రము, అతని కవిత్వములు ఆంధ్రదేశమున నింటింట వెలసి, ఆబాలగోపాల ప్రజానీకముల హృదయముల గదిలించి, ఏకాంతభక్తులకు సమష్టిగ భజనలగావించు భక్తబృందము నకు అతని కీర్తన లాధారములై వెలుగొందినవి. ఆ మహాను భావుని అచంచల భక్తిప్రభావమే అందులకు గారణము హృద యముల గదలించు అతని కష్టములు, ఉద్వేగపూరితములై మనసుల మార్పుజేయు నతని కీర్తనలు, జీవనపరివర్తనమును గలుగజేయు నతని పద్యములు, చిరస్థాయి నాంధ్రమహాజనుల హృదయముల నేనాటికి వీడజాలవు అతడు స్వప్రయోజనపరుడై శ్రీరాముని గీర్తించెనుగాని నితరుల దరింపజేయు నుద్దేశ్యము అతని హృదయమున నెచ్చటగూడ గానము. అదియే ఆ చరి తార్థుని అసమాన ప్రతిభ. ఆ ధన్యజీవుని వలన నాంధ్రమున నెందరో హృదయములు ద్రవించి, భక్తులై యలరారిరి. ఆతని ఆదర్శమున నెందరో విరాగులై వెలుగొందిరి. ఆ మహాత్ముని అగోచరశక్తి యింకను తెలుగునాట అద్భుతముగ గోచరము

ఇదేవిధముగ నింక ఎందరు మహాపురుషులు చరితా జ్ఞేర నదూరులై భారతావని నుండిరో, వారి సునిర్మలహృదయ ప్రసారిత కిరణములు ముముక్షుకోటిని హృదయముల నవ్యక్త

విధాన ప్రకాశమొనరించి మార్గదర్శకములగుచునే యున్నవి. కాని అవి యస్పష్టము. అవ్వారి నందరిని భక్తకోటి సదా స్మరించుచుందురుగాక!

'సారభము' ఈభాగములో వైష్ణవ ఖండమున వైష్ణవ భాగమునుగూడ వివరించి ధన్యయైనది. వేదాది నేటిపర్యంతముగల వైష్ణవ మహాభక్తులందరి కృపా వీక్షణములచే 'సారభము'నకీకార్యసిద్ధికలిగినది. 'సారభ' పాఠకులు 'సారభ' ఆదర్శమును స్వీకరించి, ఆ యీ మహాపురుషమార్గముల నన్వేషించి, గ్రహించి, సర్వాంతరమైన భక్తితృష్ణను గ్రహించి, అచ్చాని ననుసరించి తరించెదరుగాక! 'సారభ' సంకల్పమీడేరును గాక! అందులకు బరమేశ్వరుడు అనుగ్రహించునుగాక!

హరిః ఓం తత్ సత్

———